www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 5-1-2019 | పేజీలు: 18 + 20 | వెల: రూ.6.50 | సంపుటి: 59 సంచిక: 261 | శ్రీవిళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: అమావాస్య పూర్తి; నక్షత్రం: మూల మ. 3.08 తదుపరి పూర్వాషాఢ; వర్జ్యం: మ. 1.23-3.08; దుర్ముహూర్తం: ఉ. 6.51-8.19; అమృతఘడియలు: ఉ. 8.08-9.53; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.51 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



అవ్వ కడుపు చల్లగా!

వృద్ధులకు పింఛన్‌తో ఊతం

నెలనెలా వెయ్యి సాయం

మూడింట ఒక వంతుకి గట్టి భరోసా

ఏటా 6,300కోట్లు..దేశంలోనే రికార్డు

నాలుగేళ్లలో 19.35 లక్షల పింఛన్లు

మరో 2.44 లక్షల మందికి కొత్తగా పంపిణీకి పెద్దఎత్తున ఏర్పాట్లు

గతంలో వృద్ధాప్య పింఛను... నెలకు రూ.200. అది ఒక్కసారిగా వెయ్యికి పెరిగింది. నేరుగా బ్యాంకు ఖాతాలోనే పడుతోంది. పింఛన్లపై అత్యధిక సంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జన్మభూమిలో భాగంగా కొత్తగా 2.44 లక్షల పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో 1.45 కోట్ల కుటుంబాలు ఉండగా... అందులో మూడింట ఒక వంతు ఇళ్లకు పింఛన్లు అందుతుండటం విశేషం. ఈ పద్దు కింద రాష్ట్రం నెలకు రూ.530 కోట్లు వెచ్చిస్తోంది.

18

మరో 1521 పోస్టులు

ఈ నెలాఖరులోపు 14 ఉద్యోగ ప్రకటనలు 2

క్యారీ ఫార్వర్డ్ ఖాళీలన్నీ భర్తీకి ఏర్పాట్లు: ఏపీపీఎస్సీ

కోడి కత్తి పార్టీ మాట వింటే ఇక అంతే!

దారీతెన్నూ లేని స్థితికి వెళ్లిపోతాం

నన్ను మళ్లీ ఆశీర్వదించండి: సీఎం



జన్మభూమి సభలో స్ఫూర్తిదాయకంగా ప్రసంగించిన రిటైర్డ్ మహిళా డీఈవో ఉన్నీసా బేగానికి సీఎం పాదాభివందనం

సీబీఐ కత్తికి భయపడే మోదీకి జగన్ ఊడిగం

వృద్ధిలో పోటీపడలేకే జగన్‌కు కేసీఆర్ వత్తాసు

ఆ 75 వేల కోట్ల కోసం పవన్ పోరాడాలి

సంక్షేమానికి చిరునామా ఎన్టీఆర్

5 కోట్ల మంది శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం

కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమం

సాగుకు పది గంటలు కరెంటు

పురుషోత్తపట్నంతో ఆయకట్టు స్థిరీకరణ

'ఏలేరు'పై ఇంకా పలు ఎత్తిపోతలు

కాకినాడ, జగ్గంపేట సభల్లో చంద్రబాబు

కాస్తయినా సిగ్గుందా?

మోదీ చేసిన అన్యాయాన్ని సమర్థిస్తారా?

మీకు ఈ రాష్ట్రంలో ఉండే అర్హత లేదు

అడ్డుకున్న బీజేపీ నేతలపై సీఎం ధ్వజం

కాకినాడ/రాజమహేంద్రవరం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కోడి కత్తి జగన్‌పై మోదీ సీబీఐ కత్తి పెట్టడంతో ఆయన ప్రధానికి ఊడిగం చేయడానికి సిద్ధపడుతున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. అభివృద్ధిలో తనతో పోటీపడలేని తెలంగాణ

మిగతా 15వ పేజీలో...

కాకినాడ సెజ్‌లో హల్దియా పెట్రో రిఫైనరీ 11

సీఎం సమక్షంలో కుదిరిన ఎంఓయూ

ఐదేళ్లలో రూ.63 వేల కోట్ల పెట్టుబడులు

నెలాఖరులో అసెంబ్లీ 2

▸▸ జైట్లీ ఉవాచ..!

ఒక్క ఇటుకా వేయలేదు!

రాజధానికి 3500 కోట్లిచ్చాం.. హోదాకు బదులు డబ్బిస్తామన్నాం

జోన్, ఉక్కు 'పరిశీలించాలనే' ఉంది.. త్వరలో ఎంతో కొంత సాయం

హోదా సాధన సమితి నేతలతో కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ వ్యాఖ్యలు

చెప్పినవన్నీ తప్పుడు లెక్కలు... బీజేపీ ఉండగా న్యాయం జరగదు

పొరుగు రాష్ట్ర ఎంపీలను రెచ్చగొట్టే మాటలు: సీపీఐ రామకృష్ణ



16

జైట్లీతో హోదా సాధన సమితి నేతలు





14

మీరే దొంగలు!

రాహుల్, నిర్మల పరస్పర ఆరోపణలు

రాఫెల్‌పై దర్యాప్తు జరిపిస్తాం.. దోషులను శిక్షిస్తాం

5 ప్రశ్నలకు జవాబేదీ.. మోదీ మొహం చాటేశారు: రాహుల్

రక్షణపై కాంగ్రెస్ రాజీ.. ముడుపులకై పదేళ్లు ఆగిన రాఫెల్

పొరుగు దేశాలు బలపడ్డాయి.. నిర్మల ఎదురుదాడి

లోక్‌సభలో చర్చ.. కీలక ప్రశ్నలకు జవాబు దాటేసిన మంత్రి

రేపటి తరం ఇన్నోవేషన్

జవాన్ల కోసం ఇన్‌స్టంట్ ఇడ్లీ

మైనస్ 40లోనూ పండే కూరలు

బాక్సుల్లో ఆలూ సాగు.. వాటితో బిస్కెట్లు, నూడుల్స్

సైకిల్‌తో స్ప్రేయర్లు, నాగళ్లు, సోలార్ కోత యంత్రం

ఉగ్ర జాడ పసిగట్టే చిట్టి రోబోలు

సిమెంటు కట్టు లేకుండానే విరిగిన ఎముకలకు కట్టు 13

సైన్స్ కాంగ్రెస్‌లో ఆవిష్కరణలు

జగన్‌పై దాడి కేసు ఎన్ఐఏకు ఇచ్చాం

హైకోర్టుకు తెలిపిన కేంద్రం



రికార్డు చేసుకున్న న్యాయమూర్తులు

రిట్ పిటిషన్లు క్లోజ్ చేసిన ధర్మాసనం

జగన్ అక్రమాస్తుల కేసుల్లో మళ్లీ మొదటికొచ్చిన డిశ్చార్జ్ పిటిషన్లు

కొత్త జడ్జి వచ్చాక తాజాగా వాదనలు

కోర్టుకు హాజరైన వైసీపీ అధ్యక్షుడు

విచారణ ఈ నెల 25కి వాయిదా 16

రాష్ట్ర హక్కుల్ని లాక్కోవడమే

కోడి కత్తి కేసులో కేంద్రం అనవసర ఆసక్తి


శాంతి భద్రతలు రాష్ట్ర పరిధిలోని అంశాలు 16

ఎన్ఐఏకివ్వడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

కోర్టు నిర్ణయం రాకుండానే ఎలా అప్పగిస్తారు?

కోర్టుల్లోనే తేల్చుకుంటాం.. కేంద్రంపై సీఎం నిప్పులు

క్రమబద్ధీకరణకు బీపీఎస్ రెడీ 2



పరంజ్యోతి

దైవానుగ్రహం



దైవం.. మనిషి పరిమిత జ్ఞానానికి ఒక కొండగుర్తు. ఒక్కో మతానికీ ఒక్కో దైవం. హైందవంలో అయితే ఎందరో! దైవం అనగానే మాయామంత్రాలతో ఇష్టం వచ్చిన రీతిగా మనిషి అదృష్టాన్ని మార్చేస్తాడని భావించడం అజ్ఞానాన్ని సూచిస్తుంది. మనం ఊహించే దైవ స్వరూపం దృష్టి తత్వమే కానీ సృష్టి తత్వం కాదు. వడ్ల గింజపై పొట్టును తొలగించినప్పుడే బియ్యపు గింజ గోచరమవుతుంది. అలాగే.. అహంకారమనే తొడుగు తొలగినప్పుడే మనకు ఆత్మానుభూతి కలుగుతుంది. అప్పుడు.. ఆ క్షణం.. రంగు, రూపు, రుచి, వాసన లేని అవ్యక్తమైనదేదో అది అంతర్చక్షువులకు సాక్షాత్కారమవుతుంది. శక్తిహీనులు, కర్తవ్యతా విమూఢులు అయినవారే.. 'అంతా దైవేచ్ఛ' అని మిన్నకుంటారు. మహాపురుషులెవ్వరూ దైవమే సర్వస్వమూ అని ఊరుకోరు. తమ ప్రయత్నం చేస్తారు. అలాగే.. దైవం మానుష రూపేణా అనే అమర సూక్తి ప్రభావాన్ని గ్రహించినవారు ఎవరినీ ద్వేషించరు. ప్రతి వ్యక్తినీ పరాత్పరుని ప్రతిరూపంగా భావిస్తారు. అందరికీ ఆదర్శప్రాయులవుతారు.

దైవీ సంపద్విమోక్షాయ, నిబంధా యాసురీ మతా.. అని గీతాచార్యుడు అర్జునునితో అన్నాడు. దైవీగుణాలు బంధనివృత్తికి (మోక్షానికి), ఆసురీ గుణాలు సర్వబంధాలకు కారణమవుతాయని దీని అర్థం. ఈ ప్రపంచంలో దైవానుగ్రహంతో సాధించలేనిది ఏదీ లేదన్నది ఎంత నిజమో.. అహంకారాగ్నితో రగిలేవారు అదే అగ్నిలో ఆహుతి కావడం తథ్యం అన్నది అంతే నిజం. ఈర్ష్య, అసూయ, ద్వేషం ఇత్యాది దుర్గుణాలు అహంకారానికి అత్యంత ఆత్మీయమైనవి. దైవానుబంధం పంచుకుంటూ పెంచుకుంటూ ఉంటే అది ఆ దుర్గుణాలను తొలగించివేస్తుంది. అంతవరకూ శూన్యంగా ఉనన ఆత్మ అనే అంతరాలయంలో దైవం ప్రతిష్ఠితమవగానే జీవం అహరహమూ ఆ పరమాత్మ నామాన్ని జపిస్తూ, ధ్యానిస్తూ కనుల నిండా, మనసు నిండా, బుద్ధి నిండా ఆ దివ్య సుందరమూర్తిని నిలుపుకొని దైవసేవకు అంకితమవుతుంది. మరణం జీవులందరికీ అనివార్యం. ఇది జననానికి ముఖ్యహేతువు. ప్రతి వస్తువుకూ ఎప్పుడో ఒకప్పుడు శైథిల్యం అతిసహజం. అలాగే దేహానికి చావు తప్పదు. కానీ ఆత్మకు చావు లేదు. ఎందుకంటే ఆత్మ దైవాంశం కాబట్టి. పరమాత్మ అనే ఏకాత్మలోంచి విడివడిన ఆత్మాణువుల రేణువులే ఈ సృష్టిలోని ప్రతిజీవీ. సంసార తాపత్రయ బంధనాలే ఆ జీవి అజ్ఞానానికి కారణమవుతాయి. ఆ స్పృహ కలగనంతవరకూ దేహమే ఆత్మ అనే భ్రాంతి ఏర్పడి తద్వారా అశాంతి అనే అర్ణవంలో మానవులు మునిగితేలుతూ ఉంటారు. ఆ బంధనాల నుంచి బయటపడవేసేది దైవానుగ్రహమే.

- ఎస్.ఆర్.భల్లం, 9885442642

లోకం తీరు



చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	12.0	28.0
కడప	14.0	34.0
గుంటూరు	16.0	29.0
విజయవాడ	18.0	29.7
ఒంగోలు	20.1	30.1

అమరావతిలో శ్రీవారి దివ్యక్షేత్రానికి
వచ్చేనెల 10న భూమిపూజ

- 27న కన్యాకుమారి ఆలయంలో శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ: ఈవో

తిరుమల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో శ్రీవారి దివ్యక్షేత్రం నిర్మాణానికి ఫిబ్రవరి 10న భూమిపూజ చేస్తున్నట్లు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. 6న మహాశాంతి యాగం ప్రారంభించి, 10న పూర్ణాహుతితో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తామన్నారు. ఇప్పటికే రూ.35కోట్లతో ఆలయం, మాడవీధులు, మరో 35కోట్లతో ధ్యానమందిరం, కల్యాణమంటపం, అర్చకుల క్వార్టర్లు, తోట, ఫౌంటెన్, రోడ్ల పనులకు టెండర్లు ఖరారు చేసినట్లు ఆయన శుక్రవారం తిరుమలలో చెప్పారు. కన్యాకుమారిలో సముద్రం ఒడ్డున నిర్మించిన ఆలయంలో ఈనెల 27న కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్‌లో శ్రీవారి ఆలయాన్ని మార్చి 13న ప్రారంభిస్తామన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందించి 60.65కోట్లతో పనులు చేపట్టామన్నారు. కాగా, డిసెంబరులో 23,47,802మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 1,01,68,257లడ్డూలు అందజేశామన్నారు. హుండీ ఆదాయం రూ.96.16 కోట్లు, గదుల అద్దెతో రూ.6.57కోట్లు సమకూరిందని ఈవో పేర్కొన్నారు.

నెలాఖరులో అసెంబ్లీ... 3 రోజులు భేటీ

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): జనవరి నెలాఖరులో అసెంబ్లీ సమావేశాలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మూడు రోజులపాటు... 29 నుంచి 31 వరకూ స్వల్ప వ్యవధి సమావేశాలు నిర్వహించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సచివాలయ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సంవత్సరం కావడంతో ఆనవాయితీ ప్రకారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టి అసెంబ్లీ అనుమతి తీసుకొంటారు. దాని కోసమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని సమాచారం.

పార్టిషన్ డీడ్.. చౌకగా రిజిస్ట్రేషన్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కుటుంబసభ్యుల మధ్య ఆస్తుల విభజనకు సంబంధించిన డాక్యుమెంట్లపై(పార్టిషన్ డీడ్) రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గనున్నాయి. ఈ దిశగా సీఎం చంద్రబాబు ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పుడున్న రిజిస్ట్రేషన్ చార్జీని సగానికి తగ్గించడమా?... లేదా ఒక నిర్ణీత మొత్తం దాటకుండా ఫీజు నిర్ణయించడమా?.. అనే కోణాల్లో ప్రభుత్వం ఆలోచిస్తోంది. పార్టిషన్ డీడ్ ఆస్తుల విలువ ఎంత ఉన్నా గరిష్ఠంగా రూ.20-30వేలకు మించి రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయకూడదనే ఆలోచనా చేస్తోంది.

మరో 1521 పోస్టులు

- ఈ నెలాఖరులోపు 14 ఉద్యోగ ప్రకటనలు
- క్యారీ ఫార్వర్డ్ ఖాళీలన్నీ భర్తీకి ఏర్పాట్లు
- అందరికీ సమన్యాయం జరిగేలా కసరత్తు: ఏపీపీఎస్సీ చైర్మన్





అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఏపీపీఎస్సీ మరో శుభవార్త చెప్పింది. ఈ నెలాఖరులోపు మరో 14 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని, వీటి ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాల్లోని 1521 ఖాళీలను భర్తీచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీపీఎస్సీ చైర్మన్ పిన్నమనేని ఉదయభాస్కర్ వెల్లడించారు. గత నోటిఫికేషన్లకు సంబంధించి క్యారీ ఫార్వర్డ్ అయిన పోస్టులన్నింటినీ ప్రస్తుత నోటిఫికేషన్లలో కలిపి భర్తీచేస్తామని స్పష్టం చేశారు. కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి సర్వీస్ రూల్స్‌కు సవరణలు, విద్యార్హతలు, పరీక్షల స్కీమ్, సిలబస్ తదితర అంశాలపై ప్రభుత్వం నుంచి సమాచారం రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వీలుగా గత ఏడాది సెప్టెంబరు 19న ఇచ్చిన ఉత్తర్వుల మేరకు డిసెంబరులోపు 3,255 పోస్టుల భర్తీ కోసం 21 నోటిఫికేషన్లు విడుదల చేశామని ఆయన వివరించారు. కమిషన్ కార్యదర్శి, సభ్యులతో కలిసి శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. వివిధ రిక్రూట్‌మెంట్లు, భవిష్యత్తు కార్యాచరణపై ఏపీపీఎస్సీ తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. తాము విడుదల చేసిన నోటిఫికేషన్లలోనే స్క్రీనింగ్ టెస్ట్, మెయిన్స్ పరీక్షల తేదీలతోపాటు ఖాళీల వివరాలను సైతం గతంలో కంటే భిన్నంగా క్యారీ ఫార్వర్డ్ పోస్టుల వివరాలతో సహా పొందుపరిచామన్నారు. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్లకు సంబంధించి... అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్(ఏఈఈ) పోస్టులకు 47,001 దరఖాస్తులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ పోస్టులకు 16,130; అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఏఎంవీఐ) ఉద్యోగాలకు 5411; హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టులకు 1307 దరఖాస్తులు అందాయని ఉదయ భాస్కర్ వివరించారు. మిగిలిన నోటిఫికేషన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలకు ఈ నెల 19 వరకూ దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందని, ఇప్పటి వరకూ ఆ ఉద్యోగాలకు 56,621 దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు చివరి నిమిషంలో దరఖాస్తులు చేస్తుండటం వల్ల సర్వర్‌లో సాంకేతిక ఇబ్బందులు వస్తున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు వీలైనంత త్వరగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

గ్రూప్-1 ఎంపిక ఇలా..!: గ్రూప్-1 మెయిన్స్ రాసే వారిని ఎంపిక చేసే విషయంలో యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటామన్నారు. అన్ని కేటగిరీల అభ్యర్థులకు సమన్యాయం జరిగేందుకుగాను యూపీఎస్సీ తరహాలోనే సివిల్స్ నుంచి మెయిన్స్‌కు 1:12 లేదా 1:15 నిష్పత్తిలో జనరల్‌గా అభ్యర్థులను ఎంపిక చేసేలా కటాఫ్ మార్కులను నిర్ణయించేందుకు ఏపీపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఇచ్చిందని ఉదయభాస్కర్ చెప్పారు. ఏ రిజర్వేషన్ కేటగిరీలో అయితే అందుకు తగిన సంఖ్యలో అభ్యర్థులు ఎంపిక కారో... అక్కడ కటాఫ్ మార్కులను తగ్గిస్తామని తెలిపారు.

కొత్తగా వచ్చే నోటిఫికేషన్ల వివరాలు

- డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (ఐ అండ్ పీఆర్) - 4 ఖాళీలు
- సెరీకల్చర్ ఆఫీసర్ - 13 ఖాళీలు
- ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (గ్రేడ్-3) - 60 ఖాళీలు
- అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ - 78 ఖాళీలు
- అసిస్టెంట్ డైరెక్టర్ (ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్) - 6 ఖాళీలు
- తెలుగు రిపోర్టర్ (లెజిస్లేచర్) - 5 ఖాళీలు
- ఇంగ్లిష్ రిపోర్టర్ (లెజిస్లేచర్) - 10 ఖాళీలు
- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ - 50 ఖాళీలు
- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ - 330 ఖాళీలు
- అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ - 100 ఖాళీలు
- అసిస్టెంట్ ఇంజనీర్స్ - 190 ఖాళీలు
- లెజిస్లేటివ్ ఆఫీసర్ - 3 ఖాళీలు
- రిసెర్చ్ ఆఫీసర్ - 2 ఖాళీలు
- జూనియర్ అసిస్టెంట్ -కమ్- కంప్యూటర్ అసిస్టెంట్ - 670 ఖాళీలు

2018లో వానలోటు 32%

అమరావతి, జనవరి4 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో కన్నా రబీ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైంది. ఈశాన్యంపై భారీగా ఆశలు పెట్టుకున్న రైతాంగానికి నిరాశే మిగిలింది. రాష్ట్రవ్యాప్తంగా 2018 ఖరీఫ్‌లో 82%, రబీలో 42% వర్షపాతం నమోదైంది. 2018 తొలకరి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతంలో 32% లోటు ఏర్పడింది. ఈశాన్య రుతుపవనాల సమయం అక్టోబరు 1నుంచి జనవరి 4వరకు 296 మిల్లీమీటర్ల సాధారణ వర్షం కురవాలి. కానీ... 124.1 (42%) మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. అంటే ఖరీఫ్‌లో కన్నా రబీలో వర్షపాతం భారీగా తగ్గింది. ఖరీఫ్‌లో 18 శాతమే లోటు ఉంటే.. రబీలో ఇప్పటికే 58 శాతం లోటు ఏర్పడింది. గడిచిన మూడేళ్లలో ఖరీఫ్‌లో కొంత ఆశాజనకంగా ఉన్నా, రబీలో మాత్రం వర్షపాతం బాగా తగ్గింది. 2018-19 వ్యవసాయ సీజన్‌లో అక్టోబరు, నవంబరు నెలలు పూర్తి వర్షాభావం.. జూలై, సెప్టెంబరులో తక్కువ వర్షాలు... జూన్, ఆగస్టులో సాధారణ స్థాయిలోనూ, డిసెంబరులో అధిక వర్షపాతం నమోదైంది. దీంతో రైతులు రెండు సీజన్లలోనూ ఆశించిన దిగుబడులు సాధించలేని పరిస్థితి నెలకొంది. గజ తుఫాన్ రాయలసీమకు కాసింత మేలు చేయగా... పెథాయ్ తుఫాన్ ఉత్తర కోస్తాలో తీవ్ర ప్రభావం చూపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో ఆశించిన స్థాయిలో వానలు కురవక పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో 39.53లక్షల హెక్టార్లకు 35.47లక్షల హెక్టార్లు, రబీలో 23.43లక్షల హెక్టార్లకు 15.24లక్షల హెక్టార్లలో మాత్రమే పంట సాగయింది. ఖరీఫ్‌లో 95%, ప్రస్తుత రబీలో ఇప్పటి వరకు 65% విస్తీర్ణమే సాగులోకి వచ్చింది.

కాంక్రీటు ఘట్టం రేపే!

- రేపు, ఎల్లుండి 28-30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు
- గిన్నిస్ రికార్డు ముంగిట పోలవరం
- సాధిస్తామన్న నవయుగ ఎండీ శ్రీధర్
- ప్రతి పావుగంటకు లెక్క నమోదు
- గిన్నిస్ బుక్‌లో రికార్డయ్యేదాకా వివరాలు చెప్పరు
- సలహాదారు రమేశ్‌బాబు వెల్లడి
- హాజరు కానున్న 24 మంది నిపుణులు
- 3 వేల మంది రాష్ట్ర ఇంజనీర్లు కూడా..

పోలవరం, జనవరి 4: పోలవరం ప్రాజెక్టు కాంక్రీటు పనుల్లో మరో కీలక ఘట్టం ఆదివారం చోటుచేసుకోనుంది. గిన్నిస్ రికార్డు సాధించే దిశగా నవయుగ నిర్మాణ సంస్థ అన్ని ఏర్పాట్లూ చేసింది. ప్రాజెక్టు స్పిల్ వే, స్పిల్ చానల్లో 6వ తేదీ (ఆదివారం) ఉదయం ఏడు గంటలకు ప్రారంభించి మర్నాడు ఏడో తేదీ ఉదయం ఏడు గంటల వరకు.. అంటే 24 గంటల్లో 28 వేల నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వేసేందుకు రంగం సిద్ధం చేసింది. ప్రాజెక్టు ప్రాంతంలో జరుగుతున్న పనులను నవయుగ ఎండీ చింతా శ్రీధర్, ప్రాజెక్టు సలహాదారు వీఎస్ రమేశ్‌బాబు శుక్రవారం పర్యవేక్షించారు. గిన్నిస్ రికార్డు సాధించి తీరతామని.. మరో పదేళ్ల వరకు దీనిని ఎవరూ అధిగమించలేరని శ్రీధర్ ధీమా వ్యక్తంచేశారు. 'అన్ని బ్లాస్టింగ్ పాయింట్ల వద్ద సిమెంట్ ఇసుక, కంకర, ముందస్తుగా నిల్వలు ఉంచాం. అక్కడ తయారైన కాంక్రీటును స్పిల్ చానల్, స్పిల్‌వేలో వేసే విధంగా కాంక్రీటు మిక్సర్ వాహనాల రాకపోకలకు వేర్వేరుగా దారులు ఏర్పాటు చేశాం. ప్రతి నిమిషాన్ని ఎంతో విలువైనదిగా పరిగణించి సమయాన్ని సద్వినియోగం చేసుకుని గిన్నిస్ రికార్డు సాధించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రికార్డు నమోదుకు లండన్ గిన్నిస్ బుక్‌కు సంబంధించిన ఇద్దరు అధికారులు వస్తున్నారు. పీహెచ్ డీ చేసిన మరో 8 మంది నిపుణులు న్యాయనిర్ణేతలుగా వస్తున్నారు. మొత్తం 24 మంది ఈ రికార్డును పరిశీలించడానికి రానున్నారు' అని తెలిపారు. గిన్నిస్ బుక్ అధికారులు ప్రతి 15 నిమిషాలకోసారి బ్లాస్టింగ్ పాయింట్ల వద్ద ఎంత కాంక్రీటు తయారవుతోంది.. ఏయే ప్రాంతాల్లో వేస్తున్నారు. దాని క్వాంటిటీ ఎంతనే విషయాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తారని రమేశ్‌బాబు చెప్పారు. నమోదు చేసిన వివరాలను ప్రతి గంటకు వీడియో తీసి పంపిస్తామన్నారు. వీటన్నిటినీ లండన్ నుంచి పరిశీలించి గిన్నిస్ బుక్‌లో రికార్డు చేసేవరకు వెల్లడించరని, రికార్డు పూర్తయ్యాక వివరాలు తెలియజేస్తారని వెల్లడించారు. రికార్డు నమోదు సమయంలో రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖలో ఉన్న 2,500 మంది నుంచి 3 వేల మంది ఇంజనీర్లు పోలవరం వస్తారని, ఆ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సీనియర్ మేనేజరు కాంతి, ఈఈ శ్రీనివాసరావు, పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు. కాగా.. రికార్డు పనుల పర్యవేక్షణకు వస్తున్న అధికారులకు ప్రాజెక్టు ప్రాంతం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కాఫర్ డ్యాం వద్ద ఇసుక తెన్నెలపై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

మోదీ తెలుగు జాతికి క్షమాపణ చెప్పాలి: ఉమ

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేసిన ప్రధాని మోదీ తెలుగు జాతికి క్షమాపణలు చెప్పాలని మంత్రి దేవినేని డిమాండ్ చేశారు. అవార్డు అందుకున్నాక ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ తెలుగు జాతిపై కక్షగట్టారని విమర్శించారు. జూనియర్ మోదీ జగన్, సీనియర్ మోదీ కేసీఆర్‌తో కుమ్మక్కై... 3డీ డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

దేవినేనికి సీబీఐపీ అవార్డు
అందజేసిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టుకు లభించిన ప్రతిష్ఠాత్మక సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ (సీబీఐపీ) అవార్డు-2019ను రాష్ట్ర జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అందుకున్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ప్రదానోత్సవంలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఉమ ప్రసంగిస్తూ.. ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందంటూ ఎంపిక చేసిన జ్యూరీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్ర జల వనరుల శాఖకు, కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కు ధన్యవాదాలు తెలిపారు. 'సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చుకుని సమీక్ష చేస్తున్నారు. ఇప్పటి వరకు 29 సార్లు ప్రాజెక్టును సందర్శించారు. 84 సార్లు సమీక్షించారు. 2019 డిసెంబరుకల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇప్పటి వరకు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం రూ.15380.97 కోట్లు ఖర్చు చేసింది. కేంద్రం రూ.6727.26 కోట్లే ఇచ్చింది. పెంచిన అంచనా వ్యయాలను ఆమోదించాలి' అని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మరోవైపు, కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి యూపీ సింగ్, కేంద్ర జల సంఘం చైర్మన్ మసూద్‌ను మంత్రి కలిసి తుది అంచనా లను త్వరగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత త్వరగా సాంకేతిక సలహా మండలిని సమావేశపరచాలని కోరారు.



జీఏడీ టవర్ 'రికార్డ్!'



ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనులు ముమ్మరంగా సాగుతున్న దృశ్యం

- 55 గంటల్లోనే ముగిసిన ర్యాఫ్ట్ ఫౌండేషన్
- 58 గంటల్లో టవర్ నెంబర్ 3కి పునాది
- 10 గంటల ముందే పూర్తయిన పనులు

అమరావతి/తుళ్లూరు, జనవరి 4(ఆంధ్రజ్యోతి): శాశ్వత సచివాలయ కాంప్లెక్స్‌లోని జీఏడీ టవర్(సీఎం, సీఎస్‌ల కార్యాలయం)కు సంబంధించిన ర్యాఫ్ట్ ఫౌండేషన్ రికార్డు సమయంలో పూర్తయింది! 50 అంతస్థుల భారీ టవర్‌కు చెందిన పునాది పనులు కేవలం 55 గంటల్లోనే ముగిశాయి! బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన ఈ పనులు శుక్రవారం రాత్రి 7 గంటలకు ముగిశాయి. వాస్తవానికి ఈ ఫౌండేషన్‌కు సుమారు 72 గంటల సమయం పడుతుందని నిపుణులు అంచనా వేసినా 17 గంటల ముందే పనులు పూర్తయ్యాయి. గత నెల 27న 2వ నంబర్ టవర్(40 అంతస్థులు) ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తయ్యేందుకు 65 గంటలు పట్టగా, దానికంటే పెద్దదైన జీఏడీ టవర్ పనులు 10 గంటల ముందే పూర్తవడం విశేషం. కాగా.. మంగళవారం ప్రారంభమైన 3వ నంబర్ టవర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ ప్రక్రియ కూడా శుక్రవారం(58 గంటలు) ముగిసింది.

జేఏడీ ర్యాఫ్ట్ ఫౌండేషన్ ప్రత్యేకతలు

- సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లోని 5 టవర్లలో ఒక్క జీఏడీ టవర్‌లో 50 అంతస్థులు ఉంటాయి.



- జీఏడీ టవర్ ఫౌండేషన్ కొలతలు 53 మీటర్ల పొడవు, 53 మీటర్ల వెడల్పు, 4 మీటర్ల లోతు కాగా మిగిలిన 4 టవర్ల పరిమాణం 52 మీటర్ల పొడవు, 52 మీటర్ల వెడల్పు, 4 మీటర్ల లోతు మాత్రమే.
- జీఏడీ టవర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్‌కు 11,236 టన్నుల కాంక్రీట్ పట్టగా, మిగిలిన 4 టవర్లకు సగటున అవసరమయ్యే కాంక్రీట్ ఒక్కొక్కదానికి 10,800 టన్నులు మాత్రమే.
- జీఏడీ టవర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనుల్లో సుమారు 500 మంది కార్మికులు శ్రమించారు.

కాంక్రీట్ మరింత గట్టిగా

ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తయిన జీఏడీ, 3వ నంబర్ టవర్ల పునాదికి అడుగున, పైన ప్లాస్టిక్ షీట్లు, మధ్యన 50 మిల్లీమీటర్ల థర్మోకోల్ షీట్‌ను అమర్చారు. తద్వారా కాంక్రీట్‌లోని చెమ్మ ఆవిరై పోకుండా ఉండి, లోలోపలే ఇంకిపోయి, కాంక్రీట్‌ను ఆశించిన విధంగా గట్టి పరుస్తుంది.

క్రమబద్ధీకరించుకోండి..!

- 1985 జనవరి 1 నుంచి 2018 ఆగస్టు 31లోపు కట్టిన వాటికి చాన్స్
- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మంజూరైన ప్లాన్లకు భిన్నంగా, అనధికారిక కట్టడాల క్రమబద్ధీకరణ కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి వార్త చెప్పింది. వాటి క్రమబద్ధీకరణ కోసం 'ఏపీ రెగ్యులేషన్ అండ్ పీనలైజేషన్ ఆఫ్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్టెడ్ అన్‌ఆథరైజ్డ్‌లీ అండ్ ఇన్ డీవియేషన్ టు ది శాంక్షన్డ్ ప్లాన్ రూల్స్ -2019' పేరిట విధివిధానాలను, నియమ నిబంధనలను రూపొందించింది. రాష్ట్రంలోని అన్ని నగర పాలక సంస్థలు, పురపాలకసంఘాలు, నగర పంచాయతీలు, ఏపీసీఆర్డీయే పరిధిలోని గ్రామ పంచాయతీలు(రాజధాని నగర పరిధిలోనివి మినహా), పట్టణాభివృద్ధి సంస్థల్లోని పంచాయతీలు, విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీకే- పీసీపీఐఆర్ ఎస్‌డీఏ), మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ, 'ఐలా'ల పరిధిలోని పంచాయతీలన్నింటికీ (షరతులకు లోబడి) ఈ బీపీఎస్ నిబంధనలు వర్తిస్తాయి. ఈ ప్రాంతాల్లో 1985, జనవరి 1వ తేదీ నుంచి 2018, ఆగస్టు 31 లోపు మంజూరైన ప్లాన్లను ఉల్లంఘించి లేదా అనధికారికంగా జరిపిన నిర్మాణాలను ఈ జీవో కింద క్రమబద్ధీకరించుకోవచ్చు. సదరు నిర్మాణాల యజమానులు, జీపీఏ హోల్డర్లు, రిజిస్టర్డ్ అసోసియేషన్లు నిర్ణీత ఫార్మట్‌లోని దరఖాస్తును సంబంధిత అధీకృత సంస్థ గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సనల్ ద్వారా ఆన్‌లైన్‌లో (www.bps.ap.gov.in) సమర్పించుకోవాల్సి ఉంటుంది. భవన యజమాని లేదా దరఖాస్తుదారుడు దరఖాస్తుతోపాటు రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది. పట్టణ స్థానిక సంస్థల్లో మురికివాడలుగా గుర్తించిన లేదా నోటిఫై చేయబడిన ప్రదేశాల్లో నిర్మించిన నివాస భవనాలకు అపరాధ రుసుములో 50% మినహాయింపు ఇస్తారు.


దేశంలో రక్షణ లేదంటున్న వారిపై బాంబులేయాలి



భారతదేశంలో తమకు రక్షణ లేదంటూ వ్యాఖ్యలు చేసేవారిపై బాంబులు వేయాలి. వారిపై బాంబులు వేసే శాఖను ఏర్పాటు చేసి తనను మంత్రిని చేయాలి. దేశంలో అభద్రత నెలకొందని వ్యాఖ్యలు చేసేవారంతా దేశద్రోహులే. ఇటువంటి వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి.

- యూపీ బీజేపీ ఎమ్మెల్యే విక్రం సైనీ

గుడి కోసం ఆర్డినెన్స్ పెద్ద తప్పిదం!



అయోధ్యలో రామాలయం నిర్మాణానికి మోదీ సర్కారు ఆర్డినెన్స్ తీసుకువస్తే అది పెద్ద తప్పిదమవుతుంది. ఆర్డినెన్స్‌ను సుప్రీంకోర్టులో సవాలు చేసేందుకు అవకాశాలు హెచ్చుగా ఉంటాయి. ఫలితంగా రామాలయ నిర్మాణంలో మరింత జాప్యం జరుగుతుంది.

- నిర్వాణి అఖాడాకు చెందిన మహంత్ ధరమ్‌దాస్

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్ (విజయవాడలో)		డీజిల్	
పాత ధర	రూ. 72.10	పాత ధర	రూ. 67.07
కొత్త ధర	రూ. 71.95	కొత్త ధర	రూ. 66.88
తగ్గుదల: 15 పైసలు		తగ్గుదల: 19 పైసలు	

బాటిల్ నీళ్లు సగం కల్తీ!

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్ర ప్రభుత్వం 2017-18లో దేశవ్యాప్తంగా సేకరించిన 1,123 ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ శాంపిళ్లలో 496 ఆహార భద్రత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని తేల్చింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి అశ్విని చౌబే శుక్రవారం లోక్‌సభలో వివరాలు వెల్లడించారు. ఈ కాలానికిగానూ 246 కేసులను నమోదు చేశామని.. 97 కేసుల్లో నేరాభియోగాలు మోపామని.. 135 కేసుల్లో జరిమానాలు విధించామని పేర్కొన్నారు. 2016-17లో 697 ప్యాక్‌డ్ నీటి శాంపిళ్లలో 224 శాంపిళ్లను ఆహార భద్రత, ప్రమాణాలను ఉల్లంఘించినట్లుగా తేల్చామని.. వీటిపై కేసులు నమోదు చేసామని తెలిపారు.

శాండల్‌వుడ్‌లో కొనసాగిన ఐటీ దాడులు

▸ తమిళనాట హోటళ్లలో కూడా రెండో రోజు భారీగా ఆస్తుల గుర్తింపు

బెంగళూరు/చెన్నై, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కర్ణాటక సినీ పరిశ్రమలో అగ్ర హీరోలతోపాటు నిర్మాతలు, వారి కుటుంబ సభ్యుల నివాసాలపై రెండో రోజు ఆదాయపన్ను శాఖ(ఐటీ) దాడులు కొనసాగాయి. శుక్రవారం నటులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు ఆయా బ్యాంకులను సందర్శించాయి. నిర్మాతలు రాక్‌లైన్ వెంకటేశ్, విజయ్ కరగందూర్ నివాసాలలోనూ దాడులు కొనసాగాయి. యశ్ నివాసంలో శనివారం కూడా దాడులు కొనసాగే అవకాశం ఉంది. ఇదిలావుంటే, చెన్నైకి చెందిన అంజప్పర్, శరవణ భవన్, గ్రాండ్ స్వీట్స్, హాట్ బ్రెడ్ సంస్థలు, వాటి నిర్వాహకుల నివాసాలు సహా 32 చోట్ల రెండో రోజు కూడా ఐటీ అధికారులు దాడులు కొనసాగించారు. ఆయా సంస్థలు తప్పుడు లెక్కలు చూపి రూ.కోట్ల మేర పన్నులు ఎగవేశాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ప్రకారం ఈ సంస్థలు విక్రయాలు జరపకుండా పాత జీఎస్టీ ప్రకారమే విక్రయిన్నట్లు అధికారులు గుర్తించారు.

భూమిని, పరిశ్రమలను జాతీయం చేయాలి

▸ యువత గ్రామాలకు మరలాలి: ప్రజాకవి గద్దర్

▸ పర్యావరణ ఉద్యమం రావాలి: గోరటి వెంకన్న

▸ రైతు ఆత్మహత్యలు పాలకుల పాపాలే: జయరాజ్

▸ విశాఖలో కవుల పాట.. ప్రకృతి బాట




పాట పాడుతున్న గద్దర్, వెంకన్న

విశాఖపట్నం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): భూమి కోసమే మహాభారత యుద్ధం, నక్సల్బరీ పోరాటాలు జరిగాయని, అలాంటి భూమిని, పరిశ్రమలను జాతీయం చేయాలని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం అసెంబ్లీ హాలులో జట్టు బృందం ఆధ్వర్యంలో 'కవుల పాట.. ప్రకృతి బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గద్దర్ మాట్లాడుతూ రైతు కన్నీరు పెడితే దేశం నాశనమవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రైతు సమస్యను అంతర్జాతీయ సమస్యగా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూమిని ఒక పరిశ్రమగా మార్చి వ్యాపారం చేయడమే ప్రస్తుత సమస్యలకు కారణమన్నారు. రూ.కోట్లకు పడగలెత్తిన వాళ్లే అభివృద్ధి పేరుతో భూమిని నాశనం చేస్తున్నారని, భూమిని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. భూ సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆకలి చావులు తప్పవని గద్దర్ హెచ్చరించారు. దేశంలో 67 శాతం మంది యువత ఉన్నారని, వారిలో ఒక శాతమైనా గ్రామాలకు తిరిగివచ్చి సేంద్రియ వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. భూస్వామ్యవాదాన్ని, మతోన్మాదాన్ని కొట్లాడే.. కవులు పాటలు రాయాల్సిన అవసరముందని సూచించారు. ప్రజా కవి గోరటి వెం కన్న మాట్లాడుతూ ప్రపంచమంతటా పర్యావరణ ఉద్యమం రావాల్సిన అవసరముందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే సామ్రాజ్యవాదాన్ని నిలదీసేందుకు తామెప్పుడూ ముందుంటామని చెప్పారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ రసాయనాల వినియోగం ద్వారా భూమి ప్రాణాన్ని తీస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. చాయ్‌వాలా ప్రధాని అయితే దేశాన్ని అభివృద్ధి చేస్తాడనుకుంటే చోర్‌వాలా అయ్యాడని, ప్రకృతి నాశనం, రైతు ఆత్మహత్యలు పాలకుల పాపాలేనని విమర్శించారు. కేన్సర్‌తో బాధపడుతున్న తాను సేంద్రియ ఎరువులతో పండిన ఆహార పదార్థాలు తినడం వల్లే ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండి పాటలు పాడగలుగుతున్నానన్నారు. ప్రజా గాయకుడు వంగపండు ప్రసాదరావు మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానాల వల్ల భూమి ఎలా పాడవుతుందో, రైతుల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో...జానపదాల రూపం లో ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యపర్చాల్సిన అవసరముందన్నారు. రైతుకే భూమి చెందాలని భూబాగోతం, భూసారం పాడైపోతోందన్న విషయం తెలియజేసేందుకు ఎరువుల బాగోతం రాసినట్లు చెప్పారు. జట్టు వ్యవస్థాపకుడు డి.పారినాయుడు మాట్లాడుతూ రచయితలు, కవులు, గాయకులు...పాటలు, మాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాలని సూచించారు. అనంతరం 'ఇంకో అరవై ఏళ్లే' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంగపండు రచించి, ప్రదర్శించిన ఎరువుల బాగోతం నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది.

ఇచ్ఛాపురంలో జగన్ పాదయాత్ర
ముగింపు సభ

▸ చురుగ్గా సాగుతున్న పైలాన్ పనులు


కొనసాగుతున్న పైలాన్ పనులు

ఇచ్ఛాపురం, జనవరి 04: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర విజయవంతంగా సాగిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టూర్ కో ఆర్డినేటర్ తలశిల రఘురాం తెలిపారు. 2017 నవంబరు 6వ తేదీన ఇడుపుల పాయ నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర.. ఈ నెల 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియనుందని చెప్పారు. ఇచ్ఛాపురంలో జరుగుతున్న పైలాన్ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. మొత్తం 134 నియోజకవర్గాల్లో 341 రోజుల్లో.. 3,648 కిలోమీటర్ల మేర జగన్ పాదయాత్ర సాగిందని పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో నిర్వహించే ముగింపు సభను విజయవంతం చేయాలని రఘురాం పిలుపునిచ్చారు.

టీచర్‌పై సీఐ ప్రతాపం

▸ స్టేషన్‌కు తీసుకొచ్చి కుళ్లబొడిచిన వైనం

రాజంపేట అన్నమయ్య సర్కిల్, జనవరి 4: ఓ టీచర్‌పై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రతాపం చూపాడు. స్టేషన్‌కు తీసుకొచ్చి.. దుస్తులు విప్పేసి కసి తీరా కొట్టాడు. కడప జిల్లా రాజంపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేటలో ఇటీవల దివాలా తీసిన చిట్ ఫండ్ కంపెనీ డైరెక్టర్‌ను పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చారు. అతడికి నందలూరులో కాంట్రాక్ట్ డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న వి.శివయ్య జామీను ఇచ్చి బయటకు తీసుకువచ్చారు. ఆ డైరెక్టర్ మళ్లీ స్టేషన్‌కు వెళ్లకపోవడంతో శివయ్యకు బుధవారం రాత్రి సీఐ కబురు పంపారు. తన తల్లిని ఆస్పత్రికి తీసుకెళ్లాల్సి రావడంతో శివయ్య స్టేషన్‌కు వెళ్లలేకపోయాడు. దీంతో గురువారం తెల్లవారుజామున శివయ్యను పట్టణ సీఐ సూర్యనారాయణ స్టేషన్‌కు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన శివయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో.. ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనకు సిద్ధమయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, టీచర్ల ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి తదితరులు ఆస్పత్రికి చేరుకొని శివయ్యను పరామర్శించారు. జరిగిన ఘటనపై మేడా మల్లికార్జునరెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

రేపు కలికిరి సైనిక పాఠశాల ప్రవేశ పరీక్షలు

కలికిరి, జనవరి 4: చిత్తూరు జిల్లా కలికిరి సైనిక పాఠశాలలో 2019-20 విద్యా సంవత్సరానికి ఆరు, తొమ్మిదవ తరగతుల్లో ప్రవేశానికి ఆదివారం అర్హత పరీక్షలు జరుగనున్నాయి. ఆరవ తరగతిలో 70 సీట్లు, తొమ్మిదవ తరగతిలో 8 సీట్లు అందుబాటులో వున్నాయి. అర్హత పరీక్షల్లో సాధించిన మార్కులు, ఆపై నిర్వహించే శారీరక వైద్య పరీక్షల నిర్ధారణ ఫలితాల్లో అర్హతల ఆధారంగా ఈ సీట్లను భర్తీ చేయనున్నారు. ఆదివారం జరిగే పరీక్షల కోసం కలికిరి సైనిక పాఠశాల పరిధిలోనికి వచ్చే కలికిరి, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, ఒంగోలు పట్టణాల్లో మొత్తం 12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తొమ్మిదవ తరగతి పరీక్షకు మొత్తం 960 మందికి, ఆరవ తరగతికి 3,324 మందికి హాల్‌టికెట్లు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ కెప్టెన్ విక్రాంత్ కిశోర్, అఫిషియేటింగ్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ కల్నల్ ఇషాని మైత్ర తెలిపారు.

ట్రంప్ వాచాలత!

నరేంద్రమోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు పలువురికి తీవ్ర ఆగ్రహం కలిగించాయి. మోదీ తనను కలిసినప్పుడల్లా అఫ్ఘానిస్థాన్‌లో భారతదేశం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెబుతుంటారని, ఎంతమంది వాడతారో తెలియని ఈ లైబ్రరీ కూడా ఒక సాయమేనా? అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. 'అబ్బో! మీ లైబ్రరీ సాయానికి చాలా థాంక్స్' అని మనం అనాలన్నమాట!' అని కూడా వెటకరించారు. తాను ఆశించిన రీతిలో అఫ్ఘానిస్థాన్ విషయంలో భారత్ చొరవచూపడం లేదన్న ఆక్రోశం కూడా ఇందుకు ఓ కారణం కావచ్చు. సిరియా, అఫ్ఘానిస్థాన్ నుంచి ట్రంప్ నిర్ణయించిన ఉపసంహరణలు దేశీయంగా వివాదస్పదమైన నేపథ్యంలో, ఇతరదేశాలకు అమెరికా చేస్తున్న సహాయంపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా దేశాలన్నీ కబుర్లతో కాలక్షేపం చేస్తుంటే అమెరికా ఒక్కటే భారాన్నంతా మోస్తున్నదని ట్రంప్ చెప్పదలుచుకుంటే అభ్యంతరం లేదు కానీ, ఒక దేశాధినేతను ఇలా మాటలతో అవమానించడం అత్యంత దుర్మార్గం.

చిన్న చిన్న సహాయాలను సైతం అందరూ గొప్పలుగా చెప్పుకుంటుంటే, ఆరువేల మైళ్ళ దూరంలో ఉన్న మనం మాత్రం వేలాదిమంది సైనికులను మోహరించి, కోట్లు ఖర్చుపెడుతూ వేరొకరికి ఉపయోగపడుతున్నామన్నది ట్రంప్ మాటల సారాంశం. దీనిని తనవారి ముందు నొక్కిచెప్పుకొనడంలో భాగంగానే ఆయన మోదీ లైబ్రరీని ఉదాహరించి ఉండవచ్చు. ఇంతవరకూ అఫ్ఘానిస్థాన్‌కు భారత్ చేసిన సహాయం ఇదొక్కటే అని ఆయన ఉద్దేశం కాకపోవచ్చు. మోదీ తన హయాంలో జరిగిన ఈ సహాయాన్ని మాత్రమే పలుమార్లు ప్రస్తావించినందున ఇదీ ఒక సహాయమేనా? అని ట్రంప్ ఇలా ఎగతాళి చేసి ఉండవచ్చును. గతంలో జరిగిన సహాయాన్ని మోదీ ఉద్దేశపూర్వకంగా ప్రస్తావించకపోయినా, ట్రంప్‌ను విమర్శించే పేరిట కాంగ్రెస్ తన హయాంలో ఇప్పటివరకూ అఫ్ఘానిస్థాన్‌కు భారత్ ఎంతటి సహాయం చేసిందో ఇప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ఏకరువు పెడుతున్నది. మా ప్రధానిని ఇన్నేసి మాటలంటారా? అంటూ మన్మోహన్ సింగ్ హయాంలోనూ అంతకుముందూ చేసిన ఆర్థిక సహాయాన్ని, జరిపిన నిర్మాణాలను విప్పిచెబుతున్నది. ట్రంప్ ఉదహరించిన గ్రంథాలయం ఇప్పటికే ఉన్నదా లేక నిర్మాణ దశలోనే ఉన్నదా అన్నది అటుంచితే, భారతదేశం ఇదొక్కటే అఫ్ఘానిస్థాన్‌కు ఇచ్చిందని అఫ్ఘాన్లు ఎవరూ అనుకోరు. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే మా మధ్య చిచ్చుపెట్టకండి అంటూ అఫ్ఘాన్లు సామాజిక మాధ్యమాల్లో రెచ్చిపోయారు. భారత్ మాకు అత్యంత సన్నిహిత, విశ్వసనీయ మిత్రుడు అంటూ అనేకులు పోస్టులు చేశారు. మూడేళ్ళక్రితం ఆరంభమైన 600కోట్ల విలువైన అఫ్ఘాన్ పార్లమెంటు భవనం, 900కోట్లు ఖర్చుచేసిన డెలారామ్–జరంజ్ హైవే, హీరత్‌లో రెండువేల కోట్ల ఖర్చుతో పూర్తయిన సల్మాడ్యామ్ ఇత్యాదివి భారత్ సహకారానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయి. అఫ్ఘానిస్థాన్‌లో ఒక పెద్ద ప్రాంతాన్ని దుర్భిక్షం నుంచి, దేశాన్ని విద్యుత్ కష్టాలనుంచి బయటపడవేసినందుకు సల్మాడ్యామ్ పేరును భారత్–అఫ్ఘాన్ ఫ్రెండ్‌షిప్ డ్యామ్‌గా మార్చిన విషయం తెలిసిందే. కాంధహార్‌లో స్టేడియం, పలు పురాతన భవనాల పునరుద్ధరణ వంటి చర్యలతో పాటు భద్రతారంగంలో సహాయం, శిక్షణలోనూ భారత్ పాత్ర ఉన్నది. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, సాగు తాగునీరు వంటి రంగాల్లోనూ సహకారం సాగుతున్నది. ట్రంప్ వ్యాఖ్యల పుణ్యమాని ఇప్పుడు మన పాలకులు భారత ప్రభుత్వం రెండు దశాబ్దాలుగా ఎన్నివేల కోట్లు ఇచ్చిందో, ఎన్ని నిర్మాణాలు చేసిందో చచ్చినట్లు చెప్పుకోవలసి వస్తున్నది. తన లైబ్రరి మాత్రమే కాక, గతంలో జరిగిన సహాయసహకారాలను కూడా మోదీ అప్పుడప్పుడు ట్రంప్‌కు గుర్తుచేసి ఉంటే ఆయన ఇప్పుడు ఈ మాట అనేవారు కాదు, ప్రపంచస్థాయిలో మన పరువు పోయేదీ కాదు. రష్యా ఇప్పుడు ట్రంప్‌కు మిత్రదేశమే కావచ్చును కానీ, అఫ్ఘానిస్థాన్‌ను దారిలో పెట్టడానికి ప్రయత్నించి సోవియట్ యూనియన్ చావుదెబ్బతిన్నదన్న వ్యాఖ్య అఫ్ఘాన్లకు ఆగ్రహం కలిగిస్తున్నది. సోవియట్ యూనియన్ చొరబాటును కప్పిపుచ్చుతూ, 20లక్షలమంది మరణాలను సమర్థిస్తూ తమ ఆత్మగౌరవ పోరాటాన్ని ట్రంప్ అవమానించారని వారు భావిస్తున్నారు. ప్రచ్ఛన్నయుద్ధకాలంలో అమెరికా, రష్యాలు రెండూ అఫ్ఘానిస్థాన్‌తో ఎలా ఆడుకున్నాయో, ముజాహిదీన్లు ఎవరో, తాలిబాన్లు ఎలా పుట్టుకొచ్చారో కాస్తంత తెలుసుకొని ట్రంప్ వ్యాఖ్యానించి ఉంటే బాగుండేది. ఏ అంశంపైనా నిర్దిష్టమైన అవగాహన లేకుండా, ఎదుటిమనిషి మీద కించిత్తు గౌరవం లేకుండా చిత్తం వచ్చినట్లు మాట్లాడటంలో ట్రంప్ అందెవేసిన చేయి.

ఏదీ ప్రగతి, మోదీజీ?

■ పి. చిదంబరం



'పళని' పలుకు

ప్రగతి ఎక్కడ? పాలకుల మాటల్లోనే కానీ ప్రజల జీవితాల్లో కన్పించడం లేదే? ప్రపంచపు అత్యంత కాలుష్య నగరాలలో ఒకటైన ఢిల్లీ నుంచి నేనిది రాస్తున్నాను. ఇక్కడ ఇంకా శీతాకాలమే. గత వారం ఇదే కాలమ్‌లో నేను ప్రస్తావించిన వసంతం ఆగమనానికి ఇంకా పలు వారాల వ్యవధి ఉన్నది.

ఇటీవల శాసనసభా ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాలలోనూ భారతీయ జనతా పార్టీ పరాజయం పాలయినప్పటికీ ఆ పార్టీ నాయకత్వం కయ్యానికి కాలు దువ్వుతూనే ఉన్నది; పార్లమెంటును ధిక్కరిస్తోంది; రాజ్యాంగ సంస్థలను ఏవగించుకుంటోంది. కొత్త సంవత్సరం మొదటి రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏమన్నారో చూడండి: 'తెలంగాణ, మిజోరం రాష్ట్రాలలో బీజేపీ గెలుస్తుందని ఎవరూ చెప్పలేదు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజాతీర్పు స్పష్టంగా ఉన్నది. అక్కడ బీజేపీ ఓడిపోయింది అయితే రెండు రాష్ట్రాల–రాజస్థాన్, మధ్యప్రపదేశ్–లో హంగ్ అసెంబ్లీ ఉన్నది'.

హంగ్ అసెంబ్లీ అంటే ఏమిటి? సభలోని ఏ పార్టీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఉంటే అప్పుడు ఆ సభను హంగ్ అసెంబ్లీ అంటారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పూర్తిగా ఎటువంటి అవకాశం లేని పార్టీ బీజేపీ; అటువంటి అవకాశమున్న పార్టీ భారత జాతీయ కాంగ్రెస్. మూడు రాష్ట్రాలలో తన మార్గంలో పూర్తిగా ఎటువంటి అవరోధాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. నేను దీనిని నిర్ణయాత్మక తీర్పు అంటాను. ఇది ఎంతమాత్రమూ హంగ్ అసెంబ్లీ కాదు, కానే కాదు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ 34 సీట్లను కోల్పోయింది (ఈ రాష్ట్ర శాసనసభలో ఆ పార్టీ బలం 49 నుంచి 15కి తగ్గిపోయింది). మధ్యప్రదేశ్‌లో 56 సీట్లను కోల్పోయింది (ఈ రాష్ట్ర అసెంబ్లీలో బీజేపీ బలం 165 నుంచి 109కి తగ్గిపోయింది) రాజస్థాన్‌లో 90 సీట్లను కోల్పోయింది (ఈ రాష్ట్ర శాసనసభలో బీజేపీ బలం 163 నుంచి 73కి పడిపోయింది). ఈ పరాజయాలు బీజేపీని ప్రజలు నిర్ద్వంద్వంగా, నిర్ణయాత్మకంగా తిరస్కరించడమే కాదూ?

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల గురించి నరేంద్ర మోదీ విశ్లేషణతో ఏకీభవిస్తున్నవారు దాదాపుగా ఎవరూ లేరు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు సైతం అంతర్గతంగా భిన్నాభిప్రాయం ఉన్నది. మూడు కీలక రాష్ట్రాలలో బీజేపీ అధికారాన్ని కోల్పోవడం ఒక పెద్ద పరాజయమని ఆరెస్సెస్ భావిస్తోంది. కనుకనే హిందూత్వ భేరీలు మోగిస్తోంది. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ఆర్డినెన్స్ జారీ చేయాలని సంఘ్ పరివార్ డిమాండ్ చేస్తోంది. సరే, మోదీ ఇంటర్వ్యూ ఏమిటి? పదవీ కాలం గడువు అయిపోవచ్చింది కదా. తన పాలనలో దేశం సాధించిన ప్రగతిపై ప్రజలకు ఆయన నివేదించిన నివేదిక అని మీడియా అభివర్ణించింది. ప్రజలూ ఆ విధంగానే భావించారు. మోదీ సమర్పించిన ప్రగతి నివేదిక రెండు విధాలుగా ముఖ్యమైనది. ఒకటి–ప్రధానమంత్రి ఏ విషయాలపై ఏమి చెప్పారో మనకు తెలుస్తుంది; రెండు– ఆయన చెప్పనిది ఏమిటి? అనేది మనకు అర్థమవుతుంది. మోదీ ప్రస్తావించిన వాటినీ, వదిలివేసిన వాటినీ నిశితంగా చూద్దాం.

ముందుగా మోదీ ప్రస్తావించిన అంశాలు: పెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్టీ), సర్జికల్ దాడులు, మూక హత్యలు, డాక్టర్ ఉర్జిత్ పటేల్ రాజీనామా, శబరిమల, ట్రిపిల్ తలాక్ బిల్లు, రాఫెల్, రైతు రుణాల రద్దు, మహాగట్‌బంధన్ (ప్రతిపక్ష పార్టీల కూటమి). తన స్వతసిద్ధ స్వభావానికి అనుగుణంగానే ఆయన ఏ విషయంలోనూ తప్పు చేసినట్టు అంగీకరించలేదు. తమ ప్రభుత్వం ప్రతి రంగంలోనూ సక్రమ, ప్రశస్త నిర్ణయాలు తీసుకుందని ఆయన ఉద్ఘాటించారు. 'ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు తనకు అపారంగా ఉన్నాయని' నరేంద్ర మోదీ అన్నారు. చేసిన తప్పులను అంగీకరించని వాళ్ళను ఎలా అర్థం చేసుకోవాలి? అటువంటివారి విషయంలో నేను బహుజాగ్రత్తగా ఉంటాను. పెద్ద నోట్ల రద్దు మహా తప్పిదం. జీఎస్టీ పూర్తిగా లొసుగుల మయం. పైగా దాన్ని హడావుడిగా అమలుపరచడంలో చోటుచేసుకున్న అవకతవకల వల్ల అది వ్యాపారవర్గాల వారిని అనేక అవస్థల పాలు చేసింది. సర్జికల్ దాడులు అద్వితీయమైనవేమీ కాదు. పైగా వాటివల్ల చొరబాట్లు, ఉగ్రవాద కార్యకలాపాలు ఇసుమంత కూడా ఆగిపోలేదు. ముమ్మారు తలాక్ బిల్లులో పక్షపాతం కన్పిస్తోంది. రాఫెల్ ఒప్పందం ఎవరికి ఉపయోగపడుతోంది? భారత వాయుసేన అవసరాలను తీర్చడానికిగానీ, ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్‌కు లబ్ధిని సమకూర్చడానికిగానీ అది దోహద పడదు. వ్యవసాయరంగంలో అనుసరించిన తప్పుడు విధానాల ఫలితంగా రైతు రుణాల రద్దు అనివార్యమయింది.

ఇక ఇప్పుడు ప్రధానమంత్రి తన ఇంటర్వ్యూలో ప్రస్తావించకుండా వదిలివేసిన అంశాలను పేర్కొంటాను. అవి: పెరిగిపోతోన్న నిరుద్యోగం, వ్యవసాయ రంగ దుస్థితి, రైతుల ఆత్మహత్యలు, మహిళా భద్రత, నిఘా బృందాలు, నిర్భీతిగా చట్టోల్లంఘనలు, జమ్మూ–కశ్మీర్ పరిణామాలు, ఆర్థికవ్యవస్థ స్థితిగతులు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎమ్ఎస్ఎమ్ఇ) మూసివేత; అసంపూర్ణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులు, దివాలా తీస్తున్న కంపెనీలు, రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు భర్తీ లో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో వైఫల్యాలు, ప్రభుత్వం నుంచి ప్రముఖ ఆర్థిక వేత్తల నిష్క్రమణ. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రియర్–వ్యూ అద్దంలో చూస్తూ కారు నడుపుతున్న వ్యక్తిలా వ్యవహరించారనే అభిప్రాయం నాకు కలిగింది. ఆయన ఎంతసేపూ గతం గురించే మాట్లాడారు. భవిష్యత్తు గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. భవిష్యత్తులోకి మోదీ తన దృష్టిని సారించలేకపోతున్నారు. ప్రజలను ఆవహించిన నిరాశా నిస్పృహలను తొలగించి వారిలో ఆశాభావాన్ని నింపేందుకుగానీ, సమస్యల ఊబి నుంచి దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించడానికి గానీ ఆయన కొత్తగా ప్రతిపాదించినదేమీ లేదు. ప్రగతి సాధనలో ఆయన పూర్తిగా విఫలమయ్యారు.



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతసేపూ గతం గురించే మాట్లాడారు. భవిష్యత్తు గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. భవిష్యత్తులోకి మోదీ తన దృష్టిని సారించలేకపోతున్నారు. ప్రజలను ఆవహించిన నిరాశా నిస్పృహలను తొలగించి వారిలో ఆశాభావాన్ని నింపేందుకుగానీ, సమస్యల ఊబినుంచి దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించడానికి గానీ ఆయన కొత్తగా ప్రతిపాదించినదేమీ లేదు. ప్రగతి సాధనలో మోదీ పూర్తిగా విఫలమయ్యారు.

కొత్త సంవత్సరంలోనూ ఏమీ మారలేదు. మార్పు ఏదైనా వచ్చేట్టు కన్పించడం లేదు. జనవరి 2న లోక్‌సభలో రాఫెల్ ఒప్పందంపై చర్చలో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. రాఫెల్‌పై చర్చ జరుగుతున్న సమయంలో ప్రధానమంత్రి సభలో లేరు. రక్షణ మంత్రి మౌనంగా ఉండిపోయారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడారు గానీ కీలక ప్రశ్నలలో ఏ ఒక్కదానికీ సమాధానమివ్వలేదు. వసంతం ఆగమనానికి ఇంకా పది వారాల వ్యవధి ఉన్నది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోగా ప్రభుత్వం నుంచి ప్రజలు ఆశించగలిగేదేమిటి? నేను ఊహాగానం మాత్రమే చేయగలను. త్వరలో వివిధ అంశాలలో ప్రజలు ఆశిస్తున్న విధంగా మార్పులు రాబోతున్నాయని అధికార వర్గాలు పదే పదే చెబుతున్నాయి. ప్రజల వైఖరిని సానుకూలం చేసుకోవాలంటే ప్రభుత్వం ఏదో ఒకటి చేసి తీరాలి. ప్రభుత్వమూ అందుకు సంసిద్ధంగా ఉన్నట్టు కన్పిస్తోంది. శుక్రవారం నాడు నేనీ వ్యాసం రాస్తున్న సమయంలో ప్రభుత్వం తీసుకోనున్న వివిధ నిర్ణయాల గురించి చూచాయగా తెలిసింది. రైతులకు వడ్డీలేని పంట రుణాలు ఇవ్వడం, సన్నకారు చిన్నకారు రైతులకు నగదు బదిలీ చేయడం మొదలైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోనున్నదని తెలుస్తోంది. రైతుల సంక్షేమానికి తోడ్పడే నిర్ణయాలే ఇవి. అయితే రైతులకు వడ్డీలేని పంట రుణాలు సమకూర్చమని ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రభుత్వం ఆదేశించగలదు. అయితే సన్నకారు చిన్నకారు రైతులకు నగదు బదిలీ చేయడానికి అవసరమైన డబ్బును ఎక్కడ నుంచి సమకూర్చుకుంటుంది? రాజకీయ అగత్యం గనుక రైతులకు 'సహాయక చర్యలను' ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఇందులో సందేహం లేదు. భారీ రుణం తీసుకోవడం ద్వారా ఆ చర్యలను అమలుపరుస్తుంది. తద్వారా రాజకీయ ప్రతికూలతలను తొలగించుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఇంతా చేసినా ప్రజల వైఖరిలో మార్పు కన్పించని పక్షంలో అయోధ్యలోని వివాదాస్పద స్థలంలో రామాలయం నిర్మాణానికి ఆర్డినెన్స్ జారీ చేస్తుంది! సాధారణంగా ఎన్నికలకు పదివారాల ముందు ప్రభుత్వం చేపట్టే ఎటువంటి చర్యలనైనా ప్రజలు సందేహిస్తారు. పాలకుల చిత్తశుద్ధిని సంశయిస్తారు. ఈ స్వల్పవ్యవధిలో పాలకులు ఏమి చేసినప్పటికీ సార్థకమైన ప్రగతిని సాధించడంలో మోదీ ప్రభుత్వం విఫలమయిందని ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిన భావన మాత్రం చెరిగిపోదు.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

బుధవారంనాడే దర్బారు జరగాలి

పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్ర పురంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం గిరిజనులకు సౌకర్యమైన బుధవారం రోజున గిరిజన దర్బారును అధికారులు నిర్వహిస్తున్నారు. ఆ రోజున అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరై గిరిజనుల సమస్యలను పరిష్కారం చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు అధికారులు బుధవారం దర్బారును సోమవారం రోజుకు మార్చారు. ఈ మార్పుకు కారణం ఏమిటో వారు చెప్పలేదు. ఇలా మార్చడమంటే గిరిజన ప్రజలకు అధికారులు దొరక్కుండా తప్పుకోవడమే. ఐటీడీఏ చుట్టుపక్కల గిరిజన గ్రామాలవారు బుధవారం కన్నాపురంలో జరిగే వారపు సంతకు వచ్చి, కావాల్సిన సరుకులను కొనుక్కుని దర్బారుకు హాజరై సమస్యలు విన్నవించుకునే వారు. రోడ్లు, రవాణా సౌకర్యం లేని గ్రామాలనుండి కాలి నడకన లేదా ప్రైవేట్ వాహనాలకు అధిక రేట్లు చెల్లించి వస్తుంటారు. ఇప్పుడు అధికారుల నిర్ణయం వలన గిరిజనులు సోమవారం రోజున ప్రత్యేకంగా రావాల్సి ఉంటుంది. నిజానికి అధికారులు గిరిజన గ్రామాలకు వెళ్ళి కష్ట సుఖాలను తెలుసుకొని పరిష్కరించాల్సింది పోయి ఆదివాసులనే తమ వద్దకు దర్బారు పేరుతో రప్పించుకుంటున్నారు. ఈ మధ్య విలీన మండలాల నిర్వాసితుల సమస్యల పేరుతో బుధవారం రోజున కూడా అధికారులు అందుబాటులో వుండకుండా ఏలూరు, అమరావతి వెళ్ళిపోతున్నారు. అంతంతమాత్రంగా జరుగుతున్న దర్బారులో ఉదయం వినతి పత్రాలు పట్టుకొని వచ్చి సాయంత్రం వరకూ నిరీక్షించి గిరిజనులు వెనక్కి పోతున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి. బుధవారం రోజునే దర్బారు నిర్వహించాలని గిరిజనులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు.

– పొరండ్ల శ్రీనివాస్

హేతువాదసంఘాల మహాసభలు

సామాజిక రుగ్మతల నిర్మూలనతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో పనిచేస్తున్న దేశంలోని సుమారు 60 హేతువాద నాస్తిక, మానవవాద, సైన్సు వాదసంఘాలతో కూడిన 'జాతీయ హేతువాద సంఘాల సమాఖ్య (ఫిరా)' ఈనెల 5 ,6 తేదీలలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో తన 11 వ మహాసభలను నిర్వహించు కుంటున్నది. జాతీయనాయకుల ప్రసంగాలు, భవిష్యత్తులో మూఢనమ్మకాల నిర్మూలన కార్యక్రమాల అమలు ఎలా ఉండాలి అన్న విషయంపై చర్చ జరుగుతుంది. ఈ రంగంలో పని చేస్తున్న మేధావులు, శాస్త్రవేత్తల ప్రసంగాలు ఉంటాయి. 2016 డిసెంబరు 23 న కేంద్రప్రభుత్వం దేశవ్యాపితంగా మూఢనమ్మకాల నిర్మూలన కొరకు రాష్ట్ర ప్రభుత్వాలను సలహాలను అడిగింది. మరి రాష్ట్రాలు ఏ సలహాలు ఇచ్చాయో అడుగుదాం. అభ్యుదయ సంఘాలు అన్నీకలసి పోరాడవలసిన అవసరం నేడు ఎంతైనా వుంది. ఈ సభలను విజయవంతం చేద్దాం.

– ఆంధ్రప్రదేశ్ హేతువాదసంఘం

ఆంధ్రకు అన్నిటా అన్యాయమే!

విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన చట్టంలోని అంశాలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మోదీ ప్రభుత్వం తీరని ద్రోహం తలపెట్టింది. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లినీ బిడ్డనీ వేరు చేశారని, ఏపీ విభజన అన్యాయమని గొంతెత్తి అరిచిన మోదీ.. ఆ తర్వాత తిరుపతి బహిరంగ సభలో కొండపైనున్న కలియుగ ప్రత్యక్ష దైవం వెంకన్న సాక్షిగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని మాట ఇచ్చారు. ఆ మాటను, ఆ హామీని పూర్తిగా విస్మరించారు. ఏపీని అన్ని రకాలుగా ఆదుకుంటామని ప్రగల్భాలు పలికారు. అవన్నీ నీటి మూటలే అని తేలిపోయాయి. ప్రత్యేక హోదాకి బదులు ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామని దానికి కూడా మంగళం పాడేశారు. ఇప్పుడేమో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవట్లేదంటున్నారు. కేవలం ఒడిశాలో రాజకీయ ప్రయోజనాల కోసమే విశాఖకు రైల్వేజోన్ ఇవ్వడం లేదు. ఢిల్లీని మించిన రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోదీ, అమరావతి శంకుస్థాపనకు రెండు ముంతల్లో మట్టి, నీరు తెచ్చి ఏపీ ప్రజల నోట్లో మట్టికొట్టారు. ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఇంతవరకు ఫైనల్ ప్రాజెక్ట్ డిజైన్ రిపోర్ట్‌ను ఓకే చేయలేదు. వీటితోపాటు 30 వరకు వివిధ విద్యాసంస్థల నిర్మాణానికి కేంద్రం నుండి సుమారు 12 వేల కోట్ల రూపాయలు రావాలి. ఇప్పటిదాకా వీటికి వెయ్యి కోట్లు కూడా కేటాయించలేదు. ఇలా అయితే, ఈ ప్రాజెక్టులు అన్ని పూర్తి కావడానికి కనీసం పదేళ్లు పడుతుంది. విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా రాయలసీమలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయకుండా నాటకాలాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా నిర్మాణం చేపట్టేందుకు పునాదిరాయి వేసే వరకు మౌనంగా ఉన్న వారు ఇప్పుడు ప్రాసెస్‌లో ఉందంటున్నారు. వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన నిధులను ఎగ్గొట్టారు. కరువు నిధుల కేటాయింపులో పక్షపాతం చూపుతున్నారు. ఇలా ఏ విషయంలో చూసినా ఏపీకి అన్యాయమే జరిగింది, జరుగుతోంది. దీనిపై పార్లమెంట్‌లో ఒక్క మాటా మాట్లాడలేదు మోదీ. దీనిపై కాంగ్రెస్, టీడీపీ ఎంపీలు కలిసి పార్లమెంటులో ఘోషించినా, నెత్తి నోరు బాదుకున్నా, సభను అడ్డుకునే ప్రయత్నం చేసినా, ప్లకార్డులు, నిరసనలు వ్యక్తం చేసినా.. చివరికి అవిశ్వాస తీర్మానం తీసుకువచ్చినా ఆయన తీరు మారలేదు.

మరోపక్క రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న మోదీ సర్కారును వైకాపా అధినేత వైఎస్ జగన్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ఎందుకు నిలదీయడం లేదు? రాష్ట్ర ప్రయోజనాలు వీరికి పట్టవా? ఈ రెండు పార్టీల వ్యవహార శైలి చూస్తుంటే బీజేపీకి ఎ, బీ టీముల్లా పనిచేస్తున్నారన్న అనుమానం కలుగుతోంది. వీరికి తోడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. హైకోర్టు విభజనపై పలుమార్లు ఢిల్లీ పోయి మోదీతో మంతనాలు సాగించిన ఆయన 9, 10 షెడ్యూలు సంస్థలు, ఆస్తుల పంపకంపై పెదవి విప్పరేం? ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదాకు ఇవ్వాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన ఎక్కడైనా మాట్లాడారా? ఎన్నికలయ్యాక ఇవ్వాల్సిందేనంటున్నారు. తెలంగాణ మంత్రి హరీశ్‌రావు ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే.. తెలంగాణకు పరిశ్రమలు రావని, ఉన్నవి ఊడిపోతాయని చెప్పలేదా? ప్రత్యేక హోదా సహా విభజన చట్టం అమలుపై పార్లమెంటులో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు మోదీపై అవిశ్వాస తీర్మానం పెడితే.. కేసీఆర్ తన ఎంపీలచేత అడ్డుకున్నారు. ఓటింగ్ సమయంలో కూడా మోదీకి అనుకూలంగా వ్యవహరించారు. ఆంధ్రులను, ఆంధ్ర నాయకులను తిట్టకుండా రోజు గడవని కేసీఆర్ ఏపీకి వస్తే.. నీరాజనాలు పలికే వారు కూడా ఆంధ్ర గడ్డపై ఉన్నారంటే అంతకంటే దౌర్భాగ్యం ఇంకేమన్నా ఉందా? తెలంగాణలో టీఆర్ఎస్ గెలిస్తే ఇక్కడ స్వీట్లు పంచుకుంటారా? వీరందరినీ రాష్ట్ర ద్రోహులుగానే జమ కట్టాల్సి వస్తుంది. రాజకీయంగా కొట్లాడుకున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఒకే మాటపై ఉండాలన్న ఇంగితం మరచి ప్రవర్తిస్తే ఎలా? ఇక పార్లమెంటులో మోదీ సర్కారును నిలదీయాల్సిన తన ఎంపీల చేత వ్యూహాత్మకంగా రాజీనామా చేయించిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లుతుంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన వ్యక్తి, అసెంబ్లీని వదిలేసి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రజలకు జగన్ ఇస్తున్న హామీలు చూస్తుంటే దేశ బడ్జెట్‌కూడా సరిపోదు. అలవి కాని వాగ్దానాలతో అధికారమే పరమావధిగా రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్నారు. అవినీతి కేసులనుంచి విముక్తి పొందడం కోసం ఏపీని అడుగడుగునా ఇబ్బందుల పాలు చేస్తున్న మోదీ సర్కారుకు కొమ్ము కాయడాన్ని ఏపీ ప్రజలు సహించబోరు.



ఏ విషయంలో చూసినా నవ్యాంధ్రప్రదేశ్‌కు అన్యాయమే జరిగింది, జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విషయమై పార్లమెంట్‌లో ఒక్క మాటా మాట్లాడలేదు!

దేశంలో తనకు ఎదురేలేదని విర్రవీగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ అంటే వెన్నులో వణుకు పుడుతున్నది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు కుంభకోణం సహా మోదీ సర్కారు దగా కోరు విధానాలను ప్రశ్నించడం ద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రజల మనసు గెలుచుకున్నారు. ప్రత్యేకించి ఏపీకి జరుగుతున్న అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు లోపల, వెలుపలా కాంగ్రెస్ చేసిన పోరాటాన్ని ఐదు కోట్ల మంది ఆంధ్రులు గుర్తించారు. ఆం.ప్ర.కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని తాము అధికారంలోకి రాగానే మొదటి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడంపైనే ఉంటుందని రాజకీయ ప్రయోజనాలను సైతం పక్కనబెట్టి తెలంగాణాలో సైతం ప్రకటించడం ద్వారా రాహుల్ ఏపీపై తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. మోదీ గ్రాఫ్ పడిపోవడం.. రాహుల్ గాంధీ గ్రాఫ్ పెరగడం శుభ సూచకం.

■ కొలనుకొండ శివాజీ

ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి, ఏఐసీసీ సభ్యులు.


క్రికెట్ సౌందర్యమూ జీవిత వాస్తవాలూ

■ రామచంద్ర గుహ



గతానుగతం

ఇంగ్లాండ్ క్రికెట్ మాజీ కెప్టెన్ జాన్ మైఖేల్ బ్రియర్లీ (జననం 1942) ఒక విశిష్ట వ్యక్తి. 'ప్రజలలో బ్రియర్లీకి ఒక ఉన్నత స్థానమున్నద'ని ఆయన గురించి ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ రాడ్నే హాగ్ వ్యాఖ్యానించారు. క్రికెట్ జీవితం నుంచి ఇరువురూ నిష్క్రమించిన చాలా కాలం తరువాత రాడ్నే హాగ్ తాను నిర్వహిస్తున్న ఒక రేడియో కార్యక్రమానికి బ్రియర్లీను ఆహ్వానించారు. బ్రియర్లీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్ జీవితాన్ని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో వికెట్ కీపర్‌గా ప్రారంభించారని తెలుసుకున్న రాడ్నే హాగ్ ఆ రేడియో కార్యక్రమంలో తన అతిథిని వికెట్ కీపింగ్‌కు ఎందుకు స్వస్తి చెప్పారని ప్రశ్నించారు. 'వికెట్ కీపింగ్‌లో నేనేమంత నేర్పు గలవాడిని కానని' ఆ ఆంగ్లేయుడు సమాధానమిచ్చాడు. 'మరి మీరు బ్యాటింగ్‌ను కొనసాగించారు గదా' అని ఆ ఆస్ట్రేలియన్ ప్రతిస్పందించారు.



ఆసక్తికరమైన ఈ ఉదంతం గురించి మైక్ బ్రియర్లీ తన కొత్త పుస్తకం 'ఆన్ క్రికెట్'లో రాశారు. క్రికెట్ ప్రముఖులకు నివాళులు, సహచర క్రికెటర్ల స్నేహ స్మృతులు, విశాల జీవిత వాస్తవాల గురించిన ఆలోచనాత్మక వ్యాసాల సంకలనమది. బాల్య, కౌమార దశల్లో తనకు హీరోలు అయిన లెన్ హట్టన్, డెనిస్ కాంప్టన్‌లకు ప్రణామాలతో ప్రారంభమైన ఈ పుస్తకంలో తన సమకాలీన మహోన్నత క్రికెటర్ల గురించి; అవినీతి, వంచన గురించి; వికెట్ కీపర్లు, భారతీయ వ్యాపారుల గురించి; జాతి వివక్ష గురించి బ్రియర్లీ తన కొత్త పుస్తకంలో విపులంగా రాశారు. తన క్రికెట్ జీవితంలో బ్రియర్లీ గొప్ప కెప్టెన్‌గా సుప్రసిద్ధుడయ్యారు. అయితే బ్యాట్స్‌మన్‌గా ఆయన ఒక సాధారణ క్రీడాకారుడు మాత్రమే. టెస్ట్ క్రికెట్ నుంచి నిష్క్రమించిన చాలా కాలం తరువాత కూడా ఆ సుప్రసిద్ధ ఆట గురించి ప్రగాఢ అభినివేశంతో ఆలోచించడాన్ని బ్రియర్లీ కొనసాగించారని ఆయన కొత్త పుస్తకం విశదం చేసింది. విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర విద్యార్థి అయిన బ్రియర్లీ వాస్తవ జీవితంలో మనోవైజ్ఞానికుడు కూడా. బ్రిటిష్ సైకోఎనలిటికల్ సొసైటీకి ఆయన ప్రస్తుతం అధ్యక్షుడుగా ఉన్నారు. బౌండరీకి ఆవల జీవితం గురించి కూడా బ్రేయర్లేకు విస్తృత పరిజ్ఞానం, లోతైన అవగాహన ఉన్నది. 'ఆన్ క్రికెట్'లోని 49 వ్యాసాలూ సహానుభూతి, అవగాహన, జ్ఞాన వివేకాలతో పాటు తరచు తనను తాను తక్కువచేసి మాట్లాడుకున్న హాస్యస్ఫూర్తిని నిండుగా ప్రతిబింబించాయి.

తన కాలపు వెస్టిండీస్ క్రికెట్ ప్రముఖుల గురించి ఎంతో గౌరవాదరాలు, ప్రేమాభిమానాలతో బ్రియర్లీ రాశారు. 'ఆన్ క్రికెట్' చదువుతుంటే వికెట్‌కు, క్రీడాకారులకు అనుక్షణ ముప్పుగా ఆడిన ఫాస్ట్ బౌలర్లు క్రికెట్ నుంచి అదృశ్యమయ్యారనే భావన కలిగింది. లిల్లీ లేదా థామ్సన్, హోల్డింగ్ లేదా రాబర్ట్స్, వకార్ లేదా షోయబ్‌ల వలే బ్యాట్స్‌మన్‌ను భయాందోళనల్లో ముంచెత్తివేసే బౌలింగ్ చేసే క్రికెటర్లు ఇప్పుడు ఒక్కరూ లేనని కచ్చితంగా చెప్పవచ్చు.

తన కాలం అనంతరం క్రికెట్‌లో రాణించిన పలువురు ఆటగాళ్ళ గురించి కూడా బ్రియర్లీ చాలా సముచితంగా రాశారు. శ్రీలంక బ్యాట్స్‌మన్‌లో సార్వకాలిక గొప్పవాడుగా సుప్రసిద్ధుడైన సంగక్కర ప్రతిభా పాటవాల గురించి ఇలా రాశారు: 'సంగక్కర తన జట్టు బ్యాటింగ్ విజయానికి కీలక వ్యక్తి. కొన్ని సందర్భాలలో శ్రీలంక జట్టు విజయం పూర్తిగా బ్యాటింగ్ ప్రతిభపై ఆధారపడి వుండేది. సంగక్కర మంచి అధ్యయనపరుడు, పరిశీలకుడు. దృఢకాయుడైన సంగక్కర బ్యాట్‌పై బ్యాల్ ఒక విలక్షణ శబ్దాన్ని జనింపచేసేది. అతని బ్యాటింగ్‌లో సౌందర్య సౌష్టవం నిండుగా వుండేది'.

మైక్ బ్రియర్లీకి భారతదేశంతో సుదీర్ఘ, సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన సతీమణి భారతీయురాలు. 1978–77లో భారత్‌లో ఎమ్‌సిసి పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లో వాస్తు శిల్పి, డిజైనర్ మానా సారాభాయితో ఆయనకు పరిచయమయింది. ఆ పరిచయం అనతికాలంలోనే వివాహ బంధంగా పరిణమించింది. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీతో సహా పలువురు భారతీయ బ్యాట్స్‌మన్ గురించి 'ఆన్ క్రికెట్'లో పలు వ్యాసాలు ఉన్నాయి. ప్రస్తుతం విశ్రాంత జీవితంలో ఉన్న ఆనాటి భారతీయ క్రికెట్ కెప్టెన్ బిషన్ సింగ్ బేడీ గురించి బ్రియర్లీ చాలా స్ఫూర్తి దాయకమైన పదచిత్రాన్ని రాశారు. 'బేడీ బౌలింగ్ చాలా మనోహరంగా ఉంటుందని' బ్రియర్లీ అన్నారు. 'క్రికెట్ మైదానం వెలుపల బేడీ చాలా ఉదార వ్యక్తి' అని ఆ ఆంగ్లేయుడు కితాబు నిచ్చారు.

మైక్ బ్రియర్లీ 'ఆన్ క్రికెట్' చదువుతూ నేను చాలా తెలుసుకున్నాను. తొలి పేజీ నుంచి తుది పుట వరకు ఎంతో స్ఫూర్తి దాయకమైన పఠనమది. తెలుసుకున్న విషయాలను మరింత విపులంగా తెలుసుకునేలా అది నన్ను పురిగొల్పింది. అయితే అందులో రెండు తప్పులు లేకపోలేదు. వాటిలో ఒకటి సయద్ కిర్మానీ గురించిన వ్యాఖ్య ఒకటి. ఇది పూర్తిగా ఉపేక్షణీయమైనది. రెండోది సామాజికమైనది. దీన్ని వివరంగా చూద్దాం. ముత్తయ్య మురళీధరన్ క్రీడానైపుణ్యం గురించి చాలా లోతైన అవగాహనతో రాసిన బ్రియర్లీ ఆయన శ్రీలంక తమిళ మైనారిటీ వర్గానికి చెందిన వాడన్న విషయాన్ని ప్రస్తావించడాన్ని మరచి పోయాడు. శ్రీలంకలో తమిళులు, సింహళీయుల మధ్య అంతర్యుద్ధ నేపథ్యంలోనే మురళి గొప్ప క్రికెట్ విజయాలు సాధించారు. బ్రియర్లీ ఎందుకనో ఈ వాస్తవాన్ని విస్మరించారు.

జాతి వివక్ష తదితర సామాజిక దౌష్ట్యాలకు వ్యతిరేకంగా పోరాడిన బ్రియర్లీ క్రికెట్ రంగంలో నైతికత, న్యాయం గురించి ప్రగాఢంగా ఆలోచించిన వివేచనాశీలి. ఇప్పుడు సజీవులుగా ఉన్న టెస్ట్ క్రికెటర్లు అందరిలోనూ బ్రియర్లీ అత్యంత వివేకవంతుడు. క్రికెట్ ఆడడంలో వైఫల్యాలు నేర్పిన పాఠాలు, మానవతాపూర్వక అవగాహన, క్రికెట్ వెలుపలి విశాలజీవితపు అనుభవాలు స్ఫూర్తిదాయక 'ఆన్ క్రికెట్' రచనకు బ్రియర్లీను పురిగొల్పాయి.

జాతి వివక్ష గురించి రాసిన వ్యాసాలలో మైక్ బ్రియర్లీ వివేకం ప్రత్యేకంగా ప్రస్ఫుటమయింది. ఒక సందర్భంలో బ్రియర్లీ ఇలా రాశారు: 'బాధితులు ముఖ్యంగా సామాజిక దౌష్ట్యాలకు గురయ్యేవారు అతిగా ప్రతిస్పందిస్తుంటారు. రాజకీయంగా ఆక్షేపణీయం కాని వైఖరులను అనుసరించడం బాధితులకు సులువుగా సాధ్యంకాని పని. తమకు హాని కల్గించే ఏ చిన్న సంఘటనకు అయినా వారు తీవ్రంగా ప్రతిస్పందిస్తుంటారు. జాతి వివక్ష అనేది చాలా దుర్మార్గమైన విషయం. అన్ని సమాజాలలో కాకపోయినప్పటికీ కొన్ని సమాజాలలో అది చాలా తీవ్రంగా ఉన్నది. మానవతకు ఎనలేని హాని చేస్తుంది. మనం ఈ దురాచారాన్ని ఏ మాత్రం ఉపేక్షించకూడదు. మనం మన ఆధిపత్య భావనలు, అధికార ఔద్ధత్యాలను వదిలివేసినప్పుడు జాతివివక్ష వైఖరుల వల్ల కలుగుతున్న అనర్థాలు అంతమవుతాయి'.

వివేకవంతమైన మాటలు, సందేహం లేదు. మరి ఆ వ్యాఖ్యలు కుల, జెండర్ వివక్షలకు కూడా వర్తిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ రెండు వివక్షలూ మన సమాజంలో చాలా విస్తృతంగా ఉన్నాయి. అపరిమితమైన హాని చేస్తున్నాయి. మన దేశంలో అగ్రకులాల పురుషులు చాలా మంది ప్రవర్తనారీతుల్లో ఆధిపత్యభావనలు, అధికార ఔద్ధత్యాలు నిండుగా కన్పిస్తాయి. ఇటువంటి ప్రవర్తనల మూలంగా మానవ హుందాకు తీవ్ర విఘాతం వాటిల్లుతోంది. మన సమాజంలో ఎల్లెడలా ఈ హాని వాటిల్లుతూనే ఉన్నది.

యువకుడుగా ఉన్నప్పుడు ఎమ్‌సిసి జట్టుతో పాటు దక్షిణాఫ్రికాలో పర్యటించడానికి బ్రేయర్లేకు ఆహ్వానమందింది. ఆ ఆహ్వానాన్ని అంగీకరించి ఆయన దక్షిణాఫ్రికాకు వెళ్ళారు. అక్కడ వర్ణ వివక్ష ఎంత వికృతంగా ఉన్నదో బ్రియర్లీ మొట్టమొదటిసారి ప్రత్యక్షంగా చూశాడు. శ్వేత జాత్యహంకార ప్రభుత్వ పాలన ఆఫ్రికన్ల విషయంలో ఎంత అమానుషంగా ఉన్నదో బ్రియర్లీ స్వయంగా చూశాడు. చాలా సంవత్సరాల అనంతరం డేవిడ్ షెప్పార్డ్‌తో (ఇంగ్లాండ్ మాజీ క్రికెట్ కెప్టెన్, బిషప్, దయాశీలి, అంతరాత్మ ఆదేశాన్ని పాటించే నైతిక పౌరుడు) కలిసి జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమంలో బ్రియర్లీ పాల్గొన్నాడు. దక్షిణాఫ్రికాలో పర్యటించాల్సిన ఎమ్‌సిసి టీమ్‌లో బేసిల్ డి ఒలివేరియా అనే శ్వేతజాతీయేతర క్రీడాకారుడు ఉండడంతో తమ దేశంలో పర్యటించేందుకు ఆ టీమ్‌కు దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వం అనుమతినివ్వలేదు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో బ్రియర్లీ చురుగ్గా పాల్గొన్నాడు. బ్రియర్లీ హీరోలలో డేవిడ్ షెప్పార్డ్ ఒకరు. 'డేవిడ్ దయార్ద్ర హృదయుడు, ఆలోచనాశీలి. మానవులందరిలో ఉమ్మడిగా ఉండే విషయాలను ప్రజలు అర్థం చేసుకొనేందుకు డేవిడ్ తోడ్పడేవారు. ఆయన ఎల్లరికీ ప్రేమాభిమానాలు పంచుతూ ప్రతి ఒక్కరిలోని ఉత్తమ గుణాలు మరింతగా వికసించేలా, రోజువారీ జీవితంలో అవి ప్రతిబింబించేలా చేసేవారు. డేవిడ్ చాలా ఉదార వ్యక్తి' అని బ్రియర్లీ రాశారు.

మైక్ బ్రియర్లీ, డేవిడ్ షెపార్డ్ లు ఒకే విధమైన స్వభావమున్న ఉదాత్తులు. క్రికెట్ రంగంలో నైతికత, న్యాయం గురించి బ్రియర్లీ ప్రగాఢంగా ఆలోచించారు. ఇప్పుడు సజీవులుగా ఉన్న టెస్ట్ క్రికెటర్లు అందరిలోనూ మైక్ బ్రియర్లీ అత్యంత వివేకశీలి. వినయశీలి కూడా. తాను ఎంతగానో అభిమానించిన క్రీడాకారుల గురించి ఆయన ఏమి రాసారో చూడండి: 'రోజర్ ఒక క్రాస్–కోర్ట్ ఫోర్‌హ్యాండ్ ఆడుతుండడాన్ని చూసినప్పుడు మనమంతా మినీ ఫెదరెర్లమై పోతాం. షేన్ ఒక కచ్చితమైన లెగ్–బ్రేక్‌ను బౌల్ చేసినప్పుడు మనమంతా మినీ వార్న్‌లమై పోతాం; గ్రెగ్ ఒక బ్యాక్ ఫుట్ స్ట్రోక్ కొట్టినప్పుడు మనం మినీ చాపెల్స్‌మై పోతాం. మనమెవ్వరమూ మనం అభిమానించే క్రికెటర్ల లాంటివారం కామని తెలుసు. అయితే అటువంటి మనస్థితిలోకి మనం ప్రవేశిస్తాం. వారి ప్రతిభా పాటవాలు మనకు మించినవని తెలిసినప్పటికీ ఒక క్షణం పాటు అటువంటి నైపుణ్యాలను ప్రదర్శించడం మనకూ సాధ్యమవుతుందనే భావనతో ఆనందిస్తాం'. వివ్ రిచర్డ్స్ గానీ, షేన్ వార్న్ గానీ ఇలా రాయరు. రచనాశక్తిలేక గాదు, వారు తమ ఆటను కచ్చితంగా, పరిపూర్ణ నైపుణ్యంతో ఆడతారు. ఆట ఆడుతున్న సమయంలో తప్పులు చేయడం, విఫలమవ్వడమంటే ఏమిటో బ్రియర్లీకు బాగా తెలుసు. ఈ వైఫల్యాలు నేర్పిన పాఠాలు, మానవతాపూర్వక అవగాహన, క్రికెట్ వెలుపలి విశాలజీవితపు అనుభవాలే ఈ స్ఫూర్తిదాయక పుస్తకరచనకు బ్రియర్లీను పురిగొల్పాయి.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

ఆర్సీ.జి4.2071/2018 తేది : 2-1-2019

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం.VII

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ 1ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూలు దాఖలా భూములను విస్తీర్ణము ఎ.45.17 సెంట్లు ప్రజా ప్రయోజనముకై అనగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, దక్కిలి మండలం, అల్తూరుపాడు గ్రామం నందు న్యూ బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నడికుడి- శ్రీకాళహస్తి నుండి అల్తూరుపాడు మీదుగా పోవుటకు డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజరు, వరల్డ్‌క్లాస్ స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు భూమి కావలెనని ప్రతిపాదించినందున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరఫున శ్రీ జిల్లా కలెక్టర్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వారు భావించినందున, ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2018-19 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూమి ఎ.45.17 సెంట్లు ప్రజాప్రయోజనములకై అనగా బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నడికుడి - శ్రీ కాళహస్తి కొరకు భూమి అవసరమైనదని ఐందుమూలముగా ప్రకటన చేసి యున్నారు.

షెడ్యూలు

జిల్లా : శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా మండలము : దక్కిలి గ్రామము : అల్తూరుపాడు

క్ర. సం	సర్వే నం	మొత్తం విస్తీర్ణం ఎ/సెం.	భూసేకరణ విస్తీర్ణం	తరగతి	ఆసక్తి గల ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం సర్వే నం	తూర్పు సర్వే నం	దక్షిణం సర్వే నం	పడమర సర్వే నం	చెట్లు మరియు కట్టడముల వివరములు ఉన్నచో
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7A)	(7B)	(7C)	(7D)	(8)
1.	27-5ఎ	0.60	0.05	మెట్ట	వెలుగోటి రమాదేవి భర్త నందేశ్వరరావు	27-6బి	27-4	1	28	వేప (పెద్దది)-1
2	27-6బి	2.62	1.34	మెట్ట	అత్తోట లక్ష్మిఅశ్విని చౌదరి భర్త పవన్ కుమార్	27-6సి	27-5బి	1	29	వరికోయబడినది బీడు
3	29-3బి	3.36	1.98	మాగాణి	జూపల్లి రామకృష్ణ తండ్రి చంద్రశేఖర్‌రావు	29-3సి	29-3ఎ	27	39	వేప (పెద్దది)-4
4	30-6బి	0.49	0.19	మాగాణి	మామిడి మునెయ్య తండ్రి వీరయ్య	30-14	30-6ఎ	30-13ఎ	32	వరికోయబడినది బీడు
5	30-13ఎ	2.02	1.18	మాగాణి	మామిడి మునెయ్య తండ్రి వీరయ్య	30-13బి	30-18	29	30-14	వరికోయబడినది బీడు
6	30-14	0.22	0.22	మాగాణి	బోడిగల పెద మునిరెడ్డి తండ్రి మునిరెడ్డి	37	30-6బి	30-13ఎ	32	వరికోయబడినది బీడు
7	32-6బి	0.68	0.02	మాగాణి	కుర్రా మునెమ్మ భర్త పట్టాభిరెడ్డి	37	32-6ఎ	30	37	వరికోయబడినది బీడు
8	35-3ఎ	2.12	0.08	మాగాణి	జూపల్లి చంద్రశేఖర్‌రావు తండ్రి వెంకటక్రిష్ణరావు	44	35-3బి	36	44	వరికోయబడినది బీడు
10	36-4బి	3.97	1.66	మెట్ట	జూపల్లి వింధ్యవాసినిరావు భర్త నాగమని శ్రీనివాస్	36-3బి	36-4ఎ	36-1	36-5	తాటి-7, వేప (పెద్దవి)-3,టేకు-7, మామిడి(పెద్దవి)-5 సపోటా-14, చింత(పెద్దవి)-10, బావి-1, ఫెన్సింగ్
11	36-5	0.05	0.05	మెట్ట	జూపల్లి నాగమని శ్రీనివాస్ తండ్రి చంద్రశేఖర్‌రావు	36-4బి	36-4బి	36-4బి	36-6ఎ	వరికోయబడినది బీడు
12	36-6బి	0.35	0.07	మెట్ట	జూపల్లి వింధ్యవాసినిరావు భర్త నాగమని శ్రీనివాస్	36-6ఎ	36-4ఎ	36-5	35	మద్ది-3, వేప(పెద్దవి)-7, టేకుపెద్దవి-4, చింత (చిన్నవి)-4, ఫెన్సింగ్
13	37-1బి	0.45	0.12	మాగాణి	బండారు మునెయ్య తండ్రి వెంకటస్వామి	37-1ఎ	30	30	37-2ఎ	వరికోయబడినది బీడు
14	37-2ఎ	0.95	0.62	మాగాణి	చెవిరెడ్డి కోటిరెడ్డి తండ్రి పాపిరెడ్డి	37-2బి	37-3	37-1బి	36	వేప (పెద్దది) - 2
15	37-3	0.45	0.14	మాగాణి	ఊటుకూరు పెంచలరెడ్డి తండ్రి నరసారెడ్డి	37-2ఎ	32	30	36	వరికోయబడినది, బీడు
16	43-10బి	0.21	0.01	మాగాణి	జూపల్లి చలపతిరావు తండ్రి వెంకటకృష్ణరావు	43-10ఎ	36	43-10ఎ	44	వరికోయబడినది, బీడు
17	44-1	0.16	0.16	మాగాణి	జూపల్లి చలపతిరావు తండ్రి వెంకటకృష్ణరావు	44-2	35	36	44-3బి	వేప (పెద్దది) -5
18	44-2	0.09	0.09	మాగాణి	జడపల్లి రమణయ్య తండ్రి గురవయ్య	44-3బి	44-1	36	44-3బి	వరికోయబడినది బీడు
19	44-3బి	0.91	0.77	మాగాణి	అంతటి వెంకటస్వామి తండ్రి గురవయ్య జడపల్లి రమణయ్య తండ్రి గురవయ్య	48	44-3ఎ	44-2	44-4బి	వేప (పెద్దది) -2
20	44-4బి	0.38	0.26	మాగాణి	జడపల్లి రమణయ్య తండ్రి గురవయ్య	48	44-4ఎ	44-3బి	44-6	వేప (పెద్దది) -1
21	45-1బి	1.09	0.68	మాగాణి	శివరాత్రి దేవిశ్రీ భర్త శివానందం	45-1ఎ	44	48	45-3ఎ	వేప (పెద్దది)-4 చిన్నవి-4
22	45-2	0.39	0.39	మాగాణి	చెరుకూరు మునస్వామి తండ్రి మునెయ్య (ఎ.సి.0.25) యాకసిరి అమరావతి భర్త రాజారెడ్డి (ఎ.సి.0.14)	47	45-3బి	45-1బి	45-3సి	వరికోయబడినది బీడు
23	45-3ఎ	0.62	0.03	మాగాణి	యాకసిరి అమరావతి భర్త రాజారెడ్డి	45-2	44	45-3బి	45-3బి	వరికోయబడినది బీడు
	45-3సి		0.05	మాగాణి	యాకసిరి అమరావతి భర్త రాజారెడ్డి	46	45-3బి	45-2	45-11ఎ	వరికోయబడినది బీడు
24	45-11బి	0.28	0.01	మాగాణి	యాకసిరి అమరావతి భర్త రాజారెడ్డి	46	45-11ఎ	45-3సి	45-11ఎ	వరికోయబడినది బీడు
25	46-1ఎ	0.79	0.77	మాగాణి	గోనా సరోజనమ్మ భర్త మునిరెడ్డి	46-2బి	45	45	46-5	వరికోయబడినది బీడు
26	46-2బి	0.33	0.29	మాగాణి	గోనా మునిరెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి	46-3	46-1ఎ	45	46-4ఎ	వరికోయబడినది బీడు
27	46-4బి	0.52	0.40	మాగాణి	సంక్రాంతి శ్రీనివాసులు తండ్రి గోవిందు	106	46-7బి	46-2ఎ	46-9	పాత బావి, తాటి-1, వేపచిన్నది-1
28	46-5	0.27	0.27	మాగాణి	సంక్రాంతి శ్రీనివాసులు తండ్రి గోవిందు	46-4బి	46-6బి	46-1ఎ	46-7బి	వరికోయబడినది బీడు
29	46-6బి	0.35	0.13	మాగాణి	సంక్రాంతి శ్రీనివాసులు తండ్రి గోవిందు సంక్రాంతి మునెయ్య తండ్రి గోవిందు	46-5	46-6ఎ	46-1ఎ	46-7బి	వరికోయబడినది బీడు
30	46-7బి	1.01	0.31	మాగాణి	సంక్రాంతి మునెమ్మ భర్త జయచంద్ర	46-4బి	46-7ఎ	46-5	107	వరికోయబడినది బీడు
31	46-9	0.06	0.06	మాగాణి	బత్తినపట్ల వెంకటరెడ్డి తండ్రి వెంకిరెడ్డి	106	46-8	46-4బి	107	వరికోయబడినది బీడు
32	48-2బి	2.52	0.29	మాగాణి	జడపల్లి రమణమ్మ భర్త జయరామయ్య అలిమిలి నాగేశ్వరరావు తండ్రి జయరామయ్య	48-2ఎ	44	48-1	45	వరికోయబడినది బీడు
33	98-1ఎ	0.16	0.13	మాగాణి	గోనా మునికృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి గోనా మునిరెడ్డి తండ్రి కొండారెడ్డి	98-1బి	99	100	98-2	వరికోయబడినది బీడు
34	98-2	0.85	0.85	మాగాణి	గోనా మునికృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి గోనా మునిరెడ్డి తండ్రి కొండారెడ్డి	98-4బి	99	98-1ఎ	198	వరికోయబడినది బీడు
35	98-3	0.02	0.02	మాగాణి	గోనా మునికృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి గోనా మునిరెడ్డి తండ్రి కొండారెడ్డి	98-4బి	198	98-2	198	వరికోయబడినది బీడు
36	98-4బి	0.78	0.49	మాగాణి	గోనా రంగారెడ్డి తండ్రి చినస్వామిరెడ్డి	98-4	98-2	98-1బి	199	వరికోయబడినది బీడు
37	98-5బి	0.54	0.03	మాగాణి	గోనా బాలకృష్ణారెడ్డి తండ్రి కాటమరెడ్డి	98-5ఎ	98-4బి	98-4బి	98-4బి	వరికోయబడినది బీడు
38	99-1	0.60	0.60	మాగాణి	బొడ్డు చిన్న రమణయ్య తండ్రి నారయ్య	100	99-3	101	99-2	వేప-1, తాటి-9
39	99-2	1.06	1.06	మాగాణి	బొడ్డు వెంకటరమణయ్య తండ్రి చిన్న రమణయ్య	98	98-4బి	98-1	98-7	వరికోయబడినది బీడు
40	99-3	0.87	0.87	మాగాణి	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	99-1	152	128	99-2	వరికోయబడినది బీడు
41	99-4బి	0.57	0.47	మాగాణి	పిల్లి లక్ష్మమ్మ భర్త వెంకటయ్య	99-2	99-4ఎ	152	99-5	వరికోయబడినది బీడు
42	99-5బి	0.10	0.06	మాగాణి	పిల్లి లక్ష్మమ్మ భర్త వెంకటయ్య	99-4బి	99-5ఎ	99-4బి	99-6బి	వరికోయబడినది బీడు
43	99-6బి	0.35	0.16	మాగాణి	వేముల శంకరయ్య తండ్రి మున్నెయ్య	99-7	99-6ఎ	99-5బి	198	వరికోయబడినది బీడు
44	99-7	0.74	0.74	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి రామిరెడ్డి	98	99-6బి	99-2	198	వరికోయబడినది బీడు
45	100-1ఎ	1.69	0.18	మాగాణి	కటకం మునిక్రిష్ణయ్య తండ్రి ఈశ్వరయ్య	100-18	99	101	100-2	బోర్-1
46	100-2	0.24	0.24	మాగాణి	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి కటకం మునిక్రిష్ణయ్య తండ్రి ఈశ్వరయ్య	100-3ఎ	99	100-1ఎ	98	వరికోయబడినది బీడు
47	100-3ఎ	0.28	0.13	మాగాణి	బత్తినపట్ల రమణరెడ్డి తండ్రి వెంకిరెడ్డి	100-3బి	100-2	100-1ఎ	98	వరికోయబడినది బీడు
48	101-1ఎ	0.27	0.03	మాగాణి	కటకం ఈశ్వరయ్య తండ్రి గిలకయ్య నన్నెం మునెయ్య బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకట రత్నారెడ్డి	101-1బి	128	102	101-2ఎ	వరికోయబడినది బీడు
49	101-2ఎ	0.50	0.08	మాగాణి	కటకం ఈశ్వరయ్య తండ్రి గిలకయ్య నన్నెం మునెయ్య బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకట రత్నారెడ్డి	101-2బి	128	101-1ఎ	101-3బి	టేకు-3
50	101-3బి	0.53	0.46	మాగాణి	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	101-4ఎ	128	101-2ఎ	99	వరికోయబడినది బీడు
51	101-4బి	0.98	0.05	మాగాణి	మద్దెల కొండయ్య తండ్రి కొండయ్య	101-4ఎ	101-3బి	101-3ఎ	100	వరికోయబడినది బీడు
52	102-2ఎ	1.28	0.23	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నారెడ్డి	102-2బి	102-4	105	128	వేప-5, బావి-1
53	102-3	0.09	0.09	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నారెడ్డి	102-2ఎ	127	127	102-4	వరికోయబడినది బీడు
54	102-4	0.27	0.27	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నారెడ్డి	102-2ఎ	127	102-3	102-5	వరికోయబడినది బీడు
55	105-1బి	0.19	0.15	మాగాణి	మన్నూరు రమాదేవి భర్త ధనుంజయరెడ్డి	105-6బి	107	106	105-2	వరికోయబడినది బీడు
56	105-2	0.15	0.15	మాగాణి	నేలబల్లి పెద్ద చెంచురెడ్డి తండ్రి మునిరెడ్డి	105-6బి	107	105-1బి	105-5	వరికోయబడినది బీడు
57	105-4బి	0.39	0.14	మాగాణి	పులి రత్నారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	105-5	105-4ఎ	105-5	127	వరికోయబడినది బీడు
58	105-5	0.50	0.50	మాగాణి	పులి రత్నారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	105-6ఎ	105-4బి	105-2	127	వరికోయబడినది బీడు
59	105-6ఎ	2.21	0.30	మాగాణి	పొదిలేటి పోలిరెడ్డి తండ్రి మునిరెడ్డి పులి రత్నారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	105-6బి	105-5	105-6బి	127	వరికోయబడినది బీడు
60	106-1ఎ	0.38	0.06	మాగాణి	మన్నూరు రమాదేవి భర్త ధనుంజయరెడ్డి	106-1బి	46	47	105	వరికోయబడినది బీడు
61	107-3బి	1.06	0.44	మెట్ట	జడపల్లి రమణయ్య తండ్రి గురవయ్య	1	107-3ఎ	46	107-4	వరికోయబడినది బీడు
62	107-4	0.16	0.16	మెట్ట	జడపల్లి రమణయ్య తండ్రి గురవయ్య	1	107-3ఎ	107-3బి	108	వరికోయబడినది బీడు
63	107-5బి	0.09	0.06	మెట్ట	రేమ్మాల నారపరెడ్డి తండ్రి వెంకిరెడ్డి	106	107-5ఎ	46	107-3బి	వరికోయబడినది బీడు
64	126-5	0.06	0.06	మెట్ట	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	106-7	106-3	109	106-8ఎ	పైపులైన్-1, దిరసన-2, సుబాబుల్-1
65	126-7	0.46	0.46	మెట్ట	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	127	126-8ఎ	126-6	126-8సి	బోరు-1, వేప పెద్దవి-4, చిన్నవి-11, దిరసన పెద్దవి-2, చిన్నవి-5, తాటి-2
66	126-8ఎ	0.82	0.06	మెట్ట	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	126-7	126-8బి	126-5	126-8సి	వేప (పెద్దవి)-2, దిరసన-3, సుబాబుల్-1
	126-8సి		0.19	మెట్ట	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	127	126-8బి	126-7	127	వరికోయబడినది బీడు
67	127-2	0.62	0.62	మాగాణి	గంగపట్నం రంగారెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి	127-6	126	127-1	127-5	వరికోయబడినది బీడు
68	127-3	0.17	0.17	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	127-7	126	127-2	127-8బి	వేప (చిన్నవి)-14
69	127-4	0.10	0.10	మాగాణి	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	127-5	127-2	127-2	127-7	వేప (చిన్నవి)-12,
70	127-5	0.12	0.12	మాగాణి	బత్తినపట్ల రమణారెడ్డి తండ్రి వెంకిరెడ్డి	127-6	127-4	127-2	127-7	వేప (చిన్నవి)-12, టేకు-5
71	127-6	0.89	0.89	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	102	127-2	127-1	127-8బి	వేప -40
72	127-7	0.19	0.19	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	127-8బి	127-3	127-5	127-8బి	టేకు-12, నవక-1
73	127-8బి	0.67	0.54	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	102	127-8ఎ	127-7	127-9బి	టేకు-2 నవక-1
74	127-9బి	0.49	0.36	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	102	127-9ఎ	127-8ఎ	127-10బి	వేప-1 దిరసన-1
75	127-10బి	0.50	0.37	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	102	127-10ఎ	127-9బి	128	వరికోయబడినది బీడు
76	128-1బి	0.36	0.07	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	128-2బి	128-1ఎ	127	128-2	వరికోయబడినది బీడు
77	128-2బి	0.33	0.25	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	128-3	128-2ఎ	127	128-4బి	వేప-1
78	128-3	0.98	0.98	మాగాణి	బత్తినపట్ల వెంకటేశ్వర ప్రవీణ్‌రెడ్డి తండ్రి వెంకటరత్నరెడ్డి	101	128-2బి	102	128-4బి	వేప-10, రాగి-1, టేకు-11

(మిగతా 6వ పేజిలో)

అంతర్జాతీయ అందాల పోటీలకు

బెజవాడ చిన్నారి



కుందనపు బొమ్మలా ఉన్న ఈ చిన్నారిని చూశారా!! పేరు.. పాటిబండ్ల యామిని.. విజయవాడకు చెందిన ఈ చిన్నారి స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి చదువుతోంది.. భారత్ తరఫున మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ అందాల పోటీల్లో పాల్గొంటోంది. ఈ నెల 8 నుంచి యూరప్ ఖండంలోని జార్జియా దేశంలో వరల్డ్ రైజింగ్ స్టార్స్ 2019 అంతర్జాతీయ అందాల పోటీల(జూనియర్ విభాగం)కు యామిని ఎంపికయింది. 13వ తేదీన గ్రాండ్ ఫైనల్స్‌లో పాల్గొననుంది. 40కిపైగా దేశాల నుంచి చిన్నారులు పాల్గొంటున్న ఈ పోటీలకు యామిని ఆన్‌లైన్ ద్వారా ఎంపికైంది.

-విజయవాడ (లబ్బీపేట)

ఒకే దేశం.. ఒకే నంబర్!

▸▸ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆర్పీ సిసోడియా

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఓటర్ల నమోదులో సమస్యల పరిష్కారంపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. అందులో భాగంగా జనవరి 7న దేశవ్యాప్తంగా నేషనల్ కాంటాక్ట్ సెంటర్లను ప్రారంభించనుంది. దేశ, రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో ఈ సెంటర్లు పనిచేయనున్నాయి. ఒకే దేశం.. ఒకే నంబరు ఉద్దేశం దేశంలోని ప్రతి జిల్లాకు, ప్రతి రాష్ట్రానికి ఒకే కాంటాక్ట్ నంబర్ కేటాయించారు. ఇది టోల్‌ఫ్రీ నంబర్. ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న కాంటాక్ట్ సెంటర్‌కు 180011-1950 నంబర్, దేశంలోని అన్ని రాష్ట్రాలకు 1800425-1950 నంబర్లను కేటాయించింది. దేశంలోని అన్ని జిల్లాలకు ఒకే టోల్‌ఫ్రీ నంబరు 1950ని ఎన్నికల సంఘం కేటాయించింది. అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం దేశంలో తొలిసారి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ ఐడీతో ఫోన్ నంబరు అనుసంధాన కార్యక్రమం ఈనెల 7న ప్రారంభిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆర్పీ సిసోడియా తెలిపారు.

డొల్ల కంపెనీలకు భూములు: హైకోర్టులో పిల్

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాజధాని అభివృద్ధి పేరుతో ఏపీఐఐసీ డొల్ల కంపెనీలకు వేలాది ఎకరాల భూమి పంచిపెడుతోందని, తక్షణం దాన్ని అడ్డుకోవాలని కోరుతూ మాజీ న్యాయమూర్తి జె.శ్రావణ్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. శుక్రవారం ఆయన 2వేల డాక్యుమెంట్లతో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తితో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ దాఖలు చేశారు. ఏపీఐఐసీ ఇప్పటి వరకూ భూములు కేటాయించిన 225 కంపెనీల గురించి తాను ఆరా తీయగా, అందులో కేవలం 25 మాత్రమే నిబంధనలకు అనుగుణంగా అర్హమైనవిగా తేలిందని పేర్కొన్నారు. మిగిలినవన్నీ పేపర్ కంపెనీలని ఆరోపించారు. తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా పడింది.

హమాలీల పిటిషన్ కొట్టివేత

కొత్తగా ప్రారంభించే ఐఎంఎస్ ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ గోడౌన్లలో 40శాతం పాత హమాలీ(మేస్త్రీకూలీ)లను తీసుకోవాలన్న అభ్యర్థనను సీజే నేతృత్వంలోని హైకోర్టు బెంచ్ తిరస్కరించింది. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం... కొత్తగా పెట్టే ఫారిన్ లిక్కర్ గోడౌన్లలో పని చేసేందుకు 40శాతం పాత హమాలీలను తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ 2015లో సర్క్యులర్ ఇచ్చింది. కృష్ణాజిల్లా గొల్లపూడి ప్రాంతంలో ఉన్న 169 గోడౌన్లను నిడమానూరు పౌరసరఫరాల శాఖ గోడన్ల వద్దకు మార్చారు. వాటిలో 40శాతం మందిని పాతవారినే తీసుకోవాలంటూ కృష్ణాజిల్లా హమాలీ వర్కర్ల సంఘం గతంలో ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి బెంచ్ దాన్ని తిరస్కరించింది. దీంతో సంఘం ఏపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసింది. హమాలీల సంఘం అధ్యక్షుడు కూడా శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. అయితే సింగిల్ జడ్జి ముందే వాదనలు వినిపించాలని ధర్మాసనం పిటిషన్లను తిరస్కరించింది.

'అటవీ' ఉద్యోగ పరీక్షల స్కీమ్‌కు ఆమోదం

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఏపీ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్‌లోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షల స్కీమ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పరీక్షల సంస్కరణల్లో భాగంగా ఏపీపీఎస్సీ ఆయా పోస్టుల భర్తీ కోసం పరీక్షల స్కీమ్‌లను రూపొందించి తాజాగా ప్రభుత్వ ఆమోదానికి పంపించింది. సెక్షన్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్‌కు... ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్ష నిర్వహిస్తారు. క్వాలిఫై అయిన వారికి మరో 3 పేపర్లు పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. బీట్ ఆఫీసర్/అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్‌కు... మొత్తం 3 పేపర్లలో పరీక్షలు ఉంటాయి. ఇందులో మెరిట్ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

6 నుంచి డీఎస్సీ సంగీత నైపుణ్య పరీక్షలు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ-2018 సంగీత ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి రాత పరీక్ష రాసిన అభ్యర్థులకు ఈ నెల 6 నుంచి 12 వరకూ విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వర ప్రభుత్వ సంగీత కళాశాలలో సంగీత నైపుణ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏ రోజున సంగీత పరీక్షకు హాజరు కావాల్సి ఉందో వారి రోజువారీ షెడ్యూల్‌ను 'సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్' వెబ్‌సైట్లో ఉంచామన్నారు. ఈ నెల 6న కానిస్టేబుల్, ఇతర పోటీపరీక్షలున్న అభ్యర్థులకు కూడా భౌతిక సామర్థ్య పరీక్షలు లేదా సంగీత నైపుణ్య పరీక్షలు ఉన్నట్లయితే, వారికి జనవరి 11న పురుషులకు, 13న మహిళలకు భౌతిక సామర్థ్య పరీక్షలు నాగార్జున వర్సిటీలో నిర్వహిస్తామన్నారు. సంగీత నైపుణ్య పరీక్షలు 12న నిర్వహిస్తామని వివరించారు.

విద్యాసంస్థల్లో ఇంధన పొదుపు చర్యలు తప్పనిసరి

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, అనుబంధ కాలేజీలు, హాస్టళ్లలో ఇకపై ఇంధన పొదుపు చర్యలను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఆయా విద్యాలయాల్లో ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ ఉపకరణాల స్థానంలో విద్యుత్ పొదుపు ఉన్న మెటీరియల్‌ను అమర్చేలా చర్యలను తీసుకోవాలంటూ ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కె.దమయంతి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

ట్రెజరీ పరిధిలోకి బ్యాంకు ఖాతాలు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంపై వడ్డీల భారం తగ్గించి, రాష్ట్ర ఖజానాకు నిధుల లభ్యతను పెంచేందుకు ఆర్థిక శాఖ వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రాజెక్టులు, శాఖలకు సంబంధించి వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను ట్రెజరీ ఖాతాలుగా (పీడీ) మార్చాలని నిర్ణయించింది. మొత్తం 2910 అకౌంట్లను గుర్తించిన అధికారులు వాటిల్లో 1800లకు పైగా ఖాతాలను ట్రెజరీ ఖాతాలుగా మార్చడం ద్వారా ఆర్థిక శాఖ పరిధిలోకి తీసుకురానున్నారు. ఇవి వివిధ బ్యాంకుల్లో ఉన్నందున ఆర్థికశాఖ పర్యవేక్షణ కొరవడింది. అసలు ఎన్ని అకౌంట్లు ఉన్నాయి, వాటిలో ఎంత నగదు ఉందనేది తెలుసుకునేందుకు సీఎఫ్ఎంఎస్ సహాయం తీసుకుంటున్నారు. ఆ విధంగా 2910 బ్యాంకు ఖాతాల్లో రూ.7వేల కోట్లకు పైగా నిధులు ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో రూ.3వేల కోట్లు 1210 ఎఫ్‌డీ అకౌంట్లుగా ఉన్నట్లు తెలుసుకున్నారు. ఆర్థికశాఖ ప్రయత్నాలు కొలిక్కి వస్తే ప్రభుత్వానికి నిధుల లభ్యత పరంగా కొంత వెసులుబాటు లభిస్తుంది. అధిక వడ్డీకి అప్పులు చేసే బాధ తప్పుతుంది. అందుకే ఈ విధానంపైనే ఆర్థికశాఖ కసరత్తు చేస్తోంది. ఉదాహరణకు ఒక ప్రాజెక్టుకు రూ.1000 కోట్లు కేటాయిస్తే ఆ మొత్తం నిధులు ఒకేసారి విడుదల చేయాల్సిన అవసరం ఉండదు. రూ.1000 కోట్లు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఖాతాలో కనిపించినప్పటికీ.. పనుల పురోగతిని బట్టి దశలవారీగా నిధులు విడుదల చేస్తారు. ఆ అకౌంట్ బ్యాంకు ఖాతా అయితే... అందులో ఉన్న నిధులను ఆ ప్రాజెక్టుకు తప్ప మరే ఇతర రాష్ట్ర అవసరాలకు వాడుకునే వీలుండదు. అదే ట్రెజరీ ఖాతా అయితే అందులో ఉన్న నిధులను రాష్ట్రం ఇతర అవసరాలకు వినియోగించే వెసులుబాటు ఉంటుంది. ఖజానాకు నిధులు అందుబాటులోకి వస్తాయి. పైగా ట్రెజరీ ఖాతాలు పూర్తిస్థాయిలో ఆర్థికశాఖ పర్యవేక్షణలో ఉంటాయి. అదే బ్యాంకు ఖాతాలైతే జరుగుతున్న లావాదేవీల గురించి ఆర్థిక శాఖ నేరుగా తెలుసుకునే అవకాశం లేదు. బ్యాంకర్లు సహకరిస్తేనే ఆ వివరాలు ఆర్థికశాఖకు తెలుస్తాయి.

8% వడ్డీ పెనుభారం!

ప్రభుత్వ ఖాతాల్లో ఈ స్థాయిలో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. బయట నుంచి 8 శాతానికి పైగా వడ్డీకి రుణాలు తెచ్చుకోవడం ఖజానాకు నష్టం కలిగిస్తుందని ఆర్థికశాఖ కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ట్రెజరీ ఖాతాలుగా మార్చాలంటే ముందుగా వాటికి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను మూసేయాల్సి ఉంటుందన్నారు. ఎఫ్‌డీల విషయంలో ఏం చేయాలనేదానిపై బ్యాంకర్లతో సమావేశమై త్వరలో ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

(5వ పేజీ తురువాయి)

79	128-4బి	3.06	2.18	మాగాణి	బత్తినపట్ల సరోజనమ్మ భర్త లేట్ కృష్ణరెడ్డి	101	128-4ఎ	128-3	152	వేప-1, తాటి-4
80	152-2	0.24	0.24	మాగాణి	కటకం రమణయ్య తండ్రి చెన్నయ్య	99	152-10	128	152-3బి	వేప-1, తాటి-15
81	152-3బి	0.21	0.14	మాగాణి	కటకం రమణయ్య తండ్రి చెన్నయ్య	99	152-3ఎ	152-2	99	రాగి-1, తాటి-3
82	195-1బి	1.33	0.05	మాగాణి	వేముల శ్రీనివాసులు తండ్రి పాపనాయుడు వేముల చంద్రయ్య తండ్రి పుల్లమనాయుడు వేముల తిరుపాలు తండ్రి మునెయ్య వేముల రమణయ్య తండ్రి పాపనాయుడు	221	195-1ఎ	196	195-1ఎ	వరికోయబడినది బీడు
83	195-2బి	1.76	0.13	మాగాణి	మెట్టుకూరు మునికృష్ణారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	221	195-2ఎ	221	226	వరికోయబడినది బీడు
84	196-2ఎ	0.53	0.37	మాగాణి	వేముల ఈశ్వరయ్య తండ్రి పాపయ్య	196-15	196-2బి	196-1	196-7ఎ	వరికోయబడినది బీడు
85	196-6బి	1.02	0.34	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి పాపయ్య కటకం వెంకటరామయ్య తండ్రి పాపయ్య	220	196-6ఎ	196-9	221	వరికోయబడినది బీడు
86	196-7ఎ	0.08	0.06	మాగాణి	పసుపులేటి మునిరాజ తండ్రి చిన్న మునెయ్య	196-8	196-2బి	196-2ఎ	196-6బి	వరికోయబడినది బీడు
87	196-8	0.10	0.10	మాగాణి	గుంటక్రింద వెంకటరెడ్డి తండ్రి నారపరెడ్డి	196-13	196-7ఎ	196-2ఎ	196-6బి	వరికోయబడినది బీడు
88	196-9	0.03	0.03	మాగాణి	గుంటక్రింద వెంకటరెడ్డి తండ్రి నారపరెడ్డి	196-13	196-8	196-15	196-6బి	వరికోయబడినది బీడు
89	196-10	0.03	0.03	మాగాణి	గుంటక్రింద వెంకటరెడ్డి తండ్రి నారపరెడ్డి	196-11	196-13	196-13	196-6బి	వరికోయబడినది బీడు
90	196-11	0.03	0.03	మాగాణి	గుంటక్రింద వెంకటరెడ్డి తండ్రి నారపరెడ్డి	220	196-10	196-12	196-6బి	వరికోయబడినది బీడు
91	196-12	0.02	0.02	మాగాణి	పసుపులేటి మునిరాజ తండ్రి చిన్న మునెయ్య	220	196-9	196-13	196-11	వరికోయబడినది బీడు
92	196-13	0.06	0.06	మాగాణి	పసుపులేటి మునిరాజ తండ్రి చిన్న మునెయ్య	220	196-9	196-14	196-12	వరికోయబడినది బీడు
93	196-14	0.08	0.08	మాగాణి	వేముల వెంకటరామయ్య తండ్రి పాపయ్య	220	196-9	196-15	196-13	వరికోయబడినది బీడు
94	196-14	0.66	0.66	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి పాపయ్య	196-16	196-2ఎ9	196-1	196-14	వరికోయబడినది బీడు
95	197-1బి	1.20	0.04	మాగాణి	గేనా సుగుణమ్మ భర్త కాటమరెడ్డి	196	197-1ఎ	198	197-1ఎ	వరికోయబడినది బీడు
96	198-1బి	1.12	0.32	మాగాణి	వేముల శంకరయ్య తండ్రి మునెయ్య	99	197	198-1ఎ	198-2	వరికోయబడినది బీడు
97	198-2	0.37	0.37	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి రామిరెడ్డి గేనా మునిరెడ్డి తండ్రి రామిరెడ్డి	99	196	198-1బి	198-4	వరికోయబడినది బీడు
98	198-3	0.05	0.05	మాగాణి	గేను మునిరెడ్డి తండ్రి రామిరెడ్డి	198-4	196	198-2	198-4	వేప-2
99	198-4	0.28	0.28	మాగాణి	గేను బాలకృష్ణరెడ్డి తండ్రి మునిరెడ్డి	99	196	198-2	198-5	వరికోయబడినది బీడు
100	198-5	0.32	0.32	మాగాణి	గేను బాలకృష్ణరెడ్డి తండ్రి మునిరెడ్డి	98	196	198-4	198-6	వరికోయబడినది బీడు
101	198-6	0.29	0.29	మాగాణి	గేనా రంగారెడ్డి తండ్రి చిన్నస్వామిరెడ్డి	98	196	198-5	199	వరికోయబడినది బీడు
102	199-2ఎ	1.47	0.43	మాగాణి	వేముల ఈశ్వరయ్య తండ్రి పాపయ్య చెలికం ములసయ్య తండ్రి పెంచలయ్య	199-2బి	198	199-1	199-3	వరికోయబడినది బీడు
103	199-3	0.11	0.11	మాగాణి	చెలికం వెంకటసుబ్బయ్య తండ్రి వెంకురెడ్డి	199-5	196	199-2ఎ	199-7	వరికోయబడినది బీడు
104	199-4	0.07	0.07	మాగాణి	కల్వకొల్లు రాఘవయ్య తండ్రి మునెయ్య	199-7	196	199-3	220	వరికోయబడినది బీడు
105	218-1	0.37	0.37	మాగాణి	చాట్ల నరసయ్య తండ్రి పెంచలయ్య	218-2ఎ	221	219	222	వరికోయబడినది
106	218-2ఎ	1.62	0.33	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి పాపయ్య	218-2బి	218-1	219	222	వరికోయబడినది బీడు
107	219-2ఎ	0.67	0.07	మాగాణి	యాకసిరి ప్రసాద్ తండ్రి ఈశ్వరరెడ్డి	219-2బి	220	220	219-3ఎ	వరికోయబడినది బీడు
108	219-3ఎ	0.40	0.24	మాగాణి	యాకసిరి ప్రసాద్ తండ్రి ఈశ్వరరెడ్డి	219-3బి	221	219-2ఎ	218	తాటి-2
109	220-1	1.34	1.34	మాగాణి	పసుపులేటి మునిరాజ తండ్రి చిన్న మునేయ్య	220-2	196	199	211	వరికోయబడినది బీడు
110	221-1	1.43	1.43	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి పాపయ్య చెవిరెడ్డి కృష్ణరెడ్డి తండ్రి పాపయ్య	219	195	220	221-2	వేప-1, తాటి-15 బావి-1, చింత-1
111	221-2	0.52	0.52	మాగాణి	చెవిరెడ్డి రామిరెడ్డి తండ్రి పాపయ్య ములవాయల శివారెడ్డి తండ్రి రంగపురెడ్డి	221-5	195	221-1	221-4	వరికోయబడినది బీడు
112	221-3	0.17	0.17	మాగాణి	మెట్టుకూరు మునిభాస్కర్‌రెడ్డి తండ్రి మునికృష్ణారెడ్డి	121-4	195	221-2	226	వరికోయబడినది బీడు
113	221-4	0.18	0.18	మాగాణి	వేముల వెంకటరామయ్య తండ్రి పాపయ్య	221-5	221-3	221-2	226	వరికోయబడినది బీడు
114	221-5	0.48	0.48	మాగాణి	చాట్ల నరసయ్య తండ్రి పెంచలయ్య	218	221-2	221-1	222	వరికోయబడినది బీడు
115	221-1	0.07	0.07	మాగాణి	ముద్దా రామకృష్ణరెడ్డి తండ్రి దశరధరామిరెడ్డి	222-6	226	221	222-2	వరికోయబడినది బీడు
116	222-2	0.07	0.07	మాగాణి	ముద్దా రామకృష్ణరెడ్డి తండ్రి దశరధరామిరెడ్డి	222-6	226	221	222-3	వరికోయబడినది బీడు
117	222-3	0.08	0.08	మాగాణి	ముద్దా తులసమ్మ భర్త కృష్ణారెడ్డి	222-6	226	222-1	222-3	వరికోయబడినది బీడు
118	222-4	0.06	0.06	మాగాణి	ముద్దా తులసమ్మ భర్త కృష్ణారెడ్డి	222-6	226	222-3	222-5	వరికోయబడినది బీడు
119	222-5	0.04	0.04	మాగాణి	ముద్దా తులసమ్మ భర్త కృష్ణారెడ్డి	222-6	226	222-4	225	వరికోయబడినది బీడు
120	222-12	0.72	0.72	మాగాణి	ముద్దా సిద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి ముద్దా రామిరెడ్డి తండ్రి నరసారెడ్డి	223	225	222-8	225	వేప పెద్దవి-3 చిన్నది-1
121	223-2బి	0.84	0.72	మాగాణి	మెట్టుకూరు మునికృష్ణారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	223-2ఎ	225	223-4	270	వరికోయబడినది బీడు
122	224-1బి	1.18	0.81	మాగాణి	వేముల మునెయ్య తండ్రి వెంకట్రామయ్య	223	224-1ఎ	225	224-4	వేప-4
123	225-1	0.05	0.05	మాగాణి	గుంటక్రింద ఆదినారాయణరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	222	2252-2	222	225-2	వరికోయబడినది బీడు
124	225-2	0.21	0.21	మాగాణి	గుంటక్రింద ఆదినారాయణరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	225-1	226	222	225-5	వరికోయబడినది బీడు
125	225-3	0.07	0.07	మాగాణి	ముద్దా ఆదిలక్ష్మమ్మ భర్త జయరామిరెడ్డి	225-5	226	225-2	225-4	వరికోయబడినది బీడు
126	225-4	0.08	0.08	మాగాణి	ముద్దా ఆదిలక్ష్మమ్మ భర్త జయరామిరెడ్డి	225-5	226	225-3	225-6	వరికోయబడినది బీడు
127	225-5	0.11	0.11	మాగాణి	ముద్దా ఆదిలక్ష్మమ్మ భర్త జయరామిరెడ్డి	225-8	225 3	225-2	225-6	వరికోయబడినది బీడు
128	225-6	0.10	0.10	మాగాణి	గుంటక్రింద నరసారెడ్డి తండ్రి నారపరెడ్డి	225-8	227	225-5	225-7బి	వరికోయబడినది బీడు
129	225-7బి	0.26	0.20	మాగాణి	ముద్దా తులసమ్మ భర్త కృష్ణారెడ్డి	225-8	225-7ఎ	225-6	224	వరికోయబడినది బీడు
130	226-2బి	1.98	0.58	మాగాణి	వేముల వెంకటరామయ్య తండ్రి పాపయ్య వేముల నారయ్య తండ్రి పాపయ్య	222	226-2ఎ	221	227	వరికోయబడినది బీడు
131	235-2బి	0.79	0.15	మెట్ట	గడ్డం వెంకటరెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి.0.071/2) గడ్డం రవీంద్రారెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి 0.071/2)	235-3బి	235-2ఎ	235-3బి	237	వరికోయబడినది బీడు
132	235-3బి	1.63	1.26	మెట్ట	గడ్డం వెంకటరెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి.0.63) గడ్డం రవీంద్రారెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి.0.63)	235-5	235-2బి	270	237	టేకు-50, నిమ్మ-10 (పెద్దవి), 10 చిన్నవి వేప-20(పెద్దవి), 10 చిన్నవి దిరసన(పెద్దవి) -2, చిన్నవి-2, సుబాబులు (పెద్దవి)-6, చిన్నవి-10, కొబ్బరి-10,అత్తి-1, కుంకుడు-1, మామిడి-1, నేరేడు-3
133	235-4	0.24	0.24	మెట్ట	గడ్డం వెంకటరెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి.0.12) గడ్డం రవీంద్రారెడ్డి తండ్రి రమణారెడ్డి (ఎసి.0.12)	237	235-3బి	270	235 3బి	వరికోయబడినది బీడు
			45.17							

ఈ భూమి ప్లాను శ్రీ సబ్ కలెక్టర్, గూడూరు వారి కార్యాలయంలో ఉంచుటమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. ఈ భూసేకరణ వలన ఎవ్వరూ నిర్వాసితులు కారు.

ఈ భూసేకరణ వలన ప్రభావిత కుటుంబములు యమియును లేవు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గానీ లేదా ఒక ప్రత్యేక భాగములో గానీఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుటగాని చేయవలెను.

సం/- ఆర్.ముత్యాలరాజు., జిల్లా కలెక్టరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా.

ఆరోగ్యశాఖలో క్రమబద్ధీక'రణం'!

- **రిమ్స్ వైద్యుల విలీనంపై గందరగోళం**
- **సీనియారిటీ పట్టని డీఎంఈ అధికారులు**
- **వ్యతిరేకిస్తున్న వైద్య సంఘాల నాయకులు**
- **పని పూర్తి చేయడానికి రూ.కోటికి డీల్**
- **ముందే 25లక్షలు ముట్టినట్లు ఆరోపణలు**
- **హైకోర్టుకు వెళ్లేందుకు వైద్యుల సన్నాహాలు**



అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రిమ్స్ వైద్యుల క్రమబద్ధీకరణపై ఆరోగ్యశాఖలో గందరగోళం నెలకొంది. ఈ విషయంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే వైద్యుల సీనియారిటీ అంశంలో ఉన్న సమస్యలే పరిష్కారం కాక ప్రభుత్వం తలలు పట్టుకుంటుంటే... తాజా వ్యవహారం కొత్త తలనొప్పులు తీసుకొచ్చేలా మారుతోంది. ప్రస్తుతం శ్రీకాకుళం, ఒంగోలు, కడప జిల్లాల్లో ఉన్న రిమ్స్‌తో పాటు విజయవాడ, కడప జిల్లాల్లోని డెంటల్ కాలేజీల్లో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న వైద్యులను అధికారులు క్రమబద్ధీకరిస్తున్నారు. దీనికి సంబంధించి డిసెంబరులో జీవో కూడా విడుదలైంది. అయితే దీనివల్ల భవిష్యత్తుల్లో వచ్చే ఇబ్బందులను మాత్రం వారు పరిగణలోకి తీసుకోవడం లేదని వైద్యసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయా కాలేజీల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లను యథాస్థానంలోనే కొనసాగించాలని ఆరోగ్యశాఖ నిర్ణయం తీసుకుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల సీనియారిటీపై ఎలాంటి సమస్యలు లేకపోయినా అసోసియేట్, ప్రొఫెసర్ల విషయంలో మాత్రం భవిష్యత్‌లో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ క్రమబద్ధీకరణ అంశాన్ని వైద్య సంఘాల నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. డీఎంఈ ఆస్పత్రుల్లో వేలమంది వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఉన్నారు. వీరిలో చాలామంది 10- 15ఏళ్లగా మెడికల్ కాలేజీల్లో అదే హోదాలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతులు ఎప్పుడొస్తాయో తెలియదు. వీరిని కాదని రెండు, మూడేళ్ల క్రితమే రిమ్స్‌లలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా చేరినవారిని అదే హోదాలో తీసుకుంటున్నారు. దీనివల్ల మొదటినుంచి అసిస్టెంట్‌గా విధుల్లో ఉన్నవారు అలాగే కొనసాగాల్సి వస్తుంది. ప్రొఫెసర్ల విషయంలోనూ ఇదే విధమైన సమస్య ఎదురవుతోంది. వైద్యులకు రీసెర్చ్ పబ్లికేషన్ చాలా ప్రధానం. అసోసియేట్‌కు 2, ప్రొఫెసర్‌కు 4 రీసెర్చ్ పబ్లికేషన్ కచ్చితంగా ఉండాలి. ఇవేమీ పాటించకుండా వైద్యులను నేరుగా ప్రభుత్వంలోకి తీసుకునేందుకు డీఎంఈ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఆరోగ్యశాఖ విడుదల చేసిన జీవోకు ఆర్థికశాఖ అనుమతి లేదని ఆరోపణలున్నాయి.

ముడుపుల పర్వం!

క్రమబద్ధీకరణ అంశంలో ముడుపుల కోణం ఉందనే ఆరోపణలున్నాయి. పని పూర్తి చేయడానికి కొంత మంది ఉన్నతాధికారులు రూ.కోటి వరకూ డీల్ మాట్లాడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే రూ.25లక్షల వరకూ వారికి చేరినట్లు తెలుస్తోంది. మిగిలిన మొత్తాన్ని పని పూర్తయిన తర్వాత ఇవ్వాలని నిబంధన పెట్టుకున్నారు. దీనివెనుక కొందరు కీలక అధికారుల హస్తం ఉందని, వారే ముందుండి ఈ తతంగం నడిపిస్తున్నారని సమాచారం. మరో వారంలో ఫైల్ మొత్తం పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిసింది. మరోవైపు రిమ్స్ స్థాపించే సమయంలో దేశవ్యాప్త నిబంధనల ప్రకారం వైద్యుల నియామకాలు చేశారు. ఏపీలో మాత్రం 371డీ ప్రకారం నియామకాలు జరుగుతాయి. దీంతో రిమ్స్‌లలో తెలంగాణ, ఒడిసా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల వారు కూడా ఉన్నారు. దీన్ని వ్యతిరేకిస్తున్న వైద్యులు కొందరు హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమయ్యారు.

325 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఓపీ బంద్

- **సోమవారం నుంచి అన్ని సేవలకూ బ్రేక్: ఆశా**

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నెట్‌వర్క్ ఆస్పత్రుల సమ్మె తీవ్రం చేసేందుకు ఆశా ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఓపీ, కీమోథెరపీ సేవలు నిలిపివేశారు. అయినప్పటికీ ఆరోగ్యశాఖ నుంచి నామమాత్రపు స్పందనే ఉండడంతో, సోమవారంలోగా సమస్యలు పరిష్కరించకుంటే అత్యవసర సేవలు నిలిపివేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 325 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. విశాఖ, విజయవాడ, గుంటూరు జిల్లాల్లో పెద్దాసుపత్రులన్నీ సమ్మెలో పాల్గొంటున్నాయి. మిగిలిన జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. ఆశా ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయి 5రోజులయినా ట్రస్ట్, ఆరోగ్యశాఖ నుంచి స్పందనా రాలేదు. తొలి విడతలో రూ.200కోట్లు విడుదల చేసినట్లు ట్రస్ట్ అధికారులు చెబుతున్నా.. ఆ మొత్తం తమ ఖాతాల్లోకి చేరలేదని ఆశా ప్రతినిధులు అంటున్నారు. నామమాత్రంగా రూ.10 లక్షలు, రూ.20లక్షలు మాత్రమే ఖాతాల్లోకి వస్తున్నాయని చెబుతున్నారు. కాగా, ఆశా ప్రతినిధులు తమ ఆశలన్నీ మంత్రి ఫరూక్‌పైనే పెట్టుకున్నారు. మంత్రి ఆదేశాల మేరకు వారి ముఖ్య డిమాండ్లను లేఖ రూపంలో ఆయనకు పంపారు. దీంతో మంత్రి ఆయా సమస్యలను పరిష్కరిస్తారని భావిస్తున్నారు.

వారంపాటు ప్రైవేటు వైద్యం బంద్!

- **దేశవ్యాప్త నిరసనకు ఐఎంఏ వైద్యుల హెచ్చరిక**

గుంటూరు(మెడికల్): నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ), కన్స్యూమర్ ప్రొటెక్షన్(సీపీ), ఇండియన్ మెడికల్ కౌన్సిల్(ఐఎంసీ) సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉప సంహరించుకోవాలని ఐఎంఏ గుంటూరు వైద్యులు డిమాండ్ చేశారు. వీటి వల్ల ఎలాంటి మేలు జరగకపోగా, వైద్యం మరింత ఖరీదవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం మొండిగా వ్యవహరించి వీటిని ఆమోదింపజేసుకోవాలని ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా ఐఎంఏ పరిధిలోని 5లక్షల మంది డాక్టర్లు వారం పాటు ప్రైవేటు వైద్యశాలలు బంద్ చేస్తారని హెచ్చరించారు. శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్యంతో సహా ఎలాంటి సేవలు అందించబోమని, ఈ పరిణామాలకు కేంద్రం, ప్రధాని బాధ్యత వహించాలన్నారు. ఐఎంఏ జాతీయ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎంసీ, సీపీ, ఐఎంసీ బిల్లులు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ గుంటూరులో ఐఎంఏ డాక్టర్లు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి, ఓపీ సేవలను బహిష్కరించారు. అనంతరం తమ డిమాండ్లపై ఎంపీలు, ఎమ్మెల్యేలకు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రాలు ఇచ్చారు. కేంద్రం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ వైద్య రంగాన్ని తన చేతిలోకి తీసుకొని గుత్తాధిపత్యం వహించాలని చూస్తోందని ఐఎంఏ గుంటూరు అధ్యక్షురాలు డాక్టర్ విజయ ఆందోళన వ్యక్తం చేశారు.

పునఃదర్యాప్తునకు సహకరించండి

- **ఆయేషా కేసులో సీపీని కోరిన సీబీఐ అధికారులు**

విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఆయేషా మీరా కేసు పునఃదర్యాప్తులో ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన సీబీఐ అధికారులు మరో అడుగు ముందుకు వేశారు. సీబీఐ డీఐజీ చంద్రశేఖర్, ఎస్పీలు విజయవాడ పోలీసు కమిషనర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావును శుక్రవారం కలిశారు. కేసు పునఃదర్యాప్తులో సహకరించాలని కోరారు. శాఖాపరంగా అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని ద్వారకా తిరుమరావు వారికి తెలిపారు.

'దేవదాయం'లో అక్రమ పదోన్నతులు!

- **నిబంధనలకు విరుద్ధంగా 79మందికి మేలు**
- **తప్పుబట్టిన హైకోర్టు.. సమీక్షకు ఆదేశం**
- **ఉద్యోగుల రివర్షన్‌పై శాఖలో మల్లగుల్లాలు**
- **ప్రభుత్వాన్ని సలహా కోరిన దేవదాయశాఖ**

అమరావతి, భీమవరం జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అక్రమ పదోన్నతుల వ్యవహారం దేవదాయ శాఖకు తలనొప్పిగా మారింది. నిబంధనలకు వ్యతిరేకంగా ఏకంగా 79మందికి అడ్డగోలుగా ప్రమోషన్లు ఇచ్చేసింది. 2000 సంవత్సరం నుంచి జరుగుతున్న ఈ తంతును తాజాగా హైకోర్టు తప్పుబట్టింది. ఇలాంటి కేసులను మరోసారి సమీక్షించి, చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడంతో ఇప్పుడు ఏం చేయాలో పాలుపోక ఆ శాఖ తర్జనభర్జన పడుతోంది. దేవదాయశాఖలో 2కేటగిరీల ఉద్యోగులు ఉంటారు. కొందరు నేరుగా ఏపీపీఎస్సీ నుంచి భర్తీ అయితే, మరికొందరు ఆలయ ఉద్యోగులుగా ఉద్యోగం ప్రారంభించి కాలక్రమంలో పదోన్నతుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులుగా మారతారు. నిబంధనల ప్రకారం ప్రతి ఆలయాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. అక్కడ ఉద్యోగిగా చేరిన వ్యక్తి దాన్ని పేరెంట్ ఇన్‌స్టిట్యూట్‌గా భావించి అక్కడే పదోన్నతులు పొందాలి. వేరే ఆలయానికి బదిలీ అయితే ప్రమోషన్‌కు వీలుండదు. ఇదే విషయమై దేవదాయశాఖ 2000 సంవత్సరంలో జీవో.888 జారీ చేసింది. కానీ దాన్ని అమలు చేయకుండా మరో ఆలయానికి మారినా 79మంది ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చేశారు. వారిలో 8మంది ఈవోలు అయ్యారు. భీమవరం మావుళ్లమ్మతల్లి ఆలయం, పశ్చిమగోదావరిలోనే మద్ది ఆంజనేయస్వామి ఆలయం ఈవోలు ఈ కోవలోనే పదోన్నతులు పొందారు. ఇప్పుడు వారిని అసిస్టెంట్ కమిషనర్ పదోన్నతి జాబితాలోకి తీసుకొచ్చారు. దీనివల్ల తమకు నష్టం జరుగుతోందంటూ దేవదాయశాఖ ఉద్యోగి ఒకరు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అక్కడ దాన్ని కొట్టివేయడంతో హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లగా నెల కిందట స్పష్టమైన తీర్పు వెలువరించింది. ఇదే విషయంపై 2015లో దేవదాయశాఖ ఇచ్చిన మెమోను అమలు చేయాలని, అక్రమంగా పదోన్నతులు పొందిన కేసులను సమీక్షించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ ఆదేశాల అమలుకు 2000 సంవత్సరం, 2015లో ఇచ్చిన మోమో, తాజాగా కోర్టు తీర్పు తేదీల్లో దేన్ని ప్రామాణికంగా తీసుకోవాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవదాయశాఖ కోరింది. ఈ అడ్డగోలు పదోన్నతులను దేవదాయ గత కమిషనర్ వైవీ అనురాధ 2015లోనే గుర్తించారు. ఇలాంటి కేసులను కొన్నిటిని ఉదహరిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపారు. దానిపై స్పందించిన ప్రభుత్వం పదోన్నతులు పొందినవారితో పాటు వారికి ఇచ్చినవారిపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. డిప్యూటీ కమిషనర్లు వెంటనే నివేదికలు పంపినా దేవదాయశాఖ పట్టించుకోలేదు. ఇప్పుడు కోర్టు ఆదేశించడంతో హడావుడిగా చర్యలకు దిగింది. ఇదిలాఉండగా, ఎవరి కోటా ఎంత అనేదానిపై ఉత్తర్వు విడుదల కాకముందే దాన్ని అమలు చేసిన అధికారులు కొందరికి అక్రమ పదోన్నతులు కల్పించారు. 2002లో జీవో.262 ద్వారా ఆలయ ఉద్యోగులు కూడా ఈవోలుగా మారే అవకాశం కల్పించారు. ఆ జీవో మే 20న విడుదలైంది. కానీ ఆ ఆదేశాలను అదే సంవత్సరం జనవరి 1నుంచే అమలుచేస్తూ 20మందికి ఈవోలుగా అవకాశం ఇచ్చారు. అసలు జీవో లేకుండానే వారికి నోషనల్ పదోన్నతి, నోషనల్ సీనియారిటీ కల్పించడంపై విమర్శలొస్తున్నాయి.

ఇలాంటి కేసులు ఎందుకేస్తారు?

- **అమరావతిపై పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం**

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. రాజధాని నిర్మాణాన్ని కొనసాగించవచ్చని గతంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇలాంటి కేసులు ఎందుకు వేస్తున్నారు...? అంటూ జస్టిస్ సిక్రీ అసహనం వ్యక్తం చేశారు. 'ఇలాంటివి భారతదేశంలోనే జరుగుతాయి అని ఓ వ్యాఖ్య ఉంది కదా... అలా ఉంది' అని వ్యాఖ్యానిస్తూ కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.

24 కల్లా చుక్కల భూములకు పరిష్కారం

- **కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం**

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈనెల 24 నాటికి పరిష్కరించాలని ప్రభుత్వం శుక్రవారం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తనంతట తానుగా చుక్కల భూములు పునఃపరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. 1954లో భూముల రీసర్వే జరిగినప్పుడు రెవెన్యూ రికార్డుల్లో సర్వేనంబర్ వారీగా ఖాతాదారుల పేర్లు, విస్తీర్ణం నమోదు చేశారు. అయితే ఎవరూ యాజమాన్య హక్కు కోరని భూముల వద్ద రికార్డుల్లో చుక్కలు (డాట్స్) పెట్టారు. దీంతో అప్పటి నుంచి ఈ భూములను చుక్కల భూములు (డాటెడ్ ల్యాండ్స్)గా పిలుస్తున్నారు. 1954 తర్వాత ఆ భూములను సాగు చేసుకునే వారికి ఎటువంటి యాజమాన్య హక్కులూ లేవు. వాటిని బదిలీ చేసుకునే, అమ్ముకునే అవకాశం లేదు. దాంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భూమి హక్కుల కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నకొద్దీ ఇది పెద్దసమస్యగా తయారైంది. అందుకే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22(ఏ1)లో నిషేధిత ఆస్తుల జాబితా నుంచి చుక్కల భూములను తొలగిస్తూ 2017 జూలై 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం... రైతుల ఆధీనంలో సాగులో ఉన్న చుక్కల భూములను ప్రైవేటు పట్టాభూములుగా పరిగణిస్తారు. చుక్కల భూములకు సంబంధించిన సర్వేనంబర్లు, ఇతర వివరాలను రెవెన్యూశాఖ ఆయా జిల్లాల్లోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపుతుంది. ఆ భూములను స్వాధీనంలో ఉంచుకున్నవారు, సాగు చేసుకుంటున్నవారు ప్రభుత్వం నిర్ణయించిన పత్రాలలో ఏదో ఒకటి చూపిస్తే ఆ భూమి వారికి సంబంధించినదిగా రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. 2017 జూలై 14వ తేదీకి ముందు 12 ఏళ్లు ఆధీనంలో ఉన్నట్లు ఏవైనా ఆధారాలు చూపినా రిజిస్టర్‌లో వారి పేరు నమోదు చేస్తారు. చుక్కల భూములకు సంబంధించి రెవెన్యూశాఖ వద్ద, తహశీల్దార్ కార్యాలయంలో పరిశీలనలో ఉన్న వాటిని, ఫిర్యాదులు, విజ్ఞప్తులను రెవెన్యూ సిబ్బంది తమంతట తాముగా పరిశీలిస్తారు. వాటికి కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి. చుక్కల భూముల పరిశీలన పూర్తయ్యాక తుది జాబితాని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రదర్శనకు పెడతారు. వాటిపై ఏమైనా అభ్యంతరాలు వస్తే రెవెన్యూశాఖ పరిశీలించి తుది జాబితా ప్రకటిస్తుంది. ఈ జాబితాను నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పంపాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 24వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేసింది.

జిల్లా రహదారులకు మహర్దశ!

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని జిల్లా ప్రధాన రహదారుల(ఎండీఆర్)కు మహర్దశ పట్టనుంది. ఒకేసారి 82రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం అనుమతి జారీ చేసింది. ఇందుకోసం రూ.500.17కోట్ల నిధులకు పరిపాలన అనుమతులిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా 403.636కి.మీ. ప్రతిపాదిత పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రోడ్ల తవ్వకానికి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చేయాలని, ఫీజులు కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించే వీలు కల్పించాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

శ్రీశైలేశుడికే శఠగోపం!

- **కైలాస కంకణాల టిక్కెట్ల విక్రయంలో చేతివాటం**
- **రూ.3,87,500 స్వాహా, రికార్డు అసిస్టెంట్ సస్పెన్షన్**

శ్రీశైలం, జనవరి 4: శ్రీశైలం దేవస్థానంలో స్వామివారి కైలాస కంకణాల టిక్కెట్ల విక్రయాల్లో అవకతవకలు జరిగాయి. దేవస్థానానికి రూ.3,87,500 చెల్లించకుండా అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రికార్డు అసిస్టెంట్ వి.లక్ష్మీనారాయణను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీరామచంద్రమూర్తి సస్పెండ్ చేశారు. కైలాస కంకణాల్లో గోల్‌మాల్ జరిగినట్లు ఈవో దృష్టికి వెళ్లడంతో విచారణ జరపాలంటూ ఏఈవో రాజశేఖర్, సీసీ జగదీష్‌ను ఆదేశించారు. వారిద్దరూ కంకణాల తయారీ కేంద్రంలో రికార్డులను, స్టాక్‌ను పరిశీలించారు. మొత్తం 77,500 కంకణాలు తక్కువగా ఉన్నట్లు, వాటికి సంబంధించి రూ.3,87,500 దేవస్థానానికి చెల్లించకుండా అవినీతికి పాల్పడినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో కంకణాల తయారీ కేంద్రం రికార్డు అసిస్టెంట్ వి.లక్ష్మీనారాయణను ఈవో గురువారం రాత్రి సస్పెండ్ చేశారు. రికార్డు అసిస్టెంట్ దిద్దిన ఇండెంట్ బుక్స్, ఇతర రికార్డులను దేవస్థానం అధికారులు శుక్రవారం కంకణాల తయారీ కేంద్రంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు ఓ అధికారిని నియమించనున్నారు.



చలి కాలం.. సాయంత్రం కాగానే ఏవైనా వేడి వేడిగా తినాలనిపిస్తుంది. కొంద రైతే ఎప్పుడూ తినేవి కాకుండా కొంత వెరైటీగా ఉండే వాటి పట్ల ఆసక్తి చూపుతారు. ఇలాంటి వాళ్లకి రెడ్‌వైన్ హాట్ చాక్లెట్ వంటి వెరైటీ రెసిపీలు కొన్ని ఉన్నాయి. చలిలో గిలి పుట్టించే అలాంటి రెసిపీలు కొన్ని..

వేడి పుట్టిస్తాయి!

వంటిల్లు

మఫిన్-టిన్ కెచెస్

కావలసినవి: ఎక్స్‌ట్రా-వర్జిన్ ఆలివ్ ఆయిల్ - రెండు టేబుల్ స్పూన్లు, బంగాళాదుంపల ముక్కలు- ఒకటిన్నర కప్పు, ఉల్లిపాయ ముక్కలు - ఒక కప్పు, ఉప్పు - ముప్పావు టీస్పూను (విభజించి), గుడ్లు - ఎనిమిది. స్మోక్డ్ చెడ్డార్ చీజ్ - ఒక కప్పు (స్టోర్స్‌లో దొరుకుతుంది), తక్కువ ఫ్యాట్ ఉన్న పాలు - అరకప్పు, మిరియాలపొడి - అర టీస్పూను, తాజా పాలకూర - ఒకటిన్నర కప్పు, పన్నెండు కప్పులున్న మఫిన్ టిన్-ఒకటి.



తయారీ:
- ఒవెన్‌ని ముందుగా 325 డిగ్రీలకు సెట్ చేయాలి.
- కుకింగ్ స్ప్రేతో ఉన్న 12 కప్పుల మఫిన్ టిన్ రెడీగా పెట్టుకోవాలి.
- పెద్ద పాన్‌లో సన్నని మంటపై నూనెను వేడిచేయాలి.
- అందులో బంగాళాదుంపముక్కలు, ఉల్లిపాయముక్కలు, పావు టీస్పూను ఉప్పు వేసి మెత్తగా అయ్యేదాకా వేగించాలి.
- ఆ తర్వాత పొయ్యి మీద నుంచి దించి చల్లారనివ్వాలి.
- గుడ్ల మిశ్రమం, చీజ్, పాలు, మిరియాలపొడి, మిగిలిన అర టీస్పూను ఉప్పులను పెద్ద బౌల్‌లో వేసి విస్కర్‌తో గిలక్కొట్టాలి. దాన్ని పాలకూర, బంగాళాదుంపముక్కల మిశ్రమంలో కలపాలి. ఆ మిశ్రమాన్ని మఫిన్ కప్పుల్లో పెట్టాలి.
- మఫిన్ టిన్‌లోని కప్పుల్లో పెట్టిన మిశ్రమం పైభాగం గట్టిగా అయ్యేదాకా అంటే సుమారుగా 25 నిమిషాలు ఒవెన్‌లో వాటిని బేక్ చేయాలి.
- ఒవెన్ నుంచి ఈ టిన్‌ని బయటకు తీసిన తర్వాత ఐదు నిమిషాలు ఆగి మఫిన్ కప్పులను టిన్ నుంచి తీయాలి.
- ఇవి వేడిగా తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

హాట్ చాక్లెట్

కావలసినవి: తీపిలేని కోకో పౌడర్ - అరకప్పు, వైట్ షుగర్ - రెండు టేబుల్‌స్పూన్లు, ఫ్రూటీ డ్రై రెడ్ వైన్ (షిరాజ్/మెర్లాట్) - అరకప్పు, ఉప్పు - చిటికెడు, తక్కువ ఫ్యాట్ ఉన్న పాలు - 2 కప్పులు (రెండు భాగాలుగా).

తయారీ:
- చిన్న సాస్‌పాన్‌లో కోకో పౌడర్, ఉప్పు, చక్కెర వేసి విస్కర్‌తో మెత్తగా చేయాలి.
- అందులో పావు కప్పు పాలు పోసి అది మృదువుగా అయ్యేవరకూ విస్కర్‌తో గిలక్కొట్టాలి.
- మిగిలిన ఒకటిముప్పావు కప్పు పాలల్లో ఈ మిశ్రమాన్ని కలిపి మళ్లీ గిలక్కొట్టాలి.
- సన్నని మంటపై ఈ మిశ్రమాన్ని మూడు నిమిషాలు వేడిచేయాలి (ఉడకనివ్వద్దు). వేడెక్కే వరకూ విస్కర్‌తో దాన్ని గిలక్కొట్టాలి.
- వెంటనే స్టవ్ మీద నుంచి దించి ఆ మిశ్రమాన్ని వైన్‌లో కలపాలి. ఈ రెడ్‌వైన్ హాట్ చాక్లెట్‌ని చలిలో తింటుంటే మజాగా ఉంటుంది.

చికెన్, చిలగడదుంప కాంబో

కావలసినవి: ఎక్స్‌ట్రా-వర్జిన్ ఆలివ్ ఆయిల్ - రెండు టేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయ - ఒకటి (సన్నటి ముక్కలుగా తరిగి), వెల్లుల్లిపాయలు - మూడు (నూరి), చిలగడదుంపల ముక్కలు - రెండు కప్పులు, కాప్సికం - ఒకటి (చిన్నముక్కలుగా తరిగి), కారం - రెండు టేబుల్‌స్పూన్లు, ధనియాలపొడి - రెండు టీస్పూన్లు, వాము - ఒక టీస్పూను, బీన్స్ ముక్కలు - కొన్ని, తక్కువ ఉప్పు ఉన్న చికెన్ స్టాక్ (నీళ్లు) - రెండు కప్పులు, ఉడికించిన మొక్కజొన్నగింజలు - ఒక కప్పు, ఉడికించిన చికెన్ ముక్కలు - రెండు కప్పులు, ఉప్పు - ముప్పావు టీస్పూను, మిరియాలపొడి - పావు టీస్పూను, పుల్లని క్రీము, అవకెడొ, కొత్తిమీర - అలంకరణకు.



తయారీ:
- పెద్ద పాత్ర తీసుకుని అందులో నూనె వేడిచేయాలి.
- ఉల్లిపాయ, వెల్లుల్లి, చిలగడదుంపముక్కలు, కాప్సికం ముక్కలు అందులో వేసి ముక్కలు కొద్దిగా మెత్తగా అయ్యేదాకా కలుపుతుండాలి. అలా ఆరు నిమిషాలు స్టవ్‌పై వాటిని ఉడికించాలి.
- వాము, జీలకర్ర, కారం మిశ్రమంలో వీటిని వేసి సువాసన వచ్చే దాకా స్టవ్ మీద ఉంచి కలపాలి.
- అందులో బీన్స్, చికెన్ స్టాక్ వేసి చిన్నమంటపై పదిహేను నిమిషాలు ఉడికించాలి.
- ఉడికిన మొక్కజొన్న గింజలను కాస్త వేగించి వాటితోపాటు చికెన్ ముక్కలను కూడా అందులో వేసి రెండు నిమిషాలు స్టవ్‌పై ఉడికించి కిందికి దించాలి.
- అందులో ఉప్పు, మిరియాలపొడి వేసి కలపాలి.
- దీనిపై పుల్లగా ఉండే క్రీము, అవకెడొ ముక్కలు, కొత్తిమీర తరుగు చల్లి వేడిగా తింటే ఎంతో బాగుంటుంది.

మాలో ఒకడివయ్యావు!

తిరుప్పావై

ఇరవయ్యొకటో పాశురం

ఏఱ్రకలంగ ళెదిరిపొంగి మీదళిప్ప
మాఱ్రాదే పాల్ శొరియుమ్ వళ్లల్ పెరుమ్ పశుక్కళ్
ఆఱ్ర ప్పడైత్తాన్ మగనే! యరివురాయ్
ఊఱ్రముడై యాయ్! పెరియాయ్! ఉలగినిల్
తోఱ్రమాయ్ నిన్ర శుడరే! తుయిలెళాయ్
మాఱ్రారునక్కు వలితులైన్దు ఉన్ వా శర్కణ్
ఆఱ్రాదు వన్దు ఉన్నడి పణియు మాప్పోలే
పోఱ్రియామ్ వన్దోమ్ పుగళ్ న్దు ఏలోరెమ్బావాయ్!



చిత్రం: కేశవ్ https://www.facebook.com/keshav61/

ఈ పాశురంలో...
ఆండాళ్, తన చెలులతో నప్పిన్నాయ్ కటాక్షంతో తెరుచుకున్న శయనమందిరంలో విరాజమానుడైన శ్రీకృష్ణుని దర్శించి, అమితానందాన్ని పొంది, స్తోత్రం చేస్తోంది. జరిగిన కాలయాపనకు నప్పిన్న పిరాట్టి వివరణ ఇచ్చింది. తాను గోపికల వ్రతదీక్షకోసం భగవానుణ్ణి ఆయత్తపరచడానికి తగిన సమయం కోసం వేచిఉన్నాననీ, తాను కూడా వారిలో ఒకరిననీ నమ్మబలికింది. పరమానందభరితలైన గోపికలు ద్విగుణీకృతమైన ఉత్సాహంతో కృష్ణస్వామిని స్తోత్రం చేస్తున్నారు. వేద ప్రమాణాలతో మాత్రమే ఊహకు అందేటటువంటి వాడనీ, గోపకులంలో తమలో ఒకడిగా... మానుషరూపంలో నడయాడుతున్నప్పటికీ, మూర్తీభవించిన పరతత్త్వమే తానైనవాడనీ ప్రస్తుతిస్తూ కృష్ణునికి సుప్రభాతం పాడుతున్నారు. నాయిక తన నాయకుణ్ణి నిండు మనసుతో, భక్తిపూర్వకంగా సంభావించినట్టు గొల్లపడుచులు వినమ్రంగా సుప్రభాత సేవతో భగవానుణ్ణి మేల్కొల్పుతున్నారు.

"నందనందనుడా, శ్రీకృష్ణా! మేలుకో! పాత్రలు పొంగిపొర్లేటట్టు సంతతంగా క్షీరధారలను వర్షించే గొప్ప పాడి ఆవుల సంపద గలవాడు నీ తండ్రి నందగోపుడు. మానవాకృతి దాల్చిన తేజోపుంజమైన పరతత్త్వమే నీవు. నీ శత్రువులు నీ శౌర్యప్రతాపాల ముందు నిలువజాలక, దాగే దిక్కులేక, శరణార్థులై నీ వాకిట పడి ఉన్నారు. మేము కూడా అంతే! నీ కల్యాణ గుణాలను ప్రస్తుతిస్తూ, దయచూడమని నీ ఇంటి ముంగిట నిలిచి ఉన్నాం. లేచి మా మొరలాలకించు స్వామీ!" అని వేడుకుంటున్నారు.

పరమాత్మునికి ప్రియమైనది!

ప్రపన్నుల దోషాలను దయతో, అపార క్షమాగుణంతో పరిహరించే పరమాత్మునికి జీవుల ఆత్మోద్ధరణమే అత్యంత ప్రియమైనది. విభవావతారాలైన రామ, కృష్ణావతారాలలో చర్మచక్షువులకు ఆయన దర్శనీయుడైనాడు. నారాయణుని వ్యూహావతారాలను ఇక్కడ ఆండాళ్ ప్రస్తావించింది. జగత్ సృష్టికర్త పరవాసుదేవుణ్ణీ, దివ్యదేశాలలో ప్రపన్నరక్షణ కోసం సంసిద్ధుడై నిలబడిన అర్చావతారాన్నీ, రామకృష్ణుల విభవావతారాలనూ ఆమె అంతరార్థపరంగా స్తోత్రం చేసింది.

"శేషివైన నీకు మేము శేషభూతులం. నీవు యజమానుడివైతే మేము మీ పాదసేవకులం. నీవారిని నీవు కాపాడుకోవాలని ఒకరు నీకు చెప్పవలసిన పనిలేదు కదా! శత్రుజనులనే క్షమించి, వారిపట్ల కారుణ్యంతో నీ పాదాల వద్ద చోటిచ్చే నీకు... అవ్యాజానురాగంతో నిన్ను ఆరాధించే ఈ గొల్ల పిల్లలు బరువైనారా? వైరిజనులు నీ శరపరంపరలకు జడిసి, నీకు శరణాగతులయితే, మేము నీ కల్యాణ గుణాలను ప్రేమించి నీ కింకరులమయ్యాం. సూర్యచంద్రుల వంటి ప్రకృతి శక్తులే కన్నుల్తో చూడజాలని తేజోమూర్తివి నువ్వు! మహామహులే 'నేతినేతి' (ఇది కాదు... ఇది కాదు) అనుకుంటూ నీ నిజతత్త్వాన్ని తమకు తోచినట్టు భావన చేసే శుష్కప్రయత్నం చేస్తున్నారు. భక్తజన సౌలభ్యం కోసం మానవ నేత్రాలకు గోచరించే రూపు దాల్చి మాలో ఒకడైన గొల్లపిల్లడుగా నడయాడుతున్నావు. అహంకార, మమకారాలను వదిలి నీకు శరణాగతులయ్యాం. నీవు నిద్రపోవటమూ, మేము మేల్కొల్పటమూనా? నీది యోగనిద్రే కాని తామసనిద్ర కాదు కదా! కరుణించి, లేచి వచ్చి, మమ్మల్ని అనుగ్రహించు!" అని ఆండాళ్ ప్రార్థిస్తోంది.

ఆండాళ్ తిరువడిగళే శరణం!

• శ్రీదేవీ మురళీధర్

వీకెండ్ ఇంటర్వ్యూ



కీరవాణి... ఇవాళ తెలుగు సినీసంగీత ప్రపంచంలో శాస్త్రీయత, ఆధునికతలను మేళవించడంలో పట్టున్న అరుదైన మరకత మణి. అందుకే, అమితంగా అభిమానించే నిజజీవిత హీరో ఎన్టీఆర్‌పై బయోపిక్ అవకాశం ఆయనకే దక్కింది. 'యన్.టి.ఆర్' కథానాయకుడు, మహానాయకుడుగా రెండు భాగాల్లో వస్తున్న ఈ బయోపిక్ రిలీజ్ మరునాటితో ఆయన సినీసంగీత ప్రయాణానికి ముప్ఫై రెండేళ్ళు. ఆయనతో 'నవ్య' సంభాషణ ఇది...

మాది బయోపిక్! వాళ్లదేంటో?

ఈ జనవరి పదికి సినీ సంగీతరంగంలో ముప్ఫై రెండేళ్ళ జర్నీ పూర్తవుతోంది కదూ!

(సాలోచనగా...) అవును. సంగీత దర్శకుడు చక్రవర్తి గారి దగ్గర 1987 జనవరి 10న చేరా. రేపు 'యన్.టి.ఆర్' బయోపిక్ పార్ట్ వన్ విడుదలైన మరునాటికి సినీ మ్యూజీషియన్‌గా ముప్ఫై రెండేళ్ళ ప్రయాణం పూర్తవుతోంది.

వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమనిపిస్తోంది?!

ఆయా సందర్భాన్ని బట్టి ఒక్కోసారి ఒక్కోలా అనిపిస్తుంటుంది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఇది ప్రయాణం అనుకుంటే, కాశ్మీర్‌లో ఉంటే కన్యాకుమారి కింద ఉన్నట్లనిపిస్తుంది. కానీ, దేని స్థానం దానిదే. ఏదీ గొప్పా కాదు. ఏదీ తక్కువా కాదు. పురోగమించామా, తిరోగమించామా అనేది కాదు... ఆ సందర్భాన్ని బట్టి మన భావన ఉంటుంది.

ఇప్పుడే భావనలో ఉన్నారు రిలాక్సింగా? రిటైర్మెంటా?

(నవ్వేస్తూ...) రిటైర్మెంట్‌కు నా నిర్వచనం వేరు. రిటైర్మెంట్ అంటే మరో మాటలో మృత్యువు. జీవితం నుంచి, జీవించడం నుంచి రిటైరవడం అంటే చనిపోవడం అని అర్థం. కొంతమంది ఏ ప్రమాదంలోనో హఠాత్తుగా చనిపోతారు. కొంతమంది వయసు పెరిగే కొద్దీ తిండి తగ్గిస్తూ, తిరగడం తగ్గిస్తూ ఇలా కొద్దికొద్దిగా మరణిస్తారు. సంగీత దర్శకుడిగా నేను రిటైర్మెంట్ అయినట్టే! కాకపోతే, బిట్ బై బిట్ రిటైర్ అవుతున్నా! ఒకప్పుడు అడ్డమైనవన్నీ చేశా. పాటలో ఒకటో బీజియం దర్శకుడికీ, పల్లవి నిర్మాతకూ, సెకండ్ బీజియం హీరోకూ, చరణం నిర్మాత భార్యకో, బావమరిదికో నచ్చేలా పాటలు చేశా. ఆ పరిస్థితి ఇప్పుడు నాకు లేదు. దాని నుంచి రిటైరయ్యా. ఇంకా కొన్ని పరిస్థితులున్నాయి. వాటి నుంచి రిటైరవ్వాలి.

అంటే ఇప్పుడు మీ పద్ధతిలో పనిచేస్తున్నా అంటారు!

నాదైన పద్ధతిలో పనిచేయగలుగుతున్నా అంటాను.

'యన్.టి.ఆర్' బయోపిక్ పుణ్యమా అని చాలా కాలానికి ఇంటర్వ్యూ ఇస్తున్నారు. ఎన్టీఆర్ సినిమాకు మిమ్మల్ని ఎంచుకొన్నప్పుడు ఏమనిపించింది?

ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన 'శ్రీకృష్ణపాండవీయం' చాలా ఇష్టం. ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. ఒక దర్శకుడిగా, ఒక సామాజిక సంస్కర్తగా, కళాబంధుగా, రాజకీయ వేత్తగా ఆయనంటే నాకు వీరాభిమానం. నాయకుడిగా, ప్రతినాయకుడిగా ఎవరూ వేయలేనన్ని ఎన్నో అద్భుతమైన పాత్రలు వేసిన ఆయనలోని నటనా కోణం కన్నా ఈ కోణాలు ఇంకా మించినవని నా అభిప్రాయం. వాటన్నిటికీ పెద్ద అభిమానిని. అందుకే, ఈ బయోపిక్ అవకాశం రావడం మహదానందం. స్క్రిప్టు చదివినప్పటి నుంచి ఎంతో సిన్సియర్‌గా పని చేసిన సినిమా ఇది.

పాతికేళ్ళ క్రితం ఎన్టీఆర్‌తో 'మేజర్ చంద్రకాంత్' చేశారు కదా! ఆయనతో మీకున్న అనుబంధం?

ఎన్టీఆర్‌గారితో ఒకే ఒక్క సినిమా 'మేజర్ చంద్రకాంత్' చేశా. ఆ సినిమా అప్పుడు దర్శకుడు రాఘవేంద్రరావు గారు పరిచయం చేస్తే, ఆయనను ఒకే నిమిషం కలిశా. అంతకు మించి వ్యక్తిగత అనుబంధం లేకపోయినా, ఆయన సినిమాల వీరాభిమానిగా అపార అనుబంధం నాది. పాతికేళ్ళ నాటి 'మేజర్ చంద్రకాంత్' కల్పితకథ. అది చంద్రకాంత్ కథ. కానీ, ఈ బయోపిక్ సాక్షాత్తూ ఎన్టీఆర్ కథ. అందుకే, దాని కన్నా దీనికి వందరెట్లు ఎక్కువ ఉద్వేగానికి గురయ్యా.

మీ నాన్నగారికి ఎన్టీఆర్‌తో ఎక్కువ అనుబంధమట?

దర్శక, నిర్మాత ఎల్వీ ప్రసాద్‌గారి దగ్గర అసిస్టెంట్‌గా నాన్నగారు (శివశక్తిదత్తా) పనిచేశారు. ఆయన అనుబంధం గురించి నేనూ వివరంగా తెలుసుకోవాలి.

ఆడియో ఆవిష్కరణలో ఎన్టీఆర్‌పై ప్రత్యేక గీతరూప కల్పనంతా మీ అభిమానమేగా!

(నవ్వుతూ...) అవును. ఆ పాటలోని భావం నాది. భాష గీతరచయిత భాస్కరభట్లది. ఆయనకీ నా లాంటి భావం ఉండబట్టే ఆ పాట అలా జాలువారింది. మా అబ్బాయి కాలభైరవ గళంలో ఆడియో ఆవిష్కరణ వేదికపై వినిపించాం. ఆడియోలో లేని ఆ ప్రత్యేక గీతం నచ్చి, దర్శకుడు క్రిష్ ఇప్పుడు ఫస్ట్ పార్ట్‌లో సినిమా చివర వాడుతున్నారు.

మీ అబ్బాయితో కలిసి తొలిసారి ఈ సినిమాలో పాడినట్టున్నారు!

మేమిద్దరం కలిసి ఓ పాటలో గొంతు కలపడం ఇదే తొలిసారి. 'చైతన్యరథం', 'రాజర్షి' పాటల్లో జరిగింది. కాకపోతే, మేమిద్దరమే కాదు, పలువురు సింగర్స్‌తో కలిసి ఆ పాటలు పాడాం. దూరదర్శన్‌లో పాపులరైన 'మిలే సుర్ మేరా తుమ్హారా' పద్ధతిలో కావాలన్న క్రిష్ ఆలోచన మేరకు ఆ పాటలు అలా ప్లాన్ చేశాం. ఫస్ట్ పార్ట్ 'కథానాయకుడు'లో నాన్నగారు రాసిన టైటిల్ సాంగ్ 'ఘనకీర్తి సాంద్ర', దివిసీమపై నేను రాసిన పాట 'వెండితెర దొర', సీతారామశాస్త్రిగారు రాసిన 'బంటురీతి కొలువు', భాస్కరభట్ల రాసిన పాట ఉంటాయి. మొదటి రెండు నా ఆలోచనలు. ఇక 'రాజర్షి..', 'రామన్నకథ...', మిగతా పాటలు సెకండ్ పార్ట్ 'మహానాయకుడు'లో ఉంటాయి. 'రామన్నకథ...' అనే పాటను 'లవకుశ'లోని 'రామకథను వినరయ్యా...' పాట ఫక్కీలో చేయాలని ముందుగానే ప్లాన్ చేసుకొని చేశా. సెకండ్ పార్ట్ క్లైమాక్స్‌లో వచ్చే పాట సీతారామశాస్త్రి గారు ఇంకా రాయాల్సి ఉంది. జనవరి 11 నుంచి ఆ పాట, సెకండ్ పార్ట్ రీరికార్డింగ్, వగైరా పనుల్లో పడతా.



రచయిత సాయిమాధవ్, బాలకృష్ణలతో కీరవాణి

'ఘనకీర్తి సాంద్ర' అంటూ పూర్తిగా సంస్కృతంలో సాగే పాట... ఈ రోజుల్లో ఆ ధైర్యం ఎలా చేశారు?

మనిషిలో డెబ్భై శాతం నీళ్ళే. అయినా మనం నీళ్ళలా కనపడం కదా! అలాగే, తెలుగు భాషలో అచ్చతెలుగు పదాలు వాడుకలో తక్కువ. డెబ్భై పాళ్ళు సంస్కృతమే. భాషనూ, సంస్కృతినీ బతికించడానికి శ్రమించిన ఎన్టీఆర్ లాంటి వ్యక్తిపై పాట కాబట్టి అలా రాయించాం. అందులో ఆక్షేపణీయం, ఆశ్చర్యం ఏమీ లేదు. దేవభాష, బతికించే అమృతభాష, గాంభీర్యం నిండిన భాష అయిన సంస్కృతం వాడితే తప్పేంటి? మనింట్లో శుభకార్యాలకు చేసే మంత్రోచ్చారణ సైతం సంస్కృతమేగా! ఆ పాట అర్థం కావడం లేదన్న కొన్ని ఫిర్యాదులు నేనూ విన్నా. పాటలో పదాలు అర్థమవుతాయి. అదేమీ అరబిక్కో, హిబ్రూనో, కొంకిణి భాషో కాదుగా! నన్నడిగితే... ఓపిక, పరిజ్ఞానం లేకుండా పాటను అర్థం చేసుకోలేకపోయినవాళ్ళదే తప్పు.

ఎన్టీఆర్ హిట్స్ రీమిక్సులుగా వస్తాయట!

ఇందులో రీమిక్సులు ఏమీ లేవు. సందర్భానికి తగ్గట్టు ఎన్టీఆర్ ఫలానా షూటింగులో ఉండగా ఏం జరిగింది లాంటి సన్నివేశాలు వస్తాయి. అప్పటి ఆ షూటింగ్ ప్రదేశానికి దర్శకుడు మనల్ని తీసుకువెళతారు. ఆ సందర్భంగా ఎన్టీఆర్ పాల్గొన్న ఆ పాపులర్ పాటలు యథాతథంగా వినిపిస్తాయి. అవీ చిన్న చిన్న బిట్లే. సినీ పరిభాషలో ఇన్సిడెంటల్ మ్యూజిక్, సౌండ్ అన్న మాట!

త్యాగరాయ కీర్తన 'బంటురీతి కొలువు...'ను సినిమాకు తగ్గట్లు మార్చుకోవాలనే ఐడియా ఎవరిది?

ఎన్టీఆర్ బయోపిక్ అంతా ఆయన సతీమణి బసవరామ తారకం దృక్కోణంలో వస్తుంది. ఆవిడ భావాలను మనకు అందించే ప్రాసెస్ ఈ సినిమా. ఒక తండ్రిగా, భర్తగా, రాజకీయ నేతగా ఆమె ఆయనను ఎలా చూశారు, ఆమె అనుబంధం ఏమిటనేది సినిమాలో చూపించారు. అందుకే, 'కార్యేషు దాసి... కరణేషు మంత్రి...' అన్న శ్లోకం పద్ధతిలో త్యాగరాయ కీర్తనను ఆసరాగా చేసుకొని, పాట సాగాలన్నది క్రిష్ ఆలోచన. ఎన్టీఆర్ గారి జీవితచరిత్రలో చాలా విశేషాలున్నాయి. చాలామంది పుస్తకాలు రాశారు. ఎవరు ఏ కోణంలో చూస్తే ఆ కోణంలో చూడవచ్చు.

అందుకేనా ఎన్టీఆర్ మీద ఇన్ని బయోపిక్స్?

ఎన్టీఆర్‌గారి జీవితం తెరిచిన పుస్తకం. ఎవరైనా చదువుకోవచ్చు. ఫలానావారు చదవకూడదని చెప్పలేరు. మేము తీస్తున్నది అచ్చమైన బయోపిక్. ఆయనపై తీస్తున్నామంటున్న మిగతావి బయోపిక్స్ అవునో, కాదో నాకు తెలీదు.

బయోపిక్స్ అంత కష్టమంటారా?

వాస్తవానికి దూరంగా, డ్రాస్టిక్‌గా వెళ్ళకూడదు. వెళితే జనం చూడరు. తెలుగువారికి ఆరాధ్యనీయుడైన ఓ కీర్తిశేషుడిపై బయోపిక్ కోసం ఒక దర్శకుడు నా దగ్గరకు వచ్చారు. కానీ ఆయన ఎలా మరణించారని చూపిస్తారు... కాంట్రవర్షియల్‌గానా, లేక దేవుడిలో జ్యోతిగా ఐక్యమైనట్టా అని అడిగా. రెండూ కాదు... మూడోరకంగా ఆలోచిస్తున్నామని ఆ దర్శకుడు చెప్పారు. దణ్ణం పెట్టి, చేయననేశా.

మీరేమో 'యన్.టి.ఆర్' బయోపిక్‌కీ, మీ తమ్ముడు కల్యాణీ మాలిక్... రామ్‌గోపాల్ వర్మ 'లక్ష్మీస్ ఎన్టీఆర్'కీ మ్యూజిక్ చేస్తున్నారు. భలే ఉందీ పద్ధతి! మీరు మాట్లాడుకుంటున్నారా?

అది ప్రజాస్వామ్యం అంటాను. డెమొక్రసీ మంచిదే కదా! కాకపోతే, నేనెప్పుడూ చిత్రనిర్మాణ సమయంలో దానికి సంబంధించినవారితో తప్ప ఇతరులతో నా నోట్సు, అభిప్రాయాలేవీ పంచుకోను. చివరకు ఇంట్లో తమ్ముడితో అయినా సరే! మహా అయితే, సినిమా ఎంతవరకు వచ్చింది, రీరికార్డింగ్ అయిపోయిందా లాంటి మాటలే ఉంటాయి. రామ్‌గోపాల్ వర్మతో తమ్ముడు కల్యాణీ మాలిక్ తొలిసారి చేస్తున్నాడు. 'ఫస్ట్ టైమ్ కదా. ఎలా ఉంది' అని మాత్రం అడిగాను. 'బానే ఉంది' అన్నాడు. అంతే!

ఆ మధ్య వివాదాస్పద 'గాడ్.. సెక్స్ అండ్ ట్రూత్' (జి.ఎస్.టి) చిత్రానికి వర్మ మిమ్మల్ని ఏ ధైర్యంతో అడిగారు? మీరెలా పని చేశారు?

ఆ చిత్రానికి నన్ను పనిచేయమని వర్మ అడగడం వరకు నిజం. అడగడానికి ఆయన ధైర్యం చేశారు. చేసే ధైర్యం నేను చేయలేదు. ఏం జరిగిందనేది ఓ పెద్ద 'రామూ'యణం. విడిగా దానికో పెద్ద ఇంటర్వ్యూ ఇస్తా.

బాలకృష్ణతో జర్నీ ఎలా ఉంది?

గతంలో 'గాండీవం', 'బొబ్బిలి సింహం', 'పాండురంగడు' చేశా. ఇది నాలుగో సినిమా. ఎన్టీఆర్‌గారి లాగే ఆయనా భోళామనిషి. మనసులో ఒకటి, లోపలొకటి ఉండదు. మనం ఎంత నిజాయతీగా ఉంటే, ఆయనతో ప్రయాణం అంత సుఖం. ఆయనకు కోపం, మీద పడితే కొడతారని భయపడతారు కానీ, సమయం, సందర్భం లేకుండా సెల్ఫీలంటూ మీద పడితే ఎవరికి కోపం రాదు చెప్పండి!

నిర్మాతగా ఆయన తొలిచిత్ర అనుభవం ఎలా ఉంది?

నిర్మాతగా ఆయన చాలా ప్రాంప్ట్. ఒకటో తారీఖు డబ్బులిచ్చే కచ్చితమైన మనిషి. నిర్మాతగా ఆయనకు వందకు వంద మార్కులు వేస్తా. నిర్విరామంగా ఆయన సినిమాలు తీయాలని కోరుకుంటున్నా.

దృశ్యం తాలూకు ప్రభావాన్ని పెంచే రీరికార్డింగ్ మీదని జనాభిప్రాయం. టైటిల్ సాంగులోని 'న ఇదం పూర్వక రసోత్పాదకా...' మాట మీకూ వర్తిస్తుందేమో!

ఆ మాట అన్నవారికి థ్యాంక్స్. కానీ, పాటలనూ, రీరికార్డింగునూ నేను విడిగా చూడను, చూడలేను. దృశ్యంలో విషయం లేనప్పుడు కొన్ని సినిమాలకు కాజూ బర్ఫీ లాగా జీడిపప్పులు ఎక్కువ వేయాల్సి వస్తుంది. కానీ, తిరుపతి లడ్డూ లాంటి ఎన్టీఆర్ బయోపిక్‌లో రీరికార్డింగ్ అంటే పైన ఒకటి, రెండు జీడిపప్పులు అద్దడమే! నేను చేసింది అదే!

రానున్న రాజమౌళి 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంలో ఎలాంటి సంగీతం వినచ్చు?

వాళ్ళు షూటింగ్ చేస్తున్నారు. కానీ, నా పని మాత్రం మార్చిలో మొదలవుతుంది. అందులో పీరియడ్ ఫిల్మ్ తాలూకు సంగీతం ఆశించవచ్చు. అలాగే, కొంత నేటి సంగీతం కూడా ఉంటుంది. రెండింటి కలయిక అనుకోండి! నాకైతే పీరియడ్ ఫిల్ములు, బయోపిక్స్ లాంటి వాటికి సంగీతం అందించడం కష్టమేమీ కాదు. కొట్టినపిండి!

• డాక్టర్ రెంటాల జయదేవ



కుర్రాడు... అదరగొట్టాడు!

విరాట్ కోహ్లీ ఆ కుర్రాడికి రోల్‌మోడల్. కోహ్లీతో ఒక్క ఫొటో అయినా దిగాలని చాలాసార్లు ప్రయత్నించాడు. కానీ అవకాశం రాలేదు. ఇప్పుడు ఏకంగా కోహ్లీతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకునే అవకాశాన్ని దక్కించుకున్నాడు ప్రయాస్ రాయ్ బర్మన్. ఈ లెగ్‌స్పిన్నర్‌ను ఐపీఎల్ వేలంలో 1.5 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సొంతం చేసుకుంది. అతడి కబుర్లు ఇవి...





పదహారేళ్ల కుర్రాడు ఐపీఎల్ వేలంలో 1.5 కోట్లకు అమ్ముడుపోయాడు. ఈ వార్త క్రికెట్ అభిమానులనే కాకుండా, అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కష్టపడితే ఏ రంగంలోనైనా గుర్తింపు సాధించవచ్చనడానికి ఈ బెంగాల్ లెగ్‌స్పిన్నర్ మంచి ఉదాహరణ. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడనున్న ఈ లెగ్‌స్పిన్నర్ భవిష్యత్తులో అనిల్‌కుంబే అంతటి వాడవుతాడని క్రికెట్ పండితులు అంచనా వేస్తున్నారు.

- ఐపీఎల్ వేలానికి ముందు క్రికెట్ అభిమానులకు ప్రయాస్ రాయ్ బర్మన్ అంటే పెద్దగా తెలియదు. ఐపీఎల్ వేలం తరువాత ఒక్కసారిగా ప్రయాస్ రాయ్ బర్మన్ పేరు మారుమోగింది. తక్కువ మ్యాచులే ఆడినప్పటికీ, తన బౌలింగ్ శైలితో అందరి దృష్టిని ఆకర్షించాడు ప్రయాస్.
- విజయ్ హజారే ట్రోఫీలో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచి కోహ్లీ దృష్టిలో పడ్డాడు. ఇంకేం...ఐపీఎల్‌లో ఆడే అవకాశాన్ని అందుకున్నాడు. "కోహ్లీతో కలిసి ఫొటో దిగాలన్నది నా కల. తను నాకు రోల్ మోడల్. ఇప్పుడు తనతో కలిసి డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకోబోతున్నానంటే నమ్మలేకపోతున్నాను. నా బౌలింగ్‌ను మరింత మెరుగుపరుచుకోవడానికి దొరికిన మంచి అవకాశంగా భావిస్తున్నాను" అని తన మనసులోని మాటను పంచుకున్నాడు ప్రయాస్.
- 6 అడుగుల 1 అంగుళం ఎత్తు ఉండే ఈ కుర్రాడు బంతిని బాగా స్పిన్ చేయలేకపోయినా, కచ్చితమైన బంతులు వేయడంలో దిట్టగా పేరు సంపాదించాడు.
- ప్రయాస్ క్రికెట్‌లో రాణించడం వెనక అతడి తండ్రి డా.కౌశిక్ రాయ్ బర్మన్ కృషి కూడా ఉంది. "మా నాన్న ఎప్పుడూ నాకు సపోర్టుగా నిలిచాడు. మా అక్కయ్య ఐటీ ప్రొఫెషనల్. నేను మాత్రం క్రికెట్‌ను ఎంచుకున్నాను. నాకిష్టమైన రంగాన్ని ఎంచుకోవడంలో నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు మా డాడీ" అని చెబుతాడు ప్రయాస్.
- ఐపీఎల్‌కు ఎంపికయ్యాక మీ అమ్మానాన్న స్పందన ఎలా ఉంది? అని అడిగితే... 'మా డాడీ ఫోన్ చేశాడు. దేశానికి ఆడటం నీ లక్ష్యం. డబ్బు గురించి ఎప్పుడూ ఆలోచించవద్దు అని చెప్పారు" అని వివరిస్తాడీ లెగ్ స్పిన్నర్.
- ఢిల్లీలో గార్గి కాలేజ్‌లో ఉన్న రాంపాల్ క్రికెట్ అకాడమీలో ప్రయాస్ క్రికెట్ ప్రయాణం మొదలైంది. దుర్గాపూర్ క్రికెట్ సెంటర్‌లో చేరిన తరువాత బౌలింగ్‌లో రాటుతేలాడు. కోల్‌కతాకు మారిన తరువాతే అండర్-16 బెంగాల్ టీమ్‌కు ఎంపికయ్యాడు. భారత జట్టుకు ఎంపిక కావడమే తన లక్ష్యమంటున్న ప్రయాస్‌కు మనమూ ఆల్ ద బెస్ట్ చెబుదామా!

అగ్గిపెట్టెతో అల్లిబిల్లి ఆట!

ఊగే స్టాండ్!

కావలసిన వస్తువులు:


చిన్న అగ్గిపెట్టెలోని లోపలి భాగం
చార్ట్ పేపర్
ఖాళీ బాల్‌పెన్ రీఫిల్
నాలుగు అగ్గిపుల్లలు
జిగురు

తయారుచేయు విధానం:

- బొమ్మలో చూపించిన విధంగా అగ్గిపుల్లలను వాటి తోకల వైపు అతికించాలి.
- ఆ విధంగా రెండు స్టాండులను చేసుకోవాలి. రెండూ ఒకేలా ఉండాలి.
- అగ్గిపెట్టె కన్నా కాస్త పెద్దగా ఉండే చార్ట్ పేపర్ ముక్కను తీసుకొని, దాని చివరలను బొమ్మలో చూపించిన విధంగా మడవాలి.
- చార్టు పేపర్‌తోనే సన్నని, పొడవైన ముక్కల్ని కత్తిరించి, అగ్గిపెట్టెకు అటూ ఇటూ తాళ్లలా అతికించాలి.
- ఆ లూపులలో నుంచి ఖాళీ బాల్‌పెన్ను రీఫిల్‌ను పంపి, ఆ రీఫిల్‌ను అగ్గిపుల్లల స్టాండుపై అమర్చాలి.







బోర్లించిన గ్లాసు నిండా నీళ్లు

ట్రై చేయండి!

ఒక గ్లాసు నిండా నీళ్లు ఉంటాయి. రెండో గ్లాసును కూడా నీళ్లతో నింపి మామూలుగా పెట్టిన గ్లాసుమీద బోర్లించాలి. నీళ్లు కింద పడిపోవు! ఎలానో చూద్దాం.

కావలసినవి:

రెండు గ్లాసులు, ఒక పెద్ద అట్టప్లేటు, జగ్ నిండా నీళ్లు, నలుచదరంగా ఉన్న 10 సెం.మీ. దళసరి కాగితం.

విధానం:

రెండు గ్లాసుల్లో అంచుల దాకా నీళ్లు నింపాలి. అప్పుడు మొదటి గ్లాసును ఒక ప్లేటులో పెట్టాలి. ఈ గ్లాసులో నీళ్లు కొంచెం తొణికినా కింద ప్లేటు ఉండడం మూలంగా టేబుల్ క్లాత్ తడవదు. ఇప్పుడు రెండో గ్లాసు మీద పేపరు పెట్టి, మీ అరచేతిని ఆ పేపరు మీద ఉంచుతూ గ్లాసునే బోర్లించినట్లుగా తిప్పాలి. ఈ స్థితిలో చేతిని తీసి వేసిన దళసరి కాగితం గాలి ఒత్తిడికి గ్లాసుకు అంటుకుపోయి నీటిని బయటకు రానివ్వదు.

- దళసరి కాగితం ఉన్న గ్లాసు కింద ఉన్న నీళ్ల గ్లాసు అంచులు కలిసేలా పెట్టాలి. మధ్యలో కాగితం ఉంటుంది. పైన బోర్లించిన గ్లాసును పైనుంచి పట్టుకొని రెండో చేతితో గ్లాసుల మధ్య ఉన్న కాగితాన్ని మెల్లగా లాగి వేయాలి. ఇలా చేసేటప్పుడు నీళ్లు తొణకవచ్చు. ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆశ్చర్యంలో ముంచేస్తుంది.
- ఈ ప్రదర్శన తర్వాత ప్లేటును చేతిలోకి తీసుకొని, బోర్లించిన గ్లాసుపై ఒక చేయి వేసి, నీళ్లు తొణికిన ఫరవాలేదనే చోటుకు మార్చాలి. లేకపోతే రంగస్థలం మీద నీళ్లు పడి చిత్తడవుతుంది.



స్టీరింగ్‌వీల్

ఎలా పనిచేస్తుంది?



కారు, బస్సు, ట్రక్కు, లారీ వంటి వాహనాలకు డ్రైవింగ్ సీటు వద్ద స్టీరింగ్ లేదా స్టీరింగ్ వీల్ ఉంటుంది. ఇది ఒక చక్రం. వాహనం దిశను మార్చడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒక పెద్ద లోహపు కడ్డీతో స్టీరింగ్ వీల్ అనుసంధానమై ఉంటుంది.

- వాహనం ముందుభాగంలో ఉన్న గేర్ బాక్స్‌లోకి ఈ కడ్డీ కలుపబడి ఉంటుంది. స్టీరింగ్ వీల్‌ను తిప్పినప్పుడు లోహపు కడ్డీ గేర్‌ను తిప్పుతుంది. ఈ గేర్‌ను వర్మ్‌గేర్ అంటారు. వర్మ్‌గేర్ లివర్‌తో కలిసి ఉన్న మరో గేర్‌ను తిప్పుతుంది. లివర్ రెండు కడ్డీలతో కలిపి ఉంటుంది. ఒక కడ్డీ ముందరి ఎడమ చక్రానికి, మరో కడ్డీ కుడి చక్రానికి కలిపి ఉంటాయి.
- స్టీరింగ్ వీల్‌ను తిప్పినప్పుడు అది గేర్‌ను తిప్పుతుంది. గేర్ లివర్‌ను కదుపుతుంది. లివర్ ద్వారా చక్రాలకు కలిపి ఉన్న కడ్డీలు లెఫ్ట్‌కు కావాలంటే లెఫ్ట్‌కు, రైట్‌కు కావాలంటే రైట్‌కు తిప్పుతారు.

ముత్యాల ముగ్గు



కేతపల్లి అనూష
అచ్చంపేట,
నాగర్ కర్నూల్



13 చుక్కలు
1 వరుస
1 వచ్చేదాకా




భాగ్యలక్ష్మీ
వరంగల్

17 చుక్కలు, 17 వరుసలు, 17 వచ్చేదాకా





ఎస్. మల్లీశ్వరి
ఎమ్మిగనూరు



22 చుక్కలు
10 వరుసలు
10 వచ్చేదాకా

ముగ్గులు పంపాల్సిన చిరునామా: నవ్య, ముత్యాల ముగ్గు,
ఆంధ్రజ్యోతి కార్యాలయం, రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
ఈ-మెయిల్: navya@andhrajyothy.com

డైలీ సుడోకు - 416

				6	7	5		
					8		4	3
			4		5			8
1		4					9	6
		9				3		
6	3					2		5
9			5		4			
2	4		3					
		5	6	9				

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 415 సమాధానం


8	4	1	9	7	5	2	6	3
9	2	5	8	6	3	7	4	1
6	7	3	2	4	1	8	9	5
5	3	4	1	8	9	6	7	2
2	6	8	7	3	4	5	1	9
7	1	9	5	2	6	3	8	4
4	9	7	6	5	2	1	3	8
1	5	6	3	9	8	4	2	7
3	8	2	4	1	7	9	5	6

కథ



ప్రధానిగా వివేక్ ఒబెరాయ్





భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది పాత్రలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ నటించనున్నారు. ఈ చిత్రానికి 'పీఎం నరేంద్ర మోది' అనే పేరును ప్రకటించారు. ఓమంగ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ సింగ్ ఈ చిత్రానికి నిర్మాత. సోమవారం ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేయనున్నారు. ఈ నెల ద్వితీయార్థంలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. గుజరాత్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. నరేంద్ర మోది పాత్రలో వివేక్ నటిస్తున్నారనే విషయాన్ని బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సినిమాకు టైటిల్ 'పీఎం నరేంద్ర మోది' అని కూడా ఆయన ప్రస్తావించారు.



పదిహేనేళ్ళ క్రితం... ఢిల్లీలో ఓ థియేటర్‌లో కొన్ని క్షణాల్లో నాటిక ప్రదర్శన ప్రారంభమవుతుందనగా... ఓ మేల్ ఆర్టిస్ట్ మాయమయ్యాడు. ఓ అమ్మాయి అతడి పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితిల్లోనూ ప్రదర్శన రద్దు కాకూడదని అబ్బాయిగా నటించాలని నిర్ణయం తీసుకున్నారామె. అదీ ఓ అబ్బాయి పాత్రను అమ్మాయి పోషించిందని ప్రేక్షకులు గుర్తించలేనంతగా అద్వితీయ ప్రతిభ కనబరిచారు. ఆ అమ్మాయి మరెవరో కాదు... కంగనా రనౌత్!
ప్రస్తుతం... 'యన్.టి.ఆర్' బయోపిక్ అంగీకరించడం వల్ల... సకాలంలో 'మణికర్ణిక' చిత్రీకరణ పూర్తి కాకపోవడం వల్ల... ఆ చిత్ర దర్శకత్వ బాధ్యతల నుంచి క్రిష్ తప్పుకొన్నారు. దాంతో అతడి పాత్రనూ కంగనా రనౌత్ పోషించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 'మణికర్ణిక' చిత్రాన్ని ఈ నెల 25న విడుదల చేయాలని దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. తెలుగులోనూ సినిమా విడుదలవుతున్న సందర్భంగా శుక్రవారం కంగనా రనౌత్ హైదరాబాద్ వచ్చారు. తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్రజ్యోతితో ఆమె ప్రత్యేకంగా సంభాషించారు.

రాత్రికి రాత్రి తీసుకొన్న నిర్ణయమది!

కంగనా రనౌత్

● ఓ సాధారణ అమ్మాయి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎలా ఎదిరించింది? శక్తిమంతమైన రాణిగా ఎలా ఎదిగింది? అనేది చిత్రకథ! ఝాన్సీ లక్ష్మీబాయి ప్రయాణంలో ప్రేక్షకులకు రోమాంచిత అనుభూతినిచ్చే సన్నివేశాలెన్నో ఉన్నాయి. అయితే... తొలిసారి ఝాన్సీ సింహాసనం మీద లక్ష్మీబాయి కూర్చున్న సన్నివేశంలో నటించేటప్పుడు నాకు రోమాంచితంగా అనిపించింది!

● ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి కథతో సినిమా చేయాలని కొన్నాళ్ళుగా ప్రయత్నిస్తున్నా. 'మణికర్ణిక'కు ముందు మరో బృందంతో ఝాన్సీ లక్ష్మీబాయి సినిమా చేయాలనుకున్నాం. అయితే... ఎక్కువ బడ్జెట్ పెట్టలేమని చెప్పడంతో పాటు మరికొన్ని కారణాలతో సినిమా ప్రారంభం కాలేదు. అప్పుడు విజయేంద్రప్రసాద్ కథతో నిర్మాత కమల్ జైన్ వచ్చారు. చెప్పాలంటే... ఇదొక మహిళ కథ. దీన్ని మహిళలు మాత్రమే చూసేలా తెరకెక్కించవచ్చు. కానీ, పాన్ ఇండియన్ సినిమాగా తీయాలనేది నా ఆలోచన. అదే మాట కమల్ జైన్ చెప్పడంతో అంగీకరించా!

● మరో బృందంతో ఝాన్సీ లక్ష్మీబాయి కథపై పరిశోధన చేసినప్పుడు నేను కొన్ని విషయాలు తెలుసుకొన్నా. అయితే... సినిమాకు 'మణికర్ణిక' అని టైటిల్ పెడదామని విజయేంద్రప్రసాద్‌గారు చెప్పేవరకూ ఆమె అసలు పేరు 'మణికర్ణిక' అని నాకు తెలియదు. మను అంటారని తెలుసంతే. మా కంటే ఎక్కువగా ఆమె కథపై ఆయన పరిశోధన చేశారు. పుస్తకాలు చదివారు. మాకెంతో సహాయం చేశారు.

● కమల్ జైన్ కథ తీసుకొచ్చినప్పుడు నన్నే దర్శకత్వం వహించమన్నారు. కానీ, సినిమా భారీతనాన్ని దృష్టిలో పెట్టుకుని వద్దనుకున్నా! అప్పుడు దర్శకుడు క్రిష్ చిత్రబృందంలోకి వచ్చారు. కానీ, చివరకు యాక్సిడెంటల్‌గా నేనే దర్శకత్వ బాధ్యతలు తీసుకోవలసి వచ్చింది.

● గతేడాది ఆగస్టులో సినిమా విడుదల కావాలి. అప్పటికి చిత్రీకరణ పూర్తికాలేదు. క్రిష్ ఎన్టీఆర్ బయోపిక్ అంగీకరించారు. ఆ చిత్రాన్ని పూర్తి చేసి... ఫిబ్రవరిలో మా సినిమా చిత్రీకరణ ప్రారంభిస్తానని చెప్పారు. మేం జనవరిలో 'మణికర్ణిక'ను విడుదల చేయాలనుకున్నాం. హెవీ యాక్షన్ సీన్స్, ఎమోషనల్ సీన్స్ సినిమాలో చాలా ఉన్నాయి. నటించడంతో పాటు దర్శకత్వం వహించడం అంటే శారీరకంగా, మానసికంగా కష్టమైన పని. అందుకని, మరో దర్శకుడితో చేద్దామని నేను ప్రతిపాదించా. ఇద్దరు ముగ్గురు ముందుకొచ్చారు. అయితే... అప్పటివరకూ తీసిన సినిమా చూసి పారిపోయారు. దాంతో మా రచయితలతో పాటు చిత్రబృంద సభ్యులు నన్నే దర్శకత్వం వహించమన్నారు. రాత్రికి రాత్రి తీసుకొన్న నిర్ణయమది. నటిగా... దర్శకురాలిగా... తొలుత కొంచెం కష్టమైంది. మా బృందం సహాయంతో పని పూర్తి చేశా. నా జీవితంలో ఎప్పుడూ ఇంత కష్టపడింది లేదు.

బహుశా...
2017 చివర్లో అనుకుంట!
'మణికర్ణిక' సెకండ్ షెడ్యూల్ జరిగేటప్పుడు మా సెట్స్‌లో ఎన్టీఆర్ బయోపిక్ డిస్కషన్స్ జరిగేవి. అప్పటికి క్రిష్ 'యన్.టి.ఆర్'కు సంతకం చేసి ఉండాలి. ఆ సినిమా ఇదే నెలలో విడుదల కాబోతోంది కనుక... 'మణికర్ణిక' గురించి క్రిష్ మాట్లాడటం లేదని అనుకుంటున్నా! రెండు సినిమాల షెడ్యూల్స్ క్లాష్ కావడంతో ఆయన మా సినిమా నుంచి తప్పుకున్నారు. అంతకు మించి మరే కారణం లేదు. అదే అసలు కారణం!!



● ఝాన్సీ లక్ష్మీబాయి పాత్ర నా కెరీర్‌లో చాలా కష్టమైనది. ఆమె జీవితంలో ఎన్నో బాధలున్నాయి. భర్తను... బిడ్డను... కోల్పోయినా స్వరాజ్యం కోసం, భారతీయుల కోసం వీరోచితంగా పోరాడింది. రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి మాత్రమే కాదు... దేశం కోసం ప్రాణాలు అర్పించిన హీరోలు ఎంతోమంది ఉన్నారు. మనం వాళ్ళను మర్చిపోతున్నాం. మన సంస్కృతినీ, చరిత్రను మర్చిపోతున్నాం! ప్రతి ఏడాది ఎన్నో సినిమాలు వస్తున్నాయి. ఇటువంటి హీరోల సినిమాలు, 'మణికర్ణిక' వంటి సినిమాలు తీయడం మన బాధ్యత.

● ఇదో బయోపిక్. ఇందులో ఎమోషన్, డ్రామా ఉంటాయని అనుకుంటారంతా. అయితే... యాక్షన్ కూడా చాలా ఉంది. బాహుబలి తర్వాత ఏదైనా పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఫిల్మ్ ఉందంటే... అది 'మణికర్ణిక'. మహిళా నేపథ్యంలో నడిచే భారీ యాక్షన్ చిత్రమిది.

● ఐ ఆల్వేస్ లవ్ ది సౌండ్ ఆఫ్ తెలుగు. తెలుగు సౌండ్‌లో ఓ సాధికారత కనిపిస్తుంది. ఇటువంటి చారిత్రక చిత్రాలను తెలుగులో చూడాలి. అందువల్లే, 'బాహుబలి' చిత్రాన్ని హిందీతో పాటు తెలుగులోనూ చూశా! ఈ సినిమా తెలుగు డబ్బింగ్‌లో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం. పాత్రల ఔచిత్యం దెబ్బతినకుండా శ్రద్ధ వహించాం. నా పాత్రకు డబ్బింగ్ చెప్పడానికి కనీసం పది మంది గొంతులు టెస్ట్ చేశాం. చివరికి, ఇప్పుడు మీరు వింటున్న అమ్మాయి గొంతును ఎంపిక చేశాం.

● హిందీ సినిమాల్లో తెలుగు, తమిళ్ నేపథ్యంలో చాలా పాత్రలు ఉంటున్నాయి. నా చిత్రంలో ఎందుకు ఉండకూడదు? విజయేంద్రప్రసాద్‌గారు నా తర్వాతి చిత్రానికి కథ అందిస్తున్నారు. అందులో తెలుగు కనెక్షన్ ఉండేలా, నేను తెలుగు డైలాగులు చెప్పేలా.. ఏవైనా సన్నివేశాలు రాస్తే తెలుగులో డైలాగులు చెప్పాలనుకుంటున్నాను. ఆ చిత్రానికి నేనే దర్శకత్వం వహించబోతున్నా. ఏలియన్స్‌కి సంబంధించిన కథతో సినిమా రూపొందుతుందని ఎక్కడో చదివా. ఆ వార్తల్లో నిజం లేదు. ఈ భూమ్మీద మనుషులు కాకుండా మరికొన్ని జీవులున్నాయి. మరికొందరు ఉన్నారు. కథలో, సినిమాలో ఆ ప్రస్తావన ఉంటుంది.

పాన్ ఇండియా హీరోయిన్ కావాలి

- కియారా అడ్వాణీ

'ధోనీ' సినిమాలో సాక్షిగా అలరించారు కియారా అడ్వాణీ. 'భరత్ అనే నేను'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం 'వినయ విధేయ రామ'తో సీతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. రామ్‌చరణ్ సరసన కియారా అడ్వాణీ నటించిన చిత్రమిది. బోయపాటి శ్రీను దర్శకుడు. దానయ్య నిర్మాత. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకొస్తుందీ సినిమా. ఈ సందర్భంగా కియారా శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు.

ఇందులో 'సీత'గా కనిపిస్తా. పేరునుబట్టి సైలెంట్‌గా ఉంటాననుకుంటే పొరపాటే. హీరోని ఆటపట్టిస్తుంటా. వసుమతి పాత్రకు పూర్తి భిన్నంగా ఉంటుంది. 15 మంది సీనియర్ నటీనటులతో ఇంత మాస్ కమర్షియల్ సినిమా చెయ్యడం ఇదే మొదటిసారి. ఇది చాలా కొత్త పాత్ర నాకు. ఎగ్జైటింగ్‌గా ఉంది. క్యారెక్టర్ విన్నానంటే.. కియారాను మరచిపోతా. బోయపాటి శ్రీను సీత పాత్ర చెప్పగానే అంతకుముందు చేసిన వసుమతి, సాక్షి పాత్రల్ని మరచిపోయా. క్యారెక్టర్‌లో ఇమిడిపోయి ఈ సినిమా చేస్తా. అందుకే సీతపాత్రతో మెప్పిస్తాననినమ్మకంగా చెబుతున్నా.

ప్రశంసతో హ్యాపీ

ఇందులో చరణ్ పాత్ర ఎనర్జిటిక్‌గా ఉంటుంది. నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. సినిమాల్లోకి రావడానికి అదీ ఓ కారణమే. ఇప్పటి వరకూ సరైన డాన్స్ నంబర్ పడలేదు. ఇందులో డాన్స్‌కి స్కోపున్న పాటలున్నాయి. భరతనాట్యం అలవాటు ఉంది కాబట్టి చరణ్‌తో డ్యాన్స్ చేయడం సులభంగా అనిపించింది. 'నా ఫేవరెట్ డాన్సర్‌తో పనిచేశా' అని చరణ్ నన్ను ప్రశంసించడం ఆనందంగా అనిపించింది. 'రామా లవ్ సీత' నా ఫేవరెట్ పాట. 800 మంది బ్యాగ్రౌండ్ డాన్సర్లతో ప్రేమ్‌రక్షిత్ అద్భుతంగా తెరకెక్కించారు. నేనింత గ్రాండియర్ సాంగ్ చేయడం ఇదే మొదటిసారి.



నమ్రతే కారణం..

తెలుగు అవకాశం రావడానికి నమ్రత కారణం. 'ధోనీ' సినిమా చూసి నన్ను కాంటాక్ట్ చేసి 'భరత్ అనే నేను'లో అవకాశం ఇచ్చారు. మహేశ్‌తో సినిమా అనగానే మంచి లాంచ్ అని అంగీకరించా. సెట్‌లో నమ్రత, మహేశ్ బాబు, సితార స్నేహితులయ్యారు. ఇప్పుడు చరణ్, ఉపాసన మంచి మిత్రులయ్యారు. వారు నాకోసం భోజనం పంపేవారు. చరణ్, మహేశ్ ఇద్దరూ ఫ్యామిలీ ఓరియెంటెడ్ హీరోలే. చరణ్‌కు సీక్రెట్ ఇన్‌స్టా అకౌంట్ ఉంది. అది ఎవరికీ తెలీదు.

ఆలోచన మార్చుకున్నా...

బాలీవుడ్‌లో సక్సెస్ కాకపోతే సౌత్‌లో ప్రూవ్ చేసుకుని మళ్లీ బాలీవుడ్ వైపు వెళ్తున్నారని అంటుంటారు. నేను ఆల్రెడీ నార్త్‌లో ప్రూవ్ చేసుకుని వచ్చా. అందుకు 'ధోని' సినిమా కారణం. వ్యక్తిగతంగా నాలో మార్పు తీసుకొచ్చిన సినిమా అది. మొదట ఒక బాషా చిత్రానికే పరిమితమవ్వాలనుకున్నా. 'బాహుబలి'కి వచ్చాక ఆ ఆలోచన మార్చుకున్నా. అన్ని రకాల కథలు, అన్ని భాషల్లో నటించి పాన్ ఇండియా నటిగా రాణించాలన్నది నా టార్గెట్. తెలుగు ప్రేక్షకులు నన్ను బాగా రిసీవ్ చేసుకున్నారు.

అభిమానినయ్యా...

ప్రస్తుతం హిందీ 'కళంక్', 'కబీర్‌సింగ్', 'గుడ్‌న్యూస్' సినిమాలు చేస్తున్నా. పంజాబీలో ఓ యాక్షన్ సినిమా అంగీకరించా. దాని కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నా. 'అర్జున్‌రెడ్డి' సినిమాతో విజయ్ దేవరకొండకు ఫ్యాన్ అయిపోయా. ఆ సినిమాకు రీమేక్‌గా వస్తున్న 'కబీర్‌సింగ్' నేటివిటీకి అనుగుణంగా మార్పులు చేశారు.



మలయాళ నిర్మాతపై రేప్ కేసు!

మలయాళ నిర్మాత వైశాఖ్ రాజన్‌పై ఎర్నాకుళం ప్రాంతానికి చెందిన ఓ మోడల్ అక్కడి నార్త్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తను నిర్మించబోయే సినిమాలో కథానాయికగా అవకాశామిస్తానని మభ్య పెట్టి ఆడిషన్ అంటూ అతని గెస్ట్‌హౌస్‌కి పిలిపించి తనను బలవంతంగా అత్యాచారం చేశాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. సెక్షన్ 376 ప్రకారం వైశాఖ్ రాజన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎర్నాకుళం నార్త్ సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వైశాఖ్ సినిమా బ్యానర్‌పై 'రోల్ మోడల్స్', 'చంక్స్', 'వెల్‌కమ్ టు సెంట్రల్ జైల్' వంటి చిత్రాలను ఆయన నిర్మించారు.



సిరిధాన్యాలకు క్రేజ్

వాటిని పండించే రైతులతో రైతునేస్తం ఎంవోయు

చిరుధాన్యాల్లో మంచి పోషక విలువలున్న కొర్రలు, అండుకొర్రలు, సామలు, అరికెలు, ఊదలను ఆహారంగా తీసుకునే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వాటిని సాగు చేసే రైతులకు విత్తనాలు అందించడంతో పాటు ఆ పంటను కొనుగోలు చేసేందుకు రైతునేస్తం ఫౌండేషన్ ముందుకు వచ్చింది.

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

ప్రజల్లో ఆరోగ్యంపై నానాటికీ అవగాహన పెరుగుతోంది. పాత రోజుల్లో స్వాంబువ్వ పేరుతో వరిధాన్యాలను తినడం క్రేజ్‌గా ఉంది. ఇంటికి వచ్చిన బంధువులకు తమ గొప్పతనం తెలియడం కోసం అప్పట్లో స్వాంబువ్వ పెట్టేవారు. కాలగమనంలో నీటి సౌకర్యం పెరిగి, వ్యవసాయంలో వచ్చిన ఆధునిక పోకడలతో పాత విధానాలు తెరమరుగయ్యారు. దాంతో పాటు అప్పట్లో విరివిగా పండించే జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు వంటి సిరిధాన్యాల సాగు క్రమంగా కనుమరుగయింది. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం పెరగడం, వ్యవసాయ ఉత్పత్తుల్లో పురుగు మందుల అవశేషాలు చేరడం, అధిక గ్లూకోజ్ వాడకం వల్ల కలుగుతున్న నష్టాలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో పాత విధానాలే బాగున్నాయంటూ ప్రజలు అప్పటి ప్రధాన ఆహార పంటలైన అరికెలు, సామలు, ఊదలు, అండుకొర్రలు, జొన్నలు, వరిగలు, రాగులు, కొర్రలు, సజ్జలు వంటి సిరిధాన్యాలను వరి, గోధుమల స్థానంలో తీసుకోవడం ప్రారంభించారు. చాలామంది ఉదయం కాఫీ బదులు జావ తాగడం ప్రారంభించారు. క్రమంగా సిరిధాన్యాల వాడకం పెరిగింది. వీటిని పండించే వారు తక్కువగా వుండటంతో మార్కెట్‌లో వాటి కొరత ఏర్పడింది. సిరిధాన్యాలకు వున్న డిమాండ్‌ను దృష్టిలో వుంచుకుని వాటిని సాగు చేసే రైతుల సంఖ్య క్రమంగా పెరగసాగింది. వాణిజ్య పంటల సాగు కోసం లక్షల్లో ఖర్చు చేసి, పెట్టిన పెట్టుబడి తిరిగి రాక విసిగి వేసారిన వారు ఎంత పండినా చాలంటూ సిరిధాన్యాల సాగు చేపట్టారు. చిరుధాన్యాలను పండించే వారి సంఖ్య పెరుగుతున్నా వీటిని మార్కెటింగ్ చేయడం రైతులకు ఇబ్బందిగా మారింది.



నవపథం





రాష్ట్ర వ్యాప్తంగా సిరిధాన్యాలు పండించే వారితో రైతునేస్తం ఫౌండేషన్ సంస్థ ఎంవోయూ చేసుకుంటుంది. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొర్రలు, అరికెలు, సామలు, అండుకొర్రలు, జొన్నలు, సజ్జలు, వరిగలు, రాగులు ఇతర పంటలు పండించే రైతులతో ఒప్పందం చేసుకోబోతున్నారు. వీటిని పండించే రైతులతో ఒప్పందం చేసుకుని తమ సంస్థ కొనుగోలు చేస్తుందని ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. రెండేళ్ల నుంచి కొర్నెపాడు కేంద్రంగా రైతునేస్తం ఫౌండేషన్ రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా పంటలు పండిస్తూ, దానిపై ప్రతి ఆదివారం రైతులకు అవగాహన తరగతులను నిర్వహిస్తున్నారు. రైతునేస్తం ఫౌండేషన్ ప్రత్యేక యాప్ రూపొందించింది. చిరు, సిరిధాన్యాలను పండించే రైతులకు మార్కెటింగ్‌లో అనుసంధానకర్తగా వ్యవహరిస్తోంది. ప్రధానంగా వీటిని పండించే రైతులను ప్రోత్సహించడం కోసం ముందుగానే ఒప్పందాలు చేసుకుంటున్నారు. పంట మార్కెట్‌లోకి వచ్చిన సమయంలో ఉన్న ధర ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకుంటారు. రైతునేస్తం ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్న వారికి ఆ సంస్థ విత్తనాలను ఉచితంగా ఇస్తున్నది. రైతులకు ఈ పంటల సాగుపై అవసరం అయితే శాస్త్రవేత్తలతో సలహాలు ఇప్పిస్తామని ఛైర్మన్ వెంకటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20 ఏళ్ళ నుంచి డాక్టర్ ఖాదర్‌వలి సిరిధాన్యాలపై పరిశోధనలు చేశారు. సిరిధాన్యాలు సాగు చేసే రైతులు ఎంవోయూ చేసుకోవాలనుకుంటే 0863 - 2286255, 9676797777, 9705383666, 8367535439 నెంబర్లకు ఫోన్ చేయాలని నిర్వాహకులు తెలిపారు.

రసాయనిక సేద్యానికి స్వస్తి



రసాయనిక సేద్యానికి స్వస్తిపలికి... ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం, వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకురావడానికే సిరిధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహిస్తున్నాం. వీరికి మార్కెటింగ్ ప్రధాన సమస్యగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి సేద్యంతో పండించే సిరిధాన్యాల పంటలను మార్కెటింగ్ చేస్తున్నాం. దీని కోసం ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేశాం.

- వై. వెంకటేశ్వరరావు, రైతునేస్తం ఫౌండేషన్ సారథి

విజయగాథ



మనం తినే ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు అన్నీ రసాయనాలు వేసి పండించడం, అవి తిని ప్రజలు అనారోగ్యం పాలుకావడం ఓ యువరైతును కలచివేసింది. డిగ్రీ చదివి, చిరు వ్యాపారం చేసుకుంటున్న కృష్ణా జిల్లాకు చెందిన శబరినాథ్ పాలేకర్ బాటలో నడుస్తూ సహజ పద్ధతిలో 14 రకాల వరి వంగడాలు పండిస్తూ అద్భుతాలు చేస్తున్నారు.

14 రకాల వరి వంగడాల సాగు

విత్తనాలుగా సాటి రైతులకు విక్రయం • జి. కొండూరు యువ రైతు ప్రకృతి ప్రయాణం

ఆరోగ్యం పంచాల్సిన ఆహారం అనారోగ్యం పెంచుతోంది. తన కుటుంబ సభ్యులు బీపీ, మధుమేహం బారిన పడటానికి వాళ్లు పండిస్తున్న ఆహారమే కారణం అని తెలుసుకున్నారు కృష్ణా జిల్లా జి. కొండూరుకు చెందిన యువకుడు పల్లెపోతుల శబరినాథ్. డిగ్రీ చదువుకుని చిరు ఉద్యోగం చేస్తున్న ఆ యువకుడు ఆ క్షణం నుంచి రైతుగా మారాడు. సుభాష్ పాలేకర్ ప్రసంగం స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేయడం ప్రారంభించాడు. ఎలాగైనా ప్రకృతి సేద్యం చేయాలనే సంకల్పంతో గుంటూరులోని పుల్లడిగుంట రైతునేస్తం శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందాడు. తనకున్న ఆరు ఎకరాల భూమిలో ప్రకృతి సేద్యానికి శ్రీకారం చుట్టారు. పొలంలో రెండు బోర్లు వున్నాయి. ఉద్యానవన శాఖాధికారి సహకారంతో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నాలుగు ఎకరాల్లో జామ, రెండు ఎకరాల్లో వరిపంట సాగు చేపట్టారు. వరిలో 14 రకాల దేశవాళీ విత్తనాలు ఉన్నాయి. నవార, సన్నజాజులు, పరిమళసన్న, తులసీ బాను, గని, పంచరత్న, దూదిఫర్, కుంకుమ సాలి, బాస్‌బోగ్, అంబేమోహర్, రత్నచోళి, ఖాలిభట్, కురుమత్, నగారా రకాలు ఉన్నాయి. వీటిలో నవార రకం బీపీ, షుగర్, మోకాళ్ళ నొప్పుల వారికి, ఖాలిభట్ గుండెజబ్బుల వారికి, అంబేమోహర్ చిన్నపిల్లలకు పౌష్టికాహారంగా ఉపయోగపడతాయి. ఈ వివరాలు తెలుసుకున్న ఆ రైతు రెండెకరాల పొలంలో 14 రకాల వరి వంగడాలను సాగు చేస్తున్నారు. వరి సాగులో ఎక్కడా క్రిమిసంహారక మందులు, కాంప్లెక్స్ మందులు వాడకుండా కేవలం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో జీవామృతం, ఘనామృతం, సీవీఆర్ గట్టి ద్రావణాలతో మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. వరి సాగుకు ఎకరానికి రూ. 15వేలు ఖర్చయింది. ఎకరాకు 16 బస్తాలు దిగుబడి రాగా సుమారు రూ.70వేలు వరకు ఆదాయం వచ్చిందని ఆ రైతు తెలిపారు.



ప్రభుత్వం ఆవులు ఇవ్వాలి



రైతులు ప్రకృతి సేద్యం బాట పట్టాలంటే ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందాలి. ప్రకృతి సేద్యానికి అవసరమైన ఆవులు, షెడ్డును ప్రభుత్వం రాయితీ మీద ఇస్తే బాగుంటుంది. ప్రకృత సేద్యం చేయడానికి గోమూత్రం, ఆవుపేడ, ఆవుపాలు చాలా అవసరం. ఆవులు లేని వారు వీటి కోసం ఎంతో ప్రయాస పడాల్సి వస్తున్నది. ప్రభుత్వం ఆవులను పంపిణీ చేస్తే ప్రకృతి సేద్యం పెరగడంతో పాటు పాడి వృద్ధి చెంది రైతులకు అదనపు లాభం చేకూరుతుంది. ప్రకృతి సేద్యంతో పండిన కూరగాయలు, ఆహారధాన్యాలు, పండ్లు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయి. రైతులకు ఖర్చు తగ్గి లాభాలు కూడా పెరుగుతాయి.

- శబరినాథ్, రైతు

తైవాన్ జామతో లాభాల సిరి

నాలుగు ఎకరాల్లో తైవాన్ పింక్ జామ రకంతో పాటు తైవాన్ లేడి అనే బొప్పాయి పంటను అంతర సాగుగా చేస్తున్నారు ఈ రైతు. జామలో అయిడన్ సిటీ పద్ధతిలో ఎకరానికి వెయ్యి మొక్కలు నాటారు. కలుపు నివారణకు మల్చింగ్ షీట్స్‌ను ఉపయోగించారు. వీటిలో అంతర పంటగా మిర్చి, బెండ, వంగ, బంతి, దానిమ్మ సాగు చేస్తున్నారు. జామ మొదటి సంవత్సరం నుంచే కాపునకు వస్తుందని, రెండో సంవత్సరంలో అధికంగా ఆదాయం వస్తుందని శబరినాథ్ తెలిపారు. సుమారు అరకేజీ సైజు ఉన్న జామకాయలు కేజి రూ.40 చొప్పున హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు ఆయన వివరించారు. తద్వారా రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తున్నట్లు రైతు చెప్పారు. గరళకంఠ కషాయంతో కలుపు నివారణ చర్యలు చేపడతామన్నారు. కలుపు మొక్కను వేరుతో పీకి కాల్చి బూడిద చేస్తారు. ఆ బూడిద 100 గ్రాములు, ఆవు పాలు అర లీటరు, 100 గ్రాముల పంచదార కలిపి మూడు రోజులు ఒక డ్రమ్ములో నిల్వ పెట్టి అనంతరం ఆ ద్రావణాన్ని వంద లీటర్ల నీటిలో కలిపి మరో మూడు రోజులు నిల్వ వుంచాలి. అలా తయారైన గరళకంఠ కషాయాన్ని కలుపు నివారణకు పిచికారీ చేయాలని తెలిపారు. మేలైన సాగు పద్ధతుల్లో పండించిన వరి రకాలను సాటి రైతులకు విత్తనాలుగా విక్రయిస్తున్నట్లు ఆయన చెప్పారు. వరి, జామతో పాటు అంతర పంటలుగా సాగు చేస్తున్న బొప్పాయి, మిర్చి, బెండ, వంగ, బంతి, దానిమ్మ నుంచి మంచి ఆదాయం వస్తున్నట్లు ఆ రైతు వివరించారు. తక్కువ నీటితో, ప్రకృతి సిద్ధమైన విధానాల్లో అధిక దిగుబడులు సాధిస్తున్న ఆ యువరైతు పలువురికి ఆదర్శంగా నిలిచారు.

- ఆంధ్రజ్యోతి, ఎ.కొండూరు



సలహో!

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగం వివిధ పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల్ని తెలియజేస్తున్నారు.

దాళ్వా వరి ... మెళకువలు ఇవి

దాళ్వాలో వరి నాటేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. 20-25 రోజుల లేత వయస్సున్న నారు చదరపు మీటరకు 44 మూనలు ఉండేటట్లు పైపైన నాటుకోవాలి. కాలిబాటలు ప్రతి 2-3 మీటర్లకు విధిగా ఉండేటట్లు చూసుకోవాలి. ప్రధాన పొలాన్ని 3-4 సార్లు దమ్ము చేసి, బాగా చదునుచేసి నాటుకోవాలి. మిషన్‌తో నాట్లు వేసేటపుడు 16-18 రోజుల వయస్సున్న నారును నాటుకోవాలి.

వరిలో ఎరువుల యాజమాన్యం చేపట్టడం తప్పనిసరి. మొదటి దఫా సిఫారసు చేసిన భాస్వరం ఎరువును విధిగా నాట్లకు ముందుగా వేసుకోవడం వలన త్వరగా మూన తిరిగి ఎక్కువ దుబ్బు చేస్తుంది. ఏ వరి సాగు పద్ధతికైనా భాస్వరం ఎరువును దమ్ములోనే వేసుకోవాలి. దమ్ములో భాస్వరం ఎరువును వేయని నేపథ్యంలో ఊడ్చిన వెంటనే (5 రోజులలోపు) డి.ఎ.పి రూపంలో గాని లేదా కాంప్లెక్స్ ఎరువుల రూపంలో అందించవచ్చు. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా పిలకల దశలో, అంకురం ఏర్పడే దశలో వేయరాదు. నాటు పద్ధతిలో సిఫారసు చేసిన నత్రజని మూడు సమ భాగాలుగా మొదటిసారి నాటడానికి ముందు, రెండవసారి పిలక దశలో, మూడవసారి అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి. పొటాష్ ఎరువును సగం మొదటి దశలో, మిగతా సగం అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి. వెదజల్లు పద్ధతిలో మొదటి దఫా నత్రజని ఎరువును విత్తిన 15 రోజులకు, రెండవసారి విత్తిన 40 రోజులకు, ఆఖరుసారి విత్తిన 60 రోజులకు పొటాష్ ఎరువుతో కలిపి వేసుకోవాలి. మిషన్ ఊడ్పులో నత్రజని ఎరువును మొదటిసారి ఊడ్చిన వెంటనే, రెండవ దఫా ఊడ్చిన 20 రోజులకు, మూడవ దఫా ఊడ్చిన 40 రోజులకు వేసుకోవాలి.

వరి మాగాణులలో ఊద ప్రధాన సమస్య. దీనిని నివారించడానికి పైరు విత్తిన 20-25 రోజుల మధ్య ఎకరానికి 250 మి.లీ. విన్‌సూపర్ లేదా 400 మి.లీ. టర్గాసూపర్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఊదతో పాటు వెడల్పాటి కలుపు జాతి మొక్కలు ఉన్నట్లయితే పర్స్యూట్ అనే మందును 200 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారీ చేసి కలుపును సమర్థవంతంగా నివారించుకోవచ్చు. ఆలస్యంగా విత్తినపుడు చివరలో పైరు బెట్టకు వచ్చే అవకాశముంది. కాబట్టి అవకాశమున్నచోట పైరు పూత దశకు ముందు అనగా 30 నుంచి 40 రోజుల వయసులో తేలికపాటి నీటి తడి ఇవ్వాలి.

ప్రస్తుతం పెసర పంటకు అనువైన రకాలు: ఎల్.జి.జి. 460, టి.యం. 96-2, ఎల్.జి.జి 410, ఐ.పి.యం. 2-14. అన్ని కాలాలకూ అనుకూలమైన మినుము రకాలైన ఎల్.బి.జి. 752, టి.బి.జి. 104, ఎల్.బి.జి. 787, పి.యు. 31, జి.బి.జి 1, టి-9 మాత్రమే విత్తుకోవాలి. ఒక చదరపు మీటరకు సుమారు 30-35 మొక్కలు ఉండేట్లుగా... మినుము అయితే ఎకరాకు 16-18 కిలోలు, పెసర అయితే ఎకరాకు 12 కిలోలు వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు.

కంది పంట కాయ దశలో ఉంది. ఈ పంటకు శనగపచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగు కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా ఆశిస్తోంది. ఈ పురుగుల నివారణకు నొవాల్యురాన్ 1.0 మి.లీ. లేదా ఇమామక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా కొరాజన్ 0.3 మి.లీ. లేదా ఫ్లూబెండామైడ్ 0.2 మి.లీ. లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ. లేదా ఇండాక్సికార్బ్ 0.75 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పురుగు మందులు మార్చి మార్చి పిచికారీ చేసి నివారించుకోవచ్చు. గత రెండేళ్లుగా పిందె, కాయ దశలో కాయ ఈగ ఉధృతి కూడా ఎక్కువగా ఉంటోంది. ఇది ఆశిస్తే నష్టం బయటకు కనిపించదు. కాబట్టి పిందె దశలో 5% వేపగింజల కషాయం పిచికారీ చేసినట్లయితే తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించుకోవచ్చు. పిందె దశలో థయాక్లోప్రిడ్ 0.7 మి.లీ. లేక డైమిథోయేట్ 2.0 మి.లీ. లేక ప్రొఫెనోఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.



మొక్కజొన్న పంటలో కాండం కుళ్ళు తెగులు పూత దశ నుండి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాండంపై గోధుమ రంగు చారలు ఏర్పడి పంట కోతకు రాకముందే కాండం భాగం విరిగి నేలపై పడిపోతుంది. పూత దశ నుండి నీటి ఎద్దడి లేకుండా చూడాలి. ఆకుమాడు/ఆకు ఎండు తెగుళ్ల నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొడ తెగులు లక్షణాలు గమనిస్తే ప్రొపికొనజోల్ 1 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మరిన్ని వివరాలకు రైతులు 1800-425-0430 ఉచిత నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

ఆస్పరాగస్ సాగుతో లాభాలు

వేడుకల్లో పుష్పాలంకరణకు పూలతో పాటు విరివిగా ఉపయోగించే ఆస్పరాగస్‌ను సాగు చేసి లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నారు షాద్‌నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు. హైదరాబాద్‌కు చేరువగా వుండటంతో రైతులే పంటను మార్కెట్‌కు తరలించి అధిక లాభాలు గడిస్తున్నారు. ఆ విశేషాలు...

వేడుకల్లో పుష్పాలంకరణ, బోకేల్లో అందమైన పూల గుత్తులకు పచ్చదనాల రెమ్మలు కొత్త అందాలు అద్దుతూ వుంటాయి. దాన్నే ఆస్పరాగస్‌గా పిలుస్తారు. ఆరుతడి పంటగా ఆస్పరాగస్‌ను షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పలువురు రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంట సాగుకు పెట్టుబడి తక్కువ. బిందు సేద్యంతో ఈ పంటను సాగు చేసుకోవచ్చు. దీంతో నీటి వసతి తక్కువగా వున్నా తేలిగ్గా ఈ పంట సాగవుతుంది. ఫరూఖ్‌నగర్ మండలంలోని చటాన్‌పల్లి, దూసకల్, బుచ్చిగూడ, నందిగామ మండలంలోని చేగూరు గ్రామాల్లో ఆస్పరాగస్ పంటను పలువురు రైతులు సాగు చేస్తున్నారు. ఎకరానికి 13 వేల మొక్కలు నాటుకోవచ్చు. నాటిన ఆరునెలల తర్వాత పంట కోతకు వస్తుంది. కోత నుంచి మరో కోతకు 50 రోజుల వ్యవధి ఉంటుంది. ఒక మొక్క నుంచి వచ్చే గడ్డి రెండు కట్టలు కడతారు. ఒక్క కట్టలో 30 నుంచి 50 స్టిక్స్ ఉంటాయి. దీనిని బంచ్ అని పిలుస్తారు. ఒక్క బంచ్‌కు కనీసం పది రూపాయలకు తక్కువ కాకుండా ధర పలుకుతుంది. ఒక కోతకు సుమారు రెండు లక్షల 60 వేల రూపాయల ఆదాయం వస్తుందని ఆస్పరాగస్ రైతులు చెబుతున్నారు. మార్కెట్ రవాణా ఖర్చులు, కోత ఖర్చులు సుమారు రూ. 60 వేల వరకు అవుతాయి. ఎరువులు, యాజమాన్య ఖర్చులకు మరో లక్ష రూపాయలు పోయినా ఒక్కో పంటకు కనీసం లక్ష రూపాయల వరకు గిట్టుబాటు అవుతుంది. పండించిన పంటను హైదరాబాద్‌కు తరలించి రైతులే స్వయంగా విక్రయించుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎకరాకు లక్షకు పైగా ఆదాయం రావడంతో ఈ పంట సాగుపై పలువురు రైతులు ఆసక్తి చూపుతున్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి పని చేసుకుంటే ఈ పంట సాగులో మరిన్ని లాభాలు వస్తాయి. 12 ఏళ్లుగా ఆస్పరాగస్ సాగు చేస్తున్నాను. ప్రస్తుతం నాలుగున్నర ఎకరాల్లో సాగు చేపట్టాను. మార్కెట్ మెళకువలు తెలిస్తే లాభాలకు ఢోకాలేదంటున్నారు బుచ్చిగూడకు చెందిన రైతు వెంకటరెడ్డి. సొంతంగా మార్కెట్‌కు వెళ్లి పంటను విక్రయిస్తే లాభాలకు తిరుగు వుండదంటున్నారు దూసకల్‌కు చెందిన రైతు చాట్ల రమేష్.

- ఆంధ్రజ్యోతి, షాద్‌నగర్ రూరల్

కొత్త పంట



విలక్షణం



అంజూర సాగుతో సిరులు

లాభాల బాటలో అనంత రైతు

వాణిజ్య పంటలు పండించి నష్టాలు చవిచూసిన అనంతపురం జిల్లా రైతు భిన్నంగా ఆలోచించి అంజూర సాగు చేశారు. మంచి గిరాకీ వున్న అంజూర సాగుకు పెట్టుబడి తక్కువ... లాభాలు అధికం అంటున్న రైతు బసవరాజు ప్రస్థానం ఇది.

అనంతపురం జిల్లా విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో సి. బసవరాజు అనే రైతు ఒకటిన్నర ఎకరం పొలంలో అంజూర పంటను సాగుచేసి సిరులు పండిస్తున్నారు. ప్రతి సంవత్సరం మిర్చి, ఇతర పంటలను సాగుచేసి నష్టపోతున్న బసవరాజు కర్నాటక రాష్ట్రం కురుగోడులోని ఓ రైతు ఇచ్చిన సలహాతో అంజూర పంటను సాగు చేశాడు. కరుగోడు నుంచి 700 అంజూర మొక్కలను తెచ్చి సంవత్సరం క్రితం నాటారు. మొక్కలకు డ్రిప్ ఏర్పాటు చేశారు. 13 నెలలు అంజూర చెట్లకు సేంద్రియ, రసాయనిక ఎరువులను వాడి పంటను ప్రాణంగా చూసుకున్నారు. ప్రస్తుతం అంజూర చెట్లకు 14 నెలల వయసు వచ్చింది. నెల రోజుల నుంచి అంజూర కాయలు చేతికి వచ్చాయి. ఒకటిన్నర ఎకరాకు రూ. 1.80 లక్షలు పెట్టుబడిగా పెట్టినట్లు రైతు తెలిపారు. అంజూర పంట సంవత్సరంలో పదినెలలు కాపు కాస్తుంది. ఒక్కసారి సాగు చేస్తే 8 సంవత్సరాలు పంటను తీసుకోవచ్చునని రైతు తెలిపారు. ఏటా 10 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. ప్రతి రోజూ ఇద్దరు మనుషులు కత్తెర్లతో అంజూర పండ్లు కోస్తారు. వాటిని బాక్స్‌లో నింపి మార్కెట్‌కు తరలిస్తున్నామన్నారు. రోజు 40 నుంచి 50 కేజీల పంట వస్తుంది. కేజీ రూ. 30 నుంచి రూ. 40లు పలుకుతోంది. ఒక్కసారి పెట్టుబడి రూ.2 లక్షల వరకు పెట్టుకుంటే ప్రతి సంవత్సరం దాదాపు రూ. 3 లక్షల వరకు ఆదాయాన్ని పొందవచ్చునన్నారాయన. నెల రోజులకు ఒకసారి రసాయనిక ఎరువులను వాడి పంట దిగుబడి పెంచుకుంటున్నానని ఆయన వివరించారు. వివిధ రకాల పంటలను సాగుచేసి నష్టంరాగా, అంజూర పంట సాగుతో లబ్ధిపొందుతున్నానని ఆ రైతు తెలిపారు.



- ఆంధ్రజ్యోతి, విడపనకల్లు

సబ్సిడీ ఇస్తే మరింత సాగు



ఒకసారి అంజూర మొక్కను నాటితే పదేళ్ల వరకు దిగుబడి వస్తుంది. డ్రిప్ పద్ధతిలో నీటి తడులు ఇస్తున్నాం. పెట్టుబడి తక్కువ ఆదాయం అధికంగా వుండటం అంజూర ప్రత్యేకత. ఈ పంటకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తే మరింత మంది రైతులు దీనిని సాగు చేసి లబ్ధి పొందుతారు.

- బసవరాజు, రైతు, పాల్తూరు

కాకినాడలో హల్దియా రిఫైనరీ

కుదిరిన ఎంఓయూ.. ఐదేళ్లలో రూ 63 వేల కోట్ల పెట్టుబడులు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సెజ్‌లో హల్దియా పెట్రో రిఫైనరీ ఏర్పాటుకు శుక్రవారం ఒప్పందం కుదిరింది. ఐదు సంవత్సరాల కాలంలో దశలవారీగా రూ.63 వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్న ఈ రిఫైనరీ కోసం కాకినాడ సెజ్‌లో 2500 ఎకరాల భూమి కేటాయించారు. 5 వేల మందికి ప్రత్యక్షంగాను లక్ష మందికి పరోక్షంగాను ఉపాధి లభిస్తుంది. సీఎం సమక్షంలో రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్, హల్దియా ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

కొత్త కాకినాడ పోర్టుకు భూమిపూజ

జీఎంఆర్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం కోనలో నిర్మించనున్న పోర్టుకు చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడులతో ఈ పోర్టు ఏర్పాటుకు జీఎంఆర్ ముందుకు వచ్చింది. రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్, జీఎంఆర్ ప్రెసిడెంట్ జి.మల్లికార్జునరావు, సీఈవో ప్రసన్న ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అలాగే ఏపీజీడీసీ కాకినాడ నుంచి శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు, కాకినాడ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పరిధిలో చేపట్టనున్న రూ.400 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాజానగరం నుంచి సామర్లకోట వరకు రూ.300 కోట్లతో 30 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్న ఏడీబీ రోడ్డు నాలుగులైన్ల విస్తరణ పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేశారు. తూర్పుగోదావరి జిల్లా పరిషత్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న జీఎంఆర్, ప్రభుత్వ ప్రతినిధులు

అమరావతిలో ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయం

రూ.300 కోట్లతో ఏర్పాటు చేసే వీలు

- ఇప్పటికే స్థలం కేటాయింపు
- ఎస్‌బీఐ గృహ రుణాల్లో ఏపీ దేశంలోనే అగ్రగామి
- సీజీఎం పల్వీసన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమరావతిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం కోసం దాదాపు రూ.300 కోట్ల వ్యయంతో భవనాన్ని నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో ప్రాంతీయ ప్రధాన కార్యాలయం (ఎల్‌హెచ్‌ఓ) నిర్మించడానికి 2 ఎకరాల స్థలం ఇప్పటికే కేటాయించారని, మరో అర ఎకరం ఉద్యోగుల నివాసం కోసం ఉందని ఎస్‌బీఐ ఆంధ్రప్రదేశ్ ఎల్‌హెచ్‌ఓ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) మణి పల్వీసన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు చేపట్టడానికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు కార్పొరేట్ కార్యాలయం నుంచి అనుమతి వచ్చే వీలుందని చెప్పారు. వచ్చే రెండేళ్లలో భవనం సిద్ధం అయ్యేందుకు అవకాశం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తర్వాత హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాలుగా విడిపోయాయి. ఎస్‌బీఐలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ (ఎస్‌బీహెచ్) విలీనమైన తర్వాత ఎస్‌బీహెచ్ ప్రధాన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేవ్ ప్రాంతీయ కార్యాలయంగా వినియోగిస్తున్నారు. కోఠిలోని బ్యాంకు స్ట్రీట్‌లో ఉన్న ఎస్‌బీఐ కార్యాలయం తెలంగాణ ప్రాంతీయ ప్రధాన కార్యాలయంగా పని చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకు పనితీరు గురించి మాట్లాడుతూ.. గృహ రుణాల్లో ఎస్‌బీఐ మొత్తం మీద దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని, రాష్ట్ర గృహ రుణాల మార్కెట్‌లో 40 శాతం వాటా ఎస్‌బీఐ చేతిలో ఉందని వివరించారు. గత మూడేళ్లుగా గృహ రుణాల్లో 20 శాతం వృద్ధిరేటు నమోదవుతోందని, గృహ రుణాల పోర్టుఫోలియో రూ.26,367 కోట్ల మేరకు ఉండగా.. 2018, ఏప్రిల్ నుంచి డిసెంబరు నెలల మధ్య రూ.3,398 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. వ్యవసాయ రుణాల పనితీరు కూడా ఇదే స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ రుణాల పోర్టుఫోలియో రూ.25,700 కోట్లకు చేరిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు వరకూ రూ.2,671 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు పల్వీసన్ చెప్పారు.



పాత ఏటీఎంల స్థానంలో కొత్తవి..

రాష్ట్రంలో ఎస్‌బీఐకి మొత్తం 3,679 ఏటీఎంలు ఉన్నాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1,600 ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇందులో పాత వాటి స్థానంలో 600 ఏటీఎంలను కొత్తగా నెలకొల్పుతున్నామని పల్వీసన్ తెలిపారు. 1,379 శాఖలు ఉండగా.. 2019-20లో మరో 15 శాఖలను ఏర్పాటు చేసున్నారు. ఇటీవల 400 అధికారులు, 400 మంది కర్క్‌ల నియామకం జరిగిందని, వీరు మార్చి నాటికి బ్యాంకులోకి రానున్నారని చెప్పారు.

గ్రామాల్లోనూ అపార్ట్‌మెంట్ సంస్కృతి

- రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి
- విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షో లో స్పీకర్


ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

విజయవాడ (లబ్బీపేట) : ఆంధ్రప్రదేశ్ వ్యాపార రాజధాని విజయవాడ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని శాసన సభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. క్రెడాయ్ విజయవాడ 6వ ప్రాపర్టీ షోను బృందావన్ కాలనీలోని ఎ కన్వెన్షన్‌లో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుతం అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగిందని, పట్టణాలే కాకుండా గ్రామాల్లో కూడా అపార్ట్‌మెంట్స్ వైపు ప్రజలు చూస్తున్నారని ఇది రియల్ ఎస్టేట్ రంగానికి ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ప్రజల అభిరుచికి దీటుగా బిల్డర్స్ అన్ని సౌకర్యాలు కల్పించడంతో ప్రజలు బాగా ఆకర్షితులవుతున్నారన్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం విడిపోయిన రాష్ట్రానికి కనీసం రాజధాని లేకపోవడం, ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో తన అనుభవంతో అన్ని రంగాలను అభివృద్ధి పథం వైపు నడిపించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతున్నా ఇంకా పెరగాల్సి ఉందని, బిల్డర్స్ తమ వ్యాపార అభివృద్ధితో పాటు వినియోగదారుల సౌకర్యాలపై కూడా దృష్టి పెడితే ఈ రంగం మరింత ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిర్మాణ రంగ సంఘాలన్నీ ఒక గొడుగు కింద ఉంటే సమస్యలు పరిష్కరించుకోవడం సులభం అవుతుందని, నిర్మాణ రంగంలో ఏ సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బ్యాంకులు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న 70 ప్రాజెక్టుల వివరాలతో మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో జరుగుతుందని తెలిపారు.

పర్యాటక పెట్టుబడులపై 10న సదస్సు

ఔత్సాహికులకు ఉపకరించేలా నిర్వహణ

అమరావతి (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటక రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 10న తేదీన హరిత బెరంపార్కులో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ (ఏపీటీఏ) ఒక సదస్సు నిర్వహిస్తోంది. ఏపీటీఏ ముఖ్య కార్యనిర్వహణ అధికారి హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ రంగం పట్ల ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు ఉపకరించేలా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అతిథ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన,, ఏపీటీఏ అందిస్తున్న సేవలు, పెట్టుబడుల ప్రోత్సాహకాల గురించి ఈ సదస్సులో వివరిస్తారు. రెండేళ్ల నుంచి రాష్ట్రానికి పర్యాటకుల తాకిడి భారీగా పెరిగింది. అయితే పెరుగుతున్న అతిథుల సంఖ్యకు తగ్గట్టు అతిథి గృహాలు అందుబాటులో లేవు. ఈ సమస్యను అధిగమించేందుకు అవసరమైన పెట్టుబడుల ఆకర్షణకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని శుక్లా పేర్కొన్నారు.

చైనాకు పొగాకు ఎగుమతుల పునరుద్ధరణ చర్యలు

బోర్డు ఇన్‌చార్జి చైర్మన్ కె సునీత

గుంటూరు (ఆంధ్రజ్యోతి) : భారతదేశం నుంచి చైనాకు పొగాకు ఎగుమతుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు బోర్డు ఇన్‌చార్జి చైర్మన్ కె సునీత తెలిపారు. గుంటూరులో శుక్రవారం పొగాకు బోర్డు 43వ వ్యవస్థాపక దినోత్సవంలో మాట్లాడుతూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి వర్గం ఈ నెల 21న చైనా వెళ్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం భారతదేశం నుంచి 113 దేశాలకు పొగాకును ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతుల్లో భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా ఉపయోగించడం వలన వ్యవసాయోత్పతులు విషతుల్యాలుగా మారి ఎగుమతులపై ప్రభావం చూపుతున్నట్లు ఎన్‌ఐపీహెచ్‌ఎం డైరక్టర్ జనరల్ జి జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, ఎగుమతిదారులు, బోర్డు అధికారులు, ఉద్యోగులను ప్రశంసాపత్రాలు, అవార్డులతో సత్కరించారు.

బకాయిలు చెల్లించే వరకు అనిల్‌ను జైల్లో పెట్టండి

సుప్రీం కోర్టును ఆశ్రయించిన ఎరిక్సన్



న్యూఢిల్లీ: రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్ (ఆర్‌కామ్) చైర్మన్ అనిల్ అంబానీపై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలంటూ ఎరిక్సన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. రూ.550 కోట్ల బకాయిలను చెల్లించాలంటూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లఘించారని పేర్కొంటూ అనిల్ అంబానీ సహా మరో ఇద్దరిపై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలంటూ న్యాయస్థానాన్ని కోరింది. అంతేకాకుండా బకాయిలు చెల్లించేంత వరకు అనిల్ అంబానీ, మరో ఇద్దరిని జైలులో ఉంచాలని కోరింది. 2018 అక్టోబరు 23న అత్యున్నత న్యాయస్థానం రూ.550 కోట్లను వడ్డీతో సహ డిసెంబరు 15నాటి కల్లా చెల్లించాలని ఆర్‌కామ్ చైర్మన్ అనిల్ అంబానీ, రిలయన్స్ టెలికాం లిమిటెడ్ చైర్మన్ సతీష్ సేథ్, రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ లిమిటెడ్ చైర్‌పర్సన్ ఛాయా విరానీలను ఆదేశించిందని ఎరిక్సన్ తెలిపింది. కోర్టు ఆదేశించినప్పటికీ వీరు బకాయిలను చెల్లించలేదని ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొంది. కోర్టు ధిక్కారం కింద వీరిని శిక్షించాలని అవసరమైతే జైలులో ఉంచాలని కోరింది.

టై హైదరాబాద్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): టై హైదరాబాద్ చాప్టర్ నూతన ప్రెసిడెంట్‌గా బ్రైట్‌కామ్ గ్రూప్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ రెడ్డి నియమితులయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా కంట్రోల్‌ఎస్ చైర్మన్, ఎండీ శ్రీధర్ పిన్నపురెడ్డి నియామకం జరిగింది. జనవరి ఒకటో తేదీ నుంచి వీరి నియామకం అమల్లోకి వస్తుంది.

ప్రభుత్వ బ్యాంకులకు రూ. 51 వేల కోట్లు

డిసెంబరు వరకు కేంద్రం కేటాయించిన మూలధనం

న్యూఢిల్లీ: గత ఏడాది చివరినాటికి ప్రభుత్వ రంగ బ్యాంకుల(పీఎస్‌బీ)కు రూ.51 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు పార్లమెంట్‌కు కేంద్రం సమాచారమిచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018-19) బడ్జెట్లో పీఎస్‌బీలకు కేటాయించిన రూ.65,000 కోట్ల మూలధన నిధుల్లో డిసెంబర్ ముగిసేసరికి రూ.51,533 కోట్లు సమకూర్చడం జరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. మొండి బకాయిలు (ఎన్‌పీఏ) సమస్యతో సతమతం అవుతున్న ప్రభుత్వ బ్యాంకింగ్ రంగానికి ఊతమిచ్చేందుకు 2017లో కేంద్రం రూ.2.11 లక్షల కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బ్యాంకుల స్థూల ఎన్‌పీఏలు రూ.10 లక్షల కోట్ల స్థాయికి చేరుకున్నాయి. అందులో రూ.9.62 లక్షల కోట్ల ఎన్‌పీఏలు పీఎస్‌బీలకు చెందినవే. గత ఏడాది సెప్టెంబరు చివరినాటికి ఎన్‌పీఏలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

కంపెనీల చట్టం సవరణకు ఆమోదం

న్యూఢిల్లీ: కంపెనీల చట్ట సవరణ బిల్లు 2018కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దేశంలో వ్యాపార నిర్వహణను మరింత సానుకూలంగా మార్చడంతోపాటు ఎన్‌సీఎల్‌టీలపై భారం తగ్గించడం, నిబంధనలకు లోబడని కంపెనీలపై కఠినమైన చర్యలు చేపట్టేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం కంపెనీల చట్టంలో పలు సవరణలు చేసింది. ఇందుకు సంబంధించి గత ఏడాదిలో కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి పీపీ చౌదరి ప్రవేశపెట్టిన ఈ సవరణల బిల్లుపై శుక్రవారం సభలో మూజువాణీ ఓటింగ్ జరిగింది. మెజారిటీ సభ్యుల ఆమోదంతో బిల్లు గట్టెక్కింది.

ప్రభుత్వానికి టెల్కోల నుంచి రాబడి తగ్గింది



న్యూఢిల్లీ: టెలికాం రంగం నుంచి ప్రభుత్వానికి వచ్చే రాబడి 2017-18 సంవత్సరంలో 22 శాతం మేర తగ్గింది. ఈ కంపెనీల సర్వీసుల ద్వారా వచ్చే రాబడి తగ్గడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. టెలికాం కంపెనీలు ఆర్జించే రాబడి నుంచి లైసెన్స్ ఫీజు, స్పెక్ట్రమ్ యూసేజ్ చార్జీ (ఎస్‌యూసీ)ని ప్రభుత్వం వసూలు చేస్తుంది. అయితే కంపెనీల సవరించిన స్థూల రాబడి (ఏజీఆర్) తగ్గిన ఫలితంగా ప్రభుత్వానికి రాబడి తగ్గిందని కేంద్ర టెలికాం శాఖ మంత్రి మనోజ్ సిన్హా రాజ్యసభకు లిఖిత పూర్వకంగా తెలిపారు. 2017-18 సంవత్సరంలో పరిశ్రమ ఏజీఆర్ 18.62 శాతం తగ్గి రూ.1,60,787.9 కోట్ల నుంచి రూ.1,30,844.9 కోట్లకు చేరింది. ఇదే సంవత్సరంలో లైసెన్స్ ఫీజు ద్వారా ప్రభుత్వానికి రాబడి 18.12 శాతం తగ్గి రూ.10,670.6 కోట్లకు చేరుకుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.13,032.9 కోట్లుగా ఉంది.

ఐసీఐసీఐ, స్మాల్ బిజినెస్ ఫిన్‌క్రెడిట్ జట్టు

న్యూఢిల్లీ: చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలకు (ఎంఎస్ఎంఈ) రుణం అందించేందుకుగాను ఐసీఐసీఐ బ్యాంక్, స్మాల్ బిజినెస్ ఫిన్ క్రెడిట్ జట్టుకట్టాయి. ఈ రెండింటి మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఒక్కో ఎంఎస్ఎంఈ కస్టమర్‌కు 15 ఏళ్లకాలానికి రూ.కోటి వరకు రుణం ఉమ్మడిగా అందించనున్నాయి. ఒక బ్యాంక్, ఎన్‌బీఎఫ్‌సీ కలిసి ఇలాంటి కార్యక్రమానికి ముందుకు రావడం ఇదే మొదటిసారి. ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటికి ఆర్థిక మద్దతు ఇచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఐసీఐసీఐ బ్యాంక్ సెక్యూర్డ్ అసెట్స్ హెడ్ రవి నారాయణ్ తెలిపారు.

అన్నీ కలిసి వస్తే.. 5వ స్థానానికి!

బ్రిటన్‌ను తోసిరాజని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే అవకాశం

ఈ సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు కొన్ని సానుకూల పరిస్థితులు కలిసొచ్చే అవకాశం ఉంది. పరిస్థితులన్నీ సవ్యంగా ఉంటే, భారత ఆర్థిక వ్యవస్థ బ్రిటన్‌ను తోసిరాజని ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశం ఉంది. అయితే చైనా, అమెరికాతో సహా ప్రధాన ఆర్థిక వ్యవస్థలు నీరసిస్తే మాత్రం, మన ఆర్థిక వ్యవస్థ పరుగుకు బ్రేక్ పడే ప్రమాదం ఉంది. మొత్తం మీద 2019లో భారత ఆర్థిక వ్యవస్థలో కొన్ని అనుకూల, ప్రతికూల మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది.

2019.. అనుకూల పరిణామాలు

అదుపులోకి వస్తున్న రిటైల్ ద్రవ్యోల్బణం

ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గించే వీలు



అంతర్జాతీయ ప్రభావం

గత సంవత్సరం (2018) అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ 3.2 శాతం వరకు వృద్ధి రేటు నమోదు చేసింది. ఈ సంవత్సరం ఇది 2.8 శాతం మించక పోవచ్చని ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ నొమురా అంచనా. దీనికి తగ్గట్టే చైనా ఆర్థిక వృద్ధి ఇప్పటికే నత్తనడకన సాగుతోంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల్లోనూ వృద్ధి రేటు ఆపసోపాలు పడుతోంది. 'ఈ పరిణామాలతో భారత్‌లోనూ ఎగుమతులు, తయారీ, పెట్టుబడులు నీరసించే అవకాశం ఉంది' అని నోమురా ఇప్పటికే స్పష్టం చేసింది.

ద్రవ్య విధానం

ఈ సంవత్సరం జూన్‌లోపు ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

ఎన్నికల భయం

ఇపుడు అందరి దృష్టి వచ్చే లోక్‌సభ ఎన్నికలపైనే ఉంది. ఈ ఎన్నికల తర్వాత కేంద్రంలో మళ్లీ మోదీ సర్కార్ స్పష్టమైన మెజారిటీతో కొలువు తీరితే, ప్రస్తుత ఆర్థిక సంస్కరణలు యథాతథంగా కొనసాగే అవకాశం ఉంది. ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకుండా బలహీనమైన సంకీర్ణ సర్కార్ ఏర్పడితే మాత్రం, సంస్కరణల జోరు ఈ స్థాయిలో ఉండకపోవచ్చు. అదే జరిగితే నిఫ్టీ 10,000 పాయింట్ల దిగువకు కూడా వచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

ద్రవ్య లోటు

ఈ (2018-19) ఆర్థిక సంవత్సరం ద్రవ్య లోటును జీడీపీలో 3.3 శాతం దగ్గర కట్టడి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే ఆ లక్ష్యం ఇప్పటికే కట్టుదాటి పోయింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో, ప్రభుత్వం కూడా ఆ ఒట్టు తీసి గట్టు మీద పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ముఖ్యంగా 'వ్యవసాయంలో మరింత వ్యవసాయాన్ని ఆదుకునేందుకు తెలంగాణ సర్కారు మాదిరిగా దేశవ్యాప్తంగా రైతులకు ఎకరాకు రూ.4,000 చొప్పున పెట్టుబడి సాయం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. దీని వల్ల రైతులకు మేలు జరిగినా, ద్రవ్య లోటు అదుపు తప్పి ఆర్థిక పరిస్థితులు దెబ్బతినే అవకాశం ఉందని అంచనా.

నీరసించిన వృద్ధి రేటు

2018 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశంలో ఎనిమిది శాతానికిపైగా జీడీపీ వృద్ధి రేటు నమోదైంది. సెప్టెంబరు, 2018తో ముగిసిన త్రైమాసికంలో అది 7.1 శాతానికి పడి పోయింది. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు విషమిస్తే ఇది మరింత దెబ్బతింటుందని భావిస్తున్నారు.

బ్యాంకింగ్ షేర్లకు మద్దతు



ముంబై: స్టాక్ మార్కెట్లో రెండు రోజుల వరస నష్టాలకు తెరపడింది. రిలీఫ్ ర్యాలీతో శుక్రవారం సెన్సెక్స్ 181.39 పాయింట్ల లాభంతో 35,695.10 వద్ద, నిఫ్టీ 55.10 పాయింట్ల లాభంతో 10,727.35 వద్ద ముగిశాయి. వాణిజ్య యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు అమెరికా-చైనా వచ్చే వారం చర్చలకు సిద్ధమవుతున్నాయన్న వార్తలు మార్కెట్లకు టానిక్‌లా పని చేశాయి. డాలర్‌తో రూపాయి మారకం రేటు పుంజుకోవడమూ సెంటిమెంట్‌ను పెంచింది. ఇటీవల తీవ్రంగా నష్టపోయి ఆకర్షణీయ ధరల్లో లభిస్తున్న టెలికాం, మెటల్, బ్యాంకింగ్ షేర్లను మదుపరులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. సూచీలు లాభాల్లో ముగియడానికి ఇది కూడా కలిసొచ్చింది. వారం మొత్తం మీద చూస్తే మాత్రం సెన్సెక్స్ 381.62 పాయింట్లు, నిఫ్టీ 132.55 పాయింట్లు నష్టపోయాయి. 'ఈ రోజు ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు బాగా పుంజుకున్నాయి. ప్రభుత్వం నుంచి త్వరలో మరిన్ని మూలధన నిధుల అందడం, కన్సాలిడేషన్ ఇందుకు ప్రధాన కారణం. రూపాయి మారకం రేటు పుంజుకోవడంతో ఐటీ కంపెనీల షేర్లు మాత్రం డీలా పడ్డాయి' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఎఫ్‌పీఐల అమ్మకాలు, ముడి చమురు ధర పెరుగుదల లేకపోతే సూచీలు మరింత లాభాలతో ముగిసేవని మార్కెట్ వర్గాలు చెప్పాయి.

సెన్సెక్స్ ఇండెక్స్‌ల్లో టెలికాం, మెటల్, యుటిలిటీస్, ఫైనాన్స్ ఇండెక్స్‌లు రెండు శాతానికిపైగా లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ షేర్లలో యెస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, వేదాంత, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల బాట పట్టాయి. పీఎన్‌బీ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, ఎస్‌బీఐ వంటి ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు నాలుగు శాతం వరకు లాభపడ్డాయి. డాలర్‌తో రూపాయి మారకం రేటు పుంజుకోవడంతో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, ఇన్ఫోసిస్, హీరో మోటోకార్ప్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా కంపెనీల షేర్లు నీరసించాయి.

48 పైసలు పెరిగిన రూపాయి

ముంబై: డాలర్‌తో రూపాయి మారకం రేటు శుక్రవారం 48 పైసలు పెరిగింది. ఉదయం రూ.69.95 వద్ద 25 పైసల లాభంతో ప్రారంభమైన రూపాయి ఒక దశలో రూ.69.66 వరకు పుంజుకుంది. చివరికి 48 పైసల లాభంతో రూ.69.72 దగ్గర క్లోజైంది. ఎగుమతిదారులు, బ్యాంకర్లు డాలర్లు అమ్మడం ఇందుకు బాగా కలిసొచ్చింది.



పెద్ద కార్లు మరింత ప్రియం!

రూ.10 లక్షలు దాటిన కార్లపై అదనపు పన్ను

న్యూఢిల్లీ: దేశీయంగా ఇకపై బడా కార్లు ప్రియం కానున్నాయి. రూ.10 లక్షల కంటే అధిక విలువ చేసే కార్లపై అదనపు పన్ను చెల్లించాల్సి రానుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ విడుదల చేసిన తాజా ఆదేశాల ప్రకారం.. ఇకపై పెద్ద కార్ల విలువపైనా కాకుండా.. కారు ఇన్వాయిస్ విలువకు టీసీఎస్ (మూలం వద్ద పన్ను వసూలు)ను కలిపితే వచ్చే మొత్తంపైన జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అంటే, ఇకపై పెద్ద కార్ల కొనుగోలు సమయంలో చెల్లించే టీసీఎస్‌పైనా కేంద్రం జీఎస్‌టీ వసూలు చేయనుందన్నమాట. ప్రస్తుతం రూ.10 లక్షల కంటే అధిక విలువ చేసే కార్లపై 1 శాతం టీసీఎస్ వర్తిస్తుంది.

ఐఓసీ బాండ్ల జారీ
150 కోట్ల డాలర్ల సేకరణ

ముంబై: దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ ఇంధన విక్రయ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ).. నిధుల సేకరణ కోసం అంతర్జాతీయ బాండ్ మార్కెట్ గడప తొక్కింది. అమెరికన్ కరెన్సీ డినామినేటెడ్ నోట్ల జారీ ద్వారా 75- 150 కోట్ల డాలర్ల మేర నిధులు సేకరించాలనుకుంటున్నట్లు ఐ-బ్యాంకింగ్ వర్గాల ద్వారా తెలిసింది. ఐఓసీ జారీ చేయబోయే బాండ్లకు మూడీస్ బీఏఏ2, ఫిచ్ బీబీబీ- రేటింగ్ ఇచ్చాయి. ఈ బాండ్ల కాలపరిమితి మాత్రం తెలియరాలేదు.

పెరిగిన ఫారెక్స్ నిల్వలు

ముంబై: దేశ విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్) స్వల్పంగా పెరిగాయి. గత ఏడాది డిసెంబరు 28తో ముగిసిన వారానికి ఇవి 11.64 కోట్ల డాలర్లు పెరిగి 39,340 కోట్ల డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ రూపంలోని ఆస్తుల విలువ పెరగడం ఇందుకు ప్రధాన కారణమని ఆర్‌బీఐ తెలిపింది. అయితే గత ఏడాది ఏప్రిల్ 13నాటికి ఉన్న 42,602 కోట్ల డాలర్లతో పోలిస్తే ప్రస్తుత నిల్వలు 3,100 కోట్ల డాలర్లు తక్కువ. ఇందులో ఎక్కువ భాగం డాలర్‌తో రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు ఆర్‌బీఐ ఖర్చు చేసింది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	32,980	---	32,850	32,590	31,940
క్రితం ముగింపు	33,100	32,720	32,960	32,580	31,980
22 క్యారెట్లు	30,540	---	30,220	30,180	30,480
క్రితం ముగింపు	30,650	30,030	30,320	30,170	30,520
వెండి (కిలో)	40,100	---	40,000	40,100	42,400
క్రితం ముగింపు	40,100	40,300	39,900	40,100	42,200

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 5.00 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	442	చిత్తూరు	438
వరంగల్	444	చెన్నై	445
విజయవాడ	453	నమక్కల్	430
గోదావరి	453	బెంగళూరు	445
విశాఖపట్నం	458	ముంబై	497

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	85	విజయవాడ	90
కరీంనగర్	85	గుంటూరు	91
వరంగల్	85	ఒంగోలు	92
మహబూబ్‌నగర్	85	చిత్తూరు	93
కర్నూలు	85	నెల్లూరు	93
విశాఖపట్నం	80	అనంతపురం	89
గోదావరి	86		

బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM .62(.6)2800
AGRO TECH FO 606.25(604.9)208
AISHWARYA TE 2.7(2.68)7015
ALPHAGEO (I) 469.3(468)161
ALU FLUORIDE 122(121.15)1500
AMAR RAJA BA 724.1(713.55)557575
ANDHRA BANK 29.75(28.95)66927
ANDHRA CEMEN 5.8(5.84)271
ANDHRA PETRO 63.6(61.35)109819
ANJANI PORTL 131.3(136)1142
ASTRA MICRO 80.8(79.5)26303
AUROB.PHARMA 725.4(715.9)53458
AVANTEL LTD 227.95(226)1385
AVANTI FEEDS 374.55(379.35)19505
B.N.RATHI SE 26.05(26.1)190
BALAJI AMINE 450.75(453.05)548
BAMBINO AGRO 192.15(195)2477
BARTRONICSIN 7.2(7.21)101
BCG 2.67(2.63)83106
BHAGIRA.CHEM 433.4(425.1)1029
BHAGYA INL 33.5(32.6)3652
BHARATFIN 989.3(995.1)10547
BNR UDYOG 14.76(14.48)5
CAMBRIDGE 46.25(42.05)4997
CCHHL 7.65(7.76)2204
CCL PRODUCTS 269.7(269.05)435
CELESTIAL 8.38(8.44)3191
CIL SECURITS 17.9(18.6)451
COROM INTER 468.8(450.85)14607
CUBEX TUBING 14.4(14.67)170
CYBERMATE 2.36(2.39)44599
CYIENT 608.7(620.55)12310
DANLAW TECH. 105(103.35)150
DECAN CEMENT 398(389.1)1
DHAN ROTO SP 28.1(26.8)1062
DIAMONPOWER 1.59(1.59)5337
DIVI'S LAB. 1458.7(1437)15425
DIVYA.GRANIT 84(83)1310
DR.REDDY'S 2601.65(2575.55)18299
EMPEE SUGARS 1.31(1.25)10904
EVEREST ORG. 105(103.9)4546
FACOR ALLOYS 2.08(2.09)30500
GATI LTD. 83.65(84.05)36397
GAYATRI BIO 3.08(3.23)1
GAYATRI PROJ 178.25(175)852
GENNEX LAB 3.69(3.75)23265
GMR INFRASTR 15.85(15.65)915831
GODAVARI DRU 22.9(23.25)24
GOLDSTONE EN 16.25(15.65)2970
GRANULES (I) 89.85(89.7)29021
GVK POWERINF 7.82(7.75)322883
HBL P SYS 27.55(28.3)5956
HERITGFOOD 521.5(523.25)650
HIND.FLUROCA 16.85(17.7)1100
IKF TECHNO .29(.3)107663
INCAP LTD. 40.95(39)702
IPAPPM 451.1(451.75)6491
IVRCL LTD 1.02(1.02)103776
KAKATIYA CEM 198(198.95)1693
KALLAM 18.2(18.15)4925
KAVERI SEED 550.05(561.5)41202
KCP LTD 89.85(89.8)2119
KERNEX MICRO 23.15(22.2)16
KNR CONST 217.65(220.45)15759
KREBS BIOCHM 111.45(109.95)1630
LOKESH MACH 45.45(45.85)23
LOTUS CHOC 24.05(24.3)1118
MADHUCON PRJ 6.6(6.36)4901
MOLD-TEK TEC 43(42.9)706
MOSCHIP SEMI 24.15(24.4)9634
MSR INDIA 12.07(11.5)9555
N C L IND. 135.05(137.1)1814
NACLIND 27.45(27)6573
NATCO PHARM 702.95(694.05)5113
NCC 88.9(88.8)1027348
NEHA INTER. 4.32(4.54)4793
NETTLINX LTD 52.3(50.25)21826
NEULAND LAB. 486.3(488.6)673
NIHAR INFO 14.75(15.45)13035
NILE LTD. 377.35(384.85)2093
OIL COUNTRY 16.2(16.2)3622
OLECTRA 241.9(242.15)24675
PADMALAYA TE 2.38(2.4)609
PALRED 42.65(47.2)8626
PANYAM CEMEN 13.7(13.95)1322
PENNAR STEEL 36.55(36.3)12162
PFL INFOTECH 8.5(8.5)3500
PHYTOCHEM I. 46.5(48.75)100
PITTIENG 68.45(70.45)3979
POKARNA LTD 154.55(156.25)327
PRAJAY ENGS. 8.75(8.85)6434
PREMIER EXPL 246.05(244.8)682
PRSMJOHNSN 90.3(90.4)15904
RAIN 127.15(130.5)91244
RAJ PACKAGIN 27.75(28)1320
REG.CERAMIC 3.53(3.37)350
RESTILE CER. 3.74(3.8)3279
SAMKRG PIST. 187.5(191.75)2826
SANGHI IND. 60.7(60.35)4713
SATVAH.ISPAT 9.8(9.49)22655
SAVEN TECHNO 25.15(25)17368
SIBAR AUTO 34.9(36.65)232
SMPL .39(.39)3900
SMS PHARMACE 70.75(73.75)7380
SREE RAYALA 155.45(153.7)1717
STEEL EXCH 14.8(14.45)940
SURANATP 4.6(4.55)5181
SURYACHAKRA .37(.37)1179
SURYAMBA SP 70(70.25)555
SURYAVA SPIN 4.74(4.53)1
SURYLAK.COTT 42.75(42)1
SUVEN LIFE S 232.55(234.3)21408
TAJ GVK HOTL 172.6(174.2)992
TANLA 31.25(30.85)8881
TCI INDUS. 688.1(695)1
TRANSCORP IN 22.25(22.6)11958
TRANSGENE BI 3.51(3.39)37338
TRANSPORT CO 282.9(278.25)4760
VICEROY HOTE 5(5.02)3519
VIJAY TEXTIL 41.6(41.85)450
VIMTA LABS 306.6(310.85)6265
VIRAT CRANE 34.45(34.35)33
VIRINCHI 81.5(81.35)9696
VISAKA IND. 423.15(426.45)940
VISTA PHARMA 30.4(29)102320
VIVIMED LABS 36.1(36.45)14365
VST INDUS. 3069.5(3075)37
WATERBASE 159.6(161.5)37627
ZEN TECH 73.25(76.25)9835
ZENOTECH 36.1(36)5452

ఎన్ఎస్ఈ-500 (NSE)
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 572.4(575.2)5868
AARTIIND 1463.35(1429.15)68008
ABAN 73.25(73.5)327365
ABB 1303.65(1308.95)53249
ABFRL 198.45(197.75)1114141
ABGSHIP 1.9(1.95)83572
ACC 1469.1(1452.25)532734
ADANIENT 152.55(152.5)2777308
ADANIPORTS 382.15(378.1)1669709
ADANIPOWER 50.05(50.35)9620268
ADANITRANS 200.1(201.15)70478
AEGISCHEM 208.4(206.85)140623
AHLUCONT 321.8(323.2)4019
AIAENG 1648.45(1677.6)31419
AJANTPHARM 1129.1(1150.9)221217
AKZOINDIA 1785.8(1801.25)4748
ALBK 46.7(44.7)4797419
ALLCARGO 106.65(107.55)32510
ALOKTEXT 3.9(3.95)1307902
AMARAJABAT 723.65(716)389940
AMBUJACEM 216.55(213.85)2344100
ANANTRAJ 34.7(34.5)274853
ANDHRABANK 29.85(28.95)978353
APARINDS 646(654.9)7248
APLLTD 579.1(581.9)16412
APOLLOHOSP 1293(1266.65)725206
APOLLOTYRE 233.4(227.85)1540427
ARVIND 96.55(95.1)2363156
ASHIANA 118.5(119.1)20131
ASHOKA 126.4(124.1)278063
ASHOKLEY 96.8(98.15)24533568
ASIANPAINT 1385.85(1388.3)1202397
ASTRAL 1178.9(1144.85)49888
ASTRAZEN 1466.5(1415.55)11703
ATUL 3459.85(3455.75)5592
AUROPHARMA 725.85(715.9)1340101
AXISBANK 619.6(607.95)8381367
BAJAJ-AUTO 2734.2(2701.35)362393
BAJAJCORP 382.5(375.9)29082
BAJAJELEC 490.05(497.75)126892
BAJAJFINSV 6410.45(6383.3)156323
BAJAJHIND 9.1(9.15)3312766
BAJAJHLDNG 2951.65(2977.25)16159
BALKRISIND 891.8(900.75)633551
BALLARPUR 5.45(5.45)162925
BALMLAWRIE 200.15(197.35)21697
BALRAMCHIN 109.2(107.65)6887421
BANKBARODA 121.7(119.3)22277306
BANKINDIA 108.7(105.75)13165314
BASF 1543.8(1556.95)6428
BATAINDIA 1116.5(1113)737834
BBTC 1291.65(1298.65)47457
BEML 880.6(886.65)4067259
BERGEPAINT 323.1(325.1)860730
BFUTILITIE 220.55(223)454010
BGRENERGY 59.95(59.85)38608
BHARATFIN 988.65(992.9)361521
BHARATFORG 487.15(487.5)2128419
BHARTIARTL 322.45(313.5)10239262
BHEL 71.4(70.75)20439249
BIOCON 618.55(612)1010951
BIRLACORPN 585.65(588.7)25048
BLISSGVS 162.45(159.6)673144
BLUEDART 3348.85(3358.85)2599
BLUESTARCO 621.55(623.8)40499
BOMDYEING 111.1(110.15)635357
BOSCHLTD 19438.75(19299.85)6798
BPCL 359.45(352.5)3858610
BRFL 9.35(9.75)508218
BRIGADE 212.8(213.85)36089
CADILAHC 344.2(343.65)579722
CANBK 282.95(276.3)6138056
CARERATING 976.2(979.95)39847
CASTEXTECH 1.15(1.2)268206
CASTROLIND 148.25(146.9)590499
CCL 270.8(270.3)11332
CEATLTD 1309.55(1288.3)446883
CENTRALBK 35.75(36.95)1380396
CENTURYPLY 171.3(171.65)221693
CENTURYTEX 908.35(898.15)522486
CERA 2465.4(2378.3)16984
CESC 656.45(653.7)426772
CHAMBLFERT 155.25(151.85)283332
CHENNPETRO 288.3(281.35)449693
CHOLAFIN 1207.6(1200.45)257270
CIPLA 512.8(512.4)1651456
CLNINDIA 410.55(413.25)4880
COALINDIA 236.5(235)2885669
COLPAL 1310.1(1314.25)420325
COROMANDEL 469.55(451.15)269242
CORPBANK 29.05(28.6)314083
COX&KINGS 171.2(169.65)85868
CRISIL 1626.4(1638)1522
CUB 195(192.7)582067
CUMMINSIND 831.9(834.75)235286
CYIENT 609(621.35)111616
DABUR 419.25(422)1831799
DBCORP 167.85(167.55)31060
DBREALTY 30.65(31.35)835329
DCBBANK 173.8(168.45)2510706
DCMSHRIRAM 347.6(344.15)67973
DEEPAKFERT 143.25(142.25)131950
DELTACORP 259.05(248.6)2382901
DEN 70.35(70.1)314608
DENABANK 14.3(14.4)6501090
DHANUKA 428.6(433.3)26247
DHFL 238.05(235.65)7329962
DISHTV 39.55(37.95)5591606
DIVISLAB 1460.5(1437.9)391849
DLF 175.15(172.45)5556175
DREDGECORP 436.45(453.85)1764724
DRREDDY 2600(2577.35)407397
DYNAMATECH 1458.95(1496)1442
ECLERX 1074.4(1078.55)1214
EDELWEISS 182.25(176.75)1265870
EICHERMOT 20103.6(20211.45)341833
EIDPARRY 209.05(205.95)136884
EIHOTEL 188.15(185.5)301382
ELECTCAST 21.05(21.3)141275
ELGIEQUIP 252.45(254.45)5189
EMAMILTD 418.75(421.85)53267
ENGINERSIN 126.9(124.85)1153470
EROSMEDIA 84.15(86.25)371079
ESCORTS 723.85(722.2)1987302
ESSDEE 21.55(22.05)6354
ESSELPACK 107.95(107.2)243259
EVEREADY 182.05(183.1)46106
EXIDEIND 258.75(257.5)817998
FCONSUMER 44.4(44.75)1149134
FDC 173.7(172.85)51355
FEDERALBNK 94.8(92)13600522
FINCABLES 451.85(449.8)15225
FINPIPE 533.5(531.1)9977
FLFL 390.2(394.4)9324
FORTIS 140.3(140.75)790643
FSL 46.8(46.85)1138821
GAIL 353.15(349.95)1837879
GATI 83.7(84.05)280834
GDL 121.9(123.25)47197
GEPIL 815.9(814.95)5716
GESHIP 319.45(317.75)29284
GET&D 303.1(295.55)78128
GILLETTE 6494.15(6484.95)3799
GLAXO 1450(1472.05)15084
GLENMARK 664.25(661.55)818827
GLOBOFFS 13.7(13.8)3042
GMDCLTD 89.45(88.15)56794
GMRINFRA 15.85(15.65)10132029
GODFRYPHLP 893.3(873.85)349268
GODREJCP 803.4(814.9)631173
GODREJIND 540.7(532.25)279463
GODREJPROP 679.3(677.05)384112
GPPL 100.45(101.7)25157
GRANULES 90.3(89.9)569390
GREAVESCOT 117.9(116.95)283790
GREENPLY 136.6(137.35)46196
GRINDWELL 556.15(554)13774
GRUH 319.5(322.2)156833
GSFC 112.6(110.5)1309326
GSKCONS 7449.85(7483.15)38852
GSPL 170(170.45)258147
GUJFLUORO 907.75(912.45)7541
GUJGASLTD 661.15(667.8)9735
GULFOILLUB 827.95(838.95)5764
GVKPIL 7.8(7.75)674681
HATHWAY 30.75(30.6)226561
HAVELLS 678.55(681.4)1257221
HCC 13.35(13.5)8359123
HCL-INSYS 24.95(25.55)501026
HCLTECH 932.35(948.35)1538639
HDFC 1972.6(1936.85)2109614
HDFCBANK 2117.45(2111.8)1821780
HDIL 25.5(25.5)3525417
HEIDELBERG 150.85(149.6)20701
HEROMOTOCO 2987.85(3014.65)405667
HEXAWARE 331.85(330.6)1706717
HFCL 21.1(21.05)1075320
HIMATSEIDE 214.8(215)79436
HINDALCO 210.9(209.2)17408469
HINDCOPPER 50.1(50.3)517797
HINDPETRO 248.2(248.3)5576677
HINDUNILVR 1781.7(1788.4)1454134
HINDZINC 271.7(269.5)426003
HMT 20.7(20.1)2430
HMVL 127.7(128.3)697
HONAUT 21608.8(21739)402
HOTELEELA 15.4(15.45)163743
HSIL 231.6(230.1)43536
HTMEDIA 39.2(39.8)58494
IBREALEST 87.1(87.1)1538874
IBULHSGFIN 829.8(816.65)5537276
ICICIBANK 365.2(363.25)22896026
ICRA 3187.45(3150.25)237
IDBI 61.45(61.35)3405689
IDEA 36.2(36.1)12761684
IDFC 43.45(42.3)5244011
IFBIND 830.4(832.85)1702
IFCI 14.7(14.35)5427484
IGARASHI 559.8(561.75)1301
IIFL 501.1(507.4)25514
IL&FSTRANS 12.65(12.05)2457829
INDHOTEL 143(144.5)1622039
INDIACEM 92.65(90.75)3891478
INDIANB 249.75(245.5)1958372
INDOCO 219.2(214.75)17282
INDUSINDBK 1548.2(1560.1)1868151
INEOSSTYRO 692.75(686.9)660
INFRATEL 285.05(271.6)6714533
INFY 661.05(669.15)7889310
INGERRAND 594.4(590.4)8705
INOXLEISUR 260.95(247.7)237821
INOXWIND 76.2(75.9)35832
INTELLECT 217.9(221.15)186659
IOB 14.55(14.55)514752
IOC 133.95(132.65)7277203
IPAPPM 452(451.95)35669
IPCALAB 787(787.65)194488
IRB 158.05(156.2)1169053
ITC 280.95(278.85)7805148
J&KBANK 37.8(38.7)610331
JAGRAN 114.45(114.3)47647
JAICORPLTD 112.05(111.5)974112
JBCHEPHARM 305.55(313.05)13420
JBFIND 21.75(22.4)85300
JCHAC 1757.05(1689.65)5408
JETAIRWAYS 245.2(247.2)18709843
JINDALPOLY 237.75(233.6)48414
JINDALSTEL 152.35(146.5)17599050
JISLJALEQS 66.35(64.8)5286971
JKCEMENT 715.4(724.35)13177
JKIL 128.65(129.95)200581
JKLAKSHMI 313.65(314.5)183751
JKTYRE 103.35(103.9)400666
JMFINANCIL 90.1(89.65)290960
JPASSOCIAT 7.55(7.25)32539262
JPINFRATEC 3.9(3.85)1805742
JPPOWER 2.05(2.1)934430
JSWENERGY 68.7(69.75)1382053
JSWHL 2765.15(2728.3)37776
JUBILANT 707.35(705)154130
JUBLFOOD 1212.1(1239.65)2473246
JUSTDIAL 497.05(484.7)1325504
JYOTHYLAB 204(201.5)80469
KALPATPOWR 379(385.55)115790
KANSAINER 479.55(483.7)52852
KEC 291.65(291.6)430375
KESORAMIND 83.9(85.1)143121
KIRLOSENG 200.6(202.9)13406
KITEX 109.55(110.25)31372
KOLTEPATIL 262.35(261.75)153172
KOTAKBANK 1247.95(1235.25)1468796
KPIT 210.45(211.65)1358439
KRBL 279.7(286.6)75906
KSCL 550.05(560.35)530064
KSK 1.55(1.6)255369
KTKBANK 114.95(110.15)3504650
KWALITY 7.85(8)1350314
L&TFH 144.4(145.4)8860605
LAKSHVILAS 85.85(86.55)264904
LAOPALA 215.3(217.8)9862
LAXMIMACH 5708.4(5691.6)2543
LICHSGFIN 488.1(470.2)2348428
LT 1388.05(1395)2711485
LUPIN 828.9(821.05)1279403
M&M 725.6(718.3)5919404
M&MFIN 464.2(458.3)1054920
MAGMA 109.05(108.15)44903
MAHINDCIE 244.4(244.6)552458
MAHLIFE 394.5(394.15)83010
MANAPPURAM 95.35(92.9)3734535
MANPASAND 85.7(86.1)135698
MARICO 378.85(378.05)2011585
MARKSANS 27.75(27.8)412594
MARUTI 7234.5(7203.95)774445
MAYURUNIQ 394.15(395.7)6474
MCLEODRUSS 112.95(113.4)123723
MERCK 3053.85(2966.6)18245
MHRIL 200.3(207.2)136950
MINDACORP 149.85(149.8)122581
MINDTREE 815(834.8)3507785
MMTC 29.65(30.05)646332
MOIL 167.05(167.65)80179
MONSANTO 2564.5(2592.95)1745
MOTHERSUMI 158.65(161.25)6208836
MOTILALOFS 672.9(683.05)45566
MPHASIS 930.45(948.8)466413
MRF 66603.15(66818.25)4278
MRPL 72.15(72.15)835745
MTNL 16.65(16.3)7223154
MUTHOOTFIN 501.95(495.75)1409156
NATCOPHARM 703.4(696.1)94715
NATIONALUM 63.85(62.8)3768550
NAUKRI 1557.05(1490.35)234395
NAVKARCORP 53.6(54.25)161801
NCC 88.65(88.9)11748451
NETWORK18 40.5(40.1)179046
NHPC 25.55(25.55)2463177
NIITTECH 1122.7(1132.65)723008
NITINFIRE 1.8(1.85)9821
NLCINDIA 68.15(68.05)105135
NMDC 93.95(93.9)4732566
NTPC 145.75(143.4)6656760
OBEROIRLTY 463.35(448.6)343653
OFSS 3598.2(3594.65)18934
OIL 174.55(172)431122
OMAXE 213.85(212.8)266202
ONGC 145.7(142.4)7395898
ORIENTBANK 98.95(95.5)6196448
ORIENTCEM 83(82.95)45788
ORISSAMINE 929.2(939.8)9113
PAGEIND 22663(23614.1)72358
PARSVNATH 7.5(7.3)31481
PCJEWELLER 81(82.5)11920024
PEL 2358.65(2286.6)626489
PERSISTENT 577.3(613.55)721076
PETRONET 220.9(228.8)2704039
PFC 106.95(105.95)8264213
PFIZER 2777.25(2780.35)33343
PFS 17.1(17.1)236847
PGHH 9784.95(9850)1743
PHOENIXLTD 583.45(577.7)14187
PIDILITIND 1105.7(1109.25)272802
PIIND 849.9(863.4)60366
PNB 81.3(77.85)35324306
POWERGRID 195.9(193.05)2259867
PRAJIND 120.6(122.6)3359597
PRESTIGE 231.9(233.05)229635
PRSMJOHNSN 90.35(90.2)173769
PTC 91(89.3)2683835
PUNJLLOYD 4(4.05)1454575
PURVA 76.05(73.7)205022
PVR 1573.2(1530.7)764568
RADICO 394.3(400.15)282443
RAIN 127.05(130.45)454325
RAJESHEXPO 574.45(574.55)176435
RALLIS 171.25(174.2)309264
RAMCOCEM 627.1(628.15)208730
RAMCOSYS 269.55(271.5)8207
RATNAMANI 913(932.95)12357
RAYMOND 822.3(811.55)400597
RCF 62.75(62.4)829236
RCOM 14(13.5)139026951
RECLTD 121.55(121.35)5223952
REDINGTON 86.95(88.15)71726
RELAXO 749.8(746.85)11754
RELCAPITAL 216.7(214.4)8473145
RELIANCE 1098.65(1092.75)8465141
RELINFRA 296.8(289.25)4710594
RENUKA 11(11)610094
REPCOHOME 394.55(398.3)527843
RIIL 339.9(335.95)203289
RKFORGE 524.25(528.6)2942
RNAVAL 13.8(13.75)1553100
ROLTA 7.6(7.95)3261379
RPOWER 27.65(27.15)17033814
RTNPOWER 3.5(3.5)724505
RUCHISOYA 8.1(7.75)5580101
SADBHAV 217(213.35)35445
SADBHIN 98.4(99.2)2739
SAIL 53.15(52.45)12729595
SANOFI 6128.25(6234.1)7096
SBIN 297.65(291.1)19514041
SCHAEFFLER 5666.9(5631.4)12891
SCHNEIDER 100.25(99.5)40821
SCI 45.55(45.55)367956
SHARDACROP 309.15(302.8)6611
SHILPAMED 381.2(386.25)5287
SHK 172.3(171.2)27218
SHOPERSTOP 519.85(517.2)19577
SHREECEM 16737.1(16948.4)30506
SHRIRAMCIT 1589.35(1590.7)1045
SIEMENS 1062.7(1044.9)664139
SIMPLEXINF 192.55(196.8)31673
SINTEX 11.7(11.7)960510
SITINET 10.85(10.75)16638
SJVN 25.5(25.6)315306
SKFINDIA 1907.2(1900.15)3707
SMLISUZU 650.15(651.45)4233
SNOWMAN 34.65(34.45)67623
SOBHA 440.55(456.5)348274
SOMANYCERA 360.2(358.35)118887
SONATSOFTW 295.55(295.25)80326
SOUTHBANK 15.3(15.3)17673948
SPARC 185.6(183.05)614098
SREINFRA 33(33.95)4308920
SRF 1993.15(1976.15)408541
SRTRANSFIN 1162.65(1152.9)1661620
STAR 457.3(456.3)890774
STCINDIA 134.95(137.6)220515
SUNDARMFIN 1480.05(1495.6)23810
SUNDRMFAST 529.95(526.3)36929
SUNPHARMA 433.8(436.1)6228693
SUNTV 592.2(585.1)1195297
SUPREMEIND 1085.55(1102.75)44166
SUVEN 233(234.45)135329
SUZLON 5.45(5.3)34650602
SWANENERGY 99.45(98.8)219293
SYMPHONY 1153.5(1146.6)10714
SYNDIBANK 40.6(38.8)5976140
SYNGENE 544.45(547.5)64246
TAKE 145.2(148.9)49788
TATACHEM 698.45(694.45)867853
TATACOFFEE 97.4(97.05)401377
TATACOMM 531.45(536)451912
TATAELXSI 1003.9(1029.7)1194424
TATAGLOBAL 213.8(210.05)1213181
TATAMOTORS 170.95(166.05)17650435
TATAMTRDVR 91.5(89.05)3098808
TATAPOWER 75.05(74.2)3170169
TATASPONGE 813.75(825.9)52522
TATASTEEL 487.65(481.25)10480072
TATASTLBSL 37.5(37.7)1293624
TBZ 66.15(66.95)65768
TCS 1876.85(1899.95)4280862
TECHM 681.1(691.25)3926171
TEXRAIL 57.35(57)153459
THERMAX 1140.3(1136.4)13766
THOMASCOOK 239.05(232.15)159867
TIDEWATER 5401.25(5413.7)391
TIMKEN 590.75(599.85)11338
TITAN 928.45(931.2)2340304
TNPL 244.1(245.35)15239
TORNTPHARM 1817.15(1805.55)324394
TORNTPOWER 261.7(260.5)2193261
TREEHOUSE 4.6(4.55)11414
TRIDENT 66.75(67.3)354083
TRITURBINE 109.15(111.85)66704
TTKPRESTIG 7454.9(7514.2)1347
TTML 3.95(4)269597
TV18BRDCST 37.45(37.05)2603411
TVSMOTOR 540.95(537.85)857655
TVSSRICHAK 2462.6(2475.45)640
TVTODAY 364(363.95)12593
UBL 1371.15(1368.5)550072
UCOBANK 21.75(21.1)2979116
UFLEX 275.45(277.1)99449
ULTRACEMCO 3914.55(3900.05)220079
UNICHEMLAB 192.5(190.75)29991
UNIONBANK 92.25(88.75)15625825
UNITECH 2.1(2.05)2552413
UPL 756.4(746.65)1060318
VAIBHAVGBL 708.6(714.1)59383
VAKRANGEE 34.4(34.3)4181473
VEDL 192.9(187.95)12883382
VIDEOIND 3.2(3.2)160153
VIJAYABANK 48.05(47.3)1285610
VINATIORGA 1620.05(1618.3)9239
VIPIND 519.65(511.8)288898
VOLTAS 536.15(536.35)1551273
VRLLOG 281.85(282.45)20555
VSTIND 3100.65(3072)1231
VTL 1096.75(1107.7)7157
WABAG 262.65(254.5)383460
WABCOINDIA 6708.55(6790.8)2057
WELCORP 133.75(132.8)188342
WELSPUNIND 60.85(61.2)369574
WHIRLPOOL 1390.75(1390.7)58970
WIPRO 324.45(325.5)2405278
WOCKPHARMA 510.7(507.8)935163
WONDERLA 265.25(263.4)5324
ZEEL 463.95(461.45)2552610
ZEELEARN 35.55(35.7)29611
ZYDUSWELL 1339.3(1359.75)4024

(ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాంగణం నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఓ వందేళ్ల తర్వాత ఈ ప్రపంచం ఎలా ఉంటుంది? ఎలాంటి కొత్త కొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తాయి? ఈ లోపులో ఏవైనా ప్రకృతి విపత్తులు వచ్చి భూమి మీద ఉన్నవన్నీ నాశనమైపోతే? అప్పటికి చూడడానికి మనలో బతికి ఉండేవారు బహుతక్కువ. కానీ మన భవిష్యత్ తరాలవారు ప్రస్తుత కాలంలోని సాంకేతిక విశేషాలు తెలుసుకోడానికి మాత్రం వీలుంది. ఎలా? కాల నాళిక (టైమ్ కాప్స్యూల్) ద్వారా.. ఇపుడు మనం వాడుతున్న అనేకానేక సాంకేతిక విశేషాల్ని, ఉపకరణాల్ని, ఆవిష్కరణల్ని అందులో భద్రపర్చడం ద్వారా!



'కాల నాళిక' భూస్థాపితం

100 కి పైగా ఉపకరణాలు నిక్షిప్తం

- ల్యాప్‌టాప్ నుంచి మంగళయాన్ దాకా.. !
- సైన్స్ కాంగ్రెస్ ఆవరణలోనే భద్రపర్చిన శాస్త్రలోకం
- నోబెల్ విజేతల చేతుల మీదుగా టైమ్ కాప్స్యూల్

106 వ సైన్స్ కాంగ్రెస్ జరుగుతున్న లవ్లీ విశ్వవిద్యాలయంలో కూడా ఇలాంటి ఒక టైమ్ క్యాప్సూల్‌ను ఏర్పాటు చేసి.. దానిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలన్నింటినీ భద్రపరిచారు. ఈ శతాబ్దిలో మన దేశంలో బహుశా ఇదే తొలి కాలనాళిక. 10 అడుగుల లోతులో ఎటువంటి ప్రకృతి విపత్తులనైనా తట్టుకొని నిలబడేలా నిర్మించిన ఈ కాలనాళికను ఇజ్రాయెల్ శాస్త్రవేత్త ఎవ్రామ్ హెర్ష్‌కో, బ్రిటన్‌కు చెందిన డంకెన్ హాల్డేన్, అమెరికాకు చెందిన థామస్ క్రిస్టియన్ సుడాఫ్ శుక్రవారం నాడు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ టైమ్ క్యాప్సూల్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 100 రకాల ఎలక్ట్రానిక్ సాధనాలను ఉంచారు. వీటిలో ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, వెయింగ్ మెషీన్, స్టాప్‌వాచ్, వాటర్ పంప్, హెడ్‌ఫోన్లు, హ్యాండీ కెమెరా, ల్యాండ్‌లైన్ టెలిఫోన్, పెన్‌డ్రైవ్, రియోస్టాట్, డబుల్ మైక్రోస్కోపు, రిఫ్లెక్టోస్కోపు, సోలార్ సెల్, వీసీఆర్, స్టీరియో ప్లేయర్, హార్డ్ డిస్క్, మౌస్,



మదర్ బోర్డు, లేటెస్ట్ డాక్యుమెంటరీలు, సినిమాలు, ఒక డ్రోన్, వీఆర్ గ్లాస్... మొదలైనవెన్నో అందులో భద్రపర్చారు. వీటితో పాటు అమెజాన్, అలెక్సా వంటి వాటిని కూడా చేర్చారు. ఈ సాధనాలతో పాటుగా బ్రహ్మోస్ క్షిపణి, తేజస్ యుద్ధవిమానం, మంగళయాన్ నమూనాలను కూడా ఈ క్యాప్సూల్‌లో ఉంచారు. ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఫ్యాషన్, వ్యవసాయ, డిజైన్ విభాగాలకు చెందిన 25 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ కాలనాళిక రూపకల్పనలో పాల్గొన్నారు. భారత్ శాస్త్రవేత్తలు అనేక రకాల ఆవిష్కరణలకు కారణమయ్యారని నోబెల్ విజేత హాల్డేన్ వ్యాఖ్యానించారు. "శాస్త్రవేత్తల మధ్య పోటీ వల్ల రకరకాల ఆవిష్కరణలు సాధ్యమయ్యాయి. శాస్త్ర రంగంలో ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు వస్తూ ఉంటాయి. వాటిని ప్రపంచం అంగీకరించటానికి కొద్ది కాలం పట్టవచ్చు. కానీ ఆ ఆలోచనలే ప్రపంచాన్ని మారుస్తాయి. ఇక భారత్ విషయానికి వస్తే- ఇక్కడ శాస్త్రవేత్తలు సిద్ధాంతకర్తలు. వీరు ఇతర దేశాల శాస్త్రవేత్తలతో కలిపి పనిచేసే అద్భుతమైన ఫలితాలు వస్తాయి. అంతే కాకుండా భారత్ కూడా చైనా మాదిరిగా ప్రయోగాత్మకమైన ప్రాజెక్టులపై ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది. విదేశాల్లో ఉన్న మేధావులందరూ తిరిగి వస్తే భారత్‌కు తిరుగుండదు" అని అభిప్రాయపడ్డారు.

కౌరవులు.. టెస్ట్ ట్యూబ్ బేబీలు

- రాముడి ఆయుధాల్లో మిసైల్ టెక్నాలజీ
- భారతీయ జీవన విధానంలో సైన్స్ భాగమే
- సైన్స్ కాంగ్రెస్‌లో ఆంధ్రా వర్సిటీ వీసీ



కౌరవులు ఎలా పుట్టారు? గాంధారి పిండ విచ్ఛిత్తి జరగడం వల్ల ఒకేసారి వంద మంది పుట్టారని మహాభారతం చెబుతోంది. కానీ దాని వెనుక టెస్ట్ ట్యూబ్ టెక్నాలజీ ఉందని ఆంధ్రా యూనివర్సిటీ వీసీ నాగేశ్వర్‌రావు అంటున్నారు. గాంధారి పిండాన్ని 100 భాగాలుగా విభజించి కుండల్లో ఫలదీకరించారని తెలిపారు. దీన్నిబట్టి వేల ఏళ్ల నుంచే భారత్‌లో మన పూర్వీకులు సాంకేతికతను వినియోగిస్తున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. శుక్రవారం భారత సైన్స్ కాంగ్రెస్‌లో శుక్రవారం పాల్గొన్న ఆయన.. రాముడి అస్త్రాలు లక్ష్యాన్ని చేరి తిరిగి రావడంలోనూ టెక్నాలజీ ఉందని తెలిపారు. ప్రస్తుతం మిసైల్స్‌లో అలాంటి సాంకేతికతనే వాడుతున్నామని చెప్పారు. రావణుడికి పుష్పక విమానంతో పాటు 24 విమానాలు ఉండేవని, వాటిల్లో అదృశ్యమయ్యేవి కూడా ఉన్నాయని రామాయణం చెబుతోందన్నారు. నేటి కాలంలో రాడార్‌లకు దొరక్కుండా ప్రయాణించే విమానాలు అలాంటివేనని తెలిపారు. డార్విన్ సిద్ధాంతానికి మన ఇతిహాసాల్లోని దశావతారాలకు పోలిక ఉందన్నారు. నిత్య జీవితంలో పళ్లు తోమడానికి మనం వాడే వేప, ఉప్పునే ఇప్పుడు పేస్టుల్లో పెడుతున్నారన్నారు. గంగా జలం పవిత్రమని పూర్వీకుల నుంచి చెబుతున్నారన్నారు. ఈ నది కాలుష్యం బారిన పడినా అందులో మునిగిన వారికి చర్మవ్యాధులు రాకపోవడానికి గంగాజలంలో ఉన్న బ్యాక్టోరియో ఫేజస్ అనే వైరస్ కారణమని తాజాగా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సున్నాని ప్రపంచానికి పరిచయం చేసింది కూడా భారతీయులేనని వివరించారు. యోగా, ఆయుర్వేదం సైన్స్ కాదన్నారని, ఇప్పుడు అదే సైన్స్ అని నిరూపితం అయిందన్నారు.



4 నిమిషాల్లో సాంబార్ ఇడ్లీ

- భారత సైన్స్ కాంగ్రెస్‌లో డీఆర్‌డీవో ఆవిష్కరణ

2 నిమిషాల్లో తయారయ్యే మ్యాగీ అంటే చాలామందికి క్రేజ్. త్వరగా వండటం అవుతుంది కాబట్టి ఎక్కువగా దీన్ని ఇష్టపడుతుంటారు. మరి దక్షిణాది వంటకమైన సాంబార్ ఇడ్లీని కేవలం నాలుగు నిమిషాల్లోనే చేయగలిగితే! ఆర్మీ జవాన్ల కోసం ఇన్‌స్టాంట్ సాంబార్ ఇడ్లీని డీఆర్‌డీవో లైఫ్ సైన్స్ శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. మ్యాగీలానే ఇందులో వేడి నీళ్లు పోసి నాలుగు నిమిషాలు ఉంచితే రుచికరమైన సాంబార్ ఇడ్లీ తయారవుతుంది. దీంతోపాటు ఇన్‌స్టాంట్ ఉప్మా, ఇతర వంటకాలను డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. క్షణాల్లో తయారయ్యే ఈ వంటకాల్లో ప్రొటీన్లు, విటమిన్లు కూడా ఎక్కువగానే ఉంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

-40 డిగ్రీల్లోనూ తాజా కూరలు

- జవాన్ల కోసం డీఆర్‌డీవో ఆహార పరిశోధనలు



సియాచిన్, లఢాక్, లే, చాంగ్లా, కరుదూంగ్లా వంటి ప్రాంతాల్లో మైనస్ 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. దీంతో అక్కడ కూరగాయలు పండవు. దీంతో ఆయా ప్రాంతాల్లో పహారా కాసే జవాన్లు ఎక్కువగా ప్యాకింగ్ ఆహారంపైనే ఆధారపడాల్సి వస్తుంది. అలాంటి సైనికుల కోసం సీజన్‌తో సంబంధం లేకుండా మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ కూరగాయాలు పండేలా కొత్త వంగడాలను డీఆర్‌డీవో లైఫ్ సైన్స్ శాస్త్రవేత్తలు రూపొందించారు. ఇవి త్వరగా పంట రావడంతో పాటు, వండకుండానే వీటిని తినేయొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.



ఆలూ బిస్కెట్లు.. ఆలూ నూడుల్స్

బిస్కెట్లంటే గుర్తొచ్చేది మైదాపిండి. కానీ ఆలుగడ్డలతో తయారైన బిస్కెట్లు, నూడుల్స్ చూశారా? త్వరలో ఇవి అందుబాటులోకి రానున్నాయి. గ్లూటెన్ లేని బిస్కెట్లు, నూడుల్స్, ఉప్మారవ్వ, పాయసం రవ్వ తయారీకి ఫార్ములాను శాస్త్రవేత్త యోగేశ్‌కుమార్ గుప్తా కనుగొన్నారు. ఈ మేరకు తన పరిశోధనలను శాస్త్రవేత్త యోగేశ్‌కుమార్ గుప్తా భారత సైన్స్ కాంగ్రెస్‌లో ప్రదర్శించారు. అలాగే, ఆలుగడ్డను ఘనాకార ముక్కలుగా కట్ చేసి, వాటిని ప్రాసెస్ చేయడం ద్వారా ఏళ్ల తరబడి నిల్వ ఉంచే విధానాన్ని కనుగొన్నట్లు తెలిపారు. ఆలుగడ్డల పంట రకరకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఐకార్ ఆలూ పరిశోధన సంస్థ వినూత్న సాగు విధానానికి రూపకల్పన చేసింది. దీని ప్రకారం వేర్లకు మట్టి తగలకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెట్టెల్లో వీటిని సాగు చేస్తారు. వేర్లకు ఎప్పటికప్పుడు పోషకాలు అందించేలా ఆ బాక్సులోని ఏర్పాటు సహకరిస్తుంది. ఇలా సాగు చేయడం ద్వారా 99 శాతం వ్యాధులను నిరోధించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

ఎముక విరిగితే కట్టు ఈ కట్టు!

పీవోపీ తరహా కట్టుకు ఇది ప్రత్యామ్నాయం



ప్రమాదంలో ఎముక విరిగితే పీవోపీతో వేసే గట్టి కట్టును చూసే ఉంటారు. అది ఉన్నన్ని రోజులూ నరకమే.. తీసేందుకు వీలుండదు. లోపల చర్మంపై దురద వస్తే అదో యాతన. ఈ సమస్యలన్నింటికి ఆర్థోహీల్ అనే స్టార్టప్ సంస్థ పరిష్కారం చూపించింది. అదే... పీవోపీ-రహిత కట్టు! దేశంలో ఏటా 14 లక్షల మంది చేయో కాలో విరిగి కట్టుకట్టుకుంటున్నారని సర్వేలు చెబుతున్నాయి. వారిలో ఎక్కువ మంది చెప్పిన అంశాలను ఆధారంగా చేసుకుని ఈ స్టార్టప్ పుట్టింది. వీళ్లు తయారు చేసిన పీవోపీ రహిత కట్టుతో చాలా సమస్యలు తీరిపోతాయి. ఇది బలంగా పట్టుకోవడంతోపాటు దెబ్బతగిలిన ప్రాంతంలో శరీరానికి గాలి కూడా సోకుతుంది. మధ్యలో దాన్ని తీసి నీళ్లతో శుభ్రం చేసి మళ్లీ చేతికి పెట్టుకోవచ్చు. పీవోపీ కట్టుతో పోల్చితే ఇది చాలా తేలిగ్గా ఉంటుంది. ఈ స్టార్టప్‌కి రూపకల్పన చేసినది సీహెచ్ పంకజ్‌కుమార్ అనే ఇంజినీరు. తన మిత్ర బృందంతో కలిసి దీన్ని దేశంలోనే వినూత్న ప్రాజెక్టుగా నిలిపారు. వివిధ చికిత్స అవసరాలకు అనుగుణంగా 10 రకాల కట్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.

శభాష్ చిట్టీ

ముష్కరులు ఆనుపానులు పసికట్టే రోబో

డీఆర్‌డీఓ రూపొందించిన కృత్రిమ మేధా రోబో

ముంబై తాజ్ హోటల్‌లో ఉగ్రమూకలు ప్రవేశించి జరిపిన మారణహోమం ఇంకా మన కళ్లముందు కదలాడుతూనే ఉంది.. వారు హోటల్‌లో అన్ని గంటలు ఉన్నా ఎవరూ లోపలికి వెళ్లలేని స్థితి.. కనీసం లోపల పరిస్థితి ఏంటి..? ఎంత మంది ఉన్నారు..? ఎటువంటి మారణాయుధాలు కలిగి ఉన్నారు..? వారేం చేస్తున్నారు? వారి కదలికలేంటి?... మొదలైన విషయాలైతే అసలే తెలియదు... ఇది తెలుసుకోవడమెలా? ఒక్కటే దారి.. రోబో! రోబో సాయంతో లోపలి విషయాన్ని తెలుసుకోవచ్చు. ముష్కరులైనా, శత్రు సైన్యమైనా.. నిశ్శబ్దంగా సమాచారాన్ని సేకరించే రహస్య గూఢచారి ఈ రోబో!!



అలాంటి ఓ చిట్టి రోబోని తయారు చేసింది రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో). చూడడానికిది యుద్ధట్యాంకులా ఉంటుంది. ఒక్క కమాండ్ ఇస్తే చాలు.. చెప్పిన పని పూర్తి చేసే వరకూ ఎన్ని అవంతరాలు వచ్చినా లక్ష్యాన్ని వదిలిపోదు.. కృత్రిమ మేధ కలిగిన ఈ రోబో ఎటువంటి నేలపైనా ప్రయాణించగలదు.. మెట్లు ఎక్కగలదు.. జీపీఎస్ విధానంలో నడిచే ఈ రోబో తను ఎక్కడ ఉందో ఎప్పటి కప్పుడు తెలుపుతూనే ఉంటుంది. దాని చుట్టుపక్కల ఉండే చిత్రాలను వీడియో, ఫొటోల రూపంలో పంపుతూనే ఉంటుంది. దీనికి లేజర్ సెన్సార్ కూడా ఉంది.. ఆ వీడియోలో కనిపించే వారు ఎంత దూరంలో ఉన్నారో లెక్కించి మరీ సమాచారం ఇస్తుంది. మూడో అంతస్తులో ఫలానా గదికి వెళ్లాలని ఆదేశం ఇస్తే అక్కడకు వెళ్లే క్రమంలో రెండు బాల్‌బాట్స్‌ని కూడా విడుదల చేస్తుంది. అంటే మరికొన్ని చిన్న రోబోలను తనతో తీసుకెళ్లి మొదటి అంతస్తులో ఒకటి, రెండో అంతస్తులో మరోటి వదులుతుంది. మదర్ రోబో ఏ సమాచారం ఇచ్చిందో దాన్ని కొనసాగిస్తూ -- ఇతర వివరాలు ఎప్పటికప్పుడు ఆ చిన్న రోబోలు అందిస్తాయి. దీంట్లో మరో ఆసక్తికర విషయమేంటంటే భవనంలోకి ప్రవేశించిన తరువాత ఒక వేళ జీపీఎస్ సిగ్నల్ పోయినా రోబో ఆగదు.. అప్పటికే షాడో మ్యాప్ సిద్ధం చేసుకుని కూడా సమాచారం యథావిధిగా ఇచ్చేలా దీన్ని రూపొందించడం విశేషం. ఇలాంటివి ఆరు రోబోలను ఒకే సమయంలో వేరువేరు పనులకు నియమించవచ్చు. చివరకి ఆ ఆరు కూడా చర్చించుకుని వాటి దగ్గరున్న సమాచారాన్ని గుదిగుచ్చి ఒకే నివేదిక ఇచ్చేలా దీన్ని రూపొందించారు. డీఆర్‌డీవో సీనియర్ శాస్త్రవేత్త నితిన్ దిమన్ దీన్ని తయారు చేశారు.

వరి కోతకు



సోలార్ యంత్రం


రైతు కూలీల బాధలకు చెక్... సిద్దిపేట విద్యార్థుల రూపకల్పన.. సైన్స్ కాంగ్రెస్‌లో శభాష్

వరి పంట కోయడానికి కొడవళ్లు వాడుతూ, ఎక్కువ మంది కూలీలను ఉపయోగించాల్సి రావడం ప్రస్తుతం రైతులకు పెద్ద సమస్యగా మారుతోంది. దీనికి రైతుకుటుంబం నుంచి వచ్చిన తెలంగాణ విద్యార్థులు పరిష్కారం చూపాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా ఇంధన ఖర్చు కూడా లేకుండా సోలార్ కోత యంత్రాన్ని రూపొందించారు. ఏకంగా దేశంలోనే ఉత్తమైన ప్రాజెక్టుగా ఎంపికై- జలంధర్‌లో జరుగుతున్న చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రదర్శనకు అవకాశం దక్కించుకున్నారు.

సిద్ధిపేట జిల్లా గౌరవెల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చిల్వూరి సాంబశివరెడ్డి, కనకటి రాకేష్ అనే పదోతరగతి విద్యార్థులు వరికోత యంత్రంపై ఆలోచన చేశారు. ఈ విషయాన్ని వారి ఉపాధ్యాయుడు తాడా రవీందర్‌రెడ్డికి చెప్పారు. ఆయన మార్గనిర్దేశంలో వారిద్దరు దాన్ని తయారు చేశారు. వరికోతను కూలీలతో చేయిస్తే ఎక్కువ మంది కావాలి. యంత్రాల ద్వారా చేయిస్తే దానికి కిరాయికో.. లేదంటే ఇంధనానికో డబ్బు వెచ్చించాలి. ఈ సమస్యలకు చెక్ పెట్టేలా సోలార్ కోత యంత్రాన్ని తయారు చేశారు. కేవలం రూ.4 వేల తో సిద్ధం చేసిన ఈ యంత్రంతో రైతు నిశ్చంతగా కోతకోసుకోవచ్చు. రెండు సోలార్ పలకలు, ఒక బ్యాటరీ సాయంతో ఖర్చు లేకుండా దీన్ని వినియోగించుకోవచ్చు. ఈ ఎగ్జిబిట్ మొదట జిల్లా స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచి, తరువాత రాష్ట్ర స్థాయిలోనూ నిలిచింది. అనంతరం గుజరాత్‌లో జరిగిన జాతీయ స్థాయి ప్రదర్శనకు (నేషనల్ సైన్స్ ఫెయిర్‌కు) ఎంపికయ్యింది. అక్కడ దేశవ్యాప్తంగా మొత్తం 180 ప్రాజెక్టులు రాగా, అందులో తెలంగాణ నుంచి 6 ప్రాజెక్టులకు అవకాశం లభించింది. ఈ 180లో కేవలం 14 ప్రాజెక్టులు మాత్రమే 106వ సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. అందులో తెలంగాణకు చెందిన సోలార్ కోత యంత్ర ప్రాజెక్టు ఒకటి కావడం విశేషం.

మా ఇంట్లోలోనే ఆలోచన...

వ్యవసాయం చేసే తన కుటుంబంలో వారిని చూసే తమకి ఈ ఆలోచన వచ్చిందని దీన్ని రూపొందించిన సాంబశివారెడ్డి చెప్పాడు. మొదటి ఈ ప్రాజెక్టును జిల్లా స్థాయిలో ప్రదర్శనకు పెట్టినప్పుడు ఎవరైనా అడిగితే సమాధానం చెప్పేందుకు జంకేవాడనని, కానీ ఇప్పుడు ఆంగ్లంలో కూడా స్టేజ్‌పై తడబాటు లేకుండా మాట్లాడగలుగుతున్నానని, జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలకు కూడా స్వయంగా వివరించగలుగుతున్నానని సాంబశివారెడ్డి సంతృప్తి వ్యక్తం చేశాడు.



చెత్త వేస్తే డబ్బులు రాలుతాయ్

సరికొత్త ఏటీఎం ఆవిష్కరించిన గుజరాతీ విద్యార్థులు

ఇంట్లో పోగైన చెత్తను తీసుకెళ్లి వేస్తే డబ్బులిచ్చే ఏటీఎంలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గుజరాత్‌లోని వడోదరకు చెందిన పటేల్ సతీశ్ బాయ్, సాహిల్ చిరాగ్ బాయ్ అనే విద్యార్థులు తమ ఉపాధ్యాయురాలు జ్యోతిక సహాయంతో ఈ ఏటీఎంను రూపొందించారు. ఈ ఏటీఎంలో స్మార్ట్‌కార్డు పెట్టగానే చెత్తవేసేందుకు డోర్ తెరుచుకుంటుంది. లోపల చెత్తవేయగానే దాని బరువును డిస్‌ప్లే చూపించి జమ చేసుకుంటుంది. ఆ తరువాత చెత్తకు తగ్గ సొమ్ము మన బ్యాంకు ఖాతాలో జమవుతుంది. ఏటీఎం మొత్తం నిండిన వెంటనే పురపాలక సిబ్బందికి ఒక మొబైల్ సందేశం వెళ్తుంది.

సైకిల్ స్ప్రేయర్.. సైకిల్ నాగలి

మోయకుండానే పంటకు స్ప్రే

- ఆటోమేటిక్‌గా..
- 3 రెట్లు వేగంగా కొట్టే యంత్రం
- పంజాబ్ విద్యార్థి వినూత్న ఆవిష్కరణ

పంటకు పురుగు మందు కొట్టాలంటే రైతు భుజాన క్యాను తగిలించుకుని దాని భారాన్ని మోస్తూ పొలంలో తిరగాల్సి ఉంటుంది. ఎక్కువసేపు స్ప్రే క్యాను మోయడం వల్ల చాలా మంది రైతులు వెన్ను నెప్పి, అలసటకు లోనవుతున్నారని భావించిన పంజాబ్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి లవెజిత్ సింగ్ సైకిల్ స్ప్రేయర్‌ని రూపొందించారు. పంటకు పురుగుమందులు, ఎరువులు వేసే క్రమంలో ఈ పరికరం రెండు విధాలుగా రైతుకు సహకరిస్తుంది. క్యానును మోయకుండా చేతితో సైకిల్‌ని నెట్టుకుంటూ వెళితే సరిపోతుంది. చేతితో స్ప్రే కొట్టాల్సిన అవసరం లేకుండా అదే ఆటోమేటిగ్గా పనిచేస్తూ స్ప్రే చేస్తుంది. దాంతో శారీరక శ్రమ బాగా తగ్గి వేగంగా పంటకు స్ప్రే చేయొచ్చు. మామూలు విధానంలో స్ప్రేకొట్టడంతో పోల్చితే దీని ద్వారా మూడు రెట్లు ఎక్కువ వేగంగా కొట్టొచ్చు. దీనితోపాటు ఎద్దుల సాయం లేకుండా, ట్రాక్టర్ ఉపయోగించకుండా సైకిల్ నాగలి ద్వారా ఎలా దున్నాలి, డిగ్గింగ్ పరికరం ద్వారా మిర్చి వంటి మొక్కలు పొలంలో ఎలా నాటాలి అనే వాటికి కూడా లవెజిత్ సింగ్ రూపకల్పన చేశారు.





మీరే దొంగలు!

రాహుల్, నిర్మల పరస్పర ఆరోపణలు.. రాఫెల్‌పై క్రిమినల్ దర్యాప్తు జరిపిస్తాం

దోషులకు శిక్ష పడేట్లు చూస్తాం.. ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి

ప్రధాని మొహం చాటేశారు: రాహుల్.. కాంగ్రెస్ హయాంలోనే రాజీ: నిర్మల



రాఫెల్ యుద్ధ విమానాలపై శుక్రవారం లోక్‌సభలో వాడివేడి చర్చ జరిగింది. చర్చకు ముందు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ విలేకరులతో మాట్లాడుతూ ఈ కుంభకోణంపై ప్రభుత్వానికి ఐదు ప్రశ్నలు సంధించారు. ప్రధాని నరేంద్ర మోదీ సభకు మొహం చాటేసినందున రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారానికి వస్తే రాఫెల్ కుంభకోణంపై దర్యాప్తు జరిపించి, బాధ్యులకు క్రిమినల్ నేరం కింద శిక్ష పడేట్లు చేస్తామని ప్రకటించారు. రాఫెల్ ఒప్పందంపై రక్షణ శాఖలో ఎలాంటి అభ్యంతరాలు రాలేదని, రక్షణ శాఖ అభ్యంతరాలను తోసిపుచ్చుతూ మోదీ నిర్ణయం తీసుకోలేదని నిర్మల చెప్పగలరా? అని రాహుల్ నిలదీశారు. రాహుల్ ప్రశ్నలకు సభలో రక్షణ మంత్రి నిర్మల దీటుగా సమాధానం ఇచ్చారు. రెండు గంటల పాటు సుదీర్ఘంగా మాట్లాడారు. కాంగ్రెస్‌కు ముడుపులు ముట్టనందుకే పదేళ్ల పాటు రాఫెల్ యుద్ధ విమానాల కాంట్రాక్టును యూపీఏ ప్రభుత్వం తొక్కి పట్టిందని నిర్మల ఆరోపించారు. పార్టీకి డబ్బుల కోసం దేశ భద్రతనే ప్రమాదంలో పడేసిన చరిత్ర కాంగ్రెస్‌దని వ్యాఖ్యానించారు. భారత వైమానిక దళం యూపీఏ హయాంలో దేశ చరిత్రలోనే అత్యంత బలహీనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో పొరుగున ఉన్న చైనా, పాకిస్థాన్ వైమానిక దళాలు పెద్ద ఎత్తున కొత్త విమానాలను కొనుక్కొని చాలా మెరుగైన స్థితికి చేరుకున్నాయని వివరించారు.

న్యూఢిల్లీ, జనవరి 4: రాఫెల్‌పై చర్చించకుండా ప్రధాని నరేంద్ర మోదీ పారిపోతున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. రాఫెల్ కుంభకోణంపై దర్యాప్తే జరగకూడదని సుప్రీంకోర్టు తీర్పులో ఎక్కడా చెప్పలేదని ప్రస్తావించారు. రక్షణ మంత్రికి ఐదు ప్రశ్నలు సంధించారు. "1) విమానం ధరను రూ.526 కోట్ల నుంచి రూ.1600 కోట్లకు ఎవరు పెంచారు? నిర్ణయం ఎవరిది? 2) విమానాల సంఖ్యను 126 నుంచి 36కు తగ్గించిన నిర్ణయం తీసుకున్నపుడు దేశ భద్రత అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నారా? 3) విమానాలు తగ్గించాలని వైమానిక దళం కోరిందా? ఏ అంశం మీదనైనా రక్షణ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసిందా? ఒప్పందాన్ని వ్యతిరేకించినట్లు రక్షణ శాఖ దగ్గర పత్రాలు ఉన్నాయా? లేవని సీతారామన్ కుండబద్దలు కొట్టి చెప్పగలరా? 4) రక్షణ శాఖ దగ్గర అభ్యంతరాలు, ఫైల్ నోటింగ్స్ ఉంటే వాటిని ఏ ప్రాతిపదికన ప్రధాని తోసిపుచ్చారు? రిలయన్స్ డిఫెన్స్ సంస్థకే ఆఫ్‌సెట్ కాంట్రాక్టు ఎందుకు ఇచ్చారు? 5) ఒప్పందం నుంచి హాల్‌ను వెళ్లగొట్టింది ప్రధాని కాదు.. అప్పటి రక్షణ మంత్రేనని చెప్పగలరా" అని రాహుల్‌గాంధీ రక్షణ మంత్రిని అడిగారు. అంబానీకి కాంట్రాక్టు దక్కేలా చూడాలని ప్రధాని మోదీయే కోరినట్లు ఈ-మెయిల్స్ సంభాషణ ఉందని రాహుల్ చెప్పారు. అనిల్‌కు కాంట్రాక్టు దక్కితేనే ఒప్పందం కుదురుతుందని మోదీ షరతు విధించారని ఆరోపించారు. ఈ విషయాలన్నీ స్వయంగా ఫ్రెంచ్ మాజీ అధ్యక్షుడు చెప్పారన్నారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీపైనా రాహుల్ విమర్శలు గుప్పించారు. రూ.526 కోట్ల విమానానికి రూ.1600 కోట్లు చెల్లించడాన్ని ప్రశ్నించకూడదా? అని అడిగారు. తాను అడిగిన ప్రశ్నలన్నింటికీ జైట్లీ సహేతుకమైన సమాధానాలు చెప్పి తనను ఎంత దుర్భాషలాడినా భరిస్తానన్నారు. ప్రధాని అవినీతిపై, దేశ భద్రతపై రాజీపడ్డ అంశంపై దర్యాప్తు జరగాలని ఆకాంక్షించారు.

నిర్మల యుద్ధ భేరి

రాఫెల్ కొనుగోలులో ఎలాంటి కుంభకోణం లేదని రక్షణ మంత్రి నిర్మల చెప్పారు. ఈ అంశంపై శుక్రవారం లోక్‌సభలో రెండు గంటల పాటు జరిగిన చర్చకు ఆమె సమాధానం ఇచ్చారు. రాహుల్ సంధించిన ప్రశ్నలకు క్రమపద్ధతిలో సమాధానం ఇచ్చారు. ఐదేళ్లుగా మోదీ హయాంలో రక్షణ శాఖ ఎలాంటి దళారులు లేకుండా నడుస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే రాఫెల్ విమానాల కొనుగోలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "బోఫోర్స్ కుంభకోణం. రాఫెల్ కాదు. బోఫోర్సు మీ ప్రభుత్వాన్ని కూల్చింది. రాఫెల్ మోదీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తుంది" అన్నారు. కాంగ్రెస్ హయాంలో తొలుత 18 విమానాల కొనుగోలుకు ప్రతిపాదనలు చేశారని, వైమానిక దళం డిమాండ్ కారణంగా తాము 36కు పెంచామని చెప్పారు. 2019లో మొదటి యుద్ధ విమానం వస్తుందని, 36వ విమానం 2022లో ఇస్తారని వివరించారు. కాంగ్రెస్ రూ.526 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎక్కడా లేదని, తాము అధికారానికి వచ్చిన తర్వాత కుదుర్చుకున్న ధర యూపీఏ బేరమాడిన ధర కన్నా 9% తక్కువని చెప్పారు. 2007 నాటి ధరను 2016 ధరను పోల్చడమన్నది యాపిల్, నారింజ పండ్లను పోల్చడం లాంటిదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బేరమాడిన సాధారణ యుద్ధ విమానంతో పోలిస్తే తాము కొనుగోలు చేసిన శస్త్రసహిత విమానం ఎంతో మెరుగైనదని చెప్పారు. హాల్‌ను తప్పించారని మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ పార్టీ తన హయంలో హాల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. హాల్‌కు తాము లక్ష కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇప్పించామని చెప్పారు. రాఫెల్ ఒప్పందంలో దాచడానికి ఏమీ లేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు చెప్పారంటూ రాహుల్ చేసిన ఆరోపణలపై సీతారామన్ స్పందిస్తూ, దీనిపై ఆయన లోక్‌సభలో ఆధారాలను సమర్పించాలని డిమాండ్ చేశారు. రాఫెల్ మీద కాంగ్రెస్‌కు సీరియస్‌నెస్ ఉందా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయని, అరుణ్ జైట్లీ సభలో మాట్లాడుతుంటే కాంగ్రెస్ సభ్యులు పేపర్ బాణాలు విసిరి అవమానించారని, సెల్ఫీలు తీసుకుంటూ గడిపారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ లాగా ఉన్నత కుటుంబం నుంచి రానంత మాత్రాన తనను, ప్రధాని మోదీని దొంగలుగానో, అబద్ధాల కోరులుగానో ముద్ర వేసి అవమానించే అధికారం ఎవరికీ లేదని ఉద్వేగంగా అన్నారు. యూపీఏ ప్రభుత్వం యుద్ధ విమానాల ఒప్పందాన్ని తొక్కి పెట్టిన సమయంలో అటు చైనా 400 ఐదో తరం యుద్ధ విమానాలు కొందని, ఇటు పాకిస్థాన్ ఎఫ్-16 విమానాలను రెట్టింపు చేసుకుందని చెప్పారు. 2002లో భారత్‌కు 42 స్క్వాడ్రన్‌ల యుద్ధ విమానాలు ఉంటే, 2007 కల్లా 36 స్క్వాడ్రన్లకు, 2015 కల్లా 33 స్క్వాడ్రన్లకు తగ్గిపోయాయని నిర్మల తెలిపారు. ఎవరికో ఎక్కడో ఏదో దక్కకపోతే ప్రధాని జోక్యం చేసుకున్నారంటూ ఆరోపణ చేస్తారా? అని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పదేళ్లు నానబెట్టిన ఒప్పందాన్ని తాము 14 నెలల్లో ఖరారు చేశామన్నారు.


జేపీసీ వేయాల్సిందే

రాఫెల్ చర్చలో మాట్లాడిన మల్లికార్జున ఖర్గే, రణ్‌దీప్ సూర్జేవాలా ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. శుక్రవారం లోక్‌సభ లఘు చర్చలో వారు పాల్గొన్నారు. రాఫెల్ 1.30 లక్షల కోట్ల కుంభకోణమని, ఈ ఒప్పందం కోసం మోదీ అనిల్ అంబానీని వెంట పెట్టుకొని తీసుకెళ్లారని ఆరోపించారు. సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించి తెచ్చుకున్న తీర్పు ఆధారంగా బీజేపీ నేతలు క్లీన్‌చిట్ అంటూ మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. వారు చెబుతున్న కాగ్ నివేదిక లేనేలేదని చెప్పారు.



కీలక ప్రశ్నలను దాటేసిన నిర్మల

న్యూఢిల్లీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాఫెల్ కుంభకోణం ఆరోపణలపై రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం చెలరేగి మాట్లాడినా.. రాహుల్ అడిగిన ప్రశ్నలకు సమాధానం లభించలేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రెండు గంటలకు పైగా నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చినా 36 విమానాలే కొనుగోలు చేయడం, ప్రధాని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం, అనిల్ అంబానీ సంస్థకు సెట్‌ఆఫ్ కాంట్రాక్టు దక్కడం, హాల్‌కు దక్కకపోవడం గురించి సంతృప్తికరమైన సమాధానాలివ్వలేకపోయారు. మోదీ సిఫారసు మేరకే అనిల్ అంబానీకి కాంట్రాక్టు దక్కిందని ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు చెప్పడంపై ఆమె జవాబులు చెప్పలేదు. పార్లమెంట్ సజావుగా సాగడానికి రాఫెల్ కుంభకోణంపై చర్చకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ నిర్మలా సీతారామన్ కీలక ప్రశ్నలకు సమాధానం దాటవేశారు. మోదీపై ఆరోపణలను కానీ, అనిల్ అంబానీ పేరును కానీ ఆమె ప్రస్తావించలేదు.



వెల్‌డన్ నిర్మల: జైట్లీ

నిర్మల ప్రసంగాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మెచ్చుకున్నారు. రాఫెల్‌పై కాంగ్రెస్ అసత్య ప్రచారాన్ని ఆమె పాయింట్ల వారీగా చీల్చిచెండాడారని కితాబిచ్చారు. 'వెల్‌డన్ నిర్మలా సీతారామన్' అంటూ ట్విటర్ వేదికగా ప్రసంసల జల్లు కురిపించారు.



కొట్టు కొట్టు.. మళ్లీ కన్ను కొట్టు!

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మళ్లీ కన్నుకొట్టారు.. అదీ పార్లమెంటులోనే! ఆరునెలల క్రితం లోక్‌సభలో అవిశ్వాసతీర్మానం సందర్భంగా ప్రధాని మోదీ వద్దకు వెళ్లి ఆయన్ను హత్తుకొని వెనక్కి వచ్చి, తన పక్కనే ఉన్న జ్యోతిరాదిత్య సింధియావైపు చూసి కన్ను కొట్టిన సీన్ గుర్తుందా? దాన్ని మరువకముందే మరోసారి అదేపని చేశారాయన. శుక్రవారం లోక్‌సభలో రాఫెల్ డీల్‌పై చర్చలో భాగంగా అన్నాడీఎంకే ఎంపీ తంబిదురై మాట్లాడుతుండగా.. కన్ను గీటి మరోసారి సంచలనం సృష్టించారు.



విన్సన్ పర్వతాన్ని అధిరోహించిన భారత దివ్యాంగురాలు

న్యూఢిల్లీ, జనవరి 4: అంటార్కిటికా ఖండంలోనే అత్యంత ఎత్తైన విన్సన్ పర్వతాన్ని అధిరోహించిన భారత దివ్యాంగురాలు అరుణిమ సిన్హాను ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్‌లో ప్రశంసించారు. "అద్భుతం! కొత్త విజయ శిఖరాలను అధిరోహించిన అరుణిమ సిన్హాకు నా అభినందనలు. ఆమె భారతదేశానికి గర్వకారణం. తన కృషి, పట్టుదలే ఆమెను ఈరోజు ఉన్నతంగా నిలబెట్టాయి. తన భవిష్యత్తు బాగుండాలని నా శుభాకాంక్షలు అందజేస్తున్నా" అని ఆయన పేర్కొన్నారు. సిన్హా ఒకప్పుడు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణి. 2011లో ఓ రైలు ప్రయాణంలో బందిపోటు దొంగలు ఆమెను రైలు నుంచి తోసేశారు. ఆ ప్రమాదంలో కాలు కోల్పోయినా.. అరుణిమ తన పట్టుదల వదలకుండా పర్వతారోహణ చేసి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

సివిల్స్‌లో దరఖాస్తు చేసినా ప్రయత్నంగానే లెక్క!

న్యూఢిల్లీ, జనవరి 4: సివిల్ సర్వీసెస్ పరీక్షకు దరఖాస్తు చేసి హాజరుకాకపోయినా దాన్ని ఓ ప్రయత్నంగానే లెక్కించాలని యూపీఎస్సీ భావిస్తోంది. దరఖాస్తు చేసే అభ్యర్థుల్లో సగం మంది మాత్రమే పరీక్షకు హాజరవుతున్న దృష్ట్యా యూపీఎస్సీ ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించింది.

సీటెట్ ఫలితాలు విడుదల.. 25 రోజుల్లోనే

న్యూఢిల్లీ, జనవరి 4 : సీటెట్ (సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఫలితాలను సీబీఎస్ఈ విడుదల చేసింది. నిరుడు డిసెంబరు 9న దేశవ్యాప్తంగా సీటెట్ పరీక్ష నిర్వహించారు. పరీక్ష నిర్వహించిన 25 రోజుల్లోపే ఫలితాలు విడుదల చేయడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

'ఇంజనీరింగ్'లో ఆర్ట్స్, సైన్స్ కోర్సులు: ఏఐసీటీఈ

కోయంబత్తూరు, జనవరి 4: ఇంజనీరింగ్ కళాశాలల్లో ఆర్ట్స్, సైన్స్ కోర్సులకూ అనుమతినివ్వాలని ఏఐసీటీఈ నిర్ణయించింది. ఆర్ట్స్, సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టాలనుకునే కళాశాలల్లో వాటికి సంబంధించి ప్రత్యేక సదుపాయాలు ఉండాలని, దీనికి మరికొంత సమయం పడుతుందని పేర్కొంది.

కేరళ సర్కారుపై యుద్ధమే

11, 12, 13 తేదీల్లో రథయాత్రలు.. 14న 8 కోట్ల 'మకర జ్యోతులు'.. 18వ తేదీన సచివాలయ ముట్టడి

- శబరిమల కర్మ సమితి, బీజేపీ ప్రకటన
- నక్సల్స్‌తో కేరళ సర్కారు లింకులు
- ఎన్ఐఏ దర్యాప్తు జరపాలి
- సీఎం విజయన్ గద్దె దిగాల్సిందే
- సమితి అధ్యక్షుడు కుమార్ డిమాండ్
- కేరళలో కొనసాగుతున్న అల్లర్లు
- నాటు బాంబులు, రాళ్లతో దాడులు
- 801 కేసులు నమోదు... 1369 అరెస్టు

కొచ్చి, జనవరి 4: అయ్యప్ప ఆలయ మర్యాదలను మంటగలపడాన్ని తేలిగ్గా తీసుకోకూడదని శబరిమల కర్మ సమితి, బీజేపీ నిర్ణయించాయి. కేరళలోని వామపక్షకూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ఉద్యమించాలని తీర్మానించాయి. గురువారం రాత్రి సమితి నేతలు, బీజేపీ నాయకులు సమావేశమై ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. అయ్యప్ప భక్తుల విశ్వాసాల పరిరక్షణ, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఉద్వాసన లక్ష్యంగా భారీ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు శబరిమల కర్మ సమితి అధ్యక్షుడు ఎస్‌జేఆర్ కుమార్ ప్రకటించారు. "కేరళ ప్రభుత్వానికి నక్సల్స్‌తో సంబంధముంది. దీనిపై ఎన్ఐఏతో విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేశారు. తిరువనంతపురం, కొల్లం, పథనంతిట్ట, అలప్పుజ మినహా పది జిల్లాల్లో ఈ నెల 11, 12, 13 తేదీల్లో 'రథయాత్ర' నిర్వహణ, మకరవిలక్కు రోజైన 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 8 కోట్ల మకర జ్యోతుల ప్రజ్వలన, 18న 'సచివాలయ ముట్టడి' నిర్వహిస్తామని ప్రకటించారు.



పాలక్కాడ్‌లో ఆందోళనకారుడిపై విరిగిన పోలీసు లాఠీ

ఆలయ తంత్రికి రక్షణ

"ఆలయ ఆచార వ్యవహారాలు నిర్వహించకుండా తంత్రిపై విజయన్ లాంటి నాస్తికులు నిరంతరం దాడికి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో తంత్రికి రక్షణగా నిలవాలని నిర్ణయించాం" అని కుమార్ తెలిపారు.

కొనసాగిన అల్లర్లు

శబరిమలలో శుక్రవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. హిందూ సంస్థలు, లెఫ్ట్ కార్యకర్తల మధ్య పలుచోట్ల ఘర్షణలు జరిగాయి. కోజికోడ్‌లోని మలబార్ దేవస్వం బోర్డు సభ్యుడు కె.శశికుమార్ నివాసంపై కొందరు నాటుబాంబులు విసిరారు. పథనంతిట్టలోని అదూర్‌లో ఒక మొబైల్ ఫోన్ల దుకాణంపైనా బాంబులు వేశారు. సమస్యాత్మకమైన కన్నూరులో మొత్తం నాలుగుచోట్ల బాంబులు రువ్విన ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడే బీజేపీ కార్యాలయానికి కొందరు నిప్పంటించారు. పథనంతిట్ట, కన్నూరు, కోజిక్కోడ్, తిరువనంతపురం జిల్లాల్లో బీజేపీ, లెఫ్ట్ కార్యకర్తలు ఒకరి నివాసాలపై మరొకరు రాళ్ల దాడులు చేసుకున్నారు. పాలక్కాడ్‌లో ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. బుధవారం నుంచి జరుగుతున్న అల్లర్లకు సంబంధించి 801 కేసులు నమోదయ్యాయి. 1369 మందిని పోలీసులు అరెస్టు చేశారు. 717 మందిని ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. గురువారం బీజేపీ కార్యకర్తలను కత్తితో పొడిచిన ముగ్గురు ఎస్‌డీపీఐ కార్యకర్తలను అరెస్టు చేశారు.

కేరళలో శాంతి భద్రతల పేరుతో వామపక్ష ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేందుకు ఆరెస్సెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయి. అల్లర్లతో అస్థిరత్వాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి.
- సీపీఐ చీఫ్ సురవరం

కేరళలో ఆరెస్సెస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి. హిందూత్వ శక్తులు బంద్‌కు పిలుపునిచ్చి ఆందోళనలతో విధ్వంస చర్యలకు పాల్పడ్డాయి. కేరళలో శాంతి స్థాపనకు దేశప్రజలు సహకరించాలి.
- తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

చీకటి మాటున శబరిమల ఆలయంలోకి ఇద్దరు మహిళలు ముసుగులతో ప్రవేశించడం పిరికి చర్య. అలా ఎవరైనా చేయగలరు. కేవలం హిందువులనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?
- జి. మాధవన్ నాయర్, ఇస్రో మాజీ చైర్మన్

భక్తుల మనోభావాలతో ఆడుతున్న నాటకంలో రాజకీయ కోణం ఉంది. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న విశ్వాసాల పట్ల ఎవరైనా ఆచితూచి వ్యవహరించాల్సిందే.
- విజయశాంతి

సుప్రీంకోర్టు తీర్పు సాకుగా పోలీసు భద్రతతో ఇద్దరు మహిళలను అయ్యప్ప ఆలయంలోకి పంపించిన ప్రభుత్వం శబరిమలను అపవిత్రం చేసేందుకు కుట్ర పన్నింది.
- జే నందకుమార్, ప్రజ్ఞా ప్రవాహ్ కన్వీనర్

అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించిన ఇద్దరు మహిళలకు వారి చర్య సంతోషం కలిగించి ఉంటుందని అనుకోవడంలేదు. ఎందుకంటే వారు తమ తలలపై ఇరుముడితో పవిత్రమైన 18మెట్లు ఎక్కలేదు.
- శశి థరూర్, కాంగ్రెస్ ఎంపీ

బీజేపీ, ఆరెస్సెస్‌లు కేరళపై సర్జికల్ స్ట్రైక్స్‌కు పాల్పడుతున్నాయి. మత ఛాందసవాదుల తీరుకు వ్యతిరేకంగా బిందు, కనకదుర్గ ఐకమత్యంతో చారిత్రక విజయం సాధించారు.
- స్వామి అగ్నివేశ్, సామాజిక కార్యకర్త

అభివృద్ధి, మత సామరస్యానికి ప్రతీక అయిన కేరళలో మతపరమైన హింస చోటు చేసుకోవడం బాధాకరం. హింసాత్మక చర్యలను విడనాడి అందరూ ప్రశాంతంగా ఉండాలి.
-శ్రీశ్రీ రవిశంకర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు

కేరళలో హింసకు మతతత్వ శక్తులే కారణం. వాటి ప్రోత్సాహంతోనే హింస పెచ్చరిల్లింది.
- కమల్ హాసన్, మక్కల్ నీది మయ్యం చీఫ్

సన్నిధానంలోకి శ్రీలంక మహిళ!

- కేరళ సర్కారు నిర్ధారణ
- అడ్డుకున్నారన్న భక్తురాలు శశికళ



శబరిమల, జనవరి 4: శ్రీలంకకు చెందిన 47 సంవత్సరాల మహిళ శబరిమలకు వెళ్లి, అయ్యప్పను దర్శించుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు దీనిని ధ్రువీకరిస్తుండగా.. సదరు మహిళ మాత్రం తనకు అయ్యప్ప దర్శనభాగ్యం దక్కలేదని పేర్కొంది. శ్రీలంకకు చెందిన శరవణన్, శశికళ దంపతులు శబరిమలకు వచ్చారు. గురువారం రాత్రి వారు అయ్యప్పను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. శశికళ గర్భగుడి వైపు వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేశారు. అయితే.. ఆమె మాత్రం తాను అయ్యప్పను దర్శించుకోలేకపోయానని, ఇతర భక్తుల నిరసనల నేపథ్యంలో వెనుతిరిగానని చెప్పారు. "41 రోజులు దీక్ష చేసి శబరిమలకు వచ్చాను. కానీ, దర్శనం చేసుకోకుండా నన్ను అడ్డుకున్నారు. నేను ఎవ్వరికీ భయపడను. అయ్యప్ప స్వామే వారికి తగిన సమాధానం చెబుతాడు" అని శశికళ ఒకింత ఆగ్రహంతో అన్నారు. తాను, తన కుమారుడు మాత్రమే దర్శనం చేసుకున్నట్లు ఆమె భర్త శరవణన్ స్పష్టంచేశారు.

తంత్రి 'ధిక్కరణ'పై 22న విచారణ

మహిళలు అయ్యప్పను దర్శించుకున్న తర్వాత ఆలయంలో సంప్రోక్షణ నిర్వహించిన శబరిమల ప్రధానార్చకుడు కందరారు రాజీవరుపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఈనెల 22న విచారణ జరపాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఇలా ఆలయాన్ని మూసివేయడం సుప్రీం తీర్పును ఉల్లంఘించడమేనని యంగ్ ఇండియా లాయర్స్ అసోసియేషన్‌కు చెందిన డీవీ దినేశ్ పిటిషన్ దాఖలు చేశారు.

సీపీఎం దుండగులే హంతకులు!

మా నాన్న శబరిమల కర్మ సమితి ఆందోళనల్లో పాల్గొన్నారు. పందలంలో సీపీఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ దుండగులు విసిరిన ఇటుకలు తగలడంతో మా నాన్న చనిపోయారు.
- చంద్రన్ ఉన్నితాన్ కుమార్తె

ట్రాన్స్‌జెండర్ల వేషంలో మహిళల ప్రవేశం: మీనాక్షి లేఖి

ఇటీవల శబరిమల ఆలయంలోకి ప్రవేశించిన మహిళలు ట్రాన్స్‌జెండర్ల వేషంలో వచ్చారని బీజేపీ ఎంపీ మీనాక్షి లేఖి ఆరోపించారు. వారిని కేరళ ప్రభుత్వమే మారువేషంలో పంపించిందన్నారు. శుక్రవారం లోక్‌సభలో జీరో అవర్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల హక్కుల పేరిట కొందరు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. హిందూ మతాన్ని అర్థం చేసుకోలేని పలువురు ఈ అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.



బెజవాడలో జరిగిన 'పుస్తక' పాదయాత్రలో పాల్గొన్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు

జ్ఞానం లేని సమాజం అజ్ఞానంలోనే..

- పబ్లిషర్లకు సిరా, పేపర్‌పై రాయితీ
- పుస్తక పండగలకు పిల్లలకు సెలవు: యార్లగడ్డ
- పఠనాసక్తిని పెంచాలి: ఆంధ్రజ్యోతి సంపాదకుడు కే శ్రీనివాస్
- బెజవాడలో ఘనంగా 'పుస్తక' పాదయాత్ర

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): "జ్ఞానం లేని సమాజం అజ్ఞానంతో సమానం. తమ ప్రచురణలతో సమాజానికి సేవ చేస్తున్న ప్రచురణకర్తలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఇంక్, పేపర్‌పై వారికి రాయితీ ఇవ్వాలి" అని కేంద్ర హిందీ సమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కోరారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే పుస్తకాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో ఏటా నిర్వహించే పాదయాత్రను గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నుంచి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. స్వరాజ్ మైదాన్‌లోని పుస్తక మహోత్సవ వేదిక దాకా ఈ పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో యార్లగడ్డ మాట్లాడారు. పుస్తక ప్రదర్శనలు జరుగుతున్న రోజుల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని కోరారు. ఏటా తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే పుస్తక ప్రదర్శనల్లో విద్యార్థులు, ప్రజల్లో పఠనంపై ఆసక్తిని పెంచడానికి ప్రయత్నించడం సంతోషకరమని ఆంధ్రజ్యోతి సంపాదకుడు కే శ్రీనివాస్ అన్నారు. "వందేళ్లలో సమాజం విద్యాపరంగా అభివృద్ధి చెందింది. పుస్తకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల రాబోయే తరం ఏమవుతుందోనన్న ఆందోళన కలుగుతోంది. అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే వర్గం కూడా ఉంది. పిల్లలు వారివారి మార్గాల్లో పుస్తకాలను చదువుతున్నారని చెప్పేవాళ్లూ ఉన్నారు. ముద్రణ పుస్తకమైనా, డిజిటల్ పుస్తకమైనా చదివే అలవాటు ఉండడం ముఖ్యం. పుస్తకం ద్వారా చదవడం వల్ల జ్ఞాన ప్రతిఫలం ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. దానితో పోల్చితే కంప్యూటర్‌కు ఎలాంటి పరిమళం ఉండదు. జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు తప్ప ఇతర సాహిత్య పుస్తకాలు చదవాల్సిన అవసరం లేదన్న ధోరణికి మన జీవనశైలి, వినియోగదారీ సమాజం గురి అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు గ్రంథాలయాలకు, పుస్తక పఠనానికి ప్రాధాన్యమివ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం, తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టులపై శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వాలు... ఆదర్శప్రాయమైన గ్రంథాలయాలను ఎవరికీ చూపించడం లేదన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ సింగపూర్ వెళ్లి అక్కడ టెక్నాలజీ , ఇతరత్రా అంశాల గురించి మాట్లాడుతున్నారు గానీ, అక్కడ గ్రంథాలయాల గురించి ఎక్కడా మాట్లాడడం లేదన్నారు. సింగపూర్ చాలా చిన్న నగరమైనా అక్కడ 10-15 ప్రభుత్వ గ్రంథాలయాలున్నాయని.. గ్రంథాలయ ఉత్సవాలను సంవత్సరం పొడవునా నిర్వహిస్తారని, ప్రతి పాఠకుడు మరో ముగ్గురు కొత్త పాఠకులను తయారు చేయాలని గత ఏడాది నిర్దేశించుకొన్నారని, ఈ దిశగా మన ప్రభుత్వాలు ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. బ్రెడ్ అనే సంస్థ ద్వారా తాము తెలంగాణలో 450, ఏపీలో 550 పాఠశాలలకు పుస్తకాలను, బీరువాలను బహూకరించి గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామని సీనియర్ సంపాదకుడు కే రామచంద్రమూర్తి తెలిపారు. అనంతరం పల్లవి పబ్లికేషన్స్ ముద్రించిన సిగ్నల్, భారతీయం పుస్తకాలను వక్తలు ఆవిష్కరించారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ మాజీ అధ్యక్షుడు రామస్వామిని సత్కరించారు. పుస్తక సంబరాల కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు బాబ్జి, మాజీ అధ్యక్షుడు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వామపక్ష నాయకులకు మంటలు వ్యాపించిన దృశ్యం

హోదా పోరులో అపశ్రుతి

▸▸ నాయకులకు అంటుకున్న మంటలు.. విజయనగరంలో ఘటన

గజపతినగరం, జనవరి 4: ప్రత్యేక హోదా పోరులో అపశ్రుతి చోటు చేసుకుంది. పోలీసుల సమయస్ఫూర్తితో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, జనసేన సంయుక్తంగా విజయనగరం జిల్లా గజపతినగరంలో శుక్రవారం ఆందోళన చేపట్టాయి. కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా మంటలు వ్యాపించాయి. ఆ మంటలు ఎగిసి పడి సీపీఎం నాయకుడు రాకోటి రాములు, సీపీఐ నాయకుడు గేదెల రామునాయుడుకు అంటుకున్నాయి. ట్రైనీ ఎస్‌ఐ కె.రాజేశ్‌సహా పోలీసులు హుటాహుటిన స్పందించి మంటలు అంటుకున్న వారి ఒంటిపై ఉన్న దుస్తులను తొలగించి, మంటలను అదుపు చేశారు.

ఢిల్లీలో సాధన సమితి ధర్నా

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించాలి', 'విభజన హామీలను అమలు చేయాలి'... నినాదాలతో ఢిల్లీలోని జంతర్ మంతర్ మార్మోగింది. ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు, వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నాకు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంఘీభావం ప్రకటించారు. "ప్రత్యేక హోదా విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను బీజేపీ మోసం చేసింది. ఈ పోరాటానికి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది" అని ఏచూరి అన్నారు. సీపీఐ నారాయణ మాట్లాడుతూ, మోదీ నిరంకుశ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. "రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ గురువారం ఢిల్లీలో ధర్నా చేసిన సీపీఐ, సీపీఎం నేతలు, కార్యకర్తలపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలి" అని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

యూసీలపై నిజాలు తేల్చండి

▸▸ కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ లేఖ

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ఇచ్చిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు (యూసీలు) ఇవ్వలేదని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రప్రభుత్వం ఆగ్రహంతో ఉంది. దీనిపై నిజానిజాలు తేల్చాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించింది. వెనుకబడిన జిల్లాలకు రూ.1000 కోట్లు ఇచ్చామని, పోలవరానికి వందశాతం కేంద్రమే డబ్బులు ఇస్తోందని, రాష్ట్రం మాత్రం యూసీలు ఇవ్వడం లేదని ప్రధాని స్థాయి వ్యక్తులు పక్కదారి పట్టించడం సరికాదని స్పష్టం చేస్తూ లేఖ రాయాలని భావిస్తోంది.

కోడి కత్తి పార్టీ మాట వింటే
ఇక అంతే!

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్.. జగన్మోహనరెడ్డికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. అక్కడ మిగిలిపోయిన గడియారాలను ఇక్కడ పంచడానికి ఆయనకు పంపారని దుయ్యబట్టారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూకే క్రీడా మైదానంలో 6వ విడత జన్మభూమి-మా ఊరు సభలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇప్పటివరకు జరిగిన జన్మభూమిలో ఆరవ విడత జన్మభూమికి బాగా స్పందన వచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం కూడా విడుదల చేశారు. జగ్గంపేట బహిరంగ సభలో కూడా మాట్లాడారు. ఐదు కోట్ల మంది ప్రజల శాశ్వత ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. 'నాలుగున్నరేళ్లపాటు కష్టాలను భరించి రాష్ట్రాన్ని ట్రాక్‌లోకి తెచ్చాను.. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను.. మీరు పూర్తిగా అండగా ఉంటే రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుంది.. అభివృద్ధి, సంక్షేమాల్లో కూడా అగ్రస్థానంలో ఉంటాం. మళ్లీ నన్ను ఆశీర్వదించండి. కోడి కత్తి పార్టీ మాట వింటే మళ్లీ దారీతెన్నూలేని స్థితికి వెళ్లిపోతాం. ప్రజలకు న్యాయం చేసే నేనే ఓడిపోతానంటే.. మోదీకి డిపాజిట్లు వస్తాయా..? ఆయన వల్ల ఎన్నో కష్టాలు వచ్చాయి. పెద్ద నోట్ల రద్దు, బ్యాంకుల దివాలా, జీఎస్టీ, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం.. రూపాయి విలువ పడిపోవడం.. ఇన్ని ప్రజావ్యతిరేక పనులు చేసిన మోదీ వల్ల మనకేమైనా మేలు జరిగిందా? రాఫెల్‌లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆయన డైరెక్టుగా ఐటీ, ఈడీలతో మంత్రులు, ఎంపీలపై దాడులు చేయిస్తున్నారు' అని విరుచుకుపడ్డారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తాను వేసిన నిజనిర్ధారణ కమిటీ ద్వారా రాష్ట్రానికి రావాలని తేల్చిన రూ.75 వేల కోట్ల కోసం కేంద్రంపై పోరాడాలని సూచించారు. ఇంకా ఏమన్నారంటే..

ఇలాంటి కట్టడాలు జీవితంలో చూడలేం

'పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఇప్పటికే 64 శాతం పనులు పూర్తయ్యాయి. జీవితంలో ఇక ఎక్కడా ఇటువంటి కట్టడాలు చూడలేం. కట్టే పరిస్థితి కూడా ఉండదు. పెద్ద ప్రాజెక్టులలో ఇదే చివరి ప్రాజెక్టు. మీరంతా వెళ్లి ఒక్కసారైనా చూడండి. ఇది పూర్తయితే గోదావరి జిల్లాల్లో కరువు ఉండదు. రెండు పంటలకూ నీరొస్తుంది. గోదావరి జలాలు ఏటా 2,500 టీఎంసీల నుంచి 3,000 టీఎంసీల వరకు సముద్రం పాలవుతున్నాయి. వాటిని ఉపయోగించుకుంటే ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుంది. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. పురుషోత్తపట్నం రెండో దశను ప్రారంభించాం. దీని ద్వారా 67,614 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పొందుతుంది. 24 టీఎంసీల నీరు ఏలేరు రిజర్వాయర్లో నిల్వ ఉంటాయి. రాజమహేంద్రవరం రూరల్, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయి. ఏలేరు రిజర్వాయర్‌పై ఇంకా కొన్ని ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నాం. రూ.50 కోట్లతో మల్లవరం, రూ.32 కోట్లతో గోవిందపురం, రూ.50 కోట్లతో మొల్లేరు ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తాం. ఏలేరు ప్రధాన కాలువ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నాం. దీనిని పూర్తి చేసే బాధ్యత నాదే. చెప్పింది, చేసింది చెప్పుకొనే ధైర్యం టీడీపీ ప్రభుత్వానికే ఉంది. వ్యవసాయానికి 10 గంటల పాటైనా విద్యుత్ సరఫరా చేస్తాం. ప్రతి రైతుకు సోలార్, ఎనర్జీ సేవింగ్ పంప్ సెట్లు పంపిణీ చేస్తాం. వారి వద్ద మిగిలిన విద్యుత్‌ను యూనిట్ రూ.1.50కి కొనుగోలు చేస్తాం. పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ, వాహనాలకు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాకు శ్రీకారం చుట్టాం. జిల్లాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం ప్రారంభించాం. ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి వేస్తాం. ఏజెన్సీలో వ్యాధులను అదుపు చేశాం. కౌశల్ గోదావరి ద్వారా 52,500 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. కాకినాడను కమర్షియల్ పోర్టుగా అభివృద్ధి చేస్తున్నాం.'

అడిగితే సస్పెండ్ చేస్తారు..

'కాకినాడ పెట్రో రిఫైనరీ, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఇవ్వాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉన్నా మోదీ అమలు చేయడం లేదు. న్యాయం చేయండని అడిగితే మన ఎంపీలను సస్పెండ్ చేస్తారు.. రూ.32 వేల కోట్లతో కాకినాడ పెట్రో కెమికల్ రిఫైనరీ ఏర్పాటును పట్టించుకోకపోయినా.. మేం ప్రయత్నించి రూ.63 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా చేశాం.'

చర్మకారులకు 4 వేలతో కిట్

'30 వేల మంది వృద్ధ డప్పు కళాకారులకు నెలకు రూ.1500 పింఛను, చర్మకారులందరికీ రూ.4 వేల విలువైన చెప్పుల తయారీ కిట్ అందజేస్తాం. ఆర్థిక అసమానతలు తగ్గించి, ఆదాయం పెంచడమే లక్ష్యంగా కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వైశ్య కార్పొరేషన్లు పెట్టాం.'

10 వేలు కాదు.. 50 వేలకు పెరగాలి

'నేను ప్రవేశపెట్టిన పథకాల ద్వారా యువత, మహిళలు, నిరుద్యోగులు నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు సంపాదించుకుంటున్నారు. ఇది సరిపోదు.. రూ. 10 వేలు సంపాదించేవాళ్లు.. రూ.20 వేలకు.. తర్వాత రూ.50 వేలకుతమ సంపాదన పెరిగేలా మరింత కష్టపడాలి. ఇంట్లో కూర్చుంటే ఆదాయం రాకపోగా.. అనారోగ్యం పాలవుతారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కృషిచేస్తున్నాం. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు తయారు చేసే గార్మెంట్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసే ప్లాన్ ఉంది.'



కాకినాడలో జరిగిన జన్మభూమి సభలో డప్పు కొడుతున్న సీఎం చంద్రబాబు

అవ్వకు రూ.75 వేల తక్షణ సాయం

కాకినాడ సభలో ఆసక్తికరమైన సంఘటన జరిగింది. సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేసిన సందర్భంగా.. రామలక్ష్మి అనే వృద్ధురాలు మాట్లాడింది. పెన్షన్ సొమ్మును రూ.25 వేల వరకు దాచుకుని మరో రూ.75 వేలు అప్పుచేసి ఇంటికోసం ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణ కార్యక్రమానికి చెల్లించానని చెప్పింది. చంద్రబాబు మాట ఇచ్చినట్లే పెద్ద కొడుకులా ఆదుకున్నాడని ఆనందం వ్యక్తంచేసింది. ఇలాంటి మాట కోసమే కష్టపడుతున్నానని.. ఇదే తనకు సంతృప్తి అని సీఎం హర్షం వ్యక్తం చేశారు. రామలక్ష్మి అప్పు తీర్చుకునేందుకు రూ.75 వేలు తక్షణం అందజేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రాను ఆదేశించారు.

స్ఫూర్తి ప్రదాతకు సీఎం పాదాభివందనం

కాకినాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రప్రజలకు పౌరుషం లేదా? తెలుగువారిని కించపరుస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పి చంద్రబాబుకు అండగా నిలబడదాం..' అంటూ జన్మభూమి సభలో స్ఫూర్తిదాయకంగా ప్రసంగించిన రిటైర్డ్ మహిళా డీఈవో ఉన్నీసా బేగానికి సీఎం పాదాభివందనం చేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మరింత పట్టుదల, కసిగా అన్యాయం చేసినవారిపై పోరాడాలని పిలుపిచ్చారు. 1985లో ఉద్యోగవిరమణ చేసిన ఉన్నీసా బేగం.. రాజధాని అమరావతి నిర్మాణానికి తన నెల పెన్షన్ రూ.50 వేలు, అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న తన కుమార్తె జీతం రూ 10,500 కలిపి.. సీఎంకు విరాళంగా అందజేశారు.

కాస్తయినా సిగ్గుందా?

▸▸ బీజేపీ నేతలపై సీఎం ధ్వజం

▸▸ కాన్వాయ్‌ను అడ్డుకోవడంపై ఆగ్రహం

కాకినాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'ప్రధాని మోదీ రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని సమర్థిస్తారా? మీకు కాస్తయినా సిగ్గుందా' అని బీజేపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో ఉండే అర్హత వాళ్లకు లేదని అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు కాకినాడ వచ్చిన చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారు. దీంతో చంద్రబాబు తన బస్సులో నుంచే వారితో మైకులో మాట్లాడారు. 'మోదీ దేశాన్ని, రాష్ట్రాన్ని ముంచేశారు. ఆయన రాష్ట్రానికి చేసిన అన్యాయానికి ఇక్కడి బీజేపీ నేతలు అవమానపడాలి. ఇలాగైతే కొట్టే పరిస్థితి వస్తుంది. రోడ్డెక్కితే ప్రజలు క్షమించరు. ఫినిష్ చేస్తారు' అని హెచ్చరించారు. కాగా.. సీఎం కాన్వాయ్‌ను అడ్డుకుంటామని బీజేపీ నేతలు ఒకరోజు ముందే ప్రకటించినా పోలీసులు ఉదాశీనంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం చినరాజప్ప సీరియస్ అయ్యారు.



సీఎం కాన్వాయ్‌ను అడ్డుకున్న బీజేపీ శ్రేణులు



చేయాల్సిందంతా చేస్తున్నాం

▸▸ కాంగ్రెస్‌ది.. కుక్కతోక: హరిబాబు

న్యూఢిల్లీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): "ఏపీ అభివృద్ధికి ఏమేమి చేయాలో అవన్నీ కేంద్ర ప్రభుత్వం చేస్తూనే ఉంది. కేంద్రం సాయాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం సరి కాదు" అని బీజేపీ ఎంపీ కంభంపాటి హరిబాబు శుక్రవారం ఢిల్లీలో అన్నారు. "ధర్మపోరాట దీక్షలు, నవ నిర్మాణ దీక్షలు, కలెక్టర్ల సదస్సులో ప్రధానిపై చంద్రబాబు విమర్శలు చేయడం మానుకోవాలి. జాతీయ ఉపాధి హామీ కింద ఇవ్వాల్సిన నిధులను కేంద్రం ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి కూడా ఇవ్వడానికి అనుమతించడం లేదన్న టీడీపీ ఆరోపణలో వాస్తవం లేదు" అని ఎంపీ అన్నారు. తమతో పొత్తుపెట్టుకుంటే నక్కతోక తొక్కినట్లేనని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్‌ది నక్కతోక కాదు.. కుక్క తోక మాత్రమే" అని విమర్శించారు.

చంద్రబాబుకు మోదీ ఫోబియా: జీవీఎల్

"సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోబియా పట్టుకుంది. మోదీ కోటి రాస్తే ఎప్పుడో పూర్తయ్యేది. తెలంగాణలో కాంగ్రెస్‌ను టీడీపీ నట్టేట ముంచింది. అలాంటి ప్రయత్నమే ఏపీలో జరగబోతుంది. చంద్రబాబు చౌకాబారు రాజకీయాలు మానుకోవాలి. కేంద్ర పథకాలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిలో అదనంగా ఏమి చేశారో చెప్పాలి. టీడీపీ ఎంపీలు డ్రామా రాజకీయాలు మానుకోవాలి. యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అడిగితే 'గుమస్తాలమా!' అని టీడీపీ నేతలు అంటున్నారు. గుమస్తాలు, ప్రభుత్వ అధికారులంటే అంత చులకనగా కనబడుతున్నారా? 8 నెలల సమయం ఉన్నా హైకోర్టు భవనాన్ని పూర్తి చేయలేకపోయింది. గొప్ప రాజధానిని నిర్మిస్తామంటే ఎలా నమ్మాలి?" అని జీవీఎల్ విమర్శించారు.

టీడీపీకి సిద్ధాంతం లేదు: పురందేశ్వరి

శ్రీకాకుళం: "విభజన చట్టంలోని అంశాలకు సంబంధించి కేంద్రం 90% హామీలు పూర్తిచేసింది" అని బీజేపీ నేత దగ్గుపాటి పురందేశ్వరి శ్రీకాకుళంలో అన్నారు. "సీఎం చంద్రబాబు కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.75 వేల కోట్లు, ప్రత్యేకంగా రాయలసీమ అభివృద్ధికి రూ.25 వేల కోట్లు పోలవరానికి అవసరమైన నిధులు కేటాయించింది. వీటికి లెక్కలు చూపకుండా సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సిద్ధాంతాలు, సంస్కరణలు లేనిపార్టీ... టీడీపీ. ఎవరితో ఎప్పుడు పొత్తులు పెట్టుకుంటుందో తెలీదు" అన్నారు. ఇదిలావుంటే, బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కాకినాడలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు భయపెడితే.. భయపడబోమని వ్యాఖ్యానించారు. మహిళా సమాజాన్ని చంద్రబాబు కించపరిచారని విమర్శించారు.

ఒకట్రెండు కులాలతోనే గెలవలేం

▸▸ యూపీలో కుల రాజకీయ ప్రయోగం విఫలం

▸▸ పదవులంటే ఎమ్మెల్యేలు.. ఎంపీలే కాదు

▸▸ జనసేన అధికారంలోకి వస్తే ఎన్నో పదవులు

▸▸ మన ముందు ఎన్నికలున్నాయి

▸▸ తక్కువ కాలంలో అధిక ఫలాలు ఎలా?

▸▸ మీ సూచనలు స్వీకరించి ఆచరిస్తాం

▸▸ నెల్లూరు, తూర్పు గోదావరి నేతలతో పవన్



అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఒకట్రెండు రెండు కులాల మద్దతుతోనే విజయం సాధించలేమని పార్టీ నేతలకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ హితవు పలికా రు. మనది కులాలతో ముడిపడి ఉన్న సమాజమని.. కులం పేరు చెప్పి వ్యక్తులే లాభపడుతున్నారని.. కులాలు మాత్రం బాగుపడడం లేదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కుల రాజకీయాల ప్రయోగం విఫలమైందన్నారు. శుక్రవారం నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాల సమన్వయకర్తలు, నేతలు, అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల ఆశావహులతో పార్టీ ముఖ్యనేత నాదెండ్ల మనోహర్, పవన్ సమావేశమయ్యారు. మొదట నెల్లూరు నేతలతో పవన్ మాట్లాడారు. 'నెల్లూరు రాజకీయంగా చైతన్యం ఉన్న జిల్లా. రాజకీయానికి పేరెన్నికగన్న ఉద్దండులు పుట్టిన జిల్లా. అటువంటి జిల్లా రాజకీయం నేడు పది కుటుంబాల చేతుల్లో చిక్కుకుంది. రాజకీయ చైతన్యం తీసుకురావాలని ఈ ప్రాంతానికి చెందిన అనేకమంది నాతో చెప్పారు. జిల్లా రాజకీయాల్లోకి కొత్తతరాన్ని తీసుకురాకుంటే అన్యాయం చేసినవారిమవుతాం. అందువల్ల జనసేన పార్టీపరంగా యువతరాన్ని రాజకీయ యవనికపై నిలపాలని దృఢనిశ్చయంతో ఉన్నాను. ఇది ఒకట్రెండు రోజుల్లోనే కాదని నాకూ తెలుసు. రాజకీయ వారసత్వంతో మనుగడ సాగిస్తున్న కుటుంబాలను రాజకీయంగా ఎదుర్కొనడానికి యువత శక్తియుక్తులతో, ఓపికతో కష్టించి పని చేయాలి. ఈ నెల 9 తర్వాత స్వల్పకాలానికి పని చేసే జిల్లా కమిటీని ప్రకటిస్తా' అని వెల్లడించారు. అనంతరం తూర్పుగోదావరి నేతలతో మాట్లాడారు. పేరు ప్రఖ్యాతులు, డబ్బు ఉన్నంత మాత్రాన పార్టీలు స్థాపించి, వాటిని విజయవంతం చేయలేమన్నారు. 'బాధ్యతతో, సమాజం కోసం పనిచేయాలన్న తలంపు, ఓపిక, సాహసం, ఉన్నప్పుడే రాజకీయాల్లో రాణిస్తాం. ఈ లక్షణాలన్నీ చిన్ననాటి నుంచే అలవరచుకునే రాజకీయాల్లోకి వచ్చాను. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటైన సందర్భంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జనసేనను తీర్చిదిద్దుతున్నాను. డబ్బుపెట్టి రాజకీయాల్లో లాభం పొందాలనుకునే వారు ఎక్కువగా ఉన్నారు. సేవ చేద్దామన్న తలంపు ఉన్నవారు కనుమరుగైపోతున్నారు. ఎదుటివారిని తిడితే, బ్లాక్‌మెయిల్ చేస్తే ముందుకు వెళ్లలేం. రాజకీయాల్లోకి రాగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు అయిపోదామనుకుంటే సాధ్యం కాదు. నన్ను నమ్మి పార్టీలోకి రండి. పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఇస్తా. గుర్తింపు వస్తే పదవులు వాటంతటవే వస్తాయి. పదవులంటే ఎమ్మెల్యే, ఎంపీలు మాత్రమే కాదు. పార్టీ పదవులూ ఉంటాయి. జనసేన అధికారంలోకి వస్తే అనేక ప్రభుత్వ పదవులు అందుబాటులో ఉంటాయి. పార్టీలో కష్టపడినవారికి ఇవన్నీ దక్కుతాయి. వ్యక్తిగతంగా రాణిస్తూ కనీసం 10,000 ఓట్లు సాధించుకునే సామర్థ్యం ఉన్నవారిని పార్టీ తప్పకుండా అక్కున చేర్చుకుంటుంది. మన ముందు ఎన్నికలు ఉన్నాయి. చాలా తక్కువ సమయం ఉంది. తక్కువ కాలంలో అధిక ఫలాలు ఎలా సాధించవచ్చో సూచించండి. వాటిని పార్టీ తప్పకుండా స్వీకరించి ఆచరిస్తుంది' అని తెలిపారు. తాను ప్రవాహం లాంటి వాడినని.. తననెవరూ ఆపలేరని పవన్ స్పష్టం చేశారు. 'పుట్టిన ప్రతి ఒక్కరూ రెండు రకాలుగా మనుగడ సాధించవచ్చు. మొదటిది తనకిష్టమైన రీతిలో తిని తిరిగి మరణించడం. రెండోది మనతోటి వారికి సాయపడుతూ సంఘానికి ఉపయోగపడుతూ సేవ చేస్తూ మరణించడం. నాకు రెండోది ఇష్టం' అని తెలిపారు.

సంక్రాంతికి తెనాలి రానున్న పవన్ కల్యాణ్

తెనాలి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ సంక్రాంతికి గుంటూరు జిల్లా తెనాలి రానున్నారు. ఈ విషయాన్ని తెనాలి జనసేన కన్వీనర్ నాదెండ్ల మనోహర్ శుక్రవారం తన ఇంటి వద్ద జరిగిన కార్యకర్తల అత్యవసర సమావేశంలో వెల్లడించారు. సంక్రాంతి పండుగను ఏటా తెనాలి-పెదరావూరులో తాము నిర్వహిస్తున్నామని ఈ ఏడాది పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించామన్నారు. డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి రైతుల సమస్యలను జన సైనికులు తెలుసుకోవాలని పవన్ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో రెండు బలమైన పార్టీలు జనసేన ఎదుగుదల చూసి మైండ్ గేమ్ ఆడుతున్నాయన్నారు. ఈ ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. పవన్ కల్యాణ్ రైతులు, మహిళలతో సమావేశమవుతారని సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటారని నాదెండ్ల చెప్పారు.



రాజకీయాల్లో శాశ్వత శత్రువులుండరు

▸▸ పవన్‌నే కాదు.. వస్తే జగన్‌నూ చేర్చుకుంటాం: జేసీ

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్‌ను మిత్రుడి గా చేరాలని తాము ఆహ్వానించలేదని స్పష్టంచేశారు. అయితే శత్రువులను ఎల్లప్పుడూ శత్రువులుగానే చూడాలా అని ప్రశ్నించారు. 'శత్రువులను మిత్రులుగా చేసుకుంటే బాగుంటుంది. బలం పెరగాలంటే ఎక్కువమంది మిత్రులు అవసరం. మిత్రులవుతామంటే పవన్‌నే కాదు.. జగన్‌ను కూడా చేర్చుకుంటాం. అది ఇంకా మంచిది' అని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉండవల్లిలో సీఎం నివాసం వద్ద మాట్లాడారు. ఎన్టీఆర్ కాలం వేరు, ఇప్పుడు పరిస్థితులు వేరని చెప్పారు. అప్పట్లో ఎన్టీఆర్‌కు కాంగ్రెస్ దుష్టశక్తిగా కనిపిస్తే.. ఇప్పుడు దేశంలో అందరికీ బీజేపీ, మోదీ దుష్టశక్తులుగా కనిపిస్తున్నారన్నారు. మోదీ మన రాష్ట్రంపై ఆయన కక్షగట్టారని ఆరోపించారు. ఎప్పటికైనా చంద్రబాబు తనకు మేకవుతాడని భావించే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన నగదును వెనక్కు తీసుకున్న పెద్దమనిషి అని విమర్శించారు. 'అదేమన్నా నీ అబ్బసొత్తా' అని ప్రశ్నించారు. మోదీ అందరినీ అవినీతిపరులంటున్నారని, నిజంగా ఆధారాలుంటే విచారణ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. రాష్ట్రానికి ఏం మూటలు ఇచ్చారని అవినీతికి పాల్పడతారని అడిగారు. నాలుగున్నరేళ్లుగా ప్రత్యే క హోదా అడుగుతున్నా దున్నపోతుపై వర్షం పడుతున్నట్లుగానే మిగిలిపోయిందన్నారు. తప్పని పరిస్థితుల్లోనే పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలిపామని.. కానీ ఓ పద్ధతి లేకుండా తమను సస్పెండ్ చేశారన్నారు. సభ ముగిసేవరకూ గాక శాశ్వతంగా పార్లమెంటు నుంచి సస్పెండ్ చేస్తే బాగుండేదన్నారు.



కాంగ్రెస్‌తో పొత్తు.. టీడీపీకే నష్టం

▸▸ తెలంగాణలో సొంతంగా పోటీచేస్తే కాంగ్రెస్‌కు 50 సీట్లు వచ్చేవి

▸▸ మేలో గోదావరి నీరురాదు: ఉండవల్లి

విశాఖపట్నం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఏపీలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే టీడీపీ నష్టపోతుందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించా రు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి ఉంటే 50 సీట్లు వచ్చి ఉండేవన్నారు. కానీ చంద్రబాబు మహాకూటమి కట్టి కేసీఆర్ నెత్తిన పాలుపోశారని చెప్పారు. శుక్రవారం విశాఖలో ఆయన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడారు. చంద్రబాబును తక్కువ అంచ నా వేయకూడదని, ఆయన బోర్న్ ఫైటర్ అని అభివర్ణించారు. జగన్ చేస్తున్న పాదయాత్రకు ఊహించని ఆదరణ లభిస్తోందన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ పై బాబు చేసిన వ్యాఖ్యలు మైండ్‌గేమ్‌లో భాగమని తెలిపారు. కాగా.. కేంద్రం ఇచ్చే నిధులను ఎవరూ తమ జేబుల్లో వేసుకునే అవకాశమే ఉండదని స్పష్టం చేశారు. వాటిని దుర్వినియోగం చేసే చాన్సు మాత్రం ఉంటుందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను చంద్రబా బు తినేశారని అర్థం వచ్చేలా, ప్రజల్లో అపోహలు కలిగించడానికే.. ప్రధాని మోదీ తామిచ్చిన రూ.20 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో అర్థం కావడం లేదన్నారని అభిప్రాయపడ్డారు. మే నెలలో పోలవరం నుంచి నీరిస్తానని చంద్రబాబు చెబుతున్నారని.. అది సాధ్యం కాదన్నారు. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు ఇలా అన్నింటికీ తాత్కాలిక భవనాలు నిర్మిస్తున్నారని, ఇదంతా ప్రజాధనం వృథా చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పైనుంచి కింది వరకు వెళ్తోందని.. చెప్పారు. అన్న క్యాంటీన్లలో పెట్టే ఒక్కో భోజనంపై రూ.27 చొప్పున తినేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వాటిని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం వైసీపీ.. అసెంబ్లీని బాయ్‌కా ట్ చేసి విఫలమైందన్నారు.

ద్రోహం చేసి బుకాయింపా?

▸▸ కేంద్రానికి తులసిరెడ్డి ప్రశ్న

విజయవాడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ద్రోహం చేసిన కేంద్రం మళ్లీ బుకాయించడం ఎంత వరకు న్యాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు తులసీరెడ్డి ప్రశ్నించారు. ఆ హామీలను నెరవేర్చి ఉంటే నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయ్యేదని ఆయన చెప్పారు. బీజేపీ మోసగారితనం, టీడీపీ చేతగానితనం, జగన్ అవకాశవాదం వల్ల ఈ హామీలు నెరవేరలేదన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్నభవన్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్లలో కేంద్ర ఎంగిలి మెతుకులను విసిరినట్టుగా నిధులను విదిల్చిందని ఆరోపించారు.

ఏపీ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు జగన్

▸▸ వైసీపీకి ఓటేస్తే రాష్ట్రానికి ద్రోహం చేసినట్లే: కళా

▸▸ సీఎం సవాల్‌ను స్వీకరించండి

▸▸ ప్రధానికి మంత్రి నారాయణ విజ్ఞప్తి

▸▸ బాబు సైగ చేస్తే... బీజేపీ నేతలు తిరగలేరు: వైవీబీ

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): "టీఆర్‌ఎస్ ఆంధ్ర శాఖకు అధ్యక్షుడు వైఎస్ జగన్. తెలంగాణలో సీఎం కేసీఆర్, ఇక్కడ ప్రతిపక్ష నేత జగన్ ఇద్దరూ ఒకే పద్ధతిలో నడుచుకొంటున్నారు. బీజేపీ ఎన్ని తప్పులు చేసినా వారిద్దరూ నోరు మెదపరు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు కుంభకోణంపై దేశం అంతా మారు మోగుతున్నా ఈ ఇద్దరు మాత్రం కిక్కురుమనడం లేదు" అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు విమర్శించారు. శుక్రవారం ఆయన జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. "తెలంగాణలో టీఆర్‌ఎస్ పంచగా మిగిలిపోయిన గడియారాలను తెచ్చి వైసీపీ నేతలు ఇక్కడ తమ బొమ్మలు వేసుకొని పంచుకొంటున్నారు" అని కళా అన్నారు. విజయనగరం జిల్లా పాచిపెంట మండలం పాంచాలిలో మంత్రి కళా మాట్లాడారు. "వైసీపీ నేత జగన్‌కు ఓటేస్తే రాష్ట్రానికి ద్రోహం చేసిన మోదీకి ఓటు వేసినట్లే. మోదీ ముసుగు తీస్తే జగన్, జగన్ ముసుగు తీస్తే కేసీఆర్ కనిపిస్తారు" అని కళా విమర్శించారు. "మోదీకి చిత్తశుద్ధి ఉంటే సీఎం చంద్రబాబు విసురుతున్న సవాళ్లను స్వీకరించాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కారు రానున్న ఎన్నికల్లో గల్లంతవుతుంది" అని నెల్లూరులో మంత్రి నారాయణ అన్నారు. విజయవాడలో టీడీపీ అధికార ప్రతినిధి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడారు. "మోదీ నియంతలా, నిర్బంధ విధానాలతో పాలన సాగిస్తున్నారు. తన మాట వినని వారిపై కుతంత్రాలకు పాల్పడుతున్నారు. టీడీపీ ఎంపీలను సస్పెండ్ చేయడం, ఢిల్లీలో ధర్నా చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల వారిపై లాఠీ చార్జ్ చేయించడం, సీఎం దావోస్ పర్యటనకు వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గు చేటు. ఏపీ అభివృద్ధి చెందడం మోదీకి ఇష్టం లేదనే విషయం తాజా నిర్ణయాలతో అర్థమైంది" అని డొక్కా దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ విజయవాడలో మాట్లాడుతూ, "కాకినాడలో సీఎం చంద్రబాబును బీజేపీ నాయకులు అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నాం. చంద్రబాబు కనుసైగ చేస్తే, టీడీపీ కార్యకర్తలు తలుచుకుంటే బీజేపీ నాయకులు రోడ్లపై కూడా తిరగలేరు. మోదీ తన స్థాయి దిగజార్చుకుని వార్డు మెంబర్ కంటే హీనంగా మాట్లాడుతున్నారు" అన్నారు.



ఫ్లెక్సీలుగా ప్రదర్శన

అమరావతిపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన సచిత్ర కథనాన్ని టీడీపీ అభిమానులు, నేతలు ఫ్లెక్సీలుగా చేసి ప్రదర్శించారు. ఒక నాయకుడు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో 20చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. 'అమరావతిని.. భ్రమరావతి అని ప్రచారం చేసిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధకులారా... కళ్లు విప్పి చూడండి' అని వాటిపై రాశారు. వీటిని ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

ఇప్పటిదాకా తెలియలేదే!

అమరావతిలో అన్ని పనులు జరుగుతున్నాయా!

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై సర్వత్రా చర్చ
- టెలికాన్ఫరెన్స్‌లో ప్రస్తావించిన సీఎం
- ఉత్తరాంధ్రలో వెలిసిన ఫ్లెక్సీలు

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): 'ఇదిగిదిగో అమరావతి... రూపుదిద్దుకుంటున్న ఆకృతి' అంటూ రాజధాని పనులపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన సచిత్ర కథనం సర్వత్రా చర్చనీయాంశమైంది. అమరావతిలో అంత పెద్దస్థాయిలో నిర్మాణ కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఇప్పటిదాకా తెలియదని అన్ని వర్గాల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కథనం గురించి శుక్రవారం ఉదయం అధికారులు, టీడీపీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. అమరావతిలో అద్భుతంగా పనులు జరుగుతున్నా ప్రభుత్వం వైపు నుంచి దాన్ని ప్రజలకు సరిగా చెప్పుకోలేకపోతున్నామని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం! "రాజధానిలో సచివాలయం, హైకోర్టు, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధుల క్వార్టర్లన్నీ నిర్మాణంలో ఉన్నాయి. వందల కిలోమీటర్ల రోడ్డు పనులు నడుస్తున్నాయి. పలు విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. వీటన్నింటినీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సూచించారు.


కేంద్ర మంత్రి జైట్లీని కలిసిన డి.రాజా, చలసాని, రామకృష్ణ తదితరులు

ఒక్క ఇటుకా వేయలేదు!

- రాజధానికి 3500 కోట్లిచ్చాం.. హోదాకు బదులు డబ్బులిస్తామన్నాం
- బాబు సరే అని మాట మార్చారు.. జోన్, కడప ఉక్కు 'పరిశీలిస్తామనే' ఉంది: జైట్లీ
- అన్నింటిపైనా నెగెటివ్‌గానే స్పందించారు
- బీజేపీ ఉండగా న్యాయం జరగదు: సీపీఐ రామకృష్ణ

న్యూఢిల్లీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): 'నవ్యాంధ్ర రాజధానికి రూ.3500 కోట్లు ఇచ్చాం. కానీ... అక్కడ ఒక్క ఇటుక కూడా వేయలేదు' అని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ప్రత్యేక హోదాకు సమానంగా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెప్పామని... ప్యాకేజీకి ఆయన తొలుత అంగీకరించి తర్వాత మాటా మార్చారని తెలిపారు. శుక్రవారం ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, సీపీఐ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తదితరులు జైట్లీని కలిశారు. "ఏపీకి ప్యాకేజీ అక్కర్లేదు. రాయితీలతో కూడిన హోదా ఇవ్వాలని బీజేపీయే పార్లమెంటులో డిమాండ్ చేసింది. అప్పుడు మీరు కూడా ఉన్నారు కదా!" అని జైట్లీకి నేతలు గుర్తు చేశారు. అయినా... తొలుత ప్యాకేజీ నిధులు విడుదల చేసి, 90 శాతం హామీలు నెరవేర్చి ఈ మాటలు చెబితే బాగుండేదని జైట్లీతో అన్నారు. మరోవైపు... రాజధానిలో ఐదు భవనాల నిర్మాణానికి మాత్రమే నిధులివ్వాలని బిల్లులో ఉందని జైట్లీ తెలిపారు. అది సరికాదని, రాజధానిలో 90 శాతం మౌలిక వసతుల కల్పనకు కూడా కేంద్రం నిధులివ్వాలని విభజన చట్టంలో ఉందని, దానిని చదువుకోవాలని చలసాని శ్రీనివాస్ కేంద్ర మంత్రి జైట్లీని కోరారు. వెనుకబడి ప్రాంతాలకు నిధులను గత మూడేళ్లుగా ఇవ్వలేదని సీపీఐ నేత రామకృష్ణ గుర్తు చేయగా... రూ.350 కోట్లే ఇవ్వాల్సి ఉన్నదని, వాటిని విడుదల చేస్తామని జైట్లీ జవాబిచ్చారు. సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు కేబీకే, బుందేల్‌ఖండ్ తరహాలో ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ... పైసా కూడా ఇవ్వలేదని సమితి సభ్యులు గట్టిగా చెప్పారు.

జైట్లీ అడ్డగోలు వాదన...

వెనుకబడిన జిల్లాలకు గత ఏడాది ఇచ్చిన రూ.350 కోట్లను కేంద్రం వెనక్కి తీసుకుంది. దాంతోపాటు ఈ ఏడాదికి సంబంధించిన నిధులను కూడా వెంటనే నవ్యాంధ్రకు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్రానికి సిఫారసు చేసింది. కానీ... మరో 350 కోట్లు మాత్రమే ఇవ్వాలని జైట్లీ చెప్పడం గమనార్హం. మరోవైపు... అచ్చంగా రాజధాని అమరావతికి కేంద్రం ఇచ్చిన నిధులు రూ.1500 కోట్లు మాత్రమే. విజయవాడ, గుంటూరు నగరాల్లో భూగర్భ డ్రైనేజీకి ఇచ్చిన వెయ్యి కోట్లను కూడా రాజధాని ఖాతాలో కలిపారు. అది కలిపినా రూ.2500 కోట్లే ఇచ్చినట్లు! కానీ, జైట్లీ 3500 కోట్లు ఇచ్చామనడం, పైగా అక్కడ ఏమీ కట్టలేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం గమనార్హం. అంతటితో ఆగకుండా... తమిళనాడు, కేరళ లెఫ్ట్ ఎంపీలను రెచ్చగొట్టేలా మాట్లాడారు. 'మీ రాష్ట్రాలకు ఇచ్చే నిధుల్లో కోతపెట్టి ఏపీకి ఇస్తే మీకు అంగీకారమేనా?' హోదా సాధన సమితి సభ్యులతో తన వద్దకు వచ్చిన ఎంపీలు డి.రాజా, వినయ్ విశ్వంలను ప్రశ్నించారు. విశాఖలో రైల్వే జోన్, కడప ఉక్కు తదితర అంశాలపై 'పరిశీలిస్తాం' అని మాత్రమే చట్టంలో ఉందని పాతపాటే పాడారు. త్వరలో ఏపీకి ఎంతో కొంత సహాయం చేస్తామని ఆయన చెప్పారు. కాగా, అరుణ్ జైట్లీ వైఖరి చూస్తుంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నంతవరకూ ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరగదని అర్థమవుతోందని, ప్రతి దానికీ ఆయన నెగటివ్‌గా సమాధానాలిస్తున్నారని రామకృష్ణ చెప్పారు. జైట్లీని కలిసిన వారిలో ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ప్రతినిధులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జి.అప్పల నాయుడు, సదాశివరెడ్డి, విశ్వనాథ్, పోతుకూచి శర్మ, తాటికొండ నరసింహారావు, జీవీఎస్ రాజు, నర్సింహ నాయుడు, లెనిన్ నరేష్, రవితేజ, సుబ్బారావు తదితరులున్నారు.

దావోస్ వేదికపై అమరావతి!

- రాజధానిని ప్రజెంట్ చేస్తూ పెట్టుబడుల ఆకర్షణ
- 21 నుంచి 25 వరకు చంద్రబాబు బృందం పర్యటన

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): దావోస్ వేదికపై ఈసారి రాష్ట్ర రాజధాని అమరావతిని హాట్ టాపిక్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అత్యద్భుత రాజధానిగా రూపుదిద్దుకుంటోందని, ఇక్కడ పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయని దావోస్ వేదికగా ప్రపంచానికి చాటాలని భావిస్తోంది. అమరావతికి సంబంధించిన ఒక వీడియో ప్రజంటేషన్‌తోపాటు, అన్ని వివరాలనూ దీనికోసం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో పలు రంగాల్లో ఉన్న అవకాశాల గురించీ వివరించనున్నారు. ఈనెల 22 నుంచి 25 వరకు ప్రపంచ ఆర్థిక వేదిక నిర్వహించే దావోస్ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. వాస్తవానికి ఈ సదస్సు 22 నుంచి నాలుగు రోజులపాటు జరగనుంది. ఆ నాలుగు రోజులకు ఆయన కేంద్రాన్ని అనుమతి అడిగారు. జనవరి 26న రిపబ్లిక్ డే కావడంతో ఆయన రాష్ట్రానికి తిరిగిరానున్నారు. ఆయన వెంట వెళ్లే బృందాన్ని మాత్రం పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తామని కేంద్రం పేర్కొంది. అయితే తమ రాజధాని గురించి ఈసారి దావోస్ వేదికగా ప్రచారం చేస్తామని, పెట్టుబడుల ఆకర్షణకు ఇది ఉపకరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో పరిమిత సంఖ్యలో అంటే కష్టమని... అందరికీ అవకాశం ఇవ్వాలని ఈడీబీ చైర్మన్ కృష్ణ కిశోర్ అడిగారు. ఈమేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ శుక్రవారం అనుమతిచ్చింది. ఏపీ బృందం అక్కడ జరిపే కార్యక్రమాలు, వాటితోవచ్చిన ఫలితాలను అక్కడి భారతీయ అంబాసిడర్‌కు చెప్పాలని షరతు పెట్టింది. అదేవిధంగా భారత ఎంబసీకి చెందిన ఒక వ్యక్తిని కూడా అక్కడ ఏపీ బృందం నిర్వహించే సదస్సుల్లో భాగం చేసుకోవాలని చెప్పింది.

రెండు ప్రత్యేక సదస్సులు ఏర్పాటు

దావోస్‌లో ఏపీ పెవిలియన్ ఏర్పాటుచేసి..అక్కడే పరిశ్రమల అధిపతులు, వివిధ దేశాల పాలనాధిపతులతో చంద్రబాబు చర్చలు జరిపేందుకు ఏర్పాట్లు చేశామని కృష్ణ కిశోర్ తెలిపారు. ఈసారి ఏపీ రెండు ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తోందన్నారు. 'టెక్నాలజీస్ ఫర్ టుమారో' పేరుతో నిర్వహించే సదస్సుకు అత్యుత్తమ టెక్నోక్రాట్లు హాజరవుతారు. 150 మంది బెస్ట్ సాంకేతిక నిపుణులను ఈ సదస్సులో పాల్గొనేందుకు ఎంపికచేస్తారు. ఇందులో రాష్ట్ర అధికారుల బృందం కూడా పాల్గొంటుంది. ఆ సదస్సులో చర్చించిన అత్యుత్తమ టెక్నాలజీలను రాష్ట్రంలో అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటారు. జీరోబడ్జెట్ ప్రకృతి సేద్యంపైనా ప్రత్యేక సదస్సు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది.

మీ ఊరికి ఏం కావాలి?

- ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించండి
- జన్మభూమిలో ప్రజాస్పందన బాగుంది
- గ్రామసభల్లో లబ్ధిదారులతో మాట్లాడించాలి
- సిబ్బంది పనితీరు భేష్.. త్వరలో ఉద్యోగులకు అపార్ట్‌మెంట్లు: టెలికాన్ఫరెన్స్, సమీక్షల్లో సీఎం


బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్ల పంపిణీని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): 'మీ ఊరికి ఏం కావాలి.. మీ వార్డులో ఇంకా ఏం చేయాలి..' అని ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని సీఎం చంద్రబాబు కోరారు. పరిపాలనలో పారదర్శకతకు, ప్రజాభిప్రాయానికి జన్మభూమి గొప్ప వేదిక అని, వినూత్న ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత 2 రోజుల జన్మభూమి గ్రామసభల్లో ప్రజాస్పందన బాగుందన్నారు. ఇదే స్ఫూర్తి ఇకపైనా కొనసాగించాలని సూచించారు. 'జన్మభూమి-మాఊరు' 3వ రోజు నిర్వహణపై శుక్రవారం ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాత్రి ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. 'ప్రజాసేవకు జన్మభూమి అద్భుత అవకాశం. ప్రజల్లో మమేకమయ్యేందుకు సదవకాశం. ప్రజా సమస్యలను సానుకూల దృక్పథంతో విని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ప్రయత్నించాలి. నిర్ణీత సమయానికి హాజరు కావాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోయినా నిరీక్షించకుండా, గ్రామసభలను అనుకున్న సమయానికి ప్రారంభించాలి. వివిధ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడించాలి. ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందేలా విజయ గాథలను వినిపించాలి' అని సీఎం దిశానిర్దేశం చేశారు. గ్రామసభల్లో వచ్చే అర్జీలు, ఇతర ఫిర్యాదులను ఏ రోజుకారోజు విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకునే అధికారాన్ని కలెక్టర్లకు ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం విశేషంగా కృషి చేస్తోందని కొనియాడారు. 'ఉద్యోగులు నాలుగున్నరేళ్లుగా నాతో కలిసి పనిచేస్తూ నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది బాగా పని చేస్తున్నారు. గృహవసతి లేని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సత్వరం సొంత ఇల్లు సమకూర్చాలని భావిస్తున్నాం. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో అవసరమైన భూమిని సేకరించి.. అపార్ట్‌మెంట్ కాంప్లెక్సులు నిర్మించి ఉద్యోగుల స్థాయిని బట్టి ఫ్లాట్లు కేటాయిస్తాం. దీనికి విధివిధానాలను త్వరగా ఖరారు చేయాలి' అని ఆదేశించారు. జన్మభూమిలో ఆనందంగా పనిచేస్తున్నారా అని సీఎం అధికారులను అభిప్రాయం కోరగా.. 98 శాతం మంది ఆనందంగా పనిచేస్తున్నామని చెప్పారు.

సంతృప్తి 78.02%

శుక్రవారం 'జన్మభూమి-మా ఊరు'పై 78.02%మంది సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసభలో జరిగిన చర్చ అర్థమైందని 85.30% మంది తెలిపారు.

పేద బ్రాహ్మణ జీవితాల్లో వెలుగులు

పేద బ్రాహ్మణులకు ఆర్థిక చేయూతనిచ్చే 'చాణక్య స్వయం ఉపాధి పథకం'లో భాగంగా కార్ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. 30 మంది పేద బ్రాహ్మణ డ్రైవర్లకు 'మారుతి స్విఫ్ట్ డిజైర్ టూర్' కార్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పౌరోహిత్యాన్ని నమ్ముకొని జీవించిన వారు క్రమంగా ఆదాయం తగ్గిపోయి పేదలుగా మారారని, వారిని ఆర్థికంగా పైకి తీసుకొస్తామని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల కింద రూ.210 కోట్లు ఖర్చు చేశామన్నారు. లక్షన్నర మంది పేద బ్రాహ్మణులు లబ్ధి పొందారని చెప్పారు. కాగా, ఒక్కో కారుపై 2 లక్షల చొప్పున రూ.60లక్షలు రాయితీని కార్పొరేషన్ భరిస్తోందని కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య తెలిపారు. త్వరలో మరో 20 మందికి ఈ పథకంలో లబ్ధి చేకూరుస్తామన్నారు.

జగన్‌పై దాడి కేసు ఎన్ఐఏకు ఇచ్చాం



హైకోర్టుకు తెలిపిన కేంద్రం

- రికార్డు చేసుకున్న న్యాయమూర్తులు
- రిట్ పిటిషన్లు క్లోజ్ చేసిన ధర్మాసనం

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై కోడికత్తితో దాడి కేసు దర్యాప్తును ఎన్ఐఏకు అప్పగించినట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. గత నెల 31న జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కు కేసును బదిలీ చేస్తు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేయగా.. ఈ నెల 1న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ వివరాలను కేంద్రం శుక్రవారం హైకోర్టుకు అందజేసింది. గత ఏడాది అక్టోబరు 25న విశాఖ విమానాశ్రయంలో జగన్‌పై జె. శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. అయితే ఏపీ పోలీసులపై విశ్వాసం లేదని, విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పగించాలని కోరుతూ జగన్, వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు వేశారు. దాంతో కేసు దర్యాప్తు ఎన్ఐఏ కిందకు వస్తుందో లేదో స్పష్టతకు రావాలని ధర్మాసనం సూచించింది. శుక్రవారం జస్టిస్ ఎస్వీ భట్, జస్టిస్ కె. విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టగా.. జగన్ తరఫున న్యాయవాదులు పి. సుధాకర్‌రెడ్డి, కోటంరాజు వెంకటేశ్ శర్మ, నవీన్, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, కేంద్ర తరఫున ఏఎస్‌జీ లక్ష్మణ్ హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ గత నెల 31న ఎన్ఐఏకి జారీ చేసిన ఆదేశాలను ఏఎస్‌జీ కోర్టుకు అందజేశారు. దాడి విమానాశ్రయంలో జరిగినందున, ఎన్ఐఏ చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం ఈ కేసును దర్యాప్తు చేయాలని ఎన్ఐఏను ఆదేశించినట్లు ఏఎస్‌జీ తెలిపారు.

సవాల్‌పై నిర్ణయం తీసుకోలేదు: ఏజీ

ఎన్ఐఏ దర్యాప్తు ప్రారంభించినందున సిట్ విచారణ ఆపేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని జగన్ తరఫు న్యాయవాది నవీన్ కోరారు. దాంతో ఎన్ఐఏ చట్టంలోని 6, 8, 10 సెక్షన్లు చదవాలని ధర్మాసనం సూచించింది. ఆయన చదవగానే.. ఆ చట్టంలో ఎన్ఐఏ పరిధులు స్పష్టంగా ఉన్నాయని న్యాయమూర్తులు అన్నారు. రాష్ట్ర పోలీసులు చేపట్టిన దర్యాప్తు వివరాలను ఎన్ఐఏకు అప్పగించాలని కూడా ఉన్నందున ఇక ఇందులో కోర్టు జోక్యం చేసుకునేదేముందని ప్రశ్నించారు. అందువల్ల రిట్ పిటిషన్లు అన్నింటినీ ముగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏజీ వాదిస్తూ.. ఈ కేసుపై చాలెంజ్ చేయాలా వద్దా అన్నది ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. అయితే దీనిపై తగిన నిర్ణయం తీసుకునేందుకు చట్ట ప్రకారం ఎలాగూ అవకాశం ఉంటుందని కోర్టు పేర్కొంది.

న్యాయం గెలిచింది: జగన్ లాయర్లు

'రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు తేలిపోయాయి. న్యాయం గెలిచింది. ఎన్ఐఏ దర్యాప్తుతో ఈ కేసులోని కుట్రలన్నీ బయటపడతాయి. సీఎం చంద్రబాబు పన్నిన కుట్రలో డీజీపీ భాగస్వామిగా ఉన్నారు. నిజాల్ని తొక్కిపెట్టి దుర్మార్గులకు అండగా నిలిచారు' అని జగన్ తరపు న్యాయవాదులు మీడియాకు చెప్పారు.


కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏకు రాసిన లేఖను చూపిస్తున్న జగన్ తరపు న్యాయవాదులు



ఇది రాష్ట్ర హక్కుల్ని లాక్కోవడమే

కోడి కత్తి కేసులో కేంద్రం అనవసర ఆసక్తి

- ఎన్ఐఏకివ్వడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
- కోర్టు నిర్ణయం రాకుండానే ఎలా అప్పగిస్తారు?
- రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టాలనే కుట్ర
- కోర్టుల్ని ఆశ్రయించి తేల్చుకుంటాం
- కేంద్రంపై నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై కోడికత్తి దాడి కేసు దర్యాప్తును ఎన్ఐఏకు అప్పగించడం ద్వారా కేంద్రం రాష్ట్ర హక్కులను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిధిలోని అంశంపై అనవసరమైన ఆసక్తిని ప్రదర్శించడమేనని విమర్శించారు. 'ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్రాన్ని ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలన్న కుట్ర ఇందులో కనిపిస్తోంది. న్యాయస్థానాల్ని ఆశ్రయించి తేల్చుకుంటాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జగన్‌పై దాడి కేసును కేంద్రం ఎన్ఐఏకి అప్పగించిన విషయాన్ని ఆయన శుక్రవారం పార్టీ ముఖ్య నేతల దగ్గర ప్రస్తావించారు. శాంతిభద్రతల అంశం రాష్ట్ర పరిధిలోనిదని ఆయన గుర్తు చేశారు. 'ఈ ఘటనపై ఒకపక్క న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. కోర్టు నిర్ణయం వెలువడక ముందే మరోపక్క కేసు నమోదు చేయాలని ఎన్ఐఏకు కేంద్రం ఎలా మార్గదర్శకాలు జారీ చేస్తుంది? దీని వెనుక ఉద్దేశం ఏమిటి?' అని చంద్రబాబు ప్రశ్నించారు.

రెండు రోజుల్లో తదుపరి వ్యూహం!

కేవలం జగన్‌ను సంతృప్తి పర్చడానికే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. 'ఎన్ఐఏ చట్టం ప్రకారం ఉగ్రవాద చర్యలు, తీవ్రస్థాయిలో ఉన్న ఉగ్రవాద చర్యలు, విమానాల హైజాకింగ్ వంటి దేశ భద్రతకు ముప్పు కలిగించే కేసుల దర్యాప్తును ఆ సంస్థకు అప్పగించాలి. కానీ, జగన్‌పై దాడి చాలా చిన్న కేసు. ఎన్ఐఏకు ఇచ్చేంత పెద్ద ఘటన కాదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానపర్చడానికే కేంద్రం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు కనిపిస్తోంది' అని ఆ వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలన్నదానిపై ప్రభుత్వ వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. 'ప్రభుత్వం ముందు రెండు మార్గాలు ఉన్నాయి. కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టు డివిజన్ బెంచి ముందు అప్పీలు చేయడం. లేదా ప్రజల విచక్షణకు వదిలివేయడం. మోదీ... జగన్‌ల మధ్య ఉన్న అనుబంధాన్ని ఎత్తి చూపడానికి రాజకీయంగా ఇది చాలా అనువైన విషయం. జగన్ కోరగానే కేంద్రం నిర్ణయం తీసేసుకుంది. అంతస్థాయి కేసు కాకపోయినా కేవలం టీడీపీపై కోపంతోనే ఇచ్చేసింది. దీనిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ఏం చేయాలన్నదానిపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారు' అని మంత్రి ఒకరు చెప్పారు. ఈ కేసు దర్యాప్తు ఎన్ఐఏ తీసుకున్నా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదని ఒక ఉన్నతాధికారి చెప్పారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని విశాఖ నగర పోలీసులు పూర్తి చేశారు. అన్ని కోణాల నుంచి విస్తృతంగా దర్యాప్తు చేశారు. దర్యాప్తు నివేదికను కూడా కోర్టుకు ఇచ్చారు. ఎవరు దర్యాప్తు చేసినా అంతకు మించిన విషయం లేదు. దాడి చేసిన వ్యక్తి కేవలం సంచలనం కోసం చేశాడు. ఇంత చిన్న కేసును రాజకీయ కారణాలతో కేంద్ర సంస్థకు ఇవ్వడం ఏమిటన్నదే రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరం' అని ఆయన అన్నారు.

పెద్ద కేసుగా చూపే యత్నం: ఎంపీ కనకమేడల

'కేంద్రమే జగన్ కోడికత్తి కేసును ఎన్ఐఏకి అప్పగించింది. ఇలాంటి నేరాలు ఎన్ఐఏ కిందకు రావు. అయినా కేంద్రం ఇచ్చిందంటే బీజేపీ, వైసీపీ మధ్య ఒప్పందం కనిపిస్తోంది. చిన్న కేసును పెద్దదిగా చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు' అని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు.

కొత్త డైరెక్టర్‌ను పెట్టినా కోడి కత్తి కేసు రక్తి కట్టదు

- మంత్రి లోకేశ్

తుస్సుమన్న కోడికత్తి డ్రామాకు కొత్త డైరెక్టర్‌ను పెట్టినంత మాత్రాన రక్తి కట్టదని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. జగన్‌పై కోడి కత్తితో జరిగిన దాడిని జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై శుక్రవారం ఆయన ట్విటర్‌లో స్పందించారు. 'కోడి కత్తి కేసు అంతర్జాతీయ విచారణ సంస్థకు అప్పగించినా నిజం మారదు. ఢిల్లీ మోదీ, ఆంధ్రా మోదీ కోడికత్తితో యుద్ధానికి కాలు దువ్వుతున్నారు. తుస్సుమన్న డ్రామాకు కొత్త డైరెక్టర్‌ను పెట్టినంత మాత్రాన రక్తి కట్టదు' అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, నీరు ఇచ్చి చేతులు దులుపుకొన్న ప్రధాని మోదీ ఇంటి ముందు ధర్నా చేయాల్సిన బీజేపీ నేతలు, ఆ పని చేయలేక ఇక్కడ సీఎం కాన్వాయ్‌కు అడ్డుపడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, బీజేపీ భారతీయ జోకర్స్ పార్టీగా మారిందని లోకేశ్ విమర్శించారు.

జగన్ అక్రమాస్తుల కేసుల్లో..

మొదటికొచ్చిన డిశ్చార్జ్ పిటిషన్లు

- కొత్త జడ్జి వచ్చాక తాజాగా వాదనలు
- కోర్టుకు హాజరైన వైసీపీ అధ్యక్షుడు
- విచారణ ఈ నెల 25కి వాయిదా

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసుల్లో నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ల కథ మొదటి కొచ్చింది. ఇన్నాళ్లూ విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎం.వెంకట రమణ ఏపీకి బదిలీకావడంతో.. సీబీఐ కోర్టుకు కొత్తగా వచ్చే జడ్జి ఎదుట మళ్లీ తాజాగా రెండు పక్షాలు వాదనలు వినిపించాల్సి ఉంటుంది. జగన్ కంపెనీల్లో ఎన్ఆర్ఐలు, రాంకీ, వాన్‌పిక్ సంస్థల పెట్టుబడులకు సంబంధించి 3 చార్జిషీట్లలోని నిందితులు డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మూడేళ్ల క్రితం దాఖలైన ఈ పిటిషన్లపై అప్పటికే ఇద్దరు న్యాయమూర్తులు సుదీర్ఘంగా వాదనలు విన్నారు. తీర్పు చెప్పేలోపే వారు బదిలీ కావడంతో, 2015లో సీబీఐ కోర్టు జడ్జిగా వచ్చిన వెంకట రమణ మళ్లీ మొదటి నుంచీ వాదనలు విన్నారు. న్యాయమూర్తుల విభజన నేపథ్యంలో వెంకటరమణ కర్నూలుకు బదిలీ కావడంతో డిశ్చార్జ్ పిటిషన్ల విచారణ మళ్లీ మొదటికొచ్చినట్లయ్యింది. కాగా, అక్రమాస్తుల కేసులో జగన్ శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి శ్యామ్యూల్ ఇతర నిందితులు వాయిదాకు వచ్చారు. ఇన్‌చార్జి న్యాయమూర్తి వీరి హాజరును నమోదు చేసుకుని ఈ నెల 25కు వాయిదా వేశారు.

ఈ ఇద్దరు మంత్రుల పోటీ ఎక్కడ?

- కుమారుడి కోసం ఎన్నికలకు అయ్యన్న దూరం!
- విజయ్‌కు అనకాపల్లి ఎంపీ సీటివ్వాలని వినతి
- కాదు.. మంత్రే పోటీచేయాలని నేతల సూచన
- ఎంపీ/ఎమ్మెల్యే మీమాంసలో ఆదినారాయణరెడ్డి
- రామసుబ్బారెడ్డితో చంద్రబాబు మంతనాలు





అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఏపీ మంత్రివర్గంలో ఇద్దరు మంత్రుల పోటీ టీడీపీలో చర్చనీయాంశంగా మారింది. ఇందులో ఒకరు విశాఖకు చెందిన సీనియర్ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కాగా... మరొకరు కడపకు చెందిన మంత్రి ఆదినారాయణరెడ్డి. వీరు పోటీ చేస్తారా లేదా.. చేస్తే ఎక్కడ చేస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. అయ్యన్న పార్టీ సీనియర్లలో ఒకరు. ఒకసారి అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. సుదీర్ఘ కాలం మంత్రిగా ఉన్నారు. అయితే, ఈసారి పోటీకి దూరంగా ఉంటానని.. తన కుమారుడు విజయ్‌కు అనకాపల్లి లోక్‌సభ సీటివ్వాలని కోరారు. 'ఇప్పటికి ఏడుసార్లు పోటీచేశాను. మళ్లీ బరిలోకి దిగాలనుకోవడం లేదు. అందుకే మా అబ్బాయి కి ఇవ్వాలని అడుగుతున్నాను. ఇద్దరికీ సీట్లు అడిగితే ఇవ్వడం పార్టీకి ఇబ్బం దే' అని ఆయన సహచర మంత్రుల తో చెప్పారు. నర్సీపట్నం అసెంబ్లీ స్థానం ఎవరికివ్వాలనేది పార్టీ నాయకత్వం ఇష్టమని, తాను ఎవరి పేరూ చెప్పదలచుకోలేదని అంటున్నారు.

అయ్యన్నే ఎంపీగా పోటీచేయాలి..

విశాఖ జిల్లాలో కొందరు పార్టీ నేతలు మాత్రం అయ్యన్న ప్రతిపాదనను కాదంటున్నారు. ఆయన్నే అనకాపల్లి లోక్‌సభ స్థానంలో నిలిపితే బాగుంటుదని, సునాయాసంగా గెలుస్తారని అంటున్నారు. ఈ సీటుకు ఈ దఫా టీడీపీలో డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అవంతి శ్రీనివాసరావు అసెంబ్లీకి పోటీ చేయాలనుకుంటున్నారు. అడారి ఆనం ద్, సబ్బం హరి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. పార్టీలోకి వస్తే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పేరూ పరిశీలనకు రావచ్చు.

లోక్‌సభకు ఎవరు?

మంత్రి ఆదినారాయణరెడ్డి పోటీ కూడా ఆసక్తికరంగా మారింది. జ మ్మలమడుగు నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. వైసీపీ నుంచి గెలిచిన ఆయన టీడీపీలో చే రి మంత్రి అయ్యారు. అదే నియోజకవర్గంలో ఆయనపై టీడీ పీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన పి.రామసుబ్బారెడ్డి కూడా ఉన్నారు. రెండు వర్గాల మధ్య సమతూకం కోసం ఆయన్ను ఎమ్మెల్సీని చేసి విప్ పదవి ఇచ్చారు. ఈ ఇద్దరినీ ఎన్నికల బరిలోకి దింపి.. ఒకరిని ఎంపీగా.. మరొకరిని ఎమ్మెల్యేగా పోటీచేయిస్తే 2 వర్గాలు పరస్పరం సహకరించుకుని పనిచేస్తాయ ని అధిష్ఠానం ఆలోచన. ఎవరిని ఎంపీగా.. ఎవరిని ఎమ్మెల్యేగా నిలపాలన్నదే ప్రస్తుతం సమస్య. ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి పనిచేస్తానని మంత్రి చెప్పారు. కానీ మంత్రి కుటుంబసభ్యులు ఇటీవల చంద్రబాబును కలిశారు. 'జమ్మలమడుగులో మేం గెలిచాం. మాది సిటింగ్ సీటు. రామసుబ్బారెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన్నే ఎంపీగా నిలపండి' అని ఆయనకు చెప్పారు. దీనిపై అందరి అభిప్రాయాలు తెలుసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం.

'రూ.7 కోట్ల'కు చటేశ్వర్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో సెంచరీలతో అదరగొడుతున్న చటేశ్వర్ పుజారాకు అందుకు తగ్గ ప్రతిఫలం దక్కబోతోంది. ప్రస్తుతం బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల్లో ఎ-కేటగిరీలో ఉన్న పుజారాకు ఎ+కేటగిరీలో చోటు కల్పించాలని బోర్డు భావిస్తోంది. ఎ-కేటగిరీ క్రికెటర్లకు ఏడాదికి రూ. 5 కోట్ల చొప్పున పారితోషికం చెల్లిస్తున్నారు. అదే ఎ+కేటగిరీ ఆటగాళ్లకు రూ. 7 కోట్లు లభిస్తోంది. ఈమేరకు పుజారాకు పదోన్నతి కల్పించే విషయమై సీఓఏ ఛైర్మన్ వినోద్‌రాయ్..సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్, కెప్టెన్ కోహ్లీ, కోచ్ రవిశాస్త్రితో చర్చించనున్నట్టు సమాచారం.



చటేశ్వర్ పుజారా (373 బం తుల్లో 22 ఫోర్లతో 193)

పుజారా జోరు.. పంత్ హోరు

- భారత్ తొలి ఇన్నింగ్స్ 622/7 డిక్లేర్డ్
- చటేశ్వర్ డబుల్ మిస్
- రిషభ్ భారీ శతకం
- రాణించిన జడేజా
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 24/0



రిషభ్ పంత్ (189 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్‌తో 159 నాటౌట్)

రెండో రోజు అదే జోరు.. సిడ్నీ పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ పరుగుల మోతతో శివాలెత్తారు. ఆడుతోంది ఆస్ట్రేలియాలోనా.. సొంత గడ్డపైనా అనే రీతిలో క్రీజులోకి వచ్చిన వారు వచ్చినట్టు బ్యాట్లను ఝుళిపించారు. పుజారా డబుల్ సెంచరీ కొద్దిలో కోల్పోయినా.. రిషభ్ పంత్ మాత్రం కళ్లు చెదిరే ఆటతీరుతో రికార్డు శతకం సాధించాడు. జడేజా కూడా తనవంతు సహకారం అందించాడు. వీరి ఆటతో స్కోరుబోర్డుపై 400, 500, 600 ఇలా భారీగా రన్స్ చేరుతున్నా అటు కోహ్లీ మాత్రం ఇన్నింగ్స్‌ను కొనసాగించడానికే మొగ్గు చూపాడు. ఆఖరికి శతకం సాధిస్తాడను కున్న రవీంద్ర జడేజా అవుట్ కావడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఇక ఇప్పటికే టీమిండియా పటిష్ఠ స్థితిలో కనిపిస్తుండగా.. చివరి మూడు రోజులు పిచ్ బౌలింగ్‌కు సహకరించే అవకాశం ఉండడంతో కంగారూలకు ఈ మ్యాచ్‌ను కాపాడుకోవడం కష్టమే!

సిడ్నీ: అగ్నికి వాయువు తోడైనట్టుగా చటేశ్వర్ పుజారా (373 బంతుల్లో 22 ఫోర్లతో 193)కు రెండోరోజు ఆటలో రిషభ్ పంత్ (189 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్‌తో 159 నాటౌట్) జత కలిశాడు. దీంతో ప్రేక్షక పాత్ర వహించిన ఆస్ట్రేలియా బౌలర్లు.. అతికష్టమ్మీద మూడు వికెట్లు తీయగలిగారు. రవీంద్ర జడేజా (114 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 81) కూడా చక్కటి ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 167.2 ఓవర్లలో 622/7 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. పంత్, జడేజా మధ్య ఏడో వికెట్‌కు 204 పరుగుల భాగస్వామ్యం జత చేరడం విశేషం. స్పిన్నర్ లియాన్‌కు నాలుగు, హాజెల్‌వుడ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఆసీస్ 10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 24 పరుగులు చేసింది. క్రీజులో హ్యారిస్ (19), ఖవాజా (5) ఉన్నారు.



జడేజా (81)

పుజారా అదే ఆట: 303/4 ఓవర్‌నైట్ స్కోరుతో భారత జట్టు రెండోరోజును ఆరంభించగా పుజారా అద్భుత ఆటతీరును చూపుతూ టెస్టుల్లో ఏడోసారి 150+ పరుగులు సాధించాడు. అలాగే విహారి(42)తో కలిసి ఐదో వికెట్‌కు 101 పరుగులను జత చేశాడు. 102వ ఓవర్‌లో విహారి.. లియాన్ బౌలింగ్‌లో షార్ట్ లెగ్‌లో క్యాచ్ ఇచ్చాడు. అయితే బంతి బ్యాట్‌కు తాకలేదనే సందేహంతో అతడు వెంటనే డీఆర్ఎస్ కోరాడు. రీప్లేలో బ్యాట్‌కు కాస్త పైనుంచి బంతి వెళుతున్నట్టుగా కనిపించింది. కానీ, స్నికోమీటర్‌ను అనుసరించి థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించాడు. కొద్దిసేపటికే పంత్ క్యాచ్ కోసం ఆసీస్ రివ్యూకు వెళ్లినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత ఈ జోడీ ఆసీస్‌ను ఆడుకుంది. నిలకడగా ఆడుతూ స్కోరును పెంచింది. బ్రేక్ సమయానికి 181 పరుగులతో ఉన్న పుజారా విదేశాల్లో అత్యధిక స్కోరును అందుకున్నాడు.

డబుల్ మిస్..: విరామం తర్వాత పుజారా 192 రన్స్ వద్ద ఇచ్చిన క్యాచ్‌ను ఖవాజా మిస్ చేశాడు. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా విదేశాల్లో తొలి డబుల్ సెంచరీని పుజారా సాధించలేకపోయాడు. మరో పరుగు జత చేశాక లియాన్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి సుదీర్ఘ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అలాగే ఆరో వికెట్‌కు పంత్‌తో కలిసి 89 రన్స్ జత చేశాడు. ఈ దశలో పంత్, జడేజా నిదానం కనబరిచారు. ఆ తర్వాత 85 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన పంత్ బౌండరీలతో గేరు మార్చాడు. జడేజా కూడా కమిన్స్ బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు. మరో వికెట్‌ను కోల్పోకుండా ఈ జోడీ టీ బ్రేక్‌కు వెళ్లింది.

రికార్డు భాగస్వామ్యం: ఆఖరి సెషన్‌లో పంత్, జడేజా జట్టుకు భారీ ఆధిక్యాన్ని అందించారు. ఈ జోడీని విడదీసేందుకు బౌలర్లు అష్టకష్టాలు పడ్డారు. సెషన్ ఆరంభమైన నాలుగో ఓవర్‌లోనే పంత్ ఆసీస్‌గడ్డపై సెంచరీ సాధించిన తొలి భారత వికెట్‌కీపర్‌గా నిలిచాడు. 137 బంతుల్లో అతడు ఈ ఫీట్ సాధించాడు. పిచ్ నుంచి చక్కటి సహకారం అందడంతో జడేజా కూడా చెలరేగాడు. 89 బంతుల్లో టెస్టుల్లో పదో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 161వ ఓవర్ నుంచి ఆసీస్ మూడో కొత్తబంతి తీసుకున్నా ఫలితం మారలేదు. మరింత జోరును కనబరుస్తూ ఈ జోడీ రన్స్ రాబట్టింది. 164వ ఓవర్‌లో అయితే జడేజా నాలుగు ఫోర్లతో రెచ్చిపోయాడు. అటు జట్టు స్కోరు కూడా 600 దాటింది. దీంతో ఇన్నింగ్స్ డిక్లేర్ చేస్తారనుకున్నా, జడేజా సెంచరీకి చేరువలో ఉండడంతో కోహ్లీ ఆలస్యం చేశాడు. హాజెల్‌వుడ్ బౌలింగ్‌లో పంత్ మూడు ఫోర్లతో 150 స్కోరు దాటాడు. కానీ 168వ ఓవర్‌లో జడేజాను లియాన్ బౌల్డ్ చేయడంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది.

స్కోరుబోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: మయాంక్ అగర్వాల్ (సి) స్టార్క్ (బి) లియాన్ 77; రాహుల్ (సి) షాన్ మార్ష్ (బి) హాజెల్‌వుడ్ 9; పుజారా (సి అండ్ బి) లియాన్ 193; కోహ్లీ (సి) పెయిన్ (బి) హాజెల్‌వుడ్ 23; రహానె (సి) పెయిన్ (బి) స్టార్క్ 18; విహారి (సి) లబుషేన్ (బి) లియాన్ 42; రిషభ్ పంత్ (నాటౌట్) 159; జడేజా (బి) లియాన్ 81; **ఎక్స్‌ట్రాలు: 20; మొత్తం: 167.2 ఓవర్లలో 622/7 డిక్లేర్డ్. వికెట్ల పతనం:** 1-10, 2-126, 3-180, 4-228, 5-329, 6-418, 7-622.

బౌలింగ్: స్టార్క్ 26-0-123-1; హాజెల్‌వుడ్ 35-11-105-2; కమిన్స్ 28-5-101-0; లియాన్ 57.2-8-178-4; లబుషేన్ 16-0-76-0; హెడ్ 4-0-20-0; ఖవాజా 1-0-40-0.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: హ్యారిస్ (బ్యాటింగ్) 19; ఖవాజా (బ్యాటింగ్) 5; **ఎక్స్‌ట్రాలు: 0; మొత్తం:** 10 ఓవర్లలో 24/0. **బౌలింగ్:** షమి 3-0-9-0; బుమ్రా 3-0-12-0; జడేజా 2-1-1-0; కుల్దీప్ యాదవ్ 2-1-2-0.

రిషభ్.. రికార్డుల కింగ్!

ఆస్ట్రేలియా గడ్డపై టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారత వికెట్ కీపర్‌గా రిషభ్ నిలిచాడు.

విదేశీ గడ్డపై అత్యధిక పరుగులు సాధించిన తొలి భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ (159 నాటౌట్). దీంతో 2006లో ఫైసలాబాద్‌లో పాకిస్థాన్‌పై ధోనీ చేసిన 148 పరుగుల రికార్డును బద్దలు కొట్టాడు.

సచిన్ టెండూల్కర్ (18 ఏళ్లు) తర్వాత ఆస్ట్రేలియా వేదికపై టెస్టుల్లో సెంచరీ చేసిన రెండో పిన్న వయసు భారత బ్యాట్స్‌మన్ రిషభ్ పంత్ (21 ఏళ్లు).

ఉపఖండం అవతల అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఆసియా వికెట్ కీపర్‌గా బంగ్లాదేశ్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ (159)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు రిషభ్ (159 నాటౌట్). ముష్ఫికర్ గతేడాది వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో టెస్టులో ఈ స్కోరు చేశాడు.

ఆసీస్ గడ్డపై అత్యధిక స్కోరు సాధించిన పర్యాటక జట్టు వికెట్ కీపర్‌గా ఏబీ డివిలీర్స్ (2012లో పెర్త్ టెస్టులో 169 రన్స్) తర్వాత రెండోస్థానంలో పంత్ నిలిచాడు.

టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత మూడో వికెట్ కీపర్ రిషభ్ పంత్. ధోనీ (224), బుధి కుందేరన్ (192) తొలి రెండుస్థానాల్లో ఉన్నారు.

1 ఆసీస్ గడ్డపై ఏ జట్టయినా ఏడో వికెట్‌కు 204 పరుగులు జత చేయడం ఇదే తొలిసారి. అలాగే ఆసీస్ జట్టుపై ఈ వికెట్‌కు 200+ రన్స్ సాధించడం భారత్‌కిదే తొలిసారి.

విదేశాల్లో పుజారాకిదే అత్యధిక స్కోరు (193). అలాగే ద్రావిడ్ (1203)ను అధిగమిస్తూ ఓ సిరీస్‌లో అత్యధిక బంతులు (1258) ఎదుర్కొన్న భారత ఆటగాడయ్యాడు.

2 పంత్‌కు ఇది రెండో టెస్టు సెంచరీ

3 ఆస్ట్రేలియాలో జరిగిన ఓ టెస్టు సిరీస్‌లో 500+ పరుగులు చేసిన మూడో భారత బ్యాట్స్‌మన్ పుజారా (521). కోహ్లీ (692), ద్రావిడ్ (619) ముందున్నారు.

ఆసీస్‌లో తమ అత్యధిక స్కోర్లన్నీ భారత జట్టు సిడ్నీ మైదానంలోనే సాధించింది. 2004లో 705/7 డిక్లేర్డ్, ఈ మ్యాచ్‌లో 622/7 డిక్లేర్డ్, 1986లో 600/4 డిక్లేర్డ్, 2008లో 532 రన్స్ చేసింది.

'నెర్వస్ 90'ని అధిగమించా


'అవతలి ఎండ్‌లో జడేజాలాంటి మంచి బ్యాట్స్‌మన్ ఉండడం కలిసొచ్చింది. చాలాసార్లు నేను క్రీజులోకి వచ్చినపుడు టెయిలెండర్లు ఉండేవారు. అలాంటి సమయంలో రన్స్ తీసే బాధ్యత నాపై ఉండేది. కానీ ఓ బ్యాట్స్‌మన్‌తో కలిసి ఆడినప్పుడు పరిస్థితి వేరేలా ఉంటుంది. అదే రెండోరోజు ఆటలో కనిపించింది. గతంలో రెండుసార్లు 92 దగ్గర అవుటయ్యా. ఇప్పుడు కూడా 90ల్లో ఉన్నపుడు ఆందోళన పెరిగింది. కానీ ఆ ఒత్తిడిని దిగ్విజయంగా అధిగమించగలిగా'

- రిషభ్ పంత్



పిల్లల్ని చూసుకోగలడు.. సిక్సర్లూ బాదగలడు!

సిడ్నీ: ఆస్ట్రేలియాతో చివరి టెస్టు రెండోరోజు ఆటలో రికార్డు సెంచరీతో సత్తాచాటిన రిషభ్ పంత్‌పై భారత ప్రేక్షకులు తమ అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. 'మాకు పంత్ దొరికాడు.. రిషభ్ పంత్ దొరికాడు.. అతడు సిక్సర్లూ బాదగలడు.. మీ పిల్లల్ని చూసుకోగలడు..' అంటూ ఇలా ఇంగ్లీష్‌లో సాగే ఈ చరణాలకు లయబద్ధంగా వాద్యాలను వాయిస్తూ అభిమానులు పాడిన ఆ పాట ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్ ఆర్మీ అనే ఓ ఫ్యాన్స్ గ్రూప్ రూపొందించిన ఈ పాటకు గ్యాలరీల్లోని ఆస్ట్రేలియా అభిమానులు కూడా చిందులేయడం విశేషం.



వాటికన్ సిటీలో క్యూబా సర్కస్ కంపెనీ బహూకరించిన ఫుట్‌బాల్‌ను వేలిపై గిర్రున తిప్పుతున్న పోప్ ఫ్రాన్సిస్

ఆసియా ఫుట్‌బాల్ సమరం

- నేటి నుంచి ఏఎఫ్‌సీ టోర్నీ
- థాయ్‌లాండ్‌తో భారత్ పోరు రేపు

అబుదాబి: నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఆసియా ఫుట్‌బాల్ కప్ (ఏఎఫ్‌సీ) పోటీలు శనివారం యూఏఈలో ప్రారంభం కానున్నాయి. తొలి మ్యాచ్ గ్రూప్-ఎలోని యూఏఈ-బహ్రెయిన్ మధ్య జరగనుంది. ఈ ఏడాది ఆసియాకప్‌లో పోటీపడే జట్ల సంఖ్య 16 నుంచి 24కు పెరిగింది. దీంతో ఈ 24 జట్లను ఆరు గ్రూపులుగా వర్గీకరించారు. గ్రూప్-ఎలోని భారత్ తన మొదటి మ్యాచ్‌ను ఆదివారం థాయ్‌లాండ్‌తో ఆడనుంది. ప్రస్తుతం 97వ ర్యాంక్‌లో ఉన్న భారత్ ఈ టోర్నీలో మెరుగ్గా రాణించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ పోటీల్లో భారత్ 2011లో చివరిసారిగా పాల్గొంది. ఇక, డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

రెండో స్థానానికి అవధ్ వారియర్స్

- అహ్మదాబాద్‌పై గెలుపు

అహ్మదాబాద్: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో అవధె వారియర్స్ జట్టు అంచనాలకు మించి రాణిస్తోంది. శనివారం అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అవధె వారియర్స్ అన్ని మ్యాచ్‌లనూ నెగ్గడం విశేషం. ఫలితంగా 6-(-1)తో అహ్మదాబాద్‌ను చిత్తుచేసిన అవధె 16 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో సన్ వాన్ హో (అవధె) 15-7, 8-15, 15-10తో వరల్డ్ చాంపియన్ విక్టర్ అక్సెల్సెన్‌కు షాకిచ్చి సంచలనం సృష్టించాడు. ఇక అవధె.. ట్రంప్‌గా ఎంచుకున్న మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో బీవెన్ ఝాంగ్ 10-15, 15-11, 15-11తో గిల్‌మోర్‌ను ఓడించింది. పురుషుల డబుల్స్‌లో యాంగ్ లీ-క్రిస్టియన్‌సెన్ (అవధె) జోడీ 15-12, 10-15, 15-6తో నందగోపాల్-సాత్విక్ ద్వయంపై నెగ్గింది. అహ్మదాబాద్ ట్రంప్‌గా ఎంచుకున్న రెండో పురుషుల సింగిల్స్‌లో ఎల్డీ కీన్ 15-8, 15-12తో సమీర్ వర్మను ఓడించి అవధెను స్పష్టమైన ఆధిక్యంతో గెలిపించాడు. నామమాత్రమైన మిక్స్‌డ్ డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-క్రిస్టియన్‌సెన్ జోడీ 2-1తో సాత్విక్ -సిక్కి జంటపై విజయం సాధించింది.

పీబీఎల్‌లో నేడు

ముంబై x చెన్నై (సా. 4 గం)

బెంగళూరు x నార్త్ ఈస్టర్న్ (రా. 7 గం)

స్టార్ స్పోర్ట్స్-1లో



ఎంత సంతోషపెడుతున్నావో!

సిడ్నీ: విరుష్క జంట ఏ ఫొటో అయినా అభిమానులకు ఎంతో మురిపెం. మొన్నటికి మొన్న ఆ జంట పోస్ట్ చేసిన న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ ఫొటో నెటిజన్లను కట్టిపడేయగా.. శుక్రవారం అనుష్క షేర్ చేసిన చిత్రానికి లైక్‌లు వెల్లువెత్తుతున్నాయి. కోహ్లీ, అనుష్క..ముసిముసి నవ్వులు రువ్వుతూ ఒకరిలో ఒకరు ఒదిగిపోతున్న ఆ ఫొటో నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. 'నన్ను ఎంత సంతోష పెడుతున్నావో' అన్న కామెంట్‌ను అనుష్క జత చేసింది.



బెంగళూరు x గుజరాత్

ప్రొ కబడ్డీ ఫైనల్ నేడే

రాత్రి. 8 గం

స్టార్ స్పోర్ట్స్ -2, స్టార్ మా గోల్డ్‌లో..

ముంబై: ప్రొ కబడ్డీ-6 తుది సమరానికి రంగం సిద్ధమైంది. శనివారం జరిగే టైటిల్ పోరులో బెంగళూరు బుల్స్-గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. లీగ్ విజేతకు రూ. 3 కోట్లు, రన్నరప్‌కు రూ. 1.80 కోట్లు ప్రైజ్ మనీ దక్కనుంది. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన గుజరాత్ ఈసారి ఎలాగైనా కప్పును సొంతం చేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. మరోవైపు తొలి క్వాలిఫయర్‌లో గుజరాత్‌ను ఓడించి ఫైనల్ చేరిన బెంగుళూరు బుల్స్ ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ప్రొ కబడ్డీలో బెంగుళూరు ఫైనల్ చేరడం ఇది రెండోసారి. 2015లో టైటిల్‌ను చేజార్చుకున్న బుల్స్ ఈసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఇరు జట్లు ఈ సీజన్‌లో మూడుసార్లు తలపడగా ఒకసారి బెంగుళూరు.. మరోసారి గుజరాత్ విజయం సాధించాయి. ఓ మ్యాచ్ టైగా ముగిసింది.

పట్టు బిగించిన దక్షిణాఫ్రికా

కేప్‌టౌన్: పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 123/2తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టు.. డుప్లెసిస్ సెంచరీ(103) చేయడంతో ఆట చివరికి 382/6 స్కోరు చేసింది. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 177 రన్స్‌కు ఆలౌటైంది.

సెమీస్‌లో నిఖత్ జరీన్

విజయనగర (కర్ణాటక): జాతీయ మహిళల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ 51 కిలోల ఫ్లైవెయిట్ కేటగిరిలో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసుకుంది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో నిఖత్ 5-0తో మాన్సీ జోషి (యూపీ)ని ఓడించింది.



అవ్వ కడుపు చల్లగా!

మూడింట ఒక వంతుకి గట్టి భరోసా.. ఏటా 6,300కోట్లు.. దేశంలోనే రికార్డు

నాలుగేళ్లలో 19.35 లక్షల పింఛన్లు.. మరో 2.44 లక్షల మందికి కొత్తగా... పంపిణీకి జన్మభూమిలో ఏర్పాట్లు



అందుకే తొలి సంతకం చేశా

'పాదయాత్రలో వృద్ధుల కష్టాలు నన్ను కదిలించాయి. వాళ్లందరికీ పెద్ద కొడుకుగా ఉంటానని వాగ్దానం చేశాను. అధికారంలోకి రాగానే పింఛన్ మొత్తాన్ని ఐదు రెట్లు పెంచుతూ సంతకం చేశాను. దివ్యాంగులకు రూ.300లు ఉన్నది రూ.1500చేశాం. వృద్ధులు, పేద కుటుంబాలకు ఆసరా ఇచ్చాం. ట్రాన్స్‌జెండర్లకు రూ.1500, ఒంటరి మహిళలు, మత్స్యకారులకు రూ.వెయ్యి, డయాలసిస్ పేషెంట్లకు రూ.2,500ల చొప్పున పింఛను ఇస్తున్నాం'

- సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పండక్కి ఇంటికొచ్చిన మనవడి చేతిలో 100 రూపాయలు పెడదామంటే... మళ్లీ కొడుకే ఇవ్వాల్సి వచ్చేది. తనకు మందులు కావాలన్నా, పండో, ఫలమో కొనుక్కోవాలన్నా డబ్బుకు వెతుకులాటే. తన బతుకు తను బతకడానికి ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితి. ఒకవేళ కొడుకుల దగ్గరే ఉంటున్నా.. చాలీచాలని ఆదాయంతో ఆమెను సరిగా చూడలేని స్థితి. 'ఏమిటీ ఈ భారం' అని విసుక్కొనే పరిస్థితి. అయితే, ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఎన్టీఆర్ భరోసా కింద ఒకవైపు పింఛను మొత్తం ఐదురెట్లు చేయడం.. మరోవైపు కొత్తగా లక్షల మందికి పింఛన్లు ఇవ్వడం వల్ల వృద్ధులకు ఆసరా దొరికింది. అదేసమయంలో ఆ వృద్ధులకు చెందిన పేద కుటుంబాలకూ కొంత ఊరట వచ్చింది. వృద్ధులకు గౌరవం కూడా పెరిగింది. రాష్ట్రంలో 1.45 కోట్ల కుటుంబాలుంటే, అందులో సుమారు 53 లక్షల కుటుంబాల్లోని వృద్ధులకు పింఛన్లు అందుతున్నాయి.

వృద్ధులకిచ్చే పింఛన్లతోపాటు ఇతర పింఛన్ల కింద ఇచ్చే మొత్తాన్ని చంద్రబాబు ప్రభుత్వం రావడంతోనే ఐదురెట్లు పెంచింది. ఒకప్పుడు రూ.200ఇచ్చే పరిస్థితి పోయి ఇప్పుడు వెయ్యి రూపాయలైంది. రాష్ట్ర విభజన నాటికి 39 లక్షల మందికి మాత్రమే పింఛన్లు అందుతున్నాయి. గడిచిన నాలుగేళ్లలో విడతల వారీగా 19.35 లక్షల మందికి కొత్తగా పింఛన్లు ఇచ్చారు. ప్రస్తుత జన్మభూమి కార్యక్రమంలో మరో 2.44లక్షల మందికి ఇవ్వనున్నారు.

ఎటు చూసినా టాపే..

దేశంలో ఇంత పెద్దఎత్తున పింఛన్లపై ఖర్చుపెడుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశే. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పింఛన్లపైనే సుమారు రూ.530కోట్లు ఖర్చుచేస్తోంది. ఏడాదికి రూ.6,300కోట్లు నేరుగా ప్రజలకు అందిస్తోంది. ఈ నాలుగేళ్లలో పింఛన్ల కోసం ఖర్చుచేసిన మొత్తం రూ.24,380కోట్లు. మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పింఛను మొత్తం నెలకు రూ.500 మాత్రమే. మన రాష్ట్రం కంటే ఎక్కువమందికి పింఛన్లు ఇచ్చే కొన్ని రాష్ట్రాలు లేకపోలేదు. కాకపోతే అక్కడ పింఛను మొత్తం రూ.200-500 మధ్య ఉంది. కాబట్టి, ఏరకంగా చూసినా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తున్నంత మొత్తం మరే రాష్ట్రమూ పింఛన్ల మీద ఖర్చుచేయడం లేదు.

తెల్ల కార్డు చాలు..

ఒక్క వృద్ధులే కాకుండా మరో 10కేటగిరీల వారికి కూడా పింఛన్లు అందిస్తున్నారు. తెల్ల రేషన్‌కార్డు ఉండడం ఈ పింఛన్లకు ప్రాథమిక అర్హత. వృద్ధాప్య పింఛను అందుకునేందుకు 65ఏళ్ల వయసుండాలి. వితంతువులకు వివాహ అర్హత వయస్సు 18 ఏళ్లు. ట్రాన్స్‌జెండర్లకు 18ఏళ్లు, చేనేత కార్మికులకు 50ఏళ్లు, కల్లు గీత కార్మికులకు 50 ఏళ్లు, మత్స్యకారులకు 50ఏళ్లు, ఒంటరి మహిళలకు 35 ఏళ్లు కనీస వయసుగా ఉండాలి. మిగతా కేటగిరీలకు వయసుతో సంబంధం లేదు. కాగా, అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 5,59,824 మందికి పింఛన్లు అందుతున్నాయి. మరో ఐదు జిల్లాల్లో 4లక్షల మందికిపైగా నెలనెలా అందుకుంటున్నారు.

బయోమెట్రిక్ పడకుంటే...

గ్రామాల్లో అధికారులు ఒకచోట కూర్చుని... వేలిముద్ర వేయించుకుని పింఛను సొమ్ము లబ్ధిదారుకు నేరుగా ఇస్తున్నారు. దీనికోసం బయోమెట్రిక్ పద్ధతి అనుసరిస్తుండటంతో అవకతవకలకు ఆస్కారం లేదు. కొందరు వృద్ధులకు వేళ్ల అరిగిపోయి బయోమెట్రిక్ పడడం లేదు. ఇలాంటివాళ్లకు పింఛను ఇచ్చే అధికారికి ప్రత్యామ్నాయ అధికారం ఇచ్చారు. మొత్తం పింఛన్లలో ఇలాంటివి 1.55 లక్షలున్నాయి. పింఛను తీసుకున్న వ్యక్తికి ఒక పూట లోపు ఆర్టీజీ నుంచి ఫోన్ వెళ్తుంది. పింఛను తీసుకున్నారా? లేదా? అని ప్రశ్నిస్తుంది. పింఛన్ల పంపిణీలో 97శాతం మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సెర్ప్ సీఈవో కృష్ణమోహన్ తెలిపారు. రాష్ట్రంలో పింఛన్లు అందుకుంటున్న 53లక్షల మంది ఇళ్లకు ముఖ్యమంత్రి సందేశాన్ని పంపిస్తున్నారు.

అందుకొంటున్నారు...

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, కల్లు గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, మత్స్యకారులు, డయాలసిస్ చేసుకునే పేషెంట్లు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు.

సమస్యలూ ఉన్నాయి

90 శాతం మంది అర్హత కలిగిన పేదలు ప్రతి నెలా పెన్షన్ పొందుతున్నప్పటికీ... కొన్ని సాంకేతిక కారణాలతో మిగిలిన వారు పొందలేక పోతున్నారు. ఐదెకరాల రైతును పెద్ద రైతుగా పరిగణించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చాలాచోట్ల ఈ పెన్షన్ పొందేందుకు అర్హత లేకుండా పోయింది. చాలా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది నిర్వాకం వల్ల కొడుకులు వేరు కాపురం పెట్టినా... ఆస్తి పంపకం రికార్డుల్లో మారక ఆ కుటుంబంలో ఉన్న యజమాని పెన్షన్ అవకాశం కోల్పోతున్నారు. కొంతమంది రేషన్‌కార్డులు లేక తాము పెన్షన్ పొందలేకపోతున్నామని జన్మభూమిలో ఫిర్యాదు చేస్తున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నారు.

సగం నా పెద్ద కొడుకు సీఎంకిస్తా..



'మాది మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. ముగ్గురు పిల్లలు. అందరికీ పెళ్లిళ్లయ్యాయి. సంక్రాంతికి చేతిలో రూపాయి లేక ఇబ్బంది పడేదాన్ని. కానీ పెద్ద కొడుకు చంద్రబాబు పుణ్యమా అని గత రెండేళ్ల నుంచి నెలకు రూ. వెయ్యి పింఛను పొందుతున్నా. ఇందులో రూ.500 వాడుకుంటా. మిగతా రూ.500 నా పెద్దకొడుకు చంద్రబాబుకు రాజధాని నిర్మాణం కోసం విరాళంగా ఇస్తా' **- జాగర్లమూడి చిలకమ్మ, జగ్గాపురంగ్రామం, గుంటూరు జిల్లా**

చేయి చాచాల్సిన పరిస్థితి పోయింది



'నా భర్త రెండేళ్ల కిందట చనిపోయాడు. నాకు షుగర్ ఉంది. పెద్ద కొడుకు లారీ మెకానిక్. వాడు కష్టపడితే వాడి భార్యాపిల్లలకు, నాకూ గడవాలి. చిన్నోడు ఏదో ప్రైవేట్ ఉద్యోగంలో ఉన్నాడు. జీతం వాడి ఖర్చులకే సరిపోతోంది. సీఎం పెంచిన పెన్షన్ వల్ల నాకు నెలకు రూ.1000 వస్తోంది. మందులకు, ఇతర ఖర్చులకు కొడుకుల దగ్గర చెయ్యి చాపాల్సిన పరిస్థితి పోయింది'

- నాగలక్ష్మి, అనంతపురం

జస్టిస్ బాలయోగి పదవీ విరమణ

▸▸ ఘనంగా వీడ్కోలు పలికిన న్యాయమూర్తులు



జస్టిస్ బాలయోగికి జ్ఞాపికను బహూకరిస్తున్న తాత్కాలిక చీఫ్ జస్టిస్ ప్రవీణ్‌కుమార్

అమరావతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.బాలయోగి పదవీ విరమణ చేశారు. దీంతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 14కు తగ్గినట్లయింది. శుక్రవారం సాయంత్రం హైకోర్టులోని ప్రథమ ధర్మాసనం హాలులో జస్టిస్ బాలయోగికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక సీజే జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌తోపాటు ఇతర న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేబీ రామన్నదొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజే ఆయనకు జ్ఞాపికను బహూకరించారు. హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు కూడా జస్టిస్ బాలయోగిని సన్మానించారు. తూర్పుగోదావరి జిల్లా పెయ్యలవారిపేటకు చెందిన వ్యవసాయ కుటుంబంలో.. 1957లో జన్మించిన జస్టిస్ బాలయోగి.. ఆంధ్రా యూనివర్శిటీ నుంచి లా పట్టా పొందారు. 1980లో న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు. అనంతరం వివిధ కోర్టులో జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2017లో ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

నేటి నుంచి హైకోర్టుకు సెలవులు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఈ నెల 7నుంచి 18వ తేదీ వరకు సెలవు ప్రకటించారు. అయితే శనివారం, ఆదివారం కూడా కోర్టుకు సెలవు అయినందున నేటి నుంచే కోర్టు పని చేయదు. అదే విధంగా 18వ తేదీ తరువాత శని, ఆదివారాలు వస్తున్నందున ఆ 2రోజులు కూడా కోర్టుకు సెలవు. అందువల్ల 21వ తేదీ నుంచి పునఃప్రారంభం కానుంది. సెలవు దినాల్లో అత్యవసర కేసులను పరిష్కరించేందుకు ఈ నెల 11వ తేదీన 2 కోర్టులు పని చేయనున్నాయి. జస్టిస్ ఏవీ శేషసాయి, జస్టిస్ ఎం.గంగారావులతో కూడిన డివిజన్ బెంచ్, జస్టిస్ సత్యనారాయణమూర్తి నేతృత్వంలోని సింగిల్ బెంచ్ పని చేస్తాయి. వెకేషన్ బెంచ్‌లో పిటిషన్లు దాఖలు చేసుకునేందుకు 9వ తేదీ మధ్యాహ్నం 1.15గంటల వరకు అవకాశం కల్పించారు. హెబియస్ కార్పస్, బెయిల్, ఇతర అత్యవసర కేసులను మాత్రమే వెకేషన్ బెంచ్ విచారిస్తుందని రిజిస్ట్రార్ జనరల్ ప్రకటించారు.

30 ఏళ్ల అనుబంధ బాధను

3 రోజుల్లో మరచిపోయాం

▸▸ వివాదాలొద్దు.. కలిసి పనిచేద్దాం

▸▸ ఈ నాలుగు రోజులూ పండగలా సాగాయి

▸▸ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామన్నదొర



హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ కేలండర్ విడుదల చేస్తున్న అధ్యక్షుడు రామన్నదొర

అమరావతి/విజయవాడ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌తో ఉన్న 30ఏళ్ల అనుబంధం తెగిపోయినా ఆ బాధను విజయవాడకు వచ్చిన 3 రోజుల్లో మరచిపోయామని హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేబీ రామన్నదొర పేర్కొన్నారు. ఇక్కడికి రాగానే ఆత్మీయులను కలిశామన్న భావన న్యాయవాదుల్లో వ్యక్తమైందన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండో తేదీ నుంచి ఇప్పటి వరకు పండుగ వాతావరణంలో పనిచేశామన్న అనుభూతి కలిగిందన్నారు. హైకోర్టు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం ఒక చరిత్రని, అందులో భాగస్వాములైనందుకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఏపీ హైకోర్టు ఏర్పాటుకు ముందు ఏర్పడిన హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్‌కు చట్టబద్ధత లేదంటూ కొందరు కరపత్రాలు పంపిణీ చేయడంపై రామన్నదొర మాట్లాడుతూ... 'మేం ఏపీ హైకోర్టు వద్దని చెప్పలేదు. రాష్ట్రపతి నోటిఫికేషన్‌ను చాలెంజ్ చేయలేదు. హైకోర్టు ఏర్పాటుకు కేవలం 3 రోజుల సమయం సరిపోదని మాత్రమే సుప్రీంకోర్టును అభ్యర్థించాం. అసోసియేషన్‌లో మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే ఆ నిర్ణయం తీసుకున్నాం. కొత్త కోర్టులో 3 రోజుల పాటు ఎంత కష్టపడి పని చేశామో ఆ కరపత్రాలు వేసిన వారు చూస్తే ఖచ్చితంగా బాధ పడతారు. ఆ కష్టాన్ని కూడా మేం ఇష్టపడి పని చేశాం. ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ హైదరాబాద్‌లో రిజిస్టర్ అయింది కాబట్టి మేం ఇక్కడకు రాకూడదా? అదేనా వారి ఉద్దేశం? కోర్టు వెళ్లిన ప్రతి చోటికీ వెళ్లి అసోసియేషన్ రిజిస్టర్ చేసుకోవాలా? ఇదేం న్యాయం? ఏపీ హైకోర్టు ఎక్కడుంటే అసోసియేషన్ అక్కడుంటుంది. లేనిపోని వివాదాలు సృష్టించవద్దు. అందరం కలిసి హైకోర్టు అభివృద్ధికి పాటుపడదాం' అని రామన్నదొర విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల్లో బాధకు బదులు కసి మరింతగా పెరిగిందని రామన్నదొర తెలిపారు. హైదరాబాద్ నుంచి నిత్యం 300-500 మంది న్యాయవాదులు విజయవాడకు కేసుల నిమిత్తం వస్తున్నారన్నారు. తాము లేని లోటు ఏమిటో వారికి (తెలంగాణ న్యాయవాదులకు) తెలియాలన్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.